# తెలుగు భాషావికాసం

## ఎం.ఏ. తెలుగు, సెమిస్టర్ - III - రెండవ పేపరు

### పాఠ్య రచయితలు


ఆచార్య పి. సుబ్బారావు
డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు
ఆంధ్రాయూనివర్శిటీ,
విశాఖపట్నం.

ఆచార్య ఎల్. చక్రధరరావు, రిటైర్డ్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు
ఆంధ్రాయూనివర్శిటీ,
విశాఖపట్నం.

ఆచార్య ఇ. విశ్వనాథరెడ్డి
డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు
ఆంధ్రాయూనివర్శిటీ,
విశాఖపట్నం.

డా॥ వి.సిమ్మన్న
డిప్యూటీ డైరెక్టర్
స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్
ఆంధ్రాయూనివర్శిటీ,
విశాఖపట్నం.

*సంపాదకులు*

ఆచార్య పి. సుబ్బారావు
డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు
ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నం.

*డైరెక్టర్*

డా. నాగరాజు బట్టు
యంహెచ్‌ఆర్‌ఎమ్., ఎంబిఎ., ఎల్‌ఎల్‌ఎమ్., ఎం.ఎ (సై) ఎం.ఎ (సో)., ఎం.ఇడి., ఎంఫిల్., పిహెచ్.డి
దూరవిద్యా కేంద్రం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510
ఫోన్ నెం. 0863-2346208, 0863-2346222, 0863-2346259 (స్టడీ మెటీరియల్)
వెబ్‌సైట్: www.anucde.info, ఇమెయిల్: anucdedirector@gmail.com

# ఎం.ఏ. తెలుగు – తెలుగు భాషావికాసం

First Edition: 2023

No. of Copies :-

© Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of **M.A. TELUGU – Telugu Bhasha Vikasam,** 3rd Semester Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is mean for limited circulation only

Published by

**Dr.Nagaraju Battu**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

Nagarjuna Nagar-522510

Printed at

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే గ్రేడ్ 'A'ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పీజి స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తిస్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు ఈ దూర విద్యాకేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్సి., పీజీ స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైనవారు ఇచ్చే సలహాలు, సూచనలు, సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి ముమ్ముందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వార దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూరవిద్యాకేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దిన దినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని అకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యాకేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కోఆర్డినేటర్లకు, అకడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్. పి.రాజశేఖర్**

ఉపకులపతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

# M.A. Telugu
# Semester - III - Paper - II
## 302TL21 - Evolution of Telugu Language
## తెలుగు భాషా వికాసం

## Syllabus

1. తెలుగు – తెనుగు – ఆంధ్ర పదాల చరిత్ర – ప్రాచీన తెలుగు వర్ణాల వ్యాప్తి ప్రాఙ్నన్నయ యుగ భాషా స్వరూపం .

2. సంధి – చారిత్రక పరిణామం సంధిలో వచ్చే ఆదేశాలు ఆగమాలు– ప్రాచీన, ఆధునిక తెలుగు భాషలో సంధి – తులనాత్మక పరిశీలన.

3. తెలుగులో నామవాచకాలు – ప్రాతిపదికలు – సామాన్య, సంక్లిష్ట నామాలు – తెలుగులో సమాస నిర్మాణం – లింగ నిర్మాణం – వచన నిర్మాణం – ద్వితీయాది విభక్త్యంగ నిర్మాణం – నామ విభక్తి ప్రత్యయాలు – సర్వ నామాలు – సంఖ్యా వాచకాలు

4. క్రియలు – తెలుగులో క్రియా ప్రాతిపదికల నిర్మాణం – సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త క్రియలు – తెలుగులో సమాపక, అసమాపక క్రియా నిర్మాణం కాల, అర్థ, పురుష బోధన ప్రత్యయాలు

5. పదజాలం – దేశ్యం - వేశ్యేతరం – యూరోపియన్ భాషా పదాల నిర్మాణం

**ఆధార గ్రంథాలు**

1. తెలుగు భాషా చరిత్ర – భద్రిరాజు కృష్ణమూర్తి (సం) తూమాటి దోణప్ప
2. ద్రావిడ భాషలు పి.ఎస్.సుబ్రహ్మణ్యం
3. ఆంధ్ర భాషా వికాసం – గంటిజోగి సోమయాజి
4. భాషా చారిత్రక వ్యాసావళి – తూమాటి దోణప్ప
5 . సంధి – కోరాడ రామకృష్ణయ్య

# తెలుగు భాషావికాసం

## విషయసూచిక


| | |
|---|---|
| 1. ద్రావిడ భాషగా తెలుగు : విస్తీర్ణం, జనాభా – సరిహద్దు భాషలు | 1.1 – 1.16 |
| 2. తెలుగు భాషలో భిన్నయుగాలు | 2.1 – 2.23 |
| 3. నన్నయ యుగాంధ్ర భాష | 3.1 – 3.19 |
| 4. మధ్య యుగాంధ్ర ఆష– క్రీ.శ. 1101 నుండి 1600 సంవత్సరాల వరకుగల శాసన సారస్వతి భాష | 4.1 – 4.27 |
| 5. ఆధునిక తెలుగు భాష : 1801 నుంచి నేటి వరకు | 5.1 – 5.23 |
| 6. వర్ణ నిర్మాణం : తెలుగు వర్ణాలు – మూల ద్రావిడ నుంచి పరిణమించిన తీరు | 6.1 – 6.13 |
| 7. సంధి – చరిత్ర | 7.1 – 7.29 |
| 8. నామ వాచకం – నిర్మాణం, లింగం, వచం, విభక్తి – పరప్రత్యయాల చరిత్ర – ఔప విభక్తులు సంఖ్యా వాచకాలు – సర్వనామాలు – విశేషణాలు | 8.1 – 8.20 |
| 9. క్రియలు | 9.1 – 9.15 |
| 10. తెలుగులోని పదజాలం – అన్య దేశాల | 10.1 – 10.16 |

పాఠం -1

# ద్రావిడ భాషగా తెలుగు : విస్తీర్ణం, జనాభా - సరిహద్దు భాషలు

## ఆంధ్రం - తెనుగు - తెలుగు

**పాఠ్యాంశ నిర్మాణక్రమం :**

1.1 ద్రావిడ భాష
1.2 ద్రావిడ భాషగా తెలుగు
1.3 తెలుగు భాష -విస్తీర్ణం
1.4 తెలుగు భాష - జనాభా
1.5 తెలుగు - సరిహద్దు భాషలు
1.6 తెలుగు భాష
1.7 ఆం ధ్ర పదం -వివరణ
1.8 ఆం ధ్రం (జాతివాచకంగా)
1.9 అంధ్
1.10 అంధక
1.11 ఆంధ్రక
1 .12 ఆంధ్రం (దేశవాచకంగా)
1 .13 ఆంధ్రం (భాషా వాచకంగా)
1 .14 తెనుంగు, తెనుఁగు, తెనుగు
1 .15 తెనుగు పదం -వ్యుత్పత్తి
1 .16 తెలుంగు , తెలుఁగు, తెలుగు
1 .17 తెనుగు, తెలుగు -పరస్పరసంబంధం
1 .18 వడుగి/వరుగి
1 .19 జెంతో.

**లక్ష్యం :**

ద్రావిడ భాషా కుటుంబంలో తెలుగు, దాని స్థానం, విస్తీర్ణం, జనాభా, సరిహద్దు భాషలు, తెలుగు భాషకున్న ఇతరపేర్లు వాటి వ్యుత్పత్తి, చరిత్రలను తెలుసుకోవటం ఈ పాఠ లక్ష్యం.

### 1.1 ద్రావిడ భాష :

క్రీ.పూ. 3000 సంవత్సరాలనాడు భారతదేశంలో ద్రావిడులనే ఒకజాతి వారు నివసించారనీ, వారు యావద్భారతదేశంలోనూ ఉన్నారని వ్యవసాయాన్ని ఎంతో అభివృద్ధి చేశారనీ, ఎంతో నాగరికతను అలవర్చుకొన్నారనీ చరిత్రకారుల అభిప్రాయం.

క్రీ.పూ. 3వేల ఏళ్ళనాడు ఒకే భాషగా ఉన్న మూల ద్రావిడ భాషనుండి మొట్టమొదట ఇప్పుడు పాకిస్తాన్‌లోని బెలూచీస్తాన్, ఆఫ్ఘనీస్తాన్‌లలో మాట్లాడే బ్రాహూఈ భాష మొదటగా విడిపోయిందనీ, క్రీ.పూ. 2500 సంవత్సరాల నాడు కురుఖ్, మాల్తోలు ఆ తరువాత కోలామి, నాయకీ, పర్జీ, గదబలు, ఆ పిదప గోండీ, కొండ, కుఇ, కువి భాషలు విడిపోగా తెలుగు క్రీ.పూ. 1000 వ సంవత్సరాలనాటికి ప్రత్యేక భాషగా విడివడిందనీ ప్రొఫెసర్ ఆండ్రినోవ్, భద్రిరాజుకృష్ణమూర్తి మొదలయిన భాషా శాస్త్రవేత్తలు భావించారు. అంటే వీరి అభిప్రాయం ప్రకారం తెలుగు భాషకు మూడు వేల సంవత్సరాల చరిత్ర ఉంది.

## 1.2 ద్రావిడ భాషగా తెలుగు :

ఇప్పటి వరకు జరిగిన పరిశోధనలో 26 ద్రావిడ భాషలున్నట్లు, ఇంకా అనేక మాండలికాలు, మరికొన్ని భాషలు ఉండిఉండవచ్చని ద్రావిడ భాషల మీద పరిశోధన చేసిన వారంటున్నారు. ప్రపంచంలో ఉన్న ప్రధాన భాషా కుటుంబాలలో ద్రావిడ భాషా కుటుంబం ఒకటి. భారతదేశానికి సంబంధించినంతవరకు ఇండో-యూరోపియన్ భాషా కుటుంబానికి చెందిన హింద్వార్య భాషా ఉపకుటుంబానికి చెందిన భాషలు మాట్లాడే ప్రజలు సుమారు 70 కోట్లమందితో మొదటి స్థానంలో ఉండగా, సుమారు 30 కోట్ల జనాభా కలిగిన ద్రావిడ భాషలకు సంబంధించిన ద్రావిడ భాషా కుటుంబం రెండో స్థానంలో ఉంది. భారతదేశంలో హిందీ తర్వాత అధికులు మాట్లాడే భాష తెలుగు. ద్రావిడ భాషా కుటుంబంలో మొదటి స్థానంలో ఉంది. ద్రావిడ భాషా కుటుంబంలో

1. తమిళం
2. మలయాళం
3. కన్నడం
4. తుళు
5. కొడగు
6. తొద
7. కోత
8. బదగ
9. తెలుగు
10. గోండి
11. కొండ
12. కుఇ
13. కువి
14. పెంగొ
15. మండ
16. అవూత్
17. ఆవె
18. కోలామి
19. నాయకీ
20. పర్జీ

21. గదబ
22. ఒల్లారీ
23. కురుఖ్
24. మాల్తో
25. బ్రాహూఈ
26. థంగర్

అని 26 భాషలున్నట్లుగా ప్రస్తుత పరిశోధనలవల్ల తెలుస్తోంది. వీటిని ప్రధానంగా మూడు ఉపకుటుంబాలుగా విభజించారు. తమిళం నుంచి బదగవరకు ఉన్న 8 భాషల్ని దక్షిణ ద్రావిడ భాషలనీ, తెలుగు నుంచి ఒల్లారీ వరకు ఉన్న 14 భాషల్ని మధ్య ద్రావిడ భాషలనీ, కురుఖ్ నుంచీ థంగర్ వరకు ఉన్న 4 భాషల్ని ఉత్తర ద్రావిడ భాషలని పేర్కోవటం జరిగింది.

తెలుగులో ధ్వనులు, వ్యాకరణ నిర్మాణం మిగిలిన ద్రావిడ భాషలతో పోల్చిచూసినప్పుడు తెలుగు మధ్య ద్రావిడ భాష అనీ, దానికి మిగిలిన మధ్య ద్రావిడ భాషలయిన గోండి, కొండ, కుఇ, కువి..... భాషలతో అతి సన్నిహిత సబంధం ఉందనీ స్పష్టమయింది ప్రస్తుతం మనం తెలుగు భాషగా పిలుస్తున్న మధ్య ద్రావిడ భాష గురించి విపులంగా తెలుసుకుందాం.

## 1.3 తెలుగు భాష - విస్తీర్ణం :

తెలుగు భాషను మాట్లాడే ప్రజలకు స్వంత రాష్ట్రం ఒకటుండాలని ఉద్యమించిన తెలుగు ప్రజలు ఉద్యమ ఫలితమే 1956 నవంబర్ 1వ తేదీన ఏర్పడ్డ మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుమారు 2,77, 000 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉంది.

## 1.4 తెలుగు భాష జనాభా :

'దేశభాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలచేత పొగడ్తలందుకున్న భాష తెలుగు. ఇది ద్రావిడ భాషలలో అతి ప్రధానమయిన భాష. తెలుగు ప్రజలు దక్షిణ భారతదేశంలో ఇప్పుడున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగానూ, ఇరుగుపొరుగు రాష్ట్రాలయిన తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలోనూ, ఇంకా భారతదేశంలోని అనేక ఇతర రాష్ట్రాలలోనూ, మారిషస్ , మలేషియా, శ్రీలంక, దక్షిణాఫ్రికా, అమెరికా సంయుక్తరాష్ట్రాలు , ఇంకా అనేక పశ్చిమ దేశాలలో మొత్తం సుమారు 10 కోట్ల మంది జనాభా తెలుగు భాషను మాట్లాడుతున్నారు. ద్రావిడ భాషా వ్యవహర్తలలో తెలుగు మాట్లాడే వారే అధికులు. తెలుగునాడును మొదట ఆంధ్రవంశపురాజులు పరిపాలించడం వల్ల దీనికి ఆంధ్రదేశమనీ, ఇక్కడి ప్రజలని ఆంధ్రులనీ, భాషని ఆంధ్ర భాష అంటారనీ చరిత్రకారులు భావిస్తున్నారు.

## 1.5 తెలుగు - సరిహద్దు భాషలు :

తెలుగు భాషను మాట్లాడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సరిహద్దు రాష్ట్రాలయిన తమిళనాడులో తమిళభాష, కర్ణాటక రాష్ట్రంలో కన్నడభాష, మహారాష్ట్రలో మరాఠీ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లలో హిందీ, ఒరిస్సాలో ఒరియా భాషలు మాట్లాడతారు. ఆంధ్రరాష్ట్రానికి తూర్పువయిపున బంగాళాఖాతం ఉంది.

## 1.6 తెలుగుభాష :

మనం ఇప్పుడు తెలుగుభాషగా పిలుస్తున్నభాషకు ప్రాచీన సంస్కృతసాహిత్యంలోనూ, తెలుగు కావ్యాలలోనూ వివిధ పేర్లతో కనపడుతోంది. సంస్కృత గ్రంథాల్లో అంధ్ర, ఆంధ్ర, అంధ, అంధక, ఆంధ్రక మొదలయిన శబ్దాలు ఆంధ్ర శబ్దానికి రూపాంతరంగా కనిపిస్తోంది. అదేవిధంగా తెలుగు కావ్యాలలో తెనుంగు, తెలుంగు, తెనుఁగు, తెనుగు, తెలుఁగు, తెలుగు, ఇత్యాది పేర్లు కనబడుతున్నాయి. ఇవి గాక వరుగి, వడుగగి, వడగు పదాలు, జెంతో అనేది తెలుగు భాషను సూచించడానికి వాడటం జరిగింది. తెలుగు భాషను గురించి కొంత తెలుసుకున్న తర్వాత ఆ పదాల చరిత్రనూ, రూపనిష్పత్తినీ, పరస్పరసంబంధాన్ని పరిశీలించడం జరుగుతుంది.

ఇప్పుడు తెలుగు భాషను మాట్లాడే ప్రాంతాన్ని మొదట ఆంధ్రరాజులు పాలించారని చెప్పుకున్నాం. ప్రాథమికావస్థలో ఆంధ్రరాజులు దైనిక, రాజకీయ , సాహిత్యవ్యవహారాలలో ప్రాకృతాన్నే వాడేవారు. వారి పేర్లు కూడా ప్రాకృతాలే. తెలుగు నాట కేంద్రస్థానంలో ఉన్న భట్టిప్రోలు, అమరావతి, జగ్గయ్యపేట, నాగార్జున కొండ మొదలయినవి బౌద్ధాలయాలకు ప్రసిద్ధి. అలాగే విశాఖపట్నం మొదలయిన చోట్లకూడా బౌద్ధారామాలు ఉండేవి. బౌద్ధ సన్యాసులు తమ సారస్వతాన్ని, ప్రచారాన్ని ప్రాకృత భాష (పాళీ) లోనే చేశారు. ఈ తరువాత సంస్కృతం రాజభాష అయింది శాసనాలు అన్నీ సంస్కృత, ప్రాకృత భాషలలో ఉన్నా అందులోని గ్రామాల పేర్లు, వ్యక్తుల పేర్లు, తెలుగువే వాడారు.

మార్గకవిత్వం బాగా ప్రచారంలో ఉన్నప్పుడు ఆంధ్రదేశంలో మొట్టమొదట చాళుక్యరాజులు తెలుగు భాషకు ప్రాధాన్యమిచ్చి పోషించారు. క్రీ.శ. 6వ శ॥ నుంచి తెలుగు భాషకు గౌరవం వచ్చిందని భావించవచ్చు. 11వ శతాబ్ది రాజరాజనరేంద్రుడి కాలానికి భారతం తెలుగులో వచ్చి తెలుగు భాషకు పట్టాభిషేకం జరిగిందని చెప్పవచ్చు.

తెలుగులో మొదట లభించిన గ్రంథం 11వ శతాబ్దిలో రాజరాజనరేంద్రుడి ఆస్థాన కవి నన్నయరాసిన ఆంధ్రమహా భారతం. అందులో ఆయన ఆది, సభాపర్వాలు, అరణ్యపర్వంలో కొంతభాగం రాశారు. దానికి ముందున్న తెలుగు భాషా చరిత్రను తెలుసుకోవటానికి మనకు లభించిన తామ్ర శాసనాలూ, శిలా శాసనాలు తోడ్పడతాయి. వీటిలో కడపజిల్లా కమలాపురం తాలూకా ఎర్రగుడిపాడు (క్రీ.శ. 575-600), కలమళ్ళశాసనం (క్రీ.శ. 576-600) లలో దొరికిన శాసనాలు మొదటివిగా భావిస్తున్నారు. అయితే వీటికంటే ముందు క్రీ.శ.200 కి చెందిన శాసనం బ్రాహ్మీలిపిలో ఉంది. ఇది గుంటూరు జిల్లా అమరావతిలో లభించింది. ఇందులో 'నాగబు' అనే మాటలోని 'బు' తెలుగు ప్రత్యయమని (మొదటిగా చెప్పిన వారు వేటూరి ప్రభాకరశాస్త్రి గారు) దీనినే మొదటి శాసనంగా పరిగణించవచ్చని కొందరి వాదన.

ఇప్పటి తెలుగు భాషకి చాలా స్థల మాండలికాలూ, కుల మాండలికాలు (అనుమానమే)ఉన్నాయి. వీటిని గురించిన పరిశోధన కొంత జరిగింది. కాని ఇంకా జరగవలసింది చాలా ఉంది. మన భాషలో కోస్తా లేదా సర్కారు మాండలికం, రాయలసీమ మాండలికం, తెలంగాణా మాండలికం, పూర్వ లేదా కళింగాంధ్ర మాండలికం అని ప్రధానంగా నాలుగు మాండలికాలున్నాయని భద్రిరాజు కృష్ణమూర్తి గారి పరిశోధనల వల్ల తేలింది.

### సాహిత్యం :

మన భాషలో లభించిన లిఖిత సాహిత్యం 11వ శతాబ్దిలో నన్నయ గారి భారత రచన మొదటిది. అయితే అప్పటికే తెలుగులో కవిత్వం రాయటం ఉందనేది పండరంగుని అద్దంకి శాసనం(848), యుద్ధమల్లుని బెజవాడ శాసనం (885), గుణగవిజయాదిత్యుని ధర్మవరం (848) శాసనాలు, ఇంకా ఇతర శాసనాల వల్ల తెలుస్తోంది. అప్పటికే తరువోజ, సీసం, ఆటవెలది,

తేటగీతి, మధ్యాక్కర మొ॥న దేశీయచ్ఛందస్సులలో తెలుగు పద్యాలు ఉన్నాయి. భాషావేత్తలు ఆనాటికే తెలుగులో గ్రంథాలు కూడా ఉండి ఉండవచ్చని భావిస్తున్నారు. కాని మనకు ఇప్పటి వరకు ఏమీ లభ్యం కాలేదు.

తెలుగులో నన్నయ, తిక్కన, ఎర్రన , శ్రీనాధుడు, పోతన, పెద్దన, రామరాజభూషణుడు, తెనాలి రామకృష్ణుడు, పింగళిసూరం పింగళి సురన, నంది తిమ్మన, కృష్ణదేవరాయలు, మల్లికార్జున పండితారాధ్యులు, పాల్కురికి సోమన, వేమన మొదలయిన ఎందరో మహాకవులు రచనలు చేసి వారి పేరును చిరస్థాయిగా నిలచేటట్లు చేసుకున్నారు.

ఆధునికులలో గిడుగు, కందుకూరి, గురజాడలు ప్రసిద్ధులు. శ్రీశ్రీ దాశరథి, విశ్వనాథ, సి. నారాయణరెడ్డి మొదలుగున్నవారు ముఖ్యులు. తెలుగు వ్యాకరణాలలో నన్నయే 'ఆంధ్ర శబ్ద చింతామణి'ని రాశారంటారు. కాని 16 వ శతాబ్దంలో ఎవరో రాసి ప్రామాణ్యతకోసం ఆయన పేరు పెట్టారని పరిశోధకులు భావిస్తున్నారు. కేతన 'ఆంధ్ర భాషా భూషణం', విన్నకోట పెద్దన 'కావ్యాలంకార చూడామణి', గణపరపు వెంకటకవి' సర్వలక్షణ శిరోమణి, కూచిమంచి తిమ్మకవి 'లక్షణసారసంగ్రహం' మొదలుగునవి పేర్కోదగినవి. కాగా ఆధునికకాలంలో చిన్నయసూరి రాసిన 'బాలవ్యాకరణం', బహుజనపల్లి సీతారామాచార్యులు రాసిన 'త్రిలింగ లక్షణశేషము' లేక 'ప్రౌఢవ్యాకరణం' బాగా ప్రచారంలో ఉన్నాయి.

మొత్తం మీద తెలుగు భాషకు అంధ్ర, ఆంధ్ర, అంధక, ఆంధ్రక, అంధ తెనుంగు, తెనుఁగు, తెనుగు; తెలుంగు తెలుఁగు, తెలుగు, వడగు, వడుగ, వరుగి; జెంతో అనే పదాలు కనిపిస్తున్నాయి. ఏకార్థబోధకాలయిన ఈ పదాల చరిత్రనూ, రూపనిష్పత్తినీ, పరస్పర సంబంధాన్ని పరిశీలించుదాం.

## 1.7 ఆంధ్ర పదం -వివరణ :

ఆంధ్ర శబ్దం సంస్కృత పదం. ఇది అత్యంత ప్రాచీన మయినది. ప్రాచీన కాలం నుంచి నేటి వరకు ఆంధ్రులు నివసించిన భూభాగాన్ని ఆంధ్రదేశమని వ్యవహరిస్తున్నారు. 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడి ఆ తరవాత 1-11-1956 లో తొలి భాషా ప్రయుక్తరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. జనాభా విషయంగా చూసినప్పుడు భారతదేశంలో హిందీ తర్వాత రెండో అధిక సంఖ్యాకులు మాట్లాడే భాష తెలుగు భాష. ఇది 25 జిల్లాలు కలిగిన సువిశాల రాష్ట్రం.

### 1.7.1 అంధ్రపదం - వ్యుత్పత్తి :

అంధ్ర పదానికి 1. చీకటిని నాశనం చేసేవాడు లేదా తొలగించేవాడు 2. నీటిమీద గమనం కలవాడు అంటే జలయానం చేసేవాడు 3. అన్నం హస్తంగా కలవాడు అనగా అన్నదాత అని మూడువ్యుత్పత్తుల్ని చెప్పారు.

ఆర్యులు దక్షిణాపథంలో నివసిస్తున్న ఒక జాతి వాళ్ళను అంధ్రులని పేర్కొన్నారు. దక్షిణాపథం గురించి సరయిన అవగాహన లేని ఆర్యులు దక్షిణ భూభాగాన్ని చీకటి దేశంగానూ, అక్కడి ప్రజల్ని అజ్ఞానులుగానూ, అమాయకులుగానూ భావించి వారిని 'అంధ్రులు' గా పిలిచినట్లు కనిపిస్తుంది.

### 1.7.2. అంధ్ర-ఆంధ్ర :

ఉచ్చారణలో కాలక్రమేణా 'అంధ్ర' శబ్దమే 'ఆంధ్ర' గా మారి ఉంటుందనేది భాషా పరిశోధకులు అభిప్రాయం. ఆంధ్ర పదం మొదటి జాతి వాచకంగానూ, దేశవాచకంగానూ ఆ తర్వాత భాషా వాచకంగానూ వాడటం జరిగింది.

## 1.8 ఆంధ్ర (జాతి వాచకంగా) :

క్రీ.పూ. 800-600 సంవత్సరముల నాడు ఐతరేయ బ్రాహ్మణంలోని శునశ్శేపుని వృత్తాంతంలో మొట్టమొదటి ఆంధ్రశబ్దం జాతి వాచకంగా ప్రయోగించబడింది. శునశ్శేపుణ్ణి తమ జ్యేష్ఠభ్రాతగా అంగీకరించడానికి నిరాకరించిన మొదటి యాభై మంది పుత్రుల్ని అనార్య జాతులయిన ఆంధ్ర, పుండ్ర, శబర, పుళింద, మూతిబాది దస్యులలో కలసి పొందని విశ్వామిత్రుడు శపించి బహిష్కరించి నట్లు ఒక ఐతిహ్యం ఉంది. ఇప్పటి వరకు పరిశోధనలో తెలిసి నంతవరకు జాతిని పేర్కొంటూ ఆంధ్ర శబ్దానికి సంస్కృతంలో మొదటి ప్రయోగం ఇదే, మ్లేచ్ఛులయిన ఈ అయిదు జాతుల వారూ ఆర్యావర్తానికి సరిహద్దు ప్రాంతాల్లో ఆనాడు నివసిస్తున్న ద్రావిడులుగానీ లేదా ముండాభాషలకు సంబంధించిన ప్రజలు గానీ అయి ఉండవచ్చు. దీనని బట్టి ఆంధ్రులు అనార్యులయిన ద్రావిడులలో ఒక తెగవారని అభిప్రాయపడటంలో తప్పులేదు.

1.8. 1 వ్యాసమహర్షి విరచితమయిన భారతంలో ఆంధ్రుల ప్రసక్తి అయిదు చోట్ల కనిపిస్తోంది.

1. సభాపర్వంలో ధర్మరాజు రాజసూయయాగం చేసే సందర్భంలో సహదేవుడు దక్షిణ దిగ్విజయ యాత్రచేస్తాడు. అప్పుడు సహదేవుడు పౌండ్రుల్ని, ద్రవిడుల్ని, కేరళీయుల్ని, ఆంధ్రుల్ని , తాలవనుల్ని, కళింగుల్ని, ఉష్ట్రకర్ణికుల్ని, ఆటవికుల్ని, యవనుల్ని ఓడించినట్లుంది.
2. అరణ్యపర్వంలో మార్కండేయుడు ధర్మరాజుతో కలియుగ ధర్మాల్ని చెప్పే సందర్భంలో ఆంధ్రులు, శకులు, పుళిందులు, యవనులు, కాంభోజులు, ఔర్ణికులు, శూద్రులు, అభీరులు పాపాత్ములని ఉంది.
3. సంజయుడు ధృతరాష్ట్రుడికి భారతదేశంలోని నదీ, దేశ, జన పదాల నామాలను చెబుతూ ఔష్ట్రుల, పుండ్రుల , పసుల, ఆంధ్రుల, పార్వతీయుల, ద్రావిడుల, కేరళీయుల, ప్రాచ్యుల, భూషికుల , వనవాసుల, ఉన్నతకుల, మాహిషికుల, మూషకుల జన పదాల్ని పేర్కొన్నాడు.
4. కర్ణ పర్వంలో పాండ్యరాజు కౌరవ సైన్యంలోని పూళిందుల్ని, ఖసుల్ని, బాహ్లికుల్ని, నిషాదుల్ని, ఆంధ్రకుల్ని, దాక్షిణ్యాత్యుల్ని, భోజుల్ని చంపినట్లుంది.
5. అర్జునుడు అశ్వమేధయాగ సందర్భంలో దిగ్విజయ యాత్ర చేస్తూ ఆంధ్రులు, ద్రవిడులు, ఔడ్రులు , మాహిషికులు, కోలగిరేయులతో యుద్ధంచేసినట్లుంది.

1.8.2. సంస్కృతభాగవతంలో శుకుడు హరిస్తుతిగావిస్తూ కిరాతులు, హూణులు, ఆంధ్రులు, పుళిందులు మొదలైయిన జాతులవాళ్లు తమ పాపాలనుంచి విముక్తి పొందటానికి హరిని ఆశ్రయించినట్లుంది.

1.8.3. మనువు తన మనుస్మృతిలో కారావరస్త్రీకి వైదేహుని వల్ల జన్మించి వేటాడి జీవించే వేటగాళ్ళు ఆంధ్రులని చెప్పాడు.

1.8.4. క్రీ.శ. 1వ శతాబ్దిలో భరతుడు తన నాట్య శాస్త్రంలో పాత్రోచిత భాషను గూర్చి చర్చిస్తూ బర్బర, కిరాత, ఆంధ్ర, ద్రమిళ జాతుల వారు శౌరసేనివంటి ప్రాకృత భాషల్ని ఉపయోగించడానికి వీలు లేదని నిషేధించాడు.

1.8.5 వాయుపురాణంలో ఆంధ్రభృత్యుల పేర్లు, వారి పరిపాలనా కాలం వివరంగా ఉంది. శాతవాహనరాజులే ఆంధ్రభృతులు. వీరు రాజ్యమేలిన కాలం క్రీ.పూ. 2వ శతాబ్దం నుంచి క్రీ.శ. 2వ శతాబ్ది. ఇంకా బ్రహ్మాండ, మత్స్య పురాణాల్లో కూడా ఆంధ్రుల ప్రసక్తి ఉంది.

1.8.6. క్రీ.శ. 9వ శతాబ్దానికి చెందిన ఉద్యోతనుడు తన 'కువలయమాల' అనే ప్రాకృత గ్రంథంలో ఆంధ్రులు అందమయిన వారనీ, ఆహార విహార ప్రియులనీ వర్ణించాడు.

**1.8.7.** చంద్రగుప్తమౌర్యుని దర్శించిన గ్రీకురాయబారి మెగస్తనీసు (క్రీ.పూ 4వ శతాబ్ది) మౌర్యుల తరవాత ఆంధ్రులు ఎన్నతగిన చతురంగ బలం కలవారని శ్రంసించాడు. ఆంధ్రులకు ముప్లైయ్ దుర్గాలు, లక్ష కాల్బలం, రెండువేల అశ్వక దళం, వెయ్యి ఏనుగులు ఉన్నాయిని చెప్పాడు.

**1.8.8.** క్రీ.పూ. 3వ శతాబ్దిలో అశోకుడు వేయించిన 13 వ ధర్మశిలా శాసనంలో ఆంధ్రులు అశోకుని సామ్రాజ్యంలో వారనీ, ఆయన ధర్మబోధల్ని అనుసరించారనీ ఉంది.

## 1.9 అంధర :

ప్రముఖ గ్రీకు చరిత్ర కారుడు ప్లినీ 'అంధర' జాతి వారినీ, వారి గుణ గణాల్ని, వైభవాన్ని వర్ణించి ప్రశంసించాడు. వారికి లక్ష కాల్బలం, రెండు వేల అశ్వక దళం, వెయ్యి ఏనుగులు, 80 దుర్గాలున్న పురాలు ఉన్నాయిన పేర్కొనడం జరిగింది.

## 1.10 అంధక :

భారత, భాగవత, మత్స్యపురాణ, బౌద్ధ, జైన మత గ్రంథాదుల్లో 'అంధక' పదం ఉంది.

1. భారతంలో ఆది, అరణ్యపర్వాలలో అంధకులు ప్రస్తావన ఉంది. ద్రౌపది స్వయంవరానికి వచ్చిన వాళ్ళలో అంధకులు ఉన్నట్లుగా ఉంది.
2. యదు, వృష్టి, భోజ ,కుకురులతో పాటు అంధకులు కూడా యాదవుల్లో ఒక తెగ అనీ, వీళ్ళు ద్వారకానగర సంరక్షకులనీ భాగవతంలో ఉంది.
3. మత్స్యపురాణంలో అంధకాసురుని సంతతివారే అంధకులని ఉంది.
4. బౌద్ధమత గ్రంథాలు త్రిపిటకాల్లోను, తదంతర్గతమయిన జాతకకథల్లోనూ అంధకుల ప్రసక్తి ఉంది.
5. జైన మత గ్రంథాలలోనూ అంధకుల ప్రస్తావన ఉంది.

## 1.11 ఆంధ్రక :

1. వ్యాసభారతం కర్ణపర్వంలో ఆంధ్రక , పుళింద, కిరాతాది మ్లేచ్ఛ జాతులు కౌరవపక్షాన యుద్ధం చేసినట్లు, వారెంతో పరాక్రమవంతులయినట్లు ఉంది.
2. భారతంలోనే అరణ్యపర్వంలో రాజసూయయాగ సమయంలో ధర్మరాజును సేవించడానికి వచ్చిన రాజులలో పాండ్య, ఓఢ్ర, చోళ, ద్రావిడులతో పాటు 'ఆంధ్రకులు' కూడా ఉన్నట్లు ధర్మరాజుకు కృష్ణుడు గుర్తు తెస్తాడు.
3. శాంతి పర్వంలో భీష్ముడు ధర్మరాజుకు సర్వభూతోత్పని గురించి చెబుతూ దక్షిణాపథంలో జన్మించిన పుళింద, శబరాది జాతులలో 'ఆంధ్రకులు' ఒకరని చెప్పాడు.

వీటన్నింటిని పరిశీలించినప్పుడు మనకు ఇప్పటి వరకు వివిధ గ్రంథాల్లో అంధ్ర, అంధర, అంధక, ఆంధ్రక అనే పదాలను జాతిని ఉద్దేశించివాడినట్లుగా కనిపిస్తుంది.

## 1.12 దేశవాచకంగా ఆంధ్రపదం :

ఆంధ్రులు నివసిస్తున్న ప్రాంతం ఆంధ్రదేశం. అంధాపథం, అంధరట్టి, ఆంధ్రపథం, ఆంధ్రమండలం, ఆంధ్ర విషయం మొదలగున్నవి పర్యాయపదాలుగా కనిపిస్తున్నాయి.

1. వాల్మీకి రామాయణం కిష్కింధకాండలో సుగ్రీవుడు వానరుల్ని దక్షిణ దిక్కుకు పంపుతూ సీత కోసం వెతకవలసిన రాజ్యాల్లో ఆంధ్ర, పుండ్ర, చోళ, పాండ్యాది దేశాల్ని పేర్కొన్నాడు.
2. భారతం సభాపర్వంలో దక్షిణ దిగ్విజయయాత్రా సందర్భంలో సహదేవుడు జయించిన రాజ్యాల్లో ఆంధ్రదేశముంది.
3. భాగవతంలో బలి చక్రవర్తికి ఆరుగురు కుమారులున్నట్లు ఆ ఆరుగురు తమ తమ పేర్లతో ప్రత్యేక రాజ్యాలు స్థాపించుకున్నారనీ వారిలో ఆంధ్రుడనేవాడు ఆంధ్ర రాజ్యాన్ని స్థాపించాడనీ ఉంది.
4. క్రీ.శ. 555 నాటి ఈశాన వర్మ వేయించిన హరహ శాసనంలో 'జిత్వాంధ్రాధిపతిమ్ ' అనీ, క్రీ.శ. 553 నాటి 'జవానుపూర్' శాసనంలో 'ప్రతిరంధమాంధపతినా' అనీ ఉంది.
5. క్రీ.శ. 6వ శతాబ్దంలో ప్రాంతం వాడయిన వరాహమిహిరుడు 'బృహత్సంహిత'లో 'కౌశికవిదర్భవత్సాంధ్ర ఛేదికాశ్చోర్ధ్వ తండకా:' అని ఆంధ్ర దేశాన్ని పేర్కొనడం కనిపిస్తుంది. ఇక్కడ తండక అంటే ఇప్పుడు మనం వాడుతున్న తండా (లంబాడీ తండా) అని అర్థం. అనగా ప్రాంతం లేదా ప్రదేశమని అర్థం.
6. చైనా యాత్రికుడు హుయాన్‌త్సాంగ్ (క్రీ.శ. 7వ శ॥) రచనల్లో ఆంధ్రదేశ ప్రసక్తి ఉంది.
7. ఆంధ్రదేశాన్ని పాలించిన వెలనాటి దుర్జయులు (క్రీ.శ. 12వ శ॥ ) వేయించిన శాసనంలో 'ఆంధ్ర' దేశపరంగా వాడటం జరిగింది. 'పూర్వాంభోనిధి కాళహస్తిశిఖరి శ్రీమన్మ హేంద్రాచల శ్రీశైలములచే వలయీకృతమని' అప్పటి ఆంధ్రదేశపు ఎల్లలు చెప్పడాన్ని గమనించవచ్చు.

### 1.12.1 అంధ :

1. పల్లవరాజు శివస్కంధవర్మ (క్రీ.శ. 240) మైదవోలు శాసనంలో "అగివెసనగోత్తసగోనం దిజస అంధాపథీ యోగామోవిజిపఅమ్" అని అంధా పథీయాన్ని ఆంధ్ర దేశమనే అర్థంలో వాడారు. ఆంధ్ర పదం దేశ పరంగా ఆంధ్ర ప్రాంతంలో కనిపిస్తున్న మొదటి శాసనం ఇదే.

### 1.12.2 అంధరట్ట :

బౌద్ధ వాఙ్మయంలో పాళీ గ్రంథాల్లో అంధకరట్ట అనే పదం ఉంది. ఇది ఆంధ్రరాష్ట్రమనీ, ఆంధ్రులూ, అంధకులూ ఒక్కరే అనీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారిలాంటి విమర్శకులు అభిప్రాయపడ్డారు.

1.12.3.0. ఆంధ్రుల నివాసం గురించి మొదటగా బౌద్ధ జాతక కథల్లో కనబడుతుంది. ఆంధ్ర పదం మొదట ప్రస్తావించినది 'భీమసేనజాతకకథ' .

### 1.12.4 ఆంధ్రమండలం :

1. మల్లదేవనంది వర్మ (క్రీ.శ. 340 ) వేయించిన దానశాసనంలో 'ఆంధ్రమండలే ద్వాదశ సహస్రగ్రామ సప్తార్థ లక్ష విషయాధిపతే: అని ప్రదేశానికి మండలమనే సమానార్థకాన్ని వాడారు.
2. వీరరాజేంద్రచోళుని (క్రీ.శ. 1169) ప్రశంసించే శాసనం ఒక దానిలో 'ఆంధ్రమండలమ్' అని ఉంది.

### 1.12.5 ఆంధ్రవిషయం :

1. నన్నెచోడుని కుమార సంభవం లో 'ఆంధ్రవిషయం' ప్రయోగం ఉంది.
2. రాజరాజు పరిపాలనా క్షేత్రాన్ని తెలియజేసే శాసనంలో కూడా 'ఆంధ్రవిషయం' ప్రస్తావన ఉంది.

## 1.13 ఆంధ్ర (భాషావాచకంగా) :

క్రీ.శ. 1వ శ॥ కి పూర్వం సంస్కృతవాఙ్మయంలో భాషాపరంగా ఆంధ్రశబ్దానికి ప్రయోగం లేదు.

1. భాషాపరంగా మొట్టమొదటి ప్రయోగం భరతుడి 'నాట్యశాస్త్రం' లో కనిపిస్తుంది. నాటకంలో ఉపయోగించదగిన విభాషలు ఏడు విధాలనీ అవి శకార, అభీర, చండాల, శబర, ద్రమిళ, ఆంధ్ర వనచరుల వ్యవహారంలోనివనీ చెప్పడం జరిగింది.
2. నన్నయ భట్టు రాసిన నందంపూడి శాసనం (11వశ॥) లో నారాయణభట్టును 'యస్సంస్కృత కర్ణాటప్రాకృత పైశాచికాంధ్ర భాషాసుకవిరాజశేఖర ఇతి ప్రథిత: సుకవిత్వ విభవేన' అని ప్రశంసించాడు.
3. ఒకవేళ నన్నయేగనుక 'ఆంధ్రభాషాభూషణము' రాశారని భావిస్తే (ఇది ఆయన రాయలేదని విమర్శకులుంటున్నారు) ఆంధ్ర పదం భాషాపరంగా కూడా వ్యాకరణ గ్రంథంలో రాసిన ఘనత ఆయనకే దక్కుతుంది.
4. మహాభారతం విరాటపర్వంలో తిక్కన నన్నయను 'ఆంధ్ర కవిత్వ విశారదుండు' అని సంబోధించాడు. తిక్కన ఆంధ్ర పదాన్ని ఇక్కడ భాషా పరంగావాడాడు.
5. మూలఘటికకేతన రాసిన వ్యాకరణ గ్రంథానికి పెట్టిన పేరు 'ఆంధ్రభాషాభూషణం''
6. క్రీ.శ. 1273 నాటి శ్రీకాకుళంలో లభించిన శాసనంలో 'ఆంద్రీచకార వరభారతవంశ వృత్తమ్' అని ఆంధ్ర పదాన్ని భా × భాషాపరంగా వాడటం జరిగింది.

ఇప్పటివరకూ జరిగిన చర్చనుబట్టి ఆంధ్రపదం మొదట జాతివాచకంగానూ, తర్వాత దేశవాచకంగానూ, ఆతర్వాత భాషావాచకంగానూ వాడకలోకి వచ్చినట్లు చెప్పవచ్చు.

## 1.14 తెనుంగు, తెనుఁగు, తెనుగు :

తెనుంఁగు, తెనుఁగు - ఈ రెండు రూపాలూ భాషాపరంగా మొదటిసారిగా నన్నయ భారతంలో కనిపిస్తున్నాయి. తెలుగు భాషలో ధ్వని పరిణామంలో హ్రస్వంమీద పూర్ణ బిందువుకు లోపం విభాషగా జరిగింది. ఇది కావ్యభాషలో ప్రస్ఫుటంగా ఉంది. అందుచేత తెనుంగు, తెనుఁగు రూపాంతరాలేనని చెప్పవచ్చు. నన్నయ భారతంలో తెనుంగుకు ఒక ప్రయోగం, తెనుఁగుకు ఒక ప్రయోగం కనిపిస్తున్నాయి.

### 1.14.1 తెనుంగు :

### 1. నన్నయ భారతం :

సారమతింగవీంద్రులు ప్రసన్న కథాకలితార్థయుక్తిలో
నారసి మేలునా నితరు లక్షరమ్యత నాదరింప నా
నారుచి రార్థసూక్తినిధి నన్నయభట్టు తెనుంగునన్ మహా
భారతసంహితారచన బంధురుఁడు
య్యె జగద్ధితంబుగాన్

**2. నన్నెచోడునికుమారసంభవము: రెండు ప్రయోగాలు కనిపిస్తున్నాయి.**

మునుమార్గకవితలోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టింది తెనుం
గున నిలిపిరంధ్ర విషయం
బునఁ జనఁజాళుక్యరాజు మొదలుగఁబలువుర్.

సరళముగాగభావములు జానుఁదెనుంగున నింపు పెంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఫణితి పేర్కొన నర్థము లొత్తగిల్లబం
ధురముగఁ బ్రాణముల్ మధు మృదుత్వ రసంబునఁగందళింప న
క్షరములు సూక్తులార్యులకుఁ గర్ణ రసాయనలీలఁగ్రాలఁగాన్

3. పాల్కురికి సోమన: ఒక్కప్రయోగం ఉంది.

ఉరుతరగద్యపద్యోక్తులకంటె-సరసమై పరగిన జానుఁ దెనుంగు
చర్చింపగా సర్వ సామాన్యమగుటఁ-గూర్చె ద్విపదలుగోర్కిదైవాఱఁ

4. తిక్కన : భారతావతారికలో ఒక చోట ప్రయోగించాడు.

హృదయాహ్లాది చతుర్థి మూర్జిత కథోపేతంబునానారసా
భ్యుద యోల్లాసి విరాటపర్వమటయుద్యోగాదులుంగూడఁగాఁ
బదియేనింటిఁ దెనుంగు బాస జన సంప్రార్థంబులై పెంపునం
దుది ముట్టన్ రచియించు టొప్పు బుధసంతోషంబు నిండారఁగన్.

## 1.14.2 తెనుఁగు :

1. నన్నయ : మహాభారతంలో ఒక ప్రయోగం ఉంది.

జననుత కృష్ణ ద్వైపా
యనముని వృషభాభిహిత మహాభారత బ
ద్ధనిరూపి తార్థమేర్పడఁ
దెనుఁగున రచియింపుమధికధీయుక్తిమెయిన్

2. తిక్కన : భారతంలో ఒక ప్రయోగం ఉంది.

తెనుఁగు బాస వినిర్మింపఁ దివురు టరయ
భవ్యపురుషార్థతరు పక్వఫలముగాదె
దీనికెడనియ్యకొని వేడ్కనూని కృతిప
తిత్వ మర్థించి వచ్చితిఁదిక్కశర్మ

## 1.14.3 తెనుగు:

తెనుంగు > తెనుఁగు > తెనుగు

ధ్వని పరిణామంలో తెనుంగు తెనుఁగుగానూ ఆ పిమ్మట తెనుగు గానూ పరిణామం చెందింది.

## 1.15.0 తెనుగు పదం - వ్యుత్పత్తి :

1. త్రినగః తెనుగు పదం త్రినగ శబ్ద భవమని కొందరు విమర్శకులంటున్నారు. త్రినగాలు అనగా మూడు కొండలు, శ్రీకాళహస్తి, శ్రీశైలం, శ్రీ మహేంద్రగిరి లమధ్య ఉన్న ఆంధ్రదేశానికి త్రినగ దేశమనీ అదే కాలక్రమంలో తెనుగు దేశంగా మారిందనీ వీరి ఊహ అయితే తెనుగు దేశానికి త్రినగ దేశమనే వ్యవహారం ఎక్కడాఉన్నట్లు కనిపించదు. పైపెచ్చు తెలుగు దేశం ఎల్లలు ఇంతకంటె విస్తృతమయినవి. అందుచేత ఈ వ్యుత్పత్తి సరిపడదు.

2. తేనె+అగు = తెనుగు

సర్‌జార్జ్‌గ్రీయర్సన్ Linguistic Survey of India" లో తెనుగు అనే పదం తేనె+అగు అనే రెండు పదాల కలయిక వల్ల ఏర్పడిందని భావించాడు. ఈయన అభిప్రాయం ప్రకారం తెనుగు తేనెలాంటి తియ్యనయిన భాష. ఇదే అభిప్రాయాన్ని బిషప్ కాల్డ్‌వెల్ కూడా వెలిబుచ్చారు. శబ్ద సామ్యం వల్ల వీరు ఇలాంటి అభిప్రాయాన్ని వెలిబుచ్చారే గాని ఇది సరయినదికాదు. ఎవరి మాతృభాష వారికి మధురంగానూ, తేనె లాగానూ ఉంటుంది. అదీగాక ఇలాంటివ్యుత్పత్తులు చాలా భాషలకు చెప్పారు.

### 3. తెన్ - గు = తెనుగు

తెన్ అంటే మూల ద్రావిడంలో దక్షిణ దిక్కు అనే అర్థం ఉంది. దక్షిణాది అనే అర్థంలో 'తెనుగు' శబ్దం ప్రయుక్తమయి ఉండవచ్చని సి.పి. బ్రౌన్ తన తెలుగు - ఇంగ్లీషు నిఘంటువులో పేర్కొన్నాడు.

తెన్ పదానికి దక్షిణం అని అర్థం. ఈ పదం మీద కుఇ, కువి, కుబి(కొండ), కోలామీ, గోండి శబ్దాల్లోని 'కు' తో అభిన్నమయిన 'గు' ప్రత్యయం చేరి 'తెనుగు' శబ్దం ఏర్పడిందని మరికొంత మంది ఊహిస్తున్నారు.

తెనుగు శబ్దం దిక్కును బట్టే వచ్చిందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. తెనుగు దేశ్యపదమనీ, దిగ్వాచి అని గంటిజోగి సోమయాజి గారి అభిప్రాయం. తెనుగు శబ్దంలోని 'తెన్' దిగర్థమున్న ద్రావిడ పదాంశమని Dravidian Etymological Dictionary లో చెప్పారు. తెలుగు భాషలోని తెన్ శబ్దం నేటి వ్యవహారం నుంచి తొలగిపోయిందిగాని తెమ్మెర, తెన్నేరు, టెంకాయ, తీరూతెన్నూ, దారీతెన్నూ మొదలయిన సమాసాల్లో నిలచిఉంది. సాధారణంగా ఒక సమాజంలో ఒక భాష రూపొందే ప్రాథమిక దశలో ఆ భాషకు నామకరణం జరగదు. ఈనాడు కూడా కొన్ని గిరజనాది భాషలకు ఆభాషావ్యవహర్తలలో ప్రత్యేకమయిన పేర్లు లేని స్థితి కనిపిస్తుంది. ఒక బాషా సమాజంలోనే ఒక ప్రాంతం వారు మరొక ప్రాంతం వారిని సూచించవలసినప్పుడు దిక్కుల్ని బట్టి తూర్పువారనీ, పడమటివారనీ, ఉత్తరాది వారనీ, దక్షిణాది వారనీ వ్యవహరించటం ఉంది. ప్రాచీన ద్రావిడ భాషా సమాజంలోని వారు దక్షిణ ప్రాంతం వారిని దక్షిణ దిక్కును సూచించే 'తెన్' శబ్దంచేత 'తెనుంగు' అని నిర్దేశించి ఉంటారు. ఆ ప్రాంత మాండవికం ప్రత్యేక భాషగా పరిణమించినప్పుడు ఆ ప్రజలను నిర్దేశించిన 'తెనుంగు' వారి భాషకు పేరుగా ఏర్పడి ఉండవచ్చు ద్రావిడ ప్రజలు ప్రాచీన కాలంలో భారతదేశమంతా వ్యాపించి ఉండిన వారే. కాబట్టి ఆనాడు ఉత్తర ద్రావిడ ప్రజలు దక్షిణ దిక్కులో నివాసం ఉన్నవారిని 'తెన్' శబ్దంతో నిర్దేశించి ఉండవచ్చు అని చెప్పటం సరయినదే. తమిళదేశానికి ఉత్తర దిక్కున ఉన్న తెలుగు వారిని వారు 'వడుగర్' అని తెలుగు భాషను 'వడుగ' అని వారి సాహిత్యంలో పేర్కొనడం ఈ అభిప్రాయానికి బలం చేకూరుస్తోంది.

## 1.16 తెలుంగు, తెలుఁగు, తెలుగు :

### 1.16.1 తెలుంగు:

తెలుంగు పదానికి ప్రయోగాలు తెలుగు సాహిత్యంలో కనిపించవు. (తెనుంగు - తెలుంగు గామారి ఉంటుందని ఊహ)

### 1.16.2 త తెలుఁగు:

1. పాల్కురికి సోమన మొదట తెలుఁగును భాషా పరంగా ప్రయోగించాడు.

తెలుఁగు మాటలనంగావలదు - వేదములు
కొలదియకాఁ జూడు డిల నెట్టులనిన

2. తిక్కన నిర్వచనోత్తర రామాయణంలో 'తెలుఁగుబడి' అనే ప్రయోగం కనిపిస్తుంది.

13వ శతాబ్దం నుంచి తెలుగు కావ్యాల్లో వీటి ప్రయోగం సర్వ సాధారణంగా కనిపిస్తోంది.

### 1.16.3 తెలుగు :

నన్నయ, నన్నెచోడులెవ్వరూ పయి మూడు పదాలనుం ప్రయోగించలేదు. తిక్కన మొదటగా నిర్వచనోత్తర రామాయణంలో 'తెలుగు కవిత్వము' అనే ప్రయోగించాడు. ఆతర్వాత తెలుగు కావ్యాలలో విరివిగా ఈ ప్రయోగం ఉంది.

### 1.16.4 ప్రాచీనత - వ్యుత్పత్తి :

తెనుగు, తెలుగు - ఈ రెండు పదాలూ ఆంధ్రంలాగానే జాతి, దేశ, భాషావాచకాలుగా వాడారు. తెలుగు పదానికి తెలుఁగు, తెలుంగు రూపాంతరాలుగా వాడుకలో ఉన్నాయి. త్రిలింగ, త్రికళింగ, తెళుగన్నడం మొదలయిన పదాల నుంచి తెలుగు ఉద్భవించిందని కొంతమంది పండితులు భావించారు. వీటిని గురించి వివరంగా తెలుసుకుందాం.

#### 1. త్రిలింగ (దేశివాచకంగా) :

క్రీ.శ. 2వ శతాబ్దిలో భారతదేశాన్ని సందర్శించిన గ్రీకుదేశస్థులుయిన టోలమీ, ప్లినీలు దేశవాచకంగా వాడారు. మొదట టోలమీ తెలుగు దేశాన్ని త్రిలింగం (Trilingam) గానూ, ప్లినీ మూడోగలింగం (Modogalingam) గానూ పేర్కొన్నారు. వీళ్ళిద్దరూ 'త్రిలింగం' గంగానదీస్థలమని పేర్కొన్నారు. బహుశా గోదావరిని వీరుగంగానదిగా భావించి ఉండవచ్చు.

2. దేశవాచకంగా బ్రహ్మాండ, స్కాందపురాణాల్లో ఉంది.
'శ్రీశైల భీమకాళేశ మహేంద్రగిరి సంయుతం
తత్కాల ప్రభృతిక్షేత్రం త్రిలింగమితివిశ్రుతం' 'బ్రహ్మాండపురాణం)
'కర్ణాటకాశ్చైవ త్రైలింగ్య ఘూర్జర రాష్ట్ర వాసిన:
ద్రావిడా ద్రావిడ పంచవింధ్య దక్షిణ వాసినః (స్కంద పురాణం)

3. ఆంధ్రవిష్ణువు త్రిలింగ దేశాన్ని స్థాపించినట్లుగా ఆంధ్రకౌముదిలో ఉంది.
'త్రిలింగ రూపీన్యవసత్రి ద్వారేషు గణైర్వృత:
ఆంధ్రవిష్ణు: సురయుతో దనుజీనని శంభువా'

4. రాజశేఖరుడు (10వ శతాబ్ది) 'విద్ధసాలభంజిక' లో 'జయతు జయతు త్రిలింగాధిపోదేవ:' అని ఉంది.

5. సింగనాయకుడు (క్రీ.శ. 1318) అక్కలపూడి శాసనంలో 'త్రిలింగ దేశాధిపతిః శ్రీమాన్' ప్రయోగం ఉంది.

6. కాకతీయ ప్రతాపరుద్రుని ఆస్థానంలోని విద్యానాథుడు (క్రీ.శ. 13వ శ॥) శ్రీశైల, ద్రాక్షారామ, కాళేశ్వరాలలోని శివలింగాలవల్ల తెలుగు దేశానికి త్రిలింగ దేశమని పేరు ఏర్పడిందని 'ప్రతాపరుద్రీయం' లో చెప్పాడు.

7. విన్నకోటపెద్దన (క్రీ.శ. 14వ శ॥) ఆంధ్రదేశానికి త్రిలింగదేశమనే పేరు కావ్యాల్లో ఉన్నట్లూ, తెలుగు త్రిలింగ శబ్దభవమయినట్లూ కావ్యాలంకార చూడామణిలో పేర్కొన్నాడు.

ధర శ్రీ పర్వత కాళే
శ్వరదాక్షారామ సంజ్ఞవఱలు త్రిలింగా
కర మగుట నంధ్ర దేశం
బరుదారఁద్రిలింగ దేశమనఁజనుఁగృతులన్

తత్త్రిలింగ పదము తద్భవంబగుటచేఁ
దెలుఁగు దేశమనఁగఁ దేట పడియె
వెనుఁకఁ దెనుఁగు దేశమును నంద్రు కొందఱ
బ్బాస పంచగతులఁ బరఁగు చుండు

అయితే తెలుగు శబ్దం ఎంతో ప్రాచీనమయినదనీ అది త్రిలింగ శబ్దభవం కాదని కొమర్రాజులక్ష్మణరావు గారు తన లక్ష్మణ రాయ వ్యాసావళిలో నిరూపించారు. వీరి అభిప్రాయం ప్రకారం తెలుగే ప్రాచీనం. దాని సంస్కృతీకృతరూపమే 'త్రిలింగం' చేబ్రోలును తామ్రపురీ, తామ్రనగర్ అనీ, ముడియనూరును చూడగ్రామం అనీ, పెనుగొండను ఘనగిరి అనీ, కందుకూరును స్కంధపురి అనీ, ఓరుగల్లును ఏకశిలానగరమనీ, గుంటూరును గర్తపురి అనీ, పొన్నూరును స్వర్ణపురి అనీ సంస్కృతీకరించినట్లే తెలుగును త్రిలింగంగా సంస్కృతీకరించారని వీరి అభిప్రాయం. ఇది యుక్తియుక్తమేననేది విమర్శకులు భావిస్తున్నారు.

ఇక గ్రీకు దేశస్థుడు ప్లినీ పేర్కొన్న 'మూడోగలింగం' అనే దానికి కింది విధంగా వ్యుత్పత్తుల్ని ఊహించారు. వీరు దీనిని 1. మూడవ లింగం 2. మూడోక లింగం అని విడదీశారు.

1. మూడవ లింగం : మూడవది అయిన లింగం అని చెప్పారు. అయితే 'లింగం' బట్టి తెలుగు దేశానికి ఆ పేరు ఎలావచ్చిందని గానీ, ఇది మూడో లింగమయితే మిగిలిన రెండు లింగాల సంగతేమిటి.....? ఇత్యాది విషయాల గురించి మాట్లాడలేదు.

2. మూడో+కలింగం = మూడోగలింగం అని విడదీసి ఆంధ్ర దేశం త్రికలింగా (త్రికళింగ) లలో ఒకటని శలవిచ్చారు. ఈ వ్యుత్పత్తిలో కూడా మిగిలిన రెండు కళింగాల సంగతేమిటని ప్రశ్నించుకోలేదు.

ఏది ఏమయినా ఈ వ్యుత్పత్తులు విమర్శకుల ఊహాశక్తి ఎలాంటిదో చెబుతుందే గాని ఈ వ్యుత్పత్తులు నిలబడేవికావు.

### 1.16.4.1 త్రిలింగ :

1. చిలుకూరినారాయణరావుగారు తన 'ఆంధ్రభాషా చరిత్రము' లో త్రికళింగ శబ్దం నుంచి తెలుగు పదం ఉద్భవించిందని చెప్పారు. తెలుగు మాట్లాడే వారున్న దేశం మొత్తానికి అంటే ఆంధ్రరాష్ట్రానికి త్రికళింగమనే పేరు ఎవ్వరూ, ఎప్పుడూ వాడలేదు. ఆంధ్రదేశంలోని పూర్వ భాగానికి కళింగమనే పేరున్నా తెలుగు భాష మాట్లాడే ప్రాంతం మొత్తానికి ఆ పేరులేదు. కాబట్టి ఇది సరయినది కాదు.

2. గంటిజోగిసోమయాజి 'ఆంధ్రభాషావికాసము'లో తెలుగు త్రికళింగ శబ్దభవమనీ, ధ్వని పరిణామం వల్ల కాల క్రమంలో ఆది త్రికళింగ > త్రి ఆలింగ > తెలింగ > తేలింగ > తెలుగుగా మారిందని అభిప్రాయపడ్డారు. ఇది కూడా సరయిన వ్యుత్పత్తిగా కనిపించదు.

### 1.4.2. తెళుగన్నడ :

చిలుకూరి నారాయణరావుగారు 'ఆంధ్రభాషా చరిత్రము' లో తెళుగన్నడం' అనే పదం నుంచి 'తెలుగు' పుట్టినట్లుగా కూడా భావించారు. కన్నడ భాష అయిదు విధాలుగా ఉందనీ అందులో తెళుగన్నడం ఒకటనీ, తెళుగన్నడం అంటే కన్నడిగులు తమ మూల స్థానాన్ని విడిచి దూరదేశాలకు పోయి తమ భాషను తేలికగా ఉచ్చరించటం వల్ల కలిగిన భాష అని ఒక కర్ణాటక భాషాలాక్షణికుడు పేర్కొన్నట్లుగా చెప్పారు.

తెళుగన్నడం తెలుగు కావటం ధ్వనిపరిణామ సూత్రాలకు విరుద్ధం. తెళుగన్నడం అంటే తేటకన్నడం అనే అర్థంకాని తెలుగు అనే అర్థం మాత్రం కాదు. తెలుగు భాషను తెళుగన్నడం అని ఎవరూ పేర్కొనలేదు. అంతేగాక అలా చెప్పిన కన్నడ లాక్షణికుని గురించి గాని, ఆయన రాసిన పుస్తకం గురించి గాని మనకు తెలియదు. కాబట్టి ఈ వ్యుత్పత్తి కూడా నిలబడదు.

పయిన పేర్కొన్న వ్యుత్పత్తులు కాక కొంతమంది మరి కొన్ని వ్యుత్పత్తుల్ని చెప్పారు.

1. తెళి+అగు = తెలుగు అన్నారు కొందరు. 'కన్నడకత్తురి, తెలుగుతేట, అరవం అధ్వాన్నం' అనే కన్నడ సామెత ఈ పద వ్యుత్పత్తికి ప్రధాన ఆధారం. ఇక్కడ తెళి > తెలి అంటే తేట అని అర్థం చెప్పుకొని తేట తెలుగు అన్నారు. ఎవరి భాషవాళ్ళకు తేటగానూ, అందంగానూ, మధురంగానూ ఉంటుంది. ఈ వ్యుత్పత్తి కేవలం భాషాభిమానంతో చెప్పుకోవటమే తప్పవేరు కాదు.

2. 'తిలలవలె గోవులున్నదేశం తెలుగు ' అన్నారు కొందరు. తిలలు అంటే నువ్వులు. గు ప్రత్యయం గోవుకు సంబంధించిందని అర్థం చెప్పి తిలలు లాగా వేలకువేలగోవులు ఏ దేశంలో ఉన్నాయో అది తిలగు (తెలుగు) దేశమని కల్లూరి వెంకట నారాయణ గారు భావించారు. దీనికి ఎలాంటి ఆధారములేదు.

3. తేల్ - అగు = తెలుగు. తేల్ అనే నదీ ప్రాంతంలో నివసించి ఆంధ్రదేశానికి వచ్చిన వారని మరొకవ్యుత్పత్తి చెప్పారు. తేల్‌నది ఎక్కడిది, ఇక్కడకు ఎలావచ్చారు? ఇత్యాది ప్రశ్నలకు ఈ వ్యుత్పత్తి సమాధానం చెప్పదు.

4. తలైంగు: తలస్థానంలో ఉన్న భాష అన్నారు. బర్మాలో 'తలైంగ్' అనే జాతి వారు అక్కడ నుంచి తెలుగు దేశానికి వచ్చి స్థిరపడ్డారనేవాదాన్ని ఖండవల్లి లక్ష్మీ రంజనం గారు ప్రతిపాదించారు. తలైంగు - తిల్లింగు - త్రిలింగ శబ్దాలకు మూలమని కూడా అన్నారు. ఈ వాదాన్ని ఆరుద్రగారు సమర్థించడం జరిగింది. అయితే దీనికి కూడా సరయిన చారి త్రిక ఆధారాలు లేవు.

5. తెల్ల+అగు =తెలుగు. తెల్లగా ఉండే ప్రజలు మాట్లాడే భాషకాబట్టి తెలుగు అన్నారు. తెలుగు మాట్లాడే వారంతా తెల్లవాళ్ళని అనగలమా?

6. తెఱిక్కు > తెలుగు. కొంతమంది తెఱిక్కునుంచి తెనుగు శబ్దం వచ్చిందని పేర్కొన్నారు. తమిళ భాషలో తెఱిక్కుకు దక్షిణ దిక్కు అని అర్థం. అంటే దక్షిణ దిక్కులో ఉండేవారు. తెఱిక్కు - తెలుగుగా మారిందిని వీరివాదం. ఇది కొంతవరకు యుక్తి యుక్తంగా, ఉన్నట్లునపించినా తెలుగుకు సంబంధించి చెప్పిన ప్రతివ్యుత్పత్తిలోనూ ఏదో ఒక లోపం ఉంది. ఏ ఒక్క వ్యుత్పత్తీ 'తెలుగు' ఎలా పుట్టిందనేది సరిగా చెప్పలేకపోయాయి.

## 1.17 తెనుగు, తెలుగు - పరస్పర సంబంధం :

తెనుగు, తెలుగు - రెండూ రూపాంతరాలేగాని భిన్నధాతుజాలు కావు. ద్రావిడ భాషలలో న/ల ల వినిమయం ఉంది. అంటే నకారం లకారంగా మారటం లేదా లకారం నకారం గా మారటం. అదే విధంగా ద్రావిడ భాషలలో ళ - ల గానూ, ణ - న గానూ మారిన సందర్భాలున్నాయి.

తెలుగులో న/ల ల వినిమయం ఇప్పుడు కూడా కొన్ని ప్రాంతాల గ్రామీణుల వ్యవహారంలో ఉంది. ప్రత్యేకించి కళింగాంధ్ర మాండలికంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

**న-ల గా మారటం :**

మునగ - ములగ
చెనగు - చెలగు
మునుకోల - ములుకోల
జన్మం - జల్మం
సెనగలు - సెలగలు
సెనక్కాయలు - సెలక్కాయలు
తెనుగోళ్ళు - తెలుగోళ్ళు

**ల- నగా మారటం**

లచ్చి - నచ్చి
లెగు - నెగు
లేదు - నేదు
లావు-నావు
లేత - నేత
లాగు - నాగు
లంజ - నంజ

తెలుగు భాషలో న-ల ల పరస్పర వినిమయం చాలా ప్రసిద్ధమయినది. ఈ ధ్వని పరిణామం రెండు విధాలుగానూ జరిగింది. అందుచేత తెనుగు తెలుగుగా మారిందా లేక తెలుగు తెనుగుగా మారిందా అని చెప్పటం అంతసుల భమయనదికాదు.

కొంతమంది తెలుగే ప్రాచీన రూపం, తెలుగు నుంచి తెనుగు ఏర్పడి ఉంటుందని వీరు వాదిస్తున్నారు. వారిలో ఆరుద్ర లాంటి వారుకూడా ఉన్నారు.

అయితే సి.పి. బ్రౌన్, గంటిజోగి సోమయాజి, జి. ఎన్. రెడ్డి మొదలయిన అనేక మంది సిద్ధాంతం ప్రకారం తెన్గ్ దిగ్వాచి దిక్కును సూచించేది కాబట్టి తెనుగే ప్రాచీన మయినదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే యుక్తి యుక్తమనిపిస్తుంది. తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ గారు మొట్టమొదటగా తెనుంగు, తెనుఁగు లనే ప్రయోగించాడు. ఆ తరువాత కాలంలో రచయితలు తెలుగును ప్రయోగించారు. ఏతావాతా చెప్పొచ్చేదేమంటే దిగ్వాచి అయిన తెనుగు అనంతర కాలంలో తెలుగుగా మారింది.

త్రిలింగ నుంచి తెలుగు వచ్చిందనేది సరయినది. కాదు. అసలు తెలుగు దేశానికి త్రిలింగ దేశమనే పేరు కేవలం కొన్ని గ్రంథాలలో తప్ప వ్యవహారంలో లేదు. శైవమతం ప్రాబల్యం వహించిన కాలంలో పండితులు తెలుంగును త్రిలింగ గా మార్చి ప్రయోగించి ఉంటారు.

### 1.18 వడుగి/వరుగి:

తమిళభాషలో అతిముఖ్యమయిన సంగవాజ్మయంలో తెలుగు వాళ్ళకు సంబంధించిన కథలు అనేకం ఉన్నాయి. తమిళ సంగవాజ్మయంలో తెలుగు వారిని గురించి చెప్పవలసి వచ్చినపుడు వడగు, వడగర్లు అని సంబోధించారు. వడగర్లు వేటను వేటను ముఖ్య వృత్తిగా చేసుకొని వేటకుక్కలతో సంచరించేవారని ఉంది. వడుగర్ లంటే ఉత్తరదిక్కున నివశించేవారని అర్థం. డచ్చిదేశస్థులు కూడా వారి రికార్డుల్లో తెలుగు వారిని గురించి చెప్పవలసివచ్చినప్పుడు వడుగర్లు అనీ భాషను వరుగి/వడుగి అనీవాడారు.

### 1.19 జెంతో :

పోర్చు గీసు వారు తెలుగు వారిని జెంతియొ (Gentio) అనీ, తెలుగు భాషను జెంతో (Gentoo) అనీ, 16,17 శతాబ్దాలలో వ్యవహరించారు. 1816 లో ఏ.డి. కాంబెల్ తాను రాసిన వ్యాకరణానికి 'A Grammar of Gentoo or Teloogoo Language` అని పేరు పెట్టాడు.

మొత్తంమీద తెలుగు భాషకు ఆంధ్రం, తెనుగు, తెలుగు, వడుగి, జెంతో అనే పేర్లను వాడగా ఇప్పుడు బహుళ వ్యవహారంలో ఉన్న తెలుగు పదం దక్షిణ దిక్కును సూచించే తెనుగునుంచి ధ్వని పరిణామం వల్ల వచ్చిందని సిద్ధాంతీకరించవచ్చు.

### సమీక్ష :

ద్రావిడ భాష, ద్రావిడ భాషగా తెలుగు, తెలుగు భాషకున్న వివిధ పేర్లనూ, పుట్టుక, చరిత్ర, వ్యుత్పత్తులను గురించి ఈ పాఠంలో వివరించడం జరిగింది.

### ప్రశ్నలు :

1. ఆంధ్రం, తెనుగు, తెలుగు పదాల చరిత్రను, వ్యుత్పత్తిని వివరించండి.
2. తెలుగు భాసకున్న వివిధ పేర్లను వాటి చరిత్ర వ్యుత్పత్తులను విశదపరచండి.

### సంప్రదించవలసిన గ్రంథాలు :


1. కృష్ణమూర్తి, భద్రిరాజు (సంపాదకుడు) 'తెలుగు భాషా చరిత్రి' (రెండవముద్రణ), ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు. 1979.
2. జోగిసోమయాజి, గంటి, ఆంధ్ర భాషావికాసము, త్రివేణీ పబ్లికేషర్సు, మచిలీపట్నం, 1968.

పాఠం - 2

# తెలుగు భాషలో భిన్న యుగాలు

**వ్యాస సంగ్రహం :**

క్రీ.పూ. 200 నుండి క్రీ.శ. 575 వరకు ఉన్న సంస్కృత ప్రాకృత శాసనాలలోను, గాథాసప్తశతిలోను ఉన్న తెలుగు పదాలు గ్రామ నామాలు వ్యక్తి నామాలు మొదలయినవి - క్రీ.శ. 575 నుండి క్రీ.శ. 1000 సంవత్సరాల వరకు గల తెలుగు శాసనాలలోని పదాలు, భాషా విశేషాలు, ఛందో విశేషాలు - ఎఱ్ఱగుడిపాడ, కలమళ్ళ, తిప్పలూరు, మాలెపాడు, కొరవి, అద్దంకి, యుద్ధమల్లుడి బెజవాడ, ధర్మవరం, గూడూరు శిలాశాసనాలు, ఈ శాసనాలలోని భాషా విశేషాలు.
తెలుగు భాషా వికాసం

**అ. శాసనయుగ పూర్వకాలం (క్రీ.పూ. 200 నుండి క్రీ.శ. 575 వరకు) :**

క్రీ.పూ. 600 సంవత్సరాల నుండి క్రీ.శ. 1000 సంవత్సరాల వరకు జైన బౌద్ధమతాల వ్యాప్తి కోసం పలు ప్రాకృత గ్రంథాలు రచించబడటమే కాకుండా అనేక ప్రాకృత శాసనాలు వేయబడ్డాయి. సుమారు 1600 సంవత్సరాలు ప్రాకృత భాషలు విస్తృత ప్రచారంలో భారత దేశంలో ఉన్నాయి. అశోకుని ధర్మశాసనాలలోను సంస్కృత నాటకాలలోను ప్రాకృత భాష ప్రయోగించబడింది. పాత్రోచిత భాషగా ప్రాకృత భాష సంస్కృత నాటకాలలో ప్రయోగించాలని నిర్దేశం. హాలుని 'గాథాసత్తసఈ' వంటి సంకలన గ్రంథాలు ప్రాకృత గ్రంథాలలో శ్రేష్ఠమయినవిగా ప్రసిద్ధాలే. వర రుచి ప్రాకృత ప్రకాశ గ్రంథం (క్రీ.పూ. 300 సం॥) లో మహారాష్ట్రీ, మాగధీ, శౌరసేనీ, పైశాచీ, ప్రాకృతాలు పేర్కోబడ్డాయి.

"మాగధ్యవంతిజాప్రాచ్యా శూరసేన్యర్ధ మాగధీ
బాహ్లీకా దాక్షిణాత్యాచ సప్త భాషాః ప్రకీర్తితాః" (నాట్యశాస్త్రమ్ 17-49)

అని భరతుడు (క్రీ.శ. 300) తన నాట్యశాస్త్రంలో ప్రాకృతాలను ఏడుగా పేర్కొన్నాడు.

ఆర్య భాషలయిన సంస్కృత ప్రాకృతాలు ఉత్తర భారతదేశంలో విస్తృత ప్రచారంలో ఉండగా, దక్షిణ భారతదేశంలో ద్రావిడ భాషల వ్యాప్తి అవ్యాహతంగా ఉంది. ఇటువంటి పరిస్థితులలో ఆర్యభాషల ప్రభావం తద్భాషా వ్యవహర్తలు దక్షిణా పథానికి క్రీస్తు పూర్వమే దక్షిణా పథానికి వచ్చి స్థిరవాసమేర్పరచుకొన్న కారణంగా ద్రావిడ భాషలపై పడటంలో ఆశ్చర్యం లేదు. ఆంధ్ర భాషకు పశ్చిమోత్తరంగా మరాఠీ భాష, ఉత్తరంగా ఒడియా భాష సన్నిహితంగా ఉన్నాయి. మరాఠీ భాషకు మూలమయిన మహారాష్ట్రీ ప్రాకృతంతోను, ఒడియా భాషకు మూలమయిన మాగధీ ప్రాకృతంతోను ఆంధ్ర భాషకు పూర్వకాలం నుంచి సంబంధాలున్నాయి. శాతవాహన చక్రవర్తుల కాలం నుంచి ఆంధ్రులకు, మహారాష్ట్రులకు సంబంధ బాంధవ్యాలున్నాయి. శాతవాహనుల కాలం (క్రీ.పూ. 200 నుండి క్రీ.శ. 200 వరకు) లో ప్రాకృతాల ప్రభ ప్రకాశించింది. శాతవాహనుల కాలంలో కొద్ది కాలం, తర్వాత ఇక్ష్వాకులు, విష్ణుకుండినుల కాలంలోను సంస్కృత భాష ఆదరించబడింది. క్రీ.శ. 575 కు పూర్వం ఉన్న అనేక సంస్కృత ప్రాకృత శాసనాలు లభించాయి. ఈ శాసనాలలో అనేక తెలుగు మాటలు కన్పిస్తున్నాయి.

"నేటి కర్నూలు, కృష్ణా, గుంటూరు, గోదావరి మండలములలో దొరికిన ప్రాకృత శాసనముల సంఖ్య 252. దక్షిణా పథమునకు చెందిన ప్రాకృత శాసనావళిలో చాల పాలు ఆంధ్రదేశమున లభ్యమైనట్లు శాసన పరిశోధక శాఖ వారి నివేదిక - - - - ఒకే యుగము నందు ఒకే వంశమునకు చెందిన రాజుల పాలనమునందున్న మహారాష్ట్రాంధ్ర దేశములలో మహారాష్ట్ర దేశము

నందు దొరికిన శాసనముల సంఖ్య కంటే ఆంధ్రదేశ ప్రాకృత శాసన సంఖ్య అధికమగుట ప్రాకృత భాషలకు ఆంధ్రదేశము నందు ఉండిన ప్రచుర వ్యవహారమునకు ప్రబల నిదర్శనము" (వైకృత పద స్వరూప నిరూపణము, పుటలు 32,33) అని ఆచార్య తూమాటి దొణప్ప గారు ఆంధ్రదేశంలోని ప్రాకృత భాషల వ్యాప్తిని వెల్లడించారు.

క్రీ.శ. 2వ శతాబ్దిలోని పులోమావి శాసనం అమరావతిలో లభించినది. ఈ శాసనంలో సర్వం ప్రాకృతమే, ఒక్క తెలుగు మాట కూడా లేదు. మనకు దొరికిన మొట్టమొదటి తెలుగు మాట 'నాగబు' అమరావతి స్తూపంపై ఉంది. క్రీ.పూ. 200 సంవత్సరాల నుంచి క్రీ.శ. 200 సంవత్సరాల వరకు అమరావతి స్తూప నిర్మాణం 3 అంచెలుగా సాగినట్లు తెలుస్తోంది. 'నాగబు' ఉన్న శాసనం ప్రాకృత శాసనమనటంలో విప్రతిపత్తిలేదు. ఇది శిథిల శాసనం. ఈ పదాన్ని గుర్తించిన వారు కీ.శే. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు. ఈ 'నాగబు' మాట "నాగవల్బ, నాగంబు, నాగమ్ము, నాగము, నాగం" గా కాలక్రమేణ మారినట్లు భాషా శాస్త్రజ్ఞులు భావించారు. సంస్కృత నాగ' శబ్దానికి "పాము, ఏనుగు" అనే రెండు అర్థాలు ప్రసిద్ధంగా ఉన్నాయి. "నగేభవః నాగః " (నగంపై పుట్టింది నాగం' అని పదవ్యుత్పత్తి. నగ శబ్దానికి చెట్టు, పర్వతం అని రెండు అర్థాలు. చెట్టు మీద ఉన్నది పాము అనీ, పర్వతంపై ఉన్నది ఏనుగు అని అర్థం. ప్రాకృత శాసనాలలోని 'నాగబు' పదానికి 'పాము' అనే అర్థాన్నే అభిజ్ఞులు తీసికొన్నారు. 'నాగబు' అనేది తెలుగు పలుకు ఏవిధంగా అవుతుంది? ప్రశ్న. '-బు' అనేది తెనుగు మహతీతరామకప్రత్యయం. ఈ '-బు' ప్రత్యయం చేరిన సంస్కృత 'నాగ-' శబ్దం సంస్కృత సమ (తత్సమ)మైన 'నాగబు' గా మారి తెలుగు పదంగా పరిణమించింది అనేది సముచిత సమాధానం. తెలుగులో మొదటి మాట అన్యదేశ్యం కావటం విశేషం. 'నాగబు' అచ్చ తెలుగు మాట మాత్రం కాదు.

ఊళ్ళ పేర్లు వ్యక్తుల పేర్లు సంస్కృత ప్రాకృత శిలాశాసనాలలో క్రీ.శ. 575 కు పూర్వమే మనకు అనేకం కన్పిస్తున్నాయి. గ్రామ నామ పరిశీలనకు వ్యక్తి నామ పరిశీలనకు ఈ పేర్లు ఎంతగానో ఉపకరిస్తాయి. నామ విజ్ఞానానికి (Gnomastics) ఇవి ప్రయోజనకారులు. ఈ పేర్లలో తెలుగు మాటలున్న వాటిని పరిశీలిద్దాం :

క్రీ.శ. 200 సంవత్సర ప్రాంతానికి చెందిన ఆంధ్ర రాజుల బళ్ళారి మండలంలోని శ్రీ పులొమావి జంగిలి గుండు శాసనంలో వేపురకే' అని ప్రయోగించబడింది. ఆ రాజు మాక్య దోని దోని శాసనంలో కూడా 'వేపురకే' అని ప్రయోగించబడింది. ఈ పదంలోని తెలుగు మాట ఊరు' (ఎవేప + ఊరు) అనేది స్పష్టం. అత్తి వర్మ గోరంట్ల తామ్ర శాసనం (క్రీ.శ. 350) లో 'అన్తుక్కూర' పదం కన్పిస్తుండగా క్రీ.శ. 5వ శతాబ్దికి చెందిన విజయదేవరవర్మ ఏలూరు తామ్రశాసనంలో 'ఏళూర' ( ఎ వెళు+ఊర) శబ్దం కన్పిస్తోంది. ఆ కాలంలో 'ఊరు' శబ్దం గ్రామవాచిగా ఉండేది అని స్పష్టమవుతోంది.

క్రీ.శ. 385 కు చెందిన రెండవ విజయస్కంద వర్మ ఒంగోడు దాన శాసనంలో ఒమ్ గోడు' అనే పదం ఉంది. ఇది ఒన్, కోడు శబ్దాల కలయిక వల్ల ఏర్పడ్డ శబ్దరూపం.

మాధవవర్మ ఈపూరు తామ్రశాసనం (క్రీ.శ. 495) లో కూడా వాడ పదం గ్రామనామంగా కన్పిస్తుండగా 4వ శతాబ్దికి చెందిన నందివర్మ కంతేరు, త్రామ శాసనంలో 'కురువాడా' 'ఊరు పేరు కన్పిస్తోంది. వాడ గ్రామవాచిగా ఆనాటికే ప్రసిద్ధి పొందింది. రెండవ సింహవర్మ (క్రీ.శ. 363-385) ఒంగోడు శాసనంలో 'కడాకుదురు' అనే ఊరు పేర్కోబడింది. క్రీ.శ. 538 కు చెందిన పృథ్వీమాలుని గోదావరి తామ్ర శాసనంలో చూయిపాక గ్రామ నామం పేర్కోబడింది. ఊళ్ళ పేర్ల చివర -పాకు ఉండటం మనం గమనించవచ్చు. క్రీ.శ. 350 కు చెందిన అత్తివర్మ గోరంట్ల తామ్రశాసనంలో 'తాన్టి కొన్త' అని పేర్కోబడింది. క్రీ.శ. 537కు చెందిన విక్రమేంద్ర వర్మ చిక్కుళ్ళ తామ్రశాసనంలో 'రావిరేవ, రేగొన్త' అనే ఊర్లు పేర్కోబడ్డాయి. క్రీ.శ. 390 కు చెందిన శాలంకాయన నందివర్మ పెదవేగి శాసనంలో 'అఱుతొఱె' ఊరి పేరు కన్పిస్తోంది. తొఱె, రేవ, రేవు పదాలకున్న అర్థం నేటి రేవు'. నీటి రేవు కల ఊరు అని అర్థం. క్రీ.శ. 5వ శతాబ్దానికి చెందిన ప్రభంజనవర్మ చికాకోల్ తామ్రశాసనంలో 'పారపల్లి'

పదం గ్రామనామంగా పేర్కొబడింది. 'పల్లి' పదం నేటికి చాలా ఊళ్ళ పేర్ల చివర ఉంది. క్రీ.శ. **475**కు చెందిన శాలంకాయన నందివర్మ పెద వేగి శాసనంలో 'కమ్బురాఞ్చెరువే' పేర్కొబడింది. ఇందలి కుమ్బురాఞ్చరువు గ్రామనామం. క్రీ.శ. **475**కు చెందిన అదే శాసనంలో 'చెఞ్చెరువ గ్రామే' అని పేర్కొబడింది. కమ్బురాఞ్చెరువు, చెఞ్చెరువులు తెలుగు మాటలే అని మనం దృఢంగా చెప్పవచ్చు.

సంస్కృత ప్రాకృత శాసనాలలోని పై గ్రామ నామ పదాల పరిశీలన వల్ల గ్రామ నామానుబంధాలుగా -ఊరు, -కుదురు, -కొన్థ, -కోడు, -చెఱువు, -పాక, -వాడ, -తొటె, -రేవ, -రేవు పదాంశాలున్నట్లుగా స్పష్టమౌతుంది.

క్రీ.శ. **4**వ శతాబ్దికి చెందిన అత్తివర్మ గోరంట్ల శాసనంలో 'కొట్టి శర్మ' అనే వ్యక్తి నామం, అదే శతాబ్దికి చెందిన విజయస్కంధ వర్మ ఒంగోడు శాసనంలో 'గోలశర్మ' అనే మరో వ్యక్తి నామం ప్రయోగించబడ్డాయి.

కొన్ని ప్రాకృత గ్రంథాలలో కూడా తెలుగు మాటలు ప్రయోగించబడ్డాయి. క్రీ.శ. **78**వ సంవత్సరానికి చెందిన శాతవాహనులలో 7వ వాడైన హాలుడు 'సత్తసఈ' అనే గ్రంథాన్ని సంకలనం కావించాడు. మహారాష్ట్ర ప్రాకృత గ్రంథమైన ఈ 'సత్తస ఈ' లో కొన్ని తెలుగు మాటలు కన్పిస్తున్నాయి.

'సత్తస ఈ' లో 11 చోట్ల 'అత్తా' శబ్దం ప్రయోగించబడింది. ఈ పదం ద్రావిడ శబ్దంగా ద్రావిడ వ్యుత్పత్తి కోశం (Dravidian etymological dictionary) లో ఇవ్వబడింది.

| | | |
|---|---|---|
| తమిళం | : | <u>అత్తన్</u> తండ్రి, పెద్దవాడు, హోదా కల వ్యక్తి; <u>అత్తె</u> <u>అత్తైవర్</u>, తండ్రి సోదరి, అత్త హోదా కల స్త్రీ; <u>అత్తాన్</u> అక్క భర్త, తండ్రి సోదరి; కుమారుడు, మేనమామ కొడుకు, బావమరిది; <u>అత్తి</u> అక్క; <u>అత్తో</u> ఆశ్చర్యార్థకం; |
| మలయాళం | : | <u>అత్త</u> తల్లి, తల్లి సోదరి; <u>అత్తన్</u> తండ్రి; |
| కన్నడం | : | <u>అత్త, అత్తె</u> అత్త ; <u>అత్తికె</u> అక్క; <u>అత్తిగె</u> వదిన; |
| తుళు | : | <u>అత్తె</u> అత్త; <u>అత్తిగె</u> వదినె; |
| తెలుగు | : | <u>అత్త</u> భర్త తల్లి, తండ్రి సోదరి, తల్లి సోదరుని భార్య |
| నాయకి | : | <u>అతి అన్</u> తండ్రి సోదరి |
| గదబ, ఒల్లారి | : | <u>అత</u>, <u>అత్త</u> తండ్రిసోదరి; |
| గోణ్డి | : | <u>అతీ</u> తండ్రి సోదరి |
| కుఇ | : | <u>అత, అతలి</u> అమ్మమ్మ లేదా నాయనమ్మ |
| కువి | : | <u>అత్త</u> అత్త |

సంస్కృతంలోని 'అత్తా' శబ్దం ప్రాకృత భాషలోని 'అత్తా' శబ్దమే. ప్రాకృత 'అత్తా' పదం తెలుగు నుండి అక్కడక్కడ అర్థ భేదాలతో గ్రహించబడిందే. సంస్కృతంలోని అత్తా శబ్దానికి ప్రయోగాలు అంతగా లేవు. సంస్కృతంలో ఈ అర్థంలో 'శ్వశ్రూ' శబ్దం ప్రసిద్ధం. అత్తా శబ్దం తెలుగు శబ్దమే.

ఉదరార్థకమయిన 'పొట్ట' పదం గాథాసత్తస ఈ లో 'పోట్ట' అని ప్రయోగించబడింది. ఇది ద్రావిడ శబ్దమని నిరూపితం (చూ. Dravidian etymological dictionary 397, 398). ప్రాకృతంలో ఉదరార్థంలో ఉన్న "పుట్ట, పోట్ట" పదాలు ద్రావిడ భాషా సంబంధులనటంలో సందేహం లేదు. ఈ శబ్దాలకు ఇండో-యూరోపియను భాషలలో సజాతీయ భాషా పదాలు

(cognates) లేవు. ప్రాకృత 'పోట్ట' తెలుగు మాట అని మనం నిర్ధారించవచ్చు. గాథాసప్తశతి (సత్తస ఈ) ఆంధ్రదేశంలో హాలుని చే సంకలనం చేయబడ్డ గ్రంథం కదా. దీనిలోని ద్రావిడ పదాలన్నిటినీ తెలుగు మాటలుగా స్వీకరించవచ్చు.

'సత్తస ఈ' లోని 'పీలు ఆ' పదం తెలుగు 'పిల్ల' నుండి ఏర్పడినదే. 'భోండీ' పదం సూకరి (ఆడపంది) అనే అర్థంలో 'సత్తస ఈ' లో ప్రయుక్తం. ఇది తెలుగు 'పంది' నుండి ప్రాకృతంలోకి ప్రతిదేయ పదంగా తీసుకోబడ్డదే.

ఈవిధంగా సంస్కృత ప్రాకృత శాసనాల ప్రాకృత సారస్వతంలోను క్రీ.శ. 575 కు పూర్వమే అనేకాంధ్ర పదాలు ప్రవేశించాయి.

## ఆ. ప్రాఙ్నన్నయ శాసన వాఙ్మయ యుగం (క్రీ.శ. 575 నుండి 1000 వరకు)

ధనంజయుని కలమళ్ల శిలాశాసనం కడప జిల్లా కమలాపురం తాలూకాలోని కలమళ్ళ గ్రామంలో లభించిన శిలాశాసనం. ఎరికల్ముత్తురాజు బిరుదు కల ధనంజయుడు రేనాటి పాలకులలో మొదటివాడు. ఇతడు క్రీ.శ. 575 నుండి 600 వరకు రేనాటి రాజ్యాన్ని పరిపాలించినట్లుగా ఆంధ్ర చరిత్ర విశదం చేస్తోంది. కడప జిల్లాలోని కమలాపురం తాలూకాలో ఉన్న కలమళ్ళలో ఒక దాన శాసనం ఇతని పరిపాలన కాలంలో వేయబడినట్లు ఈ కలమళ్ళ శాసనం స్పష్టపరుస్తోంది. బౌద్ధ భిక్షువయిన రేవణకాలు ప్రేరణ వల్ల చెనూరుకాజు, అతి కళా ఊరి ప్రజలు దానం చేశారు. ఆచార్య కోరాడ మహదేవశాస్త్రి గారు దీనిని తెలుగులో మొట్టమొదటి శాసనంగా పేర్కొన్నారు.

1. ................................
2. కల్ము (తు) రా
3. జు ధనంజ -
4. యుఱు రేనా
5. ణ్డు ఏళన్
6. చిఋమ్బూరి
7. రేవణ కాలు (పం)
8. పు చెనూరు (కాజు)
9. అ ఱి కళా (ఊ) రి
10. ణ్డ వారు (ఊరి)
11. ................................
12. ................................
13. ................................
14. ................................
15. ........................ (పఞ్చ) (మ-)
16. హా పాంతక స
17. (కు)

రెండో వైపు శిథిలం.

నకారానికి మారుగా ణ కారం ప్రత్యయస్థంగా ఉంది. లకారానికి మారుగా ళకార ప్రయోగం. ఏళన్ = ఏలన్. 'చెనూరు' కడప జిల్లాలో ఉంది.

## ధనంజయుని ఎఱ్ఱగుడిపాడు శిలాశాసనం :

కడపజిల్లా కమలాపురం తాలూకాలోని ఎఱ్ఱగుడిపాడు గ్రామంలో లభించిన శిలాశాసనం. ఎరికల్ముత్తురాజు బిరుదు కల ధనంజయుడు రేనాటి పాలకులలో మొదటివాడు. ఎరికల్ముత్తు రాజు అనేది రేనాటి చోళ పాలకుల బిరుదు. ఈ బిరుదుకు 'జ్ఞానేశ్వరుడు' అని అర్థం. ఈ ధనంజయుడు క్రీ.శ. 575 నుండి 600 వరకు రేనాటి రాజ్యాన్ని పరిపాలించినట్లుగా చారిత్రికులు విశదపరిచారు. కడపజిల్లాలోని కమలాపురం తాలూకాలో ఉన్న 'ఎఱ్ఱగుడిపాడు' లో ఈ దాన శాసనం లభించింది.

ఎఱికల్ముత్తు రాజు బిరుదు కల ధనంజయుని కుండి కాళ్ళు (బౌద్ధ భిక్షువులు) కారణంగా (బౌద్ధ భిక్షువుల ప్రేరణచే) దు జయ రాజుల ముత్తురాజులు, నవప్రియ ముత్తు రాజులు, పల్లవ యువ రాజులు సాక్షిగా బ్రాహ్మణునికి ఇచ్చిన పన్నస. కుండి కాళ్ళు ఇచ్చిన పన్నస 24 మురున్తుర్కు నేల. ఇదా దాన శాసనం.

1. స్వస్తి శ్రీ ఎరిక-
2. ల్ముత్తు రాజుల్ల
3. కుణ్డి కాల్ము (ని) వబుకా-
4. ను ఇచ్చిన పన్నస
5. దుజయ రాజుల
6. ముత్తు రాజుల నవ-
7. ప్రియ - ముత్తు రాజులు
8. వల్లవ - దుక రాజులు శక్షి-
9. కాను ఇచ్చి (న) పన్నస

**రెండో వైపు**

10. కొట్టమ్బున పా-
11. ఱకు కుణ్డి కాళ్ళు-
12. ల ఇచ్చిన పన్నస
13. ఇరవది యాదినా-
14. ల్కు మఱున్తుర్కు నేల.

బౌద్ధ భిక్షువులను 'కుణ్డి పాదాః' అని వ్యవహరిస్తారు. 'గురుపాదాః', పూజ్య పాదాః, పితృ పాదాః' పదాలను బట్టి "కుణ్డి పాదాః" అనే సంస్కృత సమాసం ఏర్పడుతుంది. పాదాః = కాళ్ళు. కుండి కాళ్ళు అనేది సంస్కృత "కుణ్డి పాదాః" అనే దానికి Loan-translation. ఇటువంటి సమాసాలు (సంస్కృతాంధ్ర పదాల సమాసాలు) శాసనాలలో సాధారణ విషయం.

నిభ (సంస్కృతం) > నెపము 'కారణం'.

కొంత పరిమాణం కల స్థలాన్ని 'పన్నస' అంటారు.

పఞ్చాశత్ (సం.) > పణ్ణాస (ప్రా) > పన్నస

'పన్నస' పదానికి భూపరిమాణం అని అర్థం.
దుగరాజులు < యువరాజులు
పల్లవ (సం) > వల్లవ (గసడదవాదేశం కావచ్చు)
గోష్ఠ - (సం) > గొట్ఠ - (ప్రా) > కొట్టము (తె.)
కొట్టంబు = కుగ్రామం అని ఇక్కడ అర్థం.
నాల్కు = నాలుగు
సాక్షి పదానికి 'శక్షి' అని శాసనకారుని దోషం.

## తిప్పలూరి శిలాశాసనం :

శత్రురాజులకు వజ్రాయుధమ (పిడుగ) యిన, లెక్కించ తగ్గవాడయిన, ఉత్తమోత్తముడయిన ఎరికల్ముత్తు రాజు బిరుదు కల పుణ్యకుమార చోళ రాజుకు శుభం (మేలు, స్వస్తి) సంపద (శ్రీ) కలుగుగాక. చిర్పల్లియ రాజధానిగా చేసికొని రేనాటి దేశాన్ని పరిపాలిస్తూ తర్కపు ఔలకు చెందిన భారద్వాజ గోత్రుడయిన కిటేవురు కత్తి శర్మకు తిప్పలూరులోని పన్నసను (భూభాగాన్ని) పునః పుష్యమి కొండ కార్తీక అమావాస్య రెండో రోజు విదియ సోమవారం బృహస్పతి హోరా కాలంలో (దానంగా) ఇచ్చారు. ఇది చామణకాలుని ధర్మం.

ఈ శాసనం కడప జిల్లా తిప్పలూరులో క్రీ.శ. 625-50 మధ్య కాలంలో ఎరికల్ముత్తు రాజు బిరుదు కల పుణ్యకుమారునిచే వేయించబడింది. ఇది శిలాశాసనం, దాన శాసనం.

1. స్వస్తి శ్రీ ఎరికల్ల ముతు -
2. (రా) జు పుణ్యకుమారున్ఱు గణ్య-
3. మానున్ఱు మఱున్ఱ పిడుకు మదము-
4. ది తున్ఱు త్తమోత్తమున్ఱయిన వా
5. న్ఱు చిర్పలియ పటుకాను రేనాణ్డే-
6. ళు చు తర్క్కపుటోల పారదాయ
7. కి టేవురు కత్తి శర్మకు తిర్పలూ-
8. ర పనాశ కొణ్డ కా (ర్తి) య చీకు-
9. న బిదియ సోమవారమ్బు పుణ రు-
10. పుష్యమ్బు బ్రహస్వతి హోర కా -
11. ను ఏమ్బదియె చామణకాల ధ (-)

ఎరికల్ముత్తు రాజు బిరుదు చాలా మంది రాజులకు ఉన్నట్లు తెలుస్తోంది. 'చీకు' శబ్దంలో అరసున్న లేనట్లు ఈ శాసనం వల్ల తెలుస్తోంది. ప్రోలుకు పూర్వరూపం 'పుటోల' ఈ శాసనంలో కన్పిస్తోంది. ఱ కార ప్రయోగం ఆనాడు సర్వ సాధారణం.

మాలెపాడు తామ్రశాసనం

క్రీ.శ. 650-700 మధ్య కాలంలో సత్యాదిత్యుడు కడప జిల్లా మాలెపాడులో వేయించిన తామ్ర శాసనం. ఇది దానశాసనం. శ్రీ చోళమహారాజాధిరాజ పరమేశ్వర బిరుదాంకితులయిన విక్రమాదిత్య మహారాజు కుమారులైన కుమార విక్రమాదిత్యుల

కుమారులు కాశ్యప గోత్ర సంభవులు సత్యాదిత్య మహారాజు సిద్ధి వేయి (గ్రామాలను, జిల్లాలను, ప్రదేశాలను) రేనాటి ఏడు వేల (గ్రామాలను, జిల్లాలను, ప్రదేశాలను) పరిపాలిస్తూన్నారు. (ఆ సమయంలో) (ఆమహారాజు) కాశ్యప గోత్రోద్భవులైన కొమరి వాస్తవ్యులయిన బ్రాహ్మణులయిన రేవశర్మకు ఉత్తరాన చిఱుంబూరు ................ చెరోవైపు ......................... జుగిపాలాలు సరిహద్దుగా; దక్షిణాన ...................... అయిదు మమన్తురు నేలను (దానంగా) ఇచ్చారు. దీనిని (ఈ దానాన్ని) నిర్వహించినవానికి వేయి గుళ్ళను నెలకొల్పినంత, వేయి చెరువులను త్రవ్వించినంత, వేయి అగ్రహారాలను స్థాపించినంత పుణ్యం కల్గుతుంది. దీనికి విరుద్ధంగా ప్రవర్తించిన వారికి (దీనిని భంగం చేసిన వారికి) పుత్ర వధ, స్త్రీ వధ, గో హత్య (మొదలయిన) పంచమహాపాతకాలు చేసి వాడు పడే లోకంలో ఉంటారు.

## మొదటి ముఖం

1. స్వస్తి శ్రీ చోఱి మ-
2. హా రాజాధిరాజ ప-
3. రమేశ్వర విక్రమాది-
4. త్య సక్తికొమరవి
5. క్రమాదిత్యుల కొడుకు-
6. ళ్ కాశ్యప గోత్రు
7. (న్డు) సత్యదితున్డు సిద్ధి-
8. వేయు రేనాణ్డు ఏఱు (వే-
9. ల) ఏళుచుని కొ (మ-
10. రి) పార రేవ శ-
11. మ్మన్ కాశ్యపగో-
12. త్రినికి ఇచ్చిన
13. ...................... చిఱుమ్బూరి ఉత్త-
14. ...................... శ తూర్పున దిశ
15. ....................... (డు) జుగ్గి పొలగ (రు)-
16. సు ద (క్షి) న (దిశ)
17. ........................ పాఱ (మ)

## రెండో ముఖం

18. ఏను మఱుత్రుగా-
19. ను తాగిరి దేని
20. సల్పిన వానికి
21. వే గు (ళ్) ళ వు వేసె-
22. ఱువుళు వేవాన్టా

23. ఋ్లు నిల్పినం పుణ్యమ్బు
24. దీనికి వ(క్రమ్బు
25. వచ్చు వన్ట పు(త్రన-
26. ద్య స్త్రీ వద్య (గోవ) -
27. ద్య పఞ్చమ (హా)
28. పాతక ఞ్చేసి (న)-
29. వాని లోకమ్బు
30. నున్డు వాన్టు.

శ్వాసన ప్రథమ పాదంలోనే 'చోఱి' లో 'ఱి' కార ప్రయోగం. 'కొడుకుళ్' లో ళ కారం బహువచన ప్రత్యయం.

'ఏఱు' సంఖ్యావాచకమయిన 'ఏడు' కు పూర్వరూపం. మూ.ద్రా. ఏఱ్. రెండు అచ్చుల మధ్య ఉండే 'ఱ' కారం తెలుగులో 'డ' కారంగా మార్పు చెందుతుంది. ఇది ధ్వని పరిణామం. శాసనాలలో తెలుగు పదాల ప్రాగ్రూపాలు లభిస్తాయి.

గరుసు పదానికి హద్దు, మేర అని అర్థం.

"ఏక భోగంబు గాఁగ నేలేఱుగరుసు" అని శ్రీనాథ మహాకవి (భీమఖండము 5 ఆ - 85)

**కొరవి శిలాశాసనం :**

వరంగల్లు జిల్లా కొరవిగ్రామంలో క్రీ.శ. 892-922 మధ్యకాలంలో మొదటి చాళుక్య భీముడు వేయించిన దాన శిలాశాసనం. ఈ శాసనం అసంపూర్ణమని తోస్తోంది. శ్రీ విక్రమాదిత్య నృపతి జ్యేష్ఠ తనూజునికి కుసుమాయుధుడు అని పేరు. ఈ రాజు బలపరాక్రమాల వల్ల 'చాళుక్య భీముడు' అనే బిరుదు కల్గింది. చాళుక్య భీమ బిరుదాంకితులలో ఇతడు మొదటివాడు. కాబట్టి చాళుక్య భీమ I అని ఈ రాజును చారిత్రికులు వ్యవహరించారు. ఇతడు పరాక్రమశాలియే అని ఈ శాసనాన్ని బట్టి మనకు విశదమవుతోంది. కుసుమాయుధుని పెద్దకొడుకు దాత, కృతజ్ఞుడు, శౌర్యశాలి.

శ్రీ విక్రమాదిత్య నృపతి జ్యేష్ఠ కుమారుడు, నిష్కళంక మన్మథునికి, వేంగీ రాజ్యాధిపతికి, అనేక శత్రురాజులను మర్దించినవానికి, కుమార బల్లహుని హస్తగతమయిన రాజ్యాన్ని పునః స్వాధీనపరచుకొన్న కుసుమాయుధుడు చాళుక్యభీమ బిరుదాంకితుడై ఖడ్గ సహాయుడై కంటెను (విజయ చిహ్నంగా) ధరించి రాజ్యాభిషిక్తుడై మంచికొండ నాడు మొదలయిన వేగి దేశాన్ని విష్ణువర్ధన సహాయుడై సగం రాజ్యాన్ని పరిపాలిస్తున్నాడు.

ఈ సమయంలో చాళుక్యభీముని పెద్దకొడుకు, శత్రురాజులను జయించి పాదాక్రాంతులను చేసుకొన్నవాడు చాళుక్య భీముడు II అనే పేరుతో రాజ్యం చేస్తూ, ఇష్ట విషయ కామోప భోగాలను అనుభవిస్తూ సుఖంగా ఉన్నారు. ఒక రోజు ఆ రాజు కొరవి నల్ల మెఱెయ కొడుకు పెద్దనను రప్పించి "నీవు నా ప్రాణ స్నేహితుడవు. నీవు చేసిన ఉపకారానికి నేను ప్రత్యుపకారం చేయాలి. నీకేమి కావాలో కోరుకో" అని అడగగా పెద్దన "నీకు కల సంపద అంతా నాదే. ఇంకా నాకేమి కావాలి? అయినప్పటికి నన్ను కోరుకొమ్మన్నారు. కాబట్టి నాకు కొరవి గ్రామాన్ని ఇవ్వండి" అని కోరుకొన్నాడు. ఈ లోగా ఆ ప్రభువు మరణించగా అతని తమ్ముడు మహాపరాక్రమశాలి చాళుక్య వంశాలంకారుడు రాజ్యాభిషిక్తుడై అన్న మాట ప్రకారం పెద్దనకు కొరవి గ్రామాన్ని దానం చేశాడు. ఆ సందర్భంగా శిలా స్తంభాన్ని ప్రతిష్ఠించాడు. ఈ రాజు చెరువులు తవ్వించాడు. చెరువులను రక్షించిన వారికి పూడిక తీయించినవారికి ఇరవై ద్రమ్మల్ని, అరవై ద్రమ్మల్ని కానుకగా ఇవ్వాలని, పాడు చేసిన వారి నుండి ద్రమ్మల్ని వసూలు చేయాలని నియమం ఏర్పరిచాడు.

## మొదటి ప్రక్క

1. శ్రీ విక్రమాదిత్య నృపా
2. గ్ర తనయుణ్డయ్ను చాళుక్య
3. భీమనకు శౌచ కన్దర్పు
4. నకు వే (జ్) గీశ్వరునకు రన
5. మర్దన్వయ కుల తిలకు
6. ణ్డయ్ను కుసుమాయు ధుణ్డుగ
7. మర బల్లహుని కన్త ప్రాప్త
8. మ్బయ్ను రణ మద్దన్ కణ్ఠియ (ం) దన
9. భుజవీర్యబల పరాక్ర
10. మమ్బున న్దెచ్చి కణ్ఠియజ్గట్టి
11. పట్టమ్బెత్తి ఖత్గిసహాయు
12. ణ్డె నేల యెల్లంగావంబుని
13. మఙ్చి కొణ్డనాణ్డాదిగ
14. వేజ్గి దేసము విష్ణువ
15. ర్ధను తోనర్ధ రాజ్యమ్బుసే
16. యుచున్న కుసుమాయుధుపె
17. ద్ద కొడుక నేకరిపున్నపతి
18. మణి మకుట మకరికా
19. కషన మస్పణిత చరణయు ......
    విన్దమయమ్మ కట్టి
20. పట్టమ్బు గావంబుని ధ
21. ర లేలే రాముణ్డె తన చె
22. తి వాల తోడు గాననుంగు
23. గోణం గణ్డ ను పేరితో జ
24. ళుక్య భీమణ్డు న్ద గు (ద?)

## రెండో పక్క

25. గల కలావర్తమ్బు రా
26. జ్యమ్బు సేయుచున్ ఇష్టావి
27. షయ కామోప భోగమ్బుల
28. నుభవించుచు సుఖంబు
29. ణ్డి యొక్క నాణ్డు కొరవి నల్ల
30. మెఱయ కొడుకు పెద్దన

31. రావించి నీవు నా ప్రాణ స
32. మానుణ్డవయిన చెలివి (నీ)
33. చేశిన యుపకారంబు నా
34. కు బత్యుపకారమ్బు సేయ
35. వల యుంగాన నీ కేమి వ
36. లయు దానివే
37. ణ్డి కొమ్మనిన (నీ)
38. శ్రీ నాకెల్లకు గల దేమి లే
39. కున్న వేణ్డి కొణ్డుమయినను
40. బరోపకారంబు పొణ్డెనా
41. ని కొరవి యన్న దిముదు
42. గొణ్డ స (ల్కు) ల కుల సన్న
43. గాలమ్బున ........... (లో)
44. కాంతరితుణ్డై చనిన నా
45. తని తమ్ముణ్డు సకల (లో)
46. కాశ్రయ మణి కణక (ము)
47. క్తాలంకార చలుక్య కు (లో)
48. ద్ధ వేసి తగ చలుక్క పి

## మూడోపక్క

49. సంటానెగల్ల శ్రీ నిరవ
50. ద్యుణ్డ నేక సమర స (ం) ఘ
51. (ట) న భుజాసి భాసుర
52. ణ్డై తమ యమ్మ రాజశ్రీ
53. కెల్లం దాన యదు హుణ్డై
54. చేకొని నిల్చి భూమ సొలు
55. కియన్ద నేక వస్తు వా
56. హనోత్సవ (ం) బుల్ వడయు
57. చు తమయ్మ గోణ (ం) గయ్యె
58. చేసిన ధమ్మున్ వులు నస
59. ంబువు నెగఋవు గావను
60. రక్షింపను వలయునేని
61. చేకొని కొరవి కిచ్చినా
62. స్తితి సల్చి శిలాస్థ మ్బ (ం)

63. బు బ్రతిష్ఠి (ం) చి భీమాశ్వ
64. ర (ం) బునునాతని కొట్పించి
65. న చెఱువులు మఱియు యె
66. న్వియె నినా తని చేయంబడి
67. ........................... వలది అ ...................
68. ఇచ్చిన స్తితి యు పఱియలా
69. యు (ం) చేయు దెరెయంబు జి
70. ట్టరి యల్లమ్ దక్కి చాంబొడి
71. చిన నాట యిరువది ద్ర
72. మ్మలు మన (ం) బొడిచిన
73. నరువది ద్రమ్మలు
74. అక్కలకు కఱ కూలి
75. లేదు

## నాలుగో పక్క

76. ముక్కు దఱి గినను చఱి
77. చి నాను చురియు వెరికినా
78. ను ము (వలా) ట్చి లినాను ఱంకాది
79. నను ఇరవాద్యది ఎనూ (ం)
80. ద్రమ్మలు మాణిసి చేసినా
81. దోషంబునకు వాని జీవిత (ం)
82. బ దణ్డువు వరియార (ం) బ (ం)
83. బు పడువర (ం) బు వెల్లార (ం)
84. బపు ఎర గద్యాణ (ం) బు పే
85. రామణి పున్నమ నాణ్డు ఏ
86. పూరు (ం) ద్రమ్మలరిపె
87. ట్టి సుఖ (ం) బు మనువారు
88. నాయకుణ్డయ్ను కాపులయ్ను
89. వెర రా(జు) లు జొచ్చి మ
90. ణ జనదు (యి) స్తితియఱి
91. సి ల్కొన్న రాజుల్ గలరేని
92. యు (యీ) స్తితి యడ సిన కవ
93. ణ సక ఇన్డు మన్నక (ం) పు

94 నుంచి 100 వరకు న, ణ ల భేదం పాటించబడలేదు. 'ర న' పదం ర ణ కుమారుగా ప్రయుక్తం.

కణ్ఠికా సంస్కృత శబ్ద భావం కణ్ఠి ఆ (పా) () కణ్ఠియ (తె.) 'కంటె' అని అర్థం. ఆభరణ విశేషం. ఆనాడు వీర చిహ్నం. 'ఖఙ్గ' శబ్దాన్ని 'ఖ ఙ్గి' గా చెక్కటం విలోమ లేఖనానికి 'ఙి' కార వ్యాప్తికి నిదర్శనం.

'మఞ్చి కొణ్డ, నాణ్డు, వేణ్డి' పదాల పరిశీలన వల్ల ఆనాటి వర్గ పంచమాక్షరాలు పూర్ణానుసారానికి మారుగా వాడబడేవి అనే విషయం స్పష్టపడుతోంది. ఈ శాసనంలో నీవు నా ప్రాణ సమానుణ్డ వయిన చెలివి'' మొదలయిన సంభాషణలను యథాతథంగా పేర్కోవటం విశేషం. దానాన్ని రక్షించిన వానికి బహుమానాలివ్వటం, అతిక్రమించిన వారిని దండించటం ఆ రోజుల్లో ఉండేది.

"శౌచకన్దర్పునకు, అనేక రిపు నృపతి మణిమకుట మకరికా కషన మసృణిత చరణ, ఇష్టా విషయ కామోప భోగమ్బులు, సకల లోకాశ్రయమణి కణక ముక్తాలంకార చలుక్కకు లోద్ధ ........... వంటి స త స సంస్కృత సమాసాలు ఈ శాసనంలో ఉన్నాయి. 'గద్యాణము' అనేది ఆనాటి నాణెం.

### అద్దంకి శిలాశాసనం :

పద్యశాసనాలలో ఇది మొదటిది. ఈ శాసనాన్ని తూర్పు చాళుక్య వంశీయుడు సుప్రసిద్ధుడయిన గుణగ విజయాదిత్యుని ప్రథమ రాజ్య సంవత్సరం నాటిది. ఈ రాజు క్రీ.శ. **848** నుండి **892** వరకు పరిపాలించటం చేత ఈ శాసనం క్రీ.శ. **848** నాటిది అని చెప్పవచ్చు. ఈ రాజు రాజధాని బెజవాడ. ఈ శాసనంలో పరమ మాహేశ్వరుడయిన పండ రంగడు ప్రస్తుతించబడ్డాడు. పండ రంగడు తన భూపాలకుడు పట్టాభిషిక్తుడయిన సంవత్సరంలోనే తాను సైన్యాధిపతియైనట్లు, సామంత సైన్యంతో బోయరాజుల కోటలు పంద్రెండు పట్టుకొని వేంగీ రాజ్యాన్ని విజృంభింపచేసి, త్రిభువనాంకుశుల (అంటే త్రిభువనాంకుశ బిరుదు కల వేంగీ చాళుక్యుల) పతాకను నిలిపెననియు కట్టెపు దుర్గాన్ని పాడు చేసి కందుకూరును మెచ్చి బెజవాడతో సమానమైన పట్టణంగా చేశాడని ధర్మవరంలో ఆదిత్య భట్టారకులకు భూదానం చేశాడని ఈ శాసనంలో తెల్పబడింది. ఈ దాన భూభాగాన్ని రక్షించిన వారికి అశ్వమేధ ఫలం. పండ రంగడు మహాబల పరాక్రమశాలియై గుణగ విజయాదిత్యుని ఆజ్ఞప్తిగా ఉండి ఆతని శాసనాల్ని అనేకం వేయించాడు. ఈ శాసనానికి పండరంగడు ఆజ్ఞప్తి. రాజు గారి ఆజ్ఞలను శాసన మూలకంగా అమలుపరిచేవాణ్ణి 'ఆజ్ఞప్తి' అని వ్యవహరిస్తారు.

పట్టంబుగట్టిన ప్రథమంబు నేణ్డు
　　బలగర్వ మొప్పంగ ఁబై లేచి సేన
పట్టంబు గట్టించి ప్రభుఁ బండ రంగుఁ
　　బంచిన సామంత పడువతోబోయ
కొట్టముల్ పంద్రెణ్డు గొని వేంగి నాఁటి
　　గొఱల్చియ త్రిభువనాంకుశ బాణ నిల్పి
కట్టెపు దుర్గంబు గడు బయల్సేసి
　　కందుకూర్బెజవాడ గాలించె మెచ్చి

### గద్యం :

పండ రంగు పరమ మాహేశ్వరుండు ఆదిత్య భట్టారనికి ఇచ్చిన భూమి ఎనుబొది పుట్ల ఆఖ్ల పట్టు నేల ధర్మ పురంబున ధర్మువులు వీని రక్షించిన వారికి అశ్వమేధంబున ఫలంబగు.

3 ఇంద్రగణాలు 1 సూర్యగణం మళ్ళీ 3 ఇంద్రగణాలు 1 సూర్యగణం ఉండి 3,5,7 గణాల ఆద్యక్షరాలు యతి స్థానాలుగా కల ప్రాస నియమం కల 4 పాదాల పద్యం 'తరుర్కోజ'. ఇదే మొదటి తెలుగు పద్యం, మాత్రాగణ ప్రధానమైనది.

'పడువ' శబ్దానికి సేన అని అర్థం.

కొట్టము శబ్దానికి 'కోట' అని అర్థం.

కొఱిల్చియ = నశింపచేసి ఈ పదాన్ని (ల్చిని) తేల్చి పలకాలి.

## యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనం :

ఈ శాసనం కృష్ణా జిల్లా విజయవాడ శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో భద్రపరచబడి ఉన్న నాపరాతి (పాలరాతి) మీద చెక్కబడి ఉన్నది. ఈ శాసనం క్రీ.శ. 898 సంవత్సరంలో యుద్ధమల్లుడు వేయించాడు. ఈ శాసనంలో అయిదు మధ్యాక్కర పద్యాలున్నాయి.

మొదటి మధ్యాక్కరలో యుద్ధమల్లుని ప్రశంస ఉంది. చాళుక్య భూ వల్లభుడయిన యుద్ధమల్లుడు నృపాంకుశాత్యంత వత్సలుడనీ, సత్య శివుడనీ, ప్రఖ్యాత విఖ్యాత కీర్తి అనీ, ప్రస్తుత రాజాశ్రయుడనీ, త్రిలోకాభరణుడనీ సకల వస్తు సమేతుడనీ ప్రశంసించబడ్డాడు. రెండో పద్యంలో ఈ యుద్ధ మల్లుడు బెజవాడలో కుమారస్వామికి గుడిని దానికి చేర్చి ఒక మఠాన్ని కట్టించాడనీ, ఈ మఠంలో శైవులే కాని మరెవరూ ఉండకూడదనీ ఒక వేళ ఎవరైనా దీనికి వ్యతిరేకంగా ఉంటే వారు కాశిలో హత్య చేసినంత పాపాన్ని పొందుతారనీ ఉంది. ఎవరైనా ఈ ఒట్టును మన్నింపకుండా (మఠంలో) నివసిస్తే, దేవస్థానాధికారులును రాజును వాళ్ళను వెళ్ళగొట్టాలి. ఈవిధంగా వెళ్ళగొడితే అశ్వమేధ ఫలాన్ని, ఉపేక్షిస్తే లింగాన్ని నాశనం చేసిన పాపాన్ని పొందుతారు అని మూడో మధ్యాక్కరలో ఉంది. ఒకానొక సమయంలో కుమారస్వామి చేబ్రోలు నుండి బెజవాడ జాతరకు వచ్చి బెజవాడను చూచి అన్ని చోట్ల కంటె ఈ ప్రదేశమే బాగుందని ఇక్కడే ఉండగా దీన్ని తెలుసుకున్న యుద్ధమల్లుడు కార్తికేయునకు (కుమారస్వామికి) గుడిని మఠాన్ని కట్టించాడని నాలుగో పద్యంలో రెండో పద్యంలోని విషయాన్నే వివరణాత్మకంగా చెప్పబడింది. మూడో పక్క ఉన్న అయిదో పద్యంలో బెజవాడకు అలంకారంగాను, రక్ష గాను తన తాతమల్లపరాజు కట్టించిన గుడికి కలశమెత్తించినట్లు యుద్ధమల్లుడు ముఖ మండపమో గోపురమో కట్టించినట్లుంది. నాల్గో పద్యం తర్వాత కొంత అస్పష్ట వచన భాగం ఉంది. తన ధర్మ మెడఁబడి కాచు నృపులకు ..... " అని శాసనం అసంపూర్ణంగా ముగిసింది.

1. స్వస్తి నృపాంకు శాత్యన్తవత్సల సత్యత్రిణేత్ర
   విస్తర శ్రీ యుద్ధమల్లుఁడనవద్య విఖ్యాత కీర్తి
   ప్రస్తుత రాజాశ్రయుండు త్రిభువనాభరణుండు సకల
   వస్తు సమేతుండు రాజ సల్కి భూవల్లభుడర్ధి

2. పరగంగ బెజవాడ ఁగొమరసామికి భక్తుఁడై గుడియు
   నిరుపమ మతినృపధాముఁడెత్తించె నెగి దీర్చె మఠము
   గొరగ లాకొరులిందు విడిసి బృందంబు గొనియుండువారు
   గరిగాక యవ్వారణాసి వ్రచ్చిన పాపంబుగొంద్రు

3. వెలయంగ నియ్యొట్టు ఱిస్సిమలినురైవిడిసిన ఁబ్రోలఁ
   గల తాన పతులను రాజు పట్టంబు గట్టిన పతియు
   నలియఁ బైవారల వెల్వరించిన నశ్వమేధంబు
   ఫలముపేక్షించిన లింగమఱిసిన పాపంబు దమకు

4. జననుత చేబ్రోల నుండి బెజవాడ జాత్రకు వచ్చి
త్రినయన సుతుఁడొండు సోటుమెచ్చక తివిరియిన్నెలవ
యనఘుండు సేకొని యిందు ప్రత్యక్షమైయున్న నిచ్చి
గని మల్లఁడెత్తించెగుడియు మఠమును గార్తికేయునకు

5. రమనతో బెజవాడకెల్ల బెడఁగును రక్షయుంగాను
న్దమ తాత మల్లపరాజు వేటెలు దాను ఁగట్టించెఁ
గ్రమబుగ దానికి కల శబిడ్డట్లుగా మొగమాడు
వమరంగ శ్రీయుద్ధమల్లు ఁడెత్తించె నమిత తేజుణ్ణు.

2 ఇంద్రగణాలు 1 సూర్యగణం మళ్ళీ 2 ఇంద్రగణాలు 1 సూర్యగణం కలిగి 5వ గణం మొదటి అక్షరం యతిగా కలిగి ప్రాసనియమం కలిగి 4 పాదాలతో ఉన్నది మధ్యాక్కర.

"అలయుద్ధమల్లు పనుపునఁ
దెలుఁగున మధ్యాక్కరలను దెలిపెను దొలిదా
నిల శ్రీపతి పండితకవి

లలితగతిన్ విజయనగర రామయలింగా" అనే పద్యం వల్ల యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనాన్ని శ్రీపతి పండితుడు రచించినట్లు తెలుస్తోంది.

'అఱిసిన, ఱిస్సి" పదాల వల్ల ఱ కార ప్రాచుర్యం ప్రస్పష్టం.

## చాళుక్య భీమమహారాజు ధర్మవర శిలాశాసనం :

వేంగీ రాజ్యాన్ని పాలించిన పూర్వచాళుక్య రాజులలో 'విజయాదిత్యుడు' అనే బిరుదు ధరించిన వారిలో చాళుక్య భీమ మహారాజు మూడోవాడు. ఈతడు పట్టాభిషిక్తుడైన మొదటి సంవత్సరంలో అంటే క్రీ.శ. 897 లో పండ రంగనికి సైన్యాధిపతిగా నియమించాడు. ఆ పండరంగడు కన్నర భూపతిని ఓడించినట్లు, సంకిలుని గర్వభంగం కావించినట్లు, చోడ ప్రభుని రక్షించినట్లు, కిరణపురము, డహల నిరుతము, తఱెనాడు, అచలపురము మొదలయిన ప్రదేశాలలో ప్రవేశించినట్లు ఈ శాసనాన్ని బట్టి తెలుస్తోంది. ఈ శాసనాన్ని చాళుక్య భీమమహారాజు నెల్లూరు జిల్లా ధర్మవరంలో లభించింది. ఈ శాసనంలో పండరంగని శౌర్యం ప్రస్తుతించబడింది. ఈ శాసనంలో సీసపద్యం ఉండటం విశేషం.

1. స్వస్తి సర్వలోకాశ్రయ ...............(క్య) భీమమహారా (జు లవి)
2. జయ రాజ్యస (ం) వత్సరమ్బు ............... (యే) నగునే (ణ్డి) ఉత్త (రా) యన స (ంక్రా)
3. (న్తి) స్తితి ధమ్మాన్‌పురమ్మున ............ (స్వస్య) నేక గు(ణ) గణాలంక్రిత (స)
4. (మ) స్త మహిమణ్డల ప్రకాశితకీర్తి శ్రీమాత్ పణ్డరంగు
5. న్నేలు నలరామ విభతో గతినెడరి (నతో) యలనడవిసా (న్పె) లోహస (నం)
6. బెక్కి రాహునునొడిచిన వల్లభుకొల్పున
నెల్ల నెఱుంగ కన్నరా భూ (పతి)

7. వెన్నాజి లోంజూపెసంకిలాణ్డును
(జే) ని (బి) (౦క) ముడి (సె) (ద) ణ్డు వై వచ్చిన (బెణ్డై)

8. (న) చో, జినింజేకొనికాచె బూ (లోకం)
బెఱుంగ కిరనపురము దహలని

9. రుతమ్బు దలెనాణ్డున చలపురము
(సొ) చ్చె నచలితుణ్డు వల్లభు

10. ణ్డు గుణకెనల్లుణ్డు (వచ్చి) (నం)
బణ్డరంగ చూరె పండరంగు
(నాబ) ర (గి)

11. న రెయమణెమె నాన్ని నల్లాతణ్డయ్ను
అయ్యనరాజు తమ్ముణ్డు బెజెయ

12. రాజు ఈపురము నీ శానంబున
గుడి నిల్పె నడియ సేయకున్న సే
.............................
ఈ శాసనంలోని సీసపద్యం
"............................ నలరామ విభుతోడ
నెడరిన బోయలనడవి సొన్పె
లోహసనం బెక్కిరాహనునొడి చిన
వల్లభు కొల్పున నెల్లనెఱుఁగ
కన్నరా భూపతి వెన్నాజిలో ఁజూపె
సంకిలాండ నుఱేని బికముడిసె
దండువై వచ్చిన బెండైన చోడుని
చేకొని కాచె భూలోకమెఱుఁగ
కిరణపురము దహల నిరుతంబుదలెనాఁడు
న చలపురము సొచ్చెన చలితుండు
వల్లభుండు గుణకె నల్లుండు పంచిన
పండరంగు చూరె పండరంగు

ఎడరు పదానికి మీరు, అతిక్రమించు అని అర్థం. తమిళంలోని ఇడర్ పదానికి కన్నడంలోని ఎడఱు పదానికి ఇదే అర్థం. కన్నర భూపతి రాష్ట్రకూట చక్రవర్తి ఐన ఇమ్మడి కృష్ణరాజు. సంశిలుడు దాహల పురాధిపతి. మధ్య పరగణాలలోని బుందేల్‌ఖండ్ ప్రాంతాన్ని దహల / దాహల దేశంగా పేర్కొంటారు. కిరణపురం మధ్య పరగణాలలోని బాలేఘాట్ జిల్లాలో ఉంది. నిరుతంబు, తలెనాడులు ఎక్కడివో ఇంకా గుర్తించలేదు.

**విరియాల కామసాని గూడూరు శిలాశాసనం :**

ఈ శాసనంలో పేర్కోబడ్డ బేతరాజు కాకతీయ వంశంలో తొలిరాజు. ఈతని కాలం క్రీ.శ. 1000 సంవత్సరాల ప్రాంతంగా చారిత్రికులు నిర్ణయించారు. బేతరాజు రాజ్యం శత్రురాజులచే ఆక్రమించుకోబడగా విరియాల కామసాని తన కొడుకయిన సూరభూపతి సాయంతో బేతరాజును పునఃప్రతిష్ఠితుణ్ణి చేసింది.

1. అనుపమ దుర్జయాన్వయసుధాబ్దినేకులు రాజనందనుల్
సనినఁబొరంటి వెననఁడను సంభవు ఁడయ్యెనతి ప్రసిద్ధుఁడై
వినుత విరోధి మండలిక వెన్నఁడు వెన్నఁడు వోలె వానికిన్
ఘనుఁడగు నెఱ్ఱిభూపతిజగద్విదితుండు దయించెఁగీర్తితో

2. భావిత కీర్తి యాతనికి ఁబాండవమధ్యమ భీముఁడోయనం
గావిరియాల భీమనృపఘు స్మరుఁడై జనియించె వానికిన్
భూవినుతుండు మండలిక భూషణుఁడెఱ్ఱి నరేంద్రుఁడుత్తమ
శ్రీ వినుతుండు బంధుజన సేవ్యుఁడు దావినుతించె నున్నతిన్.

3. అతఁడని బొట్ట బేతవసుధాధిపు ఁజేకొని, వాని వైరిను
ద్ద్రితముగ ఁజంపియాకొరవి దేశము నందు ప్రతిష్ఠ సేసిత
త్తనయురు పేరు పోడ గలదాయము బిట్టరగద్యనంబున
ప్రతిముఁడు వాని (ఁదా) మొగుడు పల్లియు పంద్రెడునేలు నిప్పుడే

4. అరుదగునట్టి యెఱ్ఱినృపునంగన కామమసాని యొక్కమే
ల్గరుదని భేతభూవిభుని ఁగాగతివల్లభుఁభిన్నవానిఁదాఁ
బరఁగఁగఁజేతఁబట్టి ఘనుబల్లవరాయని యన్వయాబ్జ భా
స్కర విభు చక్రవర్తి గని కాకతినిల్పుట కోటి సేయదే.

5. కారక కాలుఁడై పడసె ఁగాడయనాయకుఁజంపె సూరఁడ
న్వేలుపుఁగొండ రవ్వనృపువేలుపు గొండననిల్చి వానిచే
మేలుగ మూడముప్పయిని మేలుగ నేరెడు బోదెపాడునుం
మేలుగ టేకుమావడులు మేలుగ రెండెయరాజు సంగడై
సూత్ర ధారికొమ్మోజన బరహం ఆడ
శ్రీశ్రీ అడవగట్టు దేవరకు, జేను.

ఈ శాసనంలో రెండు ఉత్పలమాలలు మూడు చంపకమాలలు ఉన్నాయి. ఈ పద్యాలు తెలుగులో ప్రసిద్ధాలు.

**3వ పద్యంలోని ప్రాసచింత్యం**

**వేంకయ్య చోడని దొంగలసానిశాసనం :**

'దొంగల సానికనుమ' అనేది ఒక ప్రాంతనామం. వేంకయ్య చోడడు ఈ శాసనాన్ని వేయించాడు. ఇది క్రీ.శ. 950వ సంవత్సరంలో కడపజిల్లాలో దొంగలసాని ప్రాంతంలో లభిస్తోంది. వేంకయ్య చోడుడు రేనాటి చోళులలో ప్రసిద్ధుడు.

శత్రురాజులకు అంకుశమయిన వాడు, కరికాల చోళపాదపద్మ విహితలోచనుడయిన త్రిలోచనాది రాజులచే నిర్మింపచేసిన కరికాలుని వంశరత్నమయిన వేంకయ్య చోఱ మహారాజు పట్టాభిషిక్తుడయిన నలభై ఒక్క సంవత్సరంలో చైత్రమాసం అష్టమి ఆదివారం నాడు కుఱువ భట్టారకునకు కరరహితంగా (ఏ పన్నూ లేకుండా) ఆ రాజు (అన్ని పన్నులను మినహాయించి) పడమట కొండ ఉత్తరాన కురువు డొంక, తూర్పు దక్షిణ దిక్కులలో రెండు రేవులు సరిహద్దులుగా కల మధ్యభాగంలోని భూమికి (నేలను) దానంగా ఇచ్చాడు. రాజుకు స్వస్తి.

నిష్కళంకమయిన ఓర్పు కల టెంకణాదిత్య కొమర భీమ బిరుదాంకితుడయిన వేంకయచోఱ మహారాజు ధర్మం (దానం) ఆచంద్రార్కతారకంగా వర్ధిల్లుగాక.

వారణాసిలో (శివలింగాన్ని) భగ్నం చేసినప్పుడు శ్రీపర్వతంలో లింగాన్ని నాశనం చేసినప్పుడు కలిగే పాపం కల్గుతుంది.

## మొదటిపక్క

1. స్వస్తి (విజయచోడ) చర (ణ సరోరు)
2. (హ) విహితవి (లోచన త్రి-)
3. లోచన ప్రముకాకిల (ప్రి-)
4. ధివీశ్వర కారిత కావేరీ- (తీ)
5. రకరికాల కులరత్న ప్రదీపా -
6. హితాంకుశ శ్రీ వెంకయాచోఱ
7. మహారాజుల పట్టం(బు) గట్టిన
8. ప్రవర్ధన్ మాన విజయ రాజ్యసం
9. వత్సరమ్బుల్ నళ్వాద్యది యొకొ-
10. టి యగు నేణ్టి చిట్టది పెం
11. పునందష్టమియు ఆదిత్య-
12. వరంబు నాణ్డు కుఱువ
13. భటరికి రెణ్డు ఱేవులు
14. పొలగఱుసు గాను
15. పడుమటన్ గొణ్డ (యు) గ-
16. రుసు గాను ఉత్తరంబున నే (ల)
17. కు గరువ డొంక లోపలినే
18. ల యెల్ల సర్వపరిహారువు ఇచ్చె
19. శ్రీ వెంకయాచోఱ మహ
20. రజు తెంకణాదిత్యున్డు కొమరు
21. ర భీముణ్డు పుసిఇల్ల ధాత్మి
22. నీ ధమ్మన్ మాచన్ద్రార్కతారకంబున
23. వా (ర్ధిన్లుచునుణ్డు)

## రెండో పక్క

24. ................................
25. ................................
26. వాణ్డు .....................
27. వాణ్డు బరన (సి) .................... టి
28. న వాణ్డు శ్రీ పబ్బన్ తంబు (న) -
29. ంగల లింగంబులనటి (సి)
30. (న) వాణ్డు - (నురుముర్కు)
31. న్నను గలణ్డు ఇస్త -
32. నమ్బు గలవారు ఈసా-
33. నశివులు

34 నుండి 37 వరకు imfrecatory verses in Sanskrit

ఈ శాసనంలో అక్షర దోషాలు ఉన్నాయి.

ప్రముకాకిల (తప్పు) ప్రముఖాఖిల (ఒప్పు)
ప్రవద్దన్‌మాన (తప్పు) ప్రవద్దన్‌మాన (ఒప్పు)

ఈ శాసనంలో చోఱ పదంలో ఱ కారం ఉంది. ఈ విధంగానే అటిసి. 'తాట్మి'లో విలోమ లేఖనం. శాసనాలలో లేఖన దోషాలు చాలా కన్పిస్తున్నాయి.

శిలాశాసనాలపైన తామ్రపత్రాలపైన శాసన విషయాలను లేఖకులు భాషా జ్ఞానవంతులు కాని కారణంగా అనేక అక్షర దోషాలకు పాల్పడ్డారు. "లేఖకో గండాచార్యః'' అని నందంపూడి శాసనంలో నన్నయభట్టారకులు వీరిని లేఖకులని పేర్కొన్నారు.

క్రీ.శ. 575 నాటి ఎఱ్ఱగుడిపాడు శిలాశాసనంలో 'సాక్షి' కి మారుగా 'శక్షి' అని లిఖించబడింది.

| సరయిన పదం | లేఖన దోషం | శాసనం |
|---|---|---|
| అగ్ని | అగ్భ | ద.హిం.శా. 0నపు. 697 శాసనం |
| నాంణ్డు | నాణ్డు / నాండు | ఆంధ్రభాషాచరిత్ర పుట |
| బైయ్యుమ్బు | బైదుమ్బు | " |
| ఎడ్లుకు | ఎడ్లకు | " |
| ఒకాడు బోళ | ఒకబోళ | " |
| వేవుగ్గన్ విలాకు | వేయి కవిలలకు | " |

## క్రీ.శ. 1000 సంవత్సరాలకు పూర్వ తెలుగు వర్ణాలు

### అచ్చులు

| తాలవ్యాచ్చులు | | తాలవ్యేతరాచ్చులు | |
|---|---|---|---|
| ఇ | ఈ | ఉ | ఊ |
| ఎ | ఏ | ఒ | ఓ |
| | | అ | ఆ |

ఈ అచ్చుల సంఖ్య మొత్తం 10. దీర్ఘం వర్ణ భేదక సామర్థ్యం కలది.

### హల్లులు

| | కంఠ్యాలు | తాలవ్యాలు | మూర్ధన్యాలు | దంత్యాలు | దంతమూలీయాలు | ఓష్ఠ్యాలు |
|---|---|---|---|---|---|---|
| శ్వాసం | క | చ | ట | త | | ప |
| నాదం | గ | జ | డ | ద | | బ |
| ఆనునాసిక్యం | | | ణ | న | | |
| అంతస్థ | య | | | | | మ |
| కంపితం | | | | | | వ |
| తాడితం | | | | | ఱ | |
| పార్శ్వికం | | | ళ | | ల | |
| స్పర్శోష్మం | | ఱ | స | | | |

జ్ఞ, ఞలు ప్రత్యేక వర్ణాలు కావు. 21 హల్లులను ప్రాచీనాంధ్రంలో ఉన్నట్లుగా భాషాశాస్త్రవేత్తలు గుర్తించారు.

సంస్కృతంలోని 'ఋ' తెలుగులోని శాసనాలలో 'రి' వర్ణంగా మారింది.

ప్రితావీశ్వర ఎ సం. పృథివీశ్వర

ప్రిథ్వి < సం. పృథ్వీ

సంస్కృతంలోని ఖ, చ, ఠ, థ, ఫ, ఘ, ధ, భ, శ, ష వర్ణాలు తెలుగు శాసనాలలో (క్రీ.శ. 1000 వరకు) ప్రవేశించాయి. ఝ, ఢ వర్ణాలు ఈవిధంగా ప్రవేశించలేదు.

ఈ కాలం శాసనాలలో ద్రావిడ భాషలలోని విశిష్ట వర్ణంగా భావింపబడే 'ఱ' కారం తెలుగు పదాలయిన చోఱ, అఱిసిన మొదలయిన పదాలలో కన్పిస్తోంది.

తాలవ్యీకరణం చెందని ('క' కారం తర్వాత ఇ, ఈ, ఎ, ఏ లు ఉన్నప్పుడు చకారంగా మారవలసి ఉండగా ఆవిధంగా కాకుండా ఉన్న శబ్ద రూపాలు) పదాలు ఈ కాల ప్రాచీనాంధ్ర శాసనాలలో కన్పిస్తున్నాయి. ఉదా : "శ్రీ కుఱువది ఆచార్ల కేసిన పణియు" 6వ శతాబ్దపు భైరవకొండ శాసనం. "శ్రీ వేళుగుణ్థ ఆచాఌ్లు పణికేసిరి" (పైఱ).

'నాలుగు' శబ్దంతోపాటు 'నాల్కు' రూపం కూడా శాసనాల్లో కన్పిస్తోంది.

ఈ కాలం శాసన పదాలలోని 'ణ' కారం తర్వాతి కాలంలో 'న' కారంగా మారింది.

'ఏణుంబొది' (విప్పర్ల శాసనం 3 పం.)

"కొణిరి" (ఆంధ్రపత్రిక, 1941 పుట. 15)

"పణి" (ఆంధ్రపత్రిక, 1941 పుట. 15)

ఈ కాలం శాసన పదాలలోని 'ళ' కారం తర్వాతి 'ల' కారంగా కన్పిస్తుంది.

'ఏళు' (కలమళ్ల శాసనం 5 పం)

'-ళ్' (మాలెపాడు శాసనం 6 పం)

'సంవత్సరంబుళ్' (దొంగలసాని శాసనం 9 పం)

'ఱ' కారం రెండచ్చుల మధ్య తెలుగులో డకారంగా మారుతుంది. 'చోఱ' శబ్దంతోపాటు 'చోడ' శబ్దం కూడా ఈ కాలపు శాసనాలలో కన్పిస్తోంది. "చోడ మహారాజు" అని ముద్దనూరు (8 పంక్తి) శాసనంలో కన్పిస్తోంది. 'ఱ' కారం పదానికి వర్ణవ్యత్యయం కారణంగా వచ్చినప్పుడు రేఫగా వైకల్పికంగా మారింది. ఈ మార్పు క్రీ.శ. 1000 సంవత్సరాల తర్వాత నియతమయింది.

ఉదా : క్ఱొచ్చె (ద. హిం.శా.సంపు. 10. శా. సం. 601 క్రీ.శ. 700)

క్రొచ్చె (ద. క.శా. సంపు. 10. శా.నం. 597 క్రీ.శ. 925-50)

పదాది య,వలు ఈ శాసన కాలంలో ఉన్నాయి.

యలమ్మ(ద. హిం.. సం.పు. 10. శా. సం. 29 క్రీ.శ. 971)

వకట్టి (ద.హిం.శా. సంపు. 10. శా.సం. 614 క్రీ.శ. 8వ శతాబ్దం)

అనుస్వారాన్ని పూర్ణబిందురూపంలో వాడుట లేదా అనుస్వారానికి మారుగా పర సవర్ణాదేశం చేయటం రెండు పద్ధతులూ తెలుగులో ఉన్నాయి.

'పులొంబున' (ద.హిం. శా. సం. పు. 6. శా. సం. 584 క్రీ.శ. 641)

పఱ్ణెణ్డు (అద్దంకి శాసనం క్రీ.శ. 848)

## సంధులు : అత్వ ఇత్వ ఉత్వ సంధులు

అన్నీ ప్రాఙ్నన్నయ యుగ శాసనాలలో వైకల్పికాలే. యడాగమం వైకల్పికంగా రావటం కూడా ఉంది.
అత్వ సంధి జరగకపోవటానికి :

'పన్నస ఇరవది' (ఎఱ్ఱగుడిపాడు శిలాశాసనం క్రీ.శ. 575)

అత్యసంధి జరగటానికి 'ఇడ్డట్లు' ఇడ్డ + అట్లు (యుద్ధమల్లుని బెజవాడ శాసనం)

## యడాగమానికి ఉదాహరణ :

'కలయన్త' (ద.హిం.శా.సం.పు.అశా.సం. 585 క్రీ.శ. 633 - 63)

## ఇత్వసంధి :

ఇత్వసంధి రానప్పుడు యడాగమం వస్తుంది. ఎఱ్ఱగుడిపాడు శాసనంలో 'ఇరవిది మాదునాల్కు' అని ప్రయోగం.

సంధి రాకపోవటానికి మాలెపాడు శిలాశాసనంలో 'ఇరువదియదిఏను' అని ప్రయోగం.

"శ్రీకెల్లన్' అన్నచోట ఇత్వసంధి (కొరవిశాసనం)

**ఉత్వసంధి :**

ప్రాఙ్నన్నయ యుగశాసనాలలో ఉత్వసంధి నిత్యంగా జరగదు. సంధి జరగకపోవటానికి "కేనాణ్ణు ఏళన్" (కలమళ్ళ శాసనం క్రీ.శ. 575)

సంధి జరగటానికి "ఊఢ్లందు" ఊఢ్లు + అందు

ద.హి.శా.సంపు.6 శా.సం. 585 క్రీ.శ. 633 - 68)

**యడాగమానికి ఉదాహరణ :**

"వారు యిఱ్ఱికాను" (విప్పర్ల శాసనం క్రీ.శ. 641)

**ప్రాఙ్నన్నయ యుగంలోని వచనవిభక్త్యాదుల పరిశీలన :**

**మహద్వాచక ప్రథమైకవచనంలోని వచనం చేరకపోవటం :**

"గణ్డ" ద.హిం.శా.సం.పు. 10 శా.సం. 635 క్రీ.శ. 825 "పాతకు" ఉరుటూరు శిలాశాసనం క్రీ.శ. 600 - 625. మహద్వాచక ప్రథమైకవచనం రూపం చేరటానికి ఉదాహరణలు :

"ఓజన్టు"'

"పఙ్చమహాపాతకున్టు" - వెలుదుర్తి శిలాశాసనం క్రీ.శ. 725

**ఏ ప్రత్యయమూ చేరని అమహత్తులు :**

"పన్నస, నేల" (ఎఱ్ఱగుడిపాడు శిలాశాసనం క్రీ.శ. 575 - 600)

**ప్రత్యయ సహిత శబ్దరూపాలు :**

| | |
|---|---|
| "దక్షిణ-ము" | (ద. హిం.శా.సంపు. 6 శా.సం. 250 క్రీ.శ. 742-798) |
| "వక్ర-ంబు" | (ద.హిం.శా.సంపు.10 శా.సం. 617 క్రీ.శ. 739) |
| దేశ-ము | (నె.శా.సంపు. 10 శా.సం. 1151 క్రీ.శ. 650) |
| "ముత్తురాజు-లు' | (ఎఱ్ఱగుడిపాడు శిలాశాసన - క్రీ.శ. 575 - 600) |
| ద్వితీయావిభక్తికి "రడ్డిని" | (ద.హిం.శా.సంపు. శా.సం. 250 క్రీ.శ. 742 -98) |

**తృతీయా విభక్తి :**

| | |
|---|---|
| "బోళ చేత" | (కలమళ్ళ శిలాశాసనం క్రీ.శ. 600-25) |
| "అలరామవిభుతోటి" | (ధర్మవరం శిలాశాసనం క్రీ.శ. 897) |
| "పరోపకారంబు పొణ్డె" | (కొరవి శాసనం క్రీ.శ. 892-922) అనేది చతుర్థి విభక్తికి ఉదాకృతి. |

**సప్తమి విభక్తికి ఉదాహరణ :**

| | |
|---|---|
| "ఊఢ్లందు" | (ద.హింశా. సంపు. 6. శా.సం. 585 క్రీ.శ. 638-68) |

**ఈ కాలంలోని సంఖ్యావాచకాలు :**

ఏకార్థద్యోతక శబ్దాలు : ఒకొటి, దకొట్టి, ఒణ్ణు

ద్విత్వద్యోతక పదం : రెణ్డు

ఇను, ఇరు అనేవి విశేషణ రూపాలు

ఇన్మడి (ఏడువాడల పాలెం శాసనం)

మూను, మూన్టు అనే వాటికి మూడు అని అర్థం.

నాలుగు, నాల్కులు చతురర్థకాలు

'ఏను' శబ్దమే పంచ సంఖ్యార్థంలో ప్రయుక్తం.

'ఆఱువుట్లు' (మాచెర్ల శిలాశాసనం. క్రీ.శ. 641)

ఆఱుషష్ట్యర్థకం

"ఏఱు, ఏడు" పదాలు సప్తార్థకాలు.

"ఎణ్మ, ఎణుంబొది, ఎనుబొది, ఎన్బొది, ఎన్మిది" శబ్దరూపాలు అష్టార్థంలో ప్రయోగించబడ్డాయి.

"తొన్బ, తొన్భ" శబ్దాలు నవార్థంలో ప్రయుక్తాలు. పది పదానికి వ్యస్త ప్రయోగం లేదు. "ఇరవది" మొదలయిన పదాలలో సమస్త పదంగా ఎఱ్ఱగుడిపాడు శిలాశాసనం నుంచి ప్రయోగాలున్నాయి. వంద అనే అర్థంలో "నూరు, నూఱు" శబ్దాలు ప్రయుక్తాలు.

"నూఱు" (రామేశ్వరం శిలాశాసనం క్రీ.శ. 625-50)

"నూర" (ద.హిం.శా.సంపు. 10. శా.సం. 37 క్రీ.శ. 8వ శతాబ్ది)

"వేయు కవిలలా .............. వచ్చినవారు" అని విప్పర్ల శిలాశాసనం (క్రీ.శ. 633-63) లో సహస్రార్థంలో 'వేయు' ప్రయుక్తం.

ప్రాఙ్నన్నయ యుగకాలంలో భూతకాలిక క్రియలు మాత్రమే కన్పిస్తున్నాయి.

"కొణిరి" (కలమళ్ళ శిలాశాసనం క్రీ.శ. 600-25)

"క్టొచ్చె" (నల్లచెరువుపల్లి శిలాశాసనం క్రీ.శ. 700-725)

"వినియణ వ్రాసె" (రామేశ్వర శిలాశాసనం క్రీ.శ. 625-50) క్త్వార్థక ప్రయోగం ఉంది.

"పొడుచ్చి" (ద.హిం.శా.సంపు. 10 శా.సం.614 క్రీ.శ. 7 / 8 శతాబ్ది)

"అయి" (తిరుమెళ్ళ శిలాశాసనం క్రీ.శ. 680)

**వాక్యం :**

ప్రాఙ్నన్నయ యుగ శాసనాలలో కర్మణి ప్రయోగాలు సంస్కృత భాషా ప్రభావం వల్ల తెలుగులో కర్మణి ప్రయోగాలు ఏర్పడ్డాయి. వీటి సంఖ్య కేవలం మూడు మాత్రమే.

1. "పట్టం కట్టబడినవారు" (ద.హిం.శా. సంపు. 10 శా.సం 629 క్రీ.శ. 825)
2. "అతని చేయంబడిన ధమ్మున్పుం" (లె. శా.సంపు. 1 క్రీ.శ. 892-922)
3. "వైదుంబుళ చేతుం బట్టంకట్టబడియేలి" (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 640 క్రీ.శ. 9 / 10 శతాబ్దులు)

ప్రాఙ్నన్నయ యుగాంధ్ర శాసనాలు ప్రాచీనాంధ్ర రాజుల దాతృత్వాన్ని, మత సామరస్యాన్ని, గుణగణాలను, భక్తి ప్రపత్తులను విశదపరుస్తున్నాయి. పండ రంగని అద్దంకి శిలాశాసనం, యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనం, కామసాని గూడూరు శిలాశాసనం నన్నయ భట్టాది ఆంధ్రకవీంద్రుల కవితకు మార్గదర్శులయ్యాయి.

**ప్రశ్నలు :**

1. క్రీ.శ. 575 సంవత్సరానికి పూర్వం ఉన్న సంస్కృత ప్రాకృత శిలాశాసనాలలోని సాహిత్యంలోని తెలుగు పదాలను గూర్చి వ్రాయండి.
2. క్రీ.శ. 575 - 1000 సంవత్సరాల కాలం నాటి శాసనాలలోని తెలుగు భాషా స్వరూపాన్ని వివరించండి.
3. క్రీ.శ. 1000 సంవత్సరాలకు పూర్వమున్న శాసనాలలోని ఛందో విశేషాలను వివరించండి.
4. యుద్ధమల్లుని బెజవాడ శాసన విశేషాలను పేర్కొనండి.
5. పండ రంగని అద్దంకి శిలాశాసన విశేషాలను వివరించండి.

**ఆధార గ్రంథాలు :**

ఆరుద్ర, 1989 మార్చి 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' మొదటి సంపుటం, ప్రజాశక్తి బుక్, కారల్‌మార్క్స్ రోడ్ - విజయవాడ-2.

వేంకటరావు, నిడదవోలు 1953 తెనుఁగు కవుల చరిత్ర, మదరాసు విశ్వవిద్యాలయము, మద్రాసు, తమిళనాడు.

Mahendera Sastri, Kerala 1969. Historical Grammer of Telugu, (2000 BC. - 1000 A.D.) Registrar, S.V. University, Tirupathi.

కృష్ణమూర్తి, భద్రిరాజు (సంపాదకులు) 1974. తెలుగుభాషా చరిత్ర, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కళాభవన్, హైదరాబాదు.

రాధాకృష్ణ, బూదరాజు. 1971 ప్రాచీనాంధ్ర శాసనాలు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కళాభవన్, హైదరాబాద్.

సోమయాజి, జి.జె. 1947 ఆంధ్రభాషా వికాసము, ఆంధ్రవిద్యాకళాపరిషత్తు, విశాఖపట్నం.

-

పాఠం - 3

# నన్నయ యుగాంధ్రభాష

**వ్యాస సంగ్రహం :**

తూర్పు చాళుక్యరాజుల పరిపాలన ఆంధ్ర భాషావ్యాప్తి - నన్నయ యుగ శాసనాలలోని లేఖన దోషాలు - ప్రాఙ్నన్నయ యుగవర్ణాలు నన్నయయుగంలో మారిన విధం - నన్నయయుగ భాషా విశేషాలు - నన్నయ యుగంలోని సంధి విధానం - నన్నయ యుగంలోని లింగ,వచన, విభక్తి వాక్య విశేషాలు.

## నన్నయ యుగాంధ్ర భాష - క్రీ.శ. 11వ శతాబ్ది శాసన సారస్వత భాష-శాసన సారస్వత భాషాభేదాలు :

తూర్పు చాళుక్య రాజులు క్రీ.శ.624 నుంచి 1102 వరకు వేంగీరాజ్యాన్ని పరిపాలించారు. వేంగీదేశానికి ఉత్తరంగా ఓఢ్రదేశం (నేటి ఒరిస్సా రాష్ట్రం), పశ్చిమోత్తరంగా కర్ణాటక రాష్ట్రం ఉన్నాయి. గాంగులు, రాష్ట్ర కూటులు, కాళింగులు వేంగిని చుట్టు ముట్టి ఉన్నారు. రెండో చాళుక్య భీముని కాలం (క్రీ.శ. 934 నుంచి 945 వరకు) నుంచి చోళులతో తూర్పు చాళుక్యులకు సంబంధ బాంధవ్యాలుండేవి. ఈ సంబంధబాంధవ్యాలు శక్తివర్మ తమ్ముడయిన విమలాదిత్యుని కాలానికి (క్రీ.శ. 1011-1018) మరింత సన్నిహితమయ్యాయి. రాజరాజకేసరివర్మ కూతురు కుందమాంబ విమలాదిత్యుని వివాహమాడింది. విమలాదిత్యతనూజుడయిన రాజరాజనరేంద్రుడు తనమామ అయిన గంగై కొండ రాజేంద్ర చోళుని కుమార్తె అయిన అమ్మంగదేవిని వివాహమాడాడు. తూర్పు చాళుక్యులు చోళులు ఈ విధమయిన సంబంధ బాంధవ్యాల కారణంగా పరస్పరం సహాయం చేసుకునేవారు.

సంస్కృత వ్యాస మహాభారతాన్ని ఆంధ్రీకరించవలసిందిగా నన్నయ భట్టారకులను కోరిన వేంగీదేశాధిపతి అయిన రాజరాజనరేంద్రుడు క్రీ.శ. 1022 ఆగస్టు 16న రాజమహేంద్రవరం (రాజమండ్రి)లో పట్టాభిషిక్తుడయ్యాడు. ఈప్రభువు క్రీ.శ. 1062 వరకు రాజ్యపాలనకావించాడు. ఈ కాలంలోనే నన్నయ భట్టారకులు తెలుగులో భారతంలోని ఆదిసభా పర్వాలను ఆరణ్య పర్వంలో నాలుగో ఆశ్వాసంలో 142 వ పద్యమయిన శారద రాత్రులుజ్జ్వలలసత్తర తారకహారపంక్తులం జారుతరంబయ్యె......" వరకు రచించారు. క్రీ.శ. 11వ శతాబ్దపు ఆంధ్ర వాఙ్మయ (సారస్వత) భాషకు ప్రధానాధారం ఈ నన్నయ భారత భాగమే. నందంపూడి తామ్ర శాసనకర్త నన్నయ భట్టు (నన్నయ భట్టు) కాగా శాసనం చెక్కినవాడు గండాచార్యుడు. "కావ్యానాంకర్తా నన్నయ భట్టో లేఖకో గణ్ణాచార్యః ద్వాత్రింశత్తమే విజయరాజ్యవర్షే వర్త (మా)నే కృతమిదం శాసనమ్" అని మనకు తెలుస్తోంది. శాసన కాలం 23-11-1053 అని కూడా విజ్ఞులు తెలిపారు. సంస్కృత కర్ణాట ప్రాకృత పైశాచికాంధ్ర భాషా ప్రవీణుడు,కవిరాజశేఖరుడు, **కవితత్రాంకుశాష్టా విధాన చక్రవర్తి** సరస్వతీ కర్ణావతంస నన్నిదనారాయణ భట్టుకు రాజరాజ చక్రవర్తి నందంపూడి గ్రామాన్ని దానం చేసిన విషయం ఈ తామ్ర శాసనంలో ఉంది. ఈ తామ్ర శాసనం నేటికీ తూర్పు గోదావరి జిల్లా నందంపూడి గ్రామంలో ఉంది. ఈ శాసనం చాలా భాగం సంస్కృతంలో ఉండగా చివర కొంతభాగం మాత్రం తెలుగులో ఉంది. ఈ శాసనం మరికొన్ని ఇతర శాసనాలను బట్టి 11వ శతాబ్దపు భాషా స్వరూపం తెలుస్తోంది. శాసనభాషను నన్నయ మహాభారత భాషను పోల్చిచూస్తే మనకు ఈ రెండింటి (శాసన సారన్యత) భాషల భేద సాదృశ్యాలు తెలుస్తాయి. నన్నయ యుగ శాసనాలలోను లేఖన దోషాలు కన్పిస్తాయి కాని లేఖన పరిణతి వల్ల ప్రాఙ్నన్నయ యుగశాసనాలలోని లేఖనదోషాలతో పోలిస్తే ఈ నన్నయ యుగ కాలం (క్రీ.శ.11వ శతాబ్ది)లోని వాటి సంఖ్య తక్కువ.

"ధేనుహ వ్యాఘ్రు లాంచన చన్ద్ర కుళతిళక కమలభాస్కర మహా మహేశ్వర"(ద.కల.శా.సంప్ర.10.శా.గం.443 క్రీ.శ.1023) అని జగదల్పూరు శిలా శాసనంలో ఉంది. ఇది "ధేను వ్యాఘ్రలాంఛనన చన్ద్ర కుల తిలక కమలభాస్కర మహా మహేశ్వర" అని ఉండాలి "దీనికి (యా) చన్ద్రక్కముజ్ము వేయి సరియంచు వారు" (ద.కిం.శా.సంప్ర.4 శా.సం.1014 క్రీ.శ. 1038) అని ద్రాక్షారామశాసనంలో ఉంది. "దీనికి (ఆ) చన్ద్రార్కుజ్ముసరియించువారు" అని ఉండాలి.

''ప్రతిష్ట చేసిన....'' (ద.కిం.శా.సంపి.10 శా.సం. 644 క్రీ.శ. 1060) అని ఉంది. ''...ప్రతిష్ఠ చేసిన'' అని ఉండాలి. ''శన్తానక్రమమునంగాచి'' (ద.కిం.శా.సంప్ర.6. శా.సం.109. క్రీ.శ. 1076) అని చేబ్రోలు శాసనంలో ఉంది. ''సన్తాన క్రమము నంగాచి'' అని ఇక్కడ ఉండాలి. ''షూరేశ్వరపండితులు'' (ద.హిం.శ.సంప్ర.10 క్రీ.శ. 1008) అని వేలూరు శాసనంలో ఉంది. ఇక్కడ ''శూరేశ్వర పండితులు'' అని ఉండాలి.

ప్రాఙ్నన్నయ యుగ శాసనాలలో ఉన్న వలపలగిలక లేఖన సంప్రదాయం ఈ యుగంలో కూడా కొనసాగింది. ''పటుపటహ గాంభీర్య్యాయశో'' ద.హిం.శా.సంప్ర.శా.సం.643 (క్రీ.శ. 1023) అని జగదల్పూరు శిలా శాసనంలో వలపలగిలక కన్పిస్తోంది.

''కార్త్తికమాసబు' (ద.కిం.శ.సంప్ర.10. శా.సం. 644 క్రీ.శ. 1060) అని బారసూళ శాసనంలో కూడా వలపల కిలక ఉంది ''అఖణ్డ వర్త్తిడ్ లో హదివియ దీనికి నా చంద్రర్క్కముసేయి...'' (ద.హిం.శా.సంప్ర.4.శా.సం.1012 క్రీ.శ. 1068) అని ద్రాక్షరామ శాసనంలో వలపలకిలక పలుమార్లు ప్రయోగించబడింది.

**వర్ణాలు :**

ప్రాఙ్నన్నయయుగంలో ఉన్న అచ్చులు, హల్లులు నన్నయ యుగంలో అన్నీ ఉన్నా ప్రాఙ్నన్నయ యుగంలోని ఐకార ప్రాచుర్యం తగ్గింది. రెండు అచ్చుల మధ్య ఉన్నప్పుడు ఈ -టి-కారం -డ-కారం గా మారింది. -టి- కార ప్రయోగం అరుదు.

''కాస్యుతోటి నేల '' (ద.కిం.శా.సంపు.4. శాసనం. 10165 క్రీ.శ.1087)

-డ- కార ప్రయోగం (-తి-) నన్నయ కాలంలో అధికంగా ఉంది.

''ఓఆయూరి పురవరేశ్వర చోడవంశోద్భవ...'' (ద.హిం.శా.సంపు.10. శాసనం 7 క్రీ.శ. 1058)

శ్రీచోడ గగ్గదేవరిచ్చి.... '' (ద.హిం. శ.సంపు 54 శాసనం 1118 క్రీ.శ. 1033)

పదమధ్యలో ఉన్న -టి-కారం అజ్లోపంవల్ల పదాదికి వచ్చి తర్వాతి కాలంలో సంయుక్త రేఫ వర్ణంగా మారింది.
ఉదా:- '' వ్రచ్చినవారు '' (ద.హిం.శా.సంపు.10 శాసనం. 7. క్రీ.శ. 1058)

మూ.ద్రా. 'వత్, నాశమగు. ఈవిధంగా ప్రాచీన 'టి' కారం తదనంతర కాలం (నన్నయకాలం) నాటికి రెండచ్చుల మధ్య-డ-కారం గాను పదాదికి సంయుక్తస్థితిలో రేఫగాను మారింది. దీనిని వర్ణభంగం అంటారు.

నన్నయ యుగశాసనాలలో (ఇష్టానుసారంగా) పూర్ణబిందు వర్ణ పంచమాక్షరాలను ప్రయోగించారు. ఈ పద్ధతి వైకల్పికం.
''.........శ్రీమన్మహామణ్డలేశ్వర చంద్రాదిత్య మహారాజులు....'' (ద.హిం.శా.సంపు.5 శా.సం. 1123 క్రీ.వ.1058)

''మహాదేవరకు ఇచ్చిన అఖణ్డవర్త్తి లోహదివియ 1దీనికి నా చంద్రార్క్కము ''
(ద.హిం.శా.సంపు.4 శా.సం. 1013 క్రీ.శ. 1064)

నన్నయయుగ శాసనాలలో అర్థాను స్వార ప్రయోగం లేదు. 11వ శతాబ్ది శాసనాలలో అర్థాను స్వారానికి మారుగా పూర్ణానుస్వారమే లిఖించబడేది. శాసనం ఛందోబద్ధంగా ఉంటే ఛందోనుసారంగా చదవబడేది.

ఉదా : ''కూంతుసరియె పోల్పంగాంతలంచు''

**(భీమనప్రెగడ స్వామద్దేవి శాసనం క్రీ.శ.1065)**

ఇది ఆటవెలది పాదం కూంతు... కాంత'' పదాలు ప్రాసస్థానంలో ఉన్న కారణంగా (ప్రాసయతికాబట్టి) ఈరెండు పదాలూ పూర్ణబిందు ఘటితాలు. ''పోల్పం...'' అన్న చోట గణానుసారంగా పోల్పం...' అనే దృష్టితో తీసికొని అక్కడ ఉన్న పూర్ణానుస్వారాన్ని అర్థానుస్వారంగా చదవాలి.

ద్విత్వ శకటరేఫం తమిళంలో ట్ర గా ఉచ్చరించబడుతుంది. నన్నయ కాలంలో కూడా ఇటువంటి 'ట్ర' ఉచ్చారణ ఉన్నట్లు రణస్థిపూడి శాసనంలో "ముయ్యలికుట్టు" అని రెండు సార్లు ప్రయోగించబడింది. రాజరాజు నందంపూడి శాసనంలో కూడా "ముయ్యలికుట్రసీమా" అనీ కుట్రు ప్రయోగించబడింది. దీని శబ్ద పరిణామం.

**కుఱు - కుట్టు- కుట్రు- కుట్టు- గుట్ట**

"మూడు +ఎల్ల+గుట్ట " అని శబ్ద రత్నాకరం బ్రౌణ్యం 'ముయ్యెలగుట్ట' నను విభజించటాన్ని ఈ సందర్భంగా మనం గమనించవచ్చు. 'ఏఱు' మొదలయిన శకటరేఫాంత పదాది ద్వితీయాది విభక్త్యంగాలు 'ట' వర్ణాంతాలు కావటం "కుఱుచిఱు" శబ్దాలకు అచ్చు పరమయినప్పుడు ద్విరుక్తటకారం రావటం ఈవిషయాన్నే దృఢ పరుస్తున్నాయి. నన్నయ భారతంలో ద్విరుక్తటకారం నిత్యంకాగా ఆనాటి శాసనాలలో ఈవిధి వైకల్పికం.

నన్నయ భారతంలో 'క్ష' కారానికి యతివేయవలసివచ్చినప్పుడు క కారంతోనేయతి వేశారు కాని 'ష' కారాన్ని గ్రహించి ఛకారాదులతో యతి వేయలేదు. సంస్కృతంలోని 'క్ష' కారం కొన్ని ప్రాకృతాలలో ఖకారంగాను మరికొన్ని ప్రాకృతాలలో ఛకారంగానుమారింది. నన్నయ ఖ కారోచ్చారణను గ్రహించినట్లు మనం గ్రహించవచ్చు. నన్నయ భారతంలో ఈ నియమానికి అపవాదంలేదు. అపవాదాలుగా పేర్కోబడ్డ రెండు భారతోదాహృతులకు పాఠాంతరాలున్నాయి.

"క్షమయ తాల్చియుండ జనదెల్లప్రొద్దు" దీని పాఠాంతరం (భార.ఆరణ్య..3 -136)

"క్షమయ తాల్చియుడ గ్రాదెల్ల ప్రొద్దు"
"క్షత్రచరిత్రుడై పరగు సత్త్వమునన్" దీనికి పాఠాంతరం
"క్షత్రచరిత్రుడై పరగు గర్భమున్.... ".

నన్నయ 'జ్ఞ' కారానికి 'క' కారం తోయతివేయలేదు. కాబట్టి 11వ శతాబ్దిలో జ్ఞ కారానికి కంఠోచ్చారణ లేదని మనం ఊహించవచ్చు.

11వ శతాబ్దంలో న,ల లు నలలు గానే ఉచ్చరించబడినట్లు ణ,ళలు గాలేనట్లు నన్నయ భారత భాగాన్ని బట్టి మనకు అవగతమవుతోంది.

**సంధులు :**

ఉత్వసంధి నిత్యమని వ్యాకరణ శాస్త్రజ్ఞులు "ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధియగు" నని చిన్నయసూరి ప్రభృతులు పేర్కొన్నప్పటికి 11వ శతాబ్ది శాసనాలలో ఉత్వసంధి జరిగిన చోట్లు అనేకం కన్పిస్తున్నాయి.

"సాసనము ఇవ్విధంబున" (ద.హిం.శా.సంపు.10 శా.సం. 645 క్రీ.శ.1050)

"బోయిని కొడుకు ఎఱియ మబోయణ్డు" (ద.హిం.శా.సంపు.10.శా.సం.15 క్రీ.శ. 1092)

ఈ కాలపు శాసనాలలో ఉత్వ సంధి జరిగిన రూపాలున్నాయి.

"స్థాపితంబైన" (స్థాపితంబు +ఐన) (ద.హిం.శా.సంపు. 10శా.సం 645 క్రీ.శ. 1050)

"చన్ద్రాదిత్యేతరంబైన" (చన్ద్రాదిత్యేతరంబు+ఐన)

ఉత్వసంధి జరగకపోగాయడాగమంతో ఉన్న శాసన ప్రయెగాలు

"గోటియలు యేబంది " (గోటియలు+ఏబది) (ద.హిం.శా.సంపు. 10 శా.సం.7 క్రీ.శ. 1058 )

"సంవత్సరములు యగు" (సంవత్సరములు + అగు) (ద.హిం.శా.సంపు.5 శా.సం. 1123 క్రీ.శ.1053)

11వ శతాబ్దపు శాసనాలలో అత్వ సంధి జరగనప్పుడు యడాగమం కొన్ని చోట్ల వచ్చింది.

"యోగముల యందెవ్వడేని" (యోగములు+అందు) (ద.హిం.శా.సంపు.10.శా.సం.9 క్రీ.శ. 1061 )

అత్వసంధి జరగకుండా ప్రకృతి భావంతో ఉన్న రూపాలు ఈ 11వ శతాబ్దిలో అనేకం ఉన్నాయి. "మహాదే వరకుం బెట్టిన అఖర్పై" (దేవరకుబెట్టిన+అఖర్) (ద్రాక్షారామశాసనం క్రీ.శ. 1063)

**అత్వసంధి జరిగి నందుకు ఈకాలపు శానాలలో కొన్ని ఉదాహరణలు :**

"వెల్లెడ్ల" (వెల్ల+ఎడ్ల) (ద.కిం.శా.సంపు.6 శా.సం.109 క్రీ.శ. 1076)

"దేవరిచ్చి" (దేవర+ఇచ్చి) (ద.హిం.శా.సంపు.6 శా.సం. 109 క్రీ.శ. 1076)

"దేవరిచ్చి" (దేవర+ఇచ్చి) (ద.హిం.శా.సంపు.4 శా.సం. 1015 క్రీ.శ. 1084)

ఇత్వ సంధి జరగనప్పుడు యడాగమం జరగటం ఈశాసనాలలో కన్పిస్తోంది.

"శ్రాహియుత్తరయన" (శ్రాహి+ఉత్తరాయణ) (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1115 క్రీ.శ. 1084)

ఇత్య సంధి జరగని సందర్భాల్లో ప్రకృతి భావం ఉంటుంది.

"డాకరేమి అయ్య" (ద.హిం.శా.సంపు.4 శా.సం.1016 క్రీ.శ. (1087)

ఈ యుగ శాసనాలలో క్వార్థేకారానికి సంధి ఎక్కడా జరగకపోవటం గమనార్హం.

"జల్పి ఈఖంభస్తితి" (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 645 క్రీ.శ. 1060)

ద్రుతం తర్వాత అచ్చు వచ్చినప్పుడు ప్రకృతి భావంతో ఉండటం విశేషం.

"మణిగాను ఆచంద్రాక్కఁము" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1123 క్రీ.శ. 1058)

ద్రుతంతో తర్వాత పరంగా వచ్చే అచ్చు కలిసిపోవటం నన్నయ యుగ శాసనాలలో ఉంది.

"దీపము నురవిచ్చె" (దీపము+ఉరవిచ్చె) (ద.హిం.శా.సంపు 5 శా.సం. 1007 క్రీ.శ. 1065)

ద్రుతం తర్వాత అచ్చు పరమయినప్పుడు యడాగమం కూడా రావటం ఈకాలం శాసనాల్లో కన్పిస్తోంది.

"దక్షిణ మ్బున యాఋవేల" (దక్షిణమ్బున ) (ద.హిం.శా.సంపు.10. శా.సం. 8 క్రీ.శ. 1061)

నన్నయ కాలంలోని శాసనాలలో గసడదవా దేశం వైకల్పికంగా జరిగేది. గసడదవాదేశం జరగటానికి ఉదాహరణః "కొడుకు దిక్కయ" (కొడుకు+తిక్కయ) (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 109 క్రీ.శ. 1076 )

సంస్కృతసమ శబ్దానికి సంస్కృత సమ శబ్దం సరముయినప్పుడు కూడా గసడదవాదేశం జరగటం విశేషం

"సరసిజాస్య గనకరుచిరరచిత...." (సంజాస్య+కనక)

(భీమన ప్రెగడ సోమలదేవి శాసనం క్రీ.శ. 1065)

గసడదవాదేశం జరగకపోవటానికి ఉదాహరణలు

"మహాదేవి పెట్టిన" (ద.హిం.శా.సంపు.5. శా.సం. 12 క్రీ.శ. 1074)

"భీమన బోయని కొడుకు కాటియ బోయణెన" (ద.హిం. శా.సంపు.5 శా.సం.21 క్రీ.శ.1078)

నన్నయ కాలంనాటి శాసనాలలో 'టు' గాగమ రూపాలున్నాయి.

ఉదా: 'ఉప్పుటేఋ' (ద.హిం.శా.సంపు.10 శా.సం. 651 క్రీ.శ. 1090 -11)

సంస్కృత వ్యాకరణ నియమాలను బట్టి సాంస్కృతిక సమాసాలలో గుణ సంధి జరగవలసిన చోట్ల, తెలుగు సంధులు నియమాలను బట్టి పర రూప సంధులు జరిగిన స్థలాలు 11వ శతాబ్ది శాసనాలలో కన్పిస్తున్నాయి.

ఉదా:- "సోమీశ్వర దేవరకు" (సం.సోమ +ఈశ్వర) (ద.హిం.శా.సంపు. 10. శా.సం. 60 క్రీ.శ. 1091)

"నీవీశ్వరదేవరకు"(ను.నీల+వం. ఈశ్వర) (ద.హిం.శా.సంపు.10 శా.సం. 652 క్రీ.శ. 1095)

పై శాసనాలలో గుణసంధి సూత్రానుసారం సోమేశ్వర, నీలేశ్వర అనే విధంగా సంధి జరగిన రూపాలు ఏర్పడవలసి ఉండగా ఆంధ్ర సంధి పద్దతిలో పర రూపసంధులేర్పడి సోమీశ్వర, నీలీశ్వర శబ్ద రూపాలేర్పడ్డాయి. సంస్కృతంపై పరరూప సంధుల ప్రభావం దీన్ని బట్టి తెలుస్తోంది. సంస్కృత భాషలో ఏర్పడ్డ పరరూప సంధులు కూడా ఈ విధంగా ఏర్పడ్డ వే.

సంయుక్తాక్షరాల్లోని రేఫ అకారంగా శాసనాల్లో మారింది. పద మధ్య సంధి లో ఇది ఒక పరిణామం. నన్నయ కాల శాసనాల్లో ఈ పరిణామం లేదు.

ఉదా:- వాఱ్ణు (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1016 క్రీ.శ. 1084)

నన్నయ భారతంలోని సంధి విధానాన్ని పరిశీలిద్దాం.

"కర్మధారయంబు నందు బేర్వాది శబ్దముల కచ్చు పరంబగునప్పుడు టుగాగమంబు విభాషనగు"

(బాలవ్యా.సంధి. 29)

అనే బాలవ్యాకరణ సూత్ర ప్రకారం "సామాన్యాధి కరణ్యేషూదన్తానాం టుగాగమోః చిస్యాత్" అనే ఆంధ్రశబ్ద చింతామణి సూత్ర ప్రకారం పేర్యాదులకు అచ్చు పరమైనప్పుడు టు గాగమం విభాషగా రావలసి ఉండగా నన్నయ భారతంలో టు గాగమ రూపాలు మృగ్యాలు. ఆ కాలం శాసనాలలో 'ఉప్పుటేఋ' మెదలయిన చోట టుగాగమ రూపాలున్నట్లుగా మనం గమనించాం. పేర్వాదులకు అచ్చు పరమయినప్పుడు మాత్రం టు గాగమం లేదు.

"అత్తునకు సంధి బహుళముగానగు" (బావ్యా.సంధి. 4 సూ) అని చిన్నయసూరి. నన్నయ భారతంలో సంధి జరగని రూపాలే అధికం.

"తృష్ణయునైన యెడల" (భార. ఆరణ్య.2-74)
"మిన్నకయలయుచు" (భార. ఆరణ. 2-26)
"నృప సూనులయొద్దకు" (భార. ఆది. 1-11)

కొన్నిచోట్ల అత్యసంధి జరిగిన రూపాలూ ఉన్నాయి.

"విధియించుటెంతయు" (విధియంచుట+ఎంతయు) (భార. ఆరణ్య 1-274)
"ఓడకఱచుచు" (ఓడక+అఱచుచు) (భార.ఆరణ్య.2-12)

మేనకు అత్త పరమైనప్పుడు సంధి వైకల్పికమని చిన్నయసూరి.

"తనమేనయత్తనందనుడపుత్త్రకుడైన" (భార.ఆది. 5-17)
"సాత్వతిఁదనమమేనయత్తనుముదంబున జూడఁగఁగోరి (భార. సభా. 2-55)

స్త్రీవాచక తత్సమ సంబంధకార్థకాలకు మాదిరిగానే అవధారణార్థకాలకు అత్వసంధిలేదు.

''అరిగి ముందున్న యందయుండి'' (భార. ఆది. 6-153)

అరిగిన చోటికి యరుగుదమని వారి (భార. ఆరణ్య. 1-56)

"మీతోనయరుగుదెంతుమనిరి" (భార. ఆరణ్య.1-36)

అది అవి శబ్దాల అత్తుకు సంధి నన్నయ భారతంలో సంధి వైకల్పికంగా జరుగుతుంది.

"విచారావసరాస్తికిన్ విషయమైనది" (భార. ఆరణ్య. 1-257)

"మధ్యమనీవు చెప్పియది కార్యమ" (భార.ఆరణ్య. 267)

''అడవులు నేలులు నవినీపడసినయవియట్టె'' (భార.సభా. 1-50)

దాని, వాని, వారి, వీరి శబ్దాలకు అది, అవిశబ్దాలు పరమయినప్పుడు వాటి అత్యలోపం నిత్యం.

"నీవు వారిదయిన నేర్పెఱింగి" (భార.సభా.1-25)

"వానిది కలరూపెఱుంగ" (భార. ఆది. 4-30)

సమాసంలో ఇత్వంవచ్చిన తోడకు (తోడికి) అది, అవి శబ్దాలు పరమయినప్పుడు వాటి అత్వానికి లోపం కలుగుతుంది. దాని

తోడిదేమి (భార. ఆది. 3-148)

తోడి+ఆది+ఏమి)

పెద్ద మొదలయిన అదంత విశేషణ రూపాలకు, నా, మీ, మా, నీ, తన మొదలయిన వాటికి అది, అవి శబ్దాలు పరమయినపుడు అది అవి శబ్దాలలోని అత్తుకు లోపం కలగదు. అప్పుడు యడాగమం వస్తుంది.

"సేవ్యంబు కాయది నీయదిమే" (భార. ఆది. 7-40)

"రాజ్యంబునీయదిదమయంతినాయది" (భార. ఆరణ్య. 2-223)

"అందుబెద్దయదియైనయంబ" (భార.ఆది. 4-211)

'అగు'క్త్వార్థక రూపం అయి. అయికి. క్త్వార్థక రూపానికి 'ఉ' సముచ్చయం చేర్చగా 'అయుము' అనే రూపం ఏర్పడాలి, కాని నన్నయ మహాభారతంలో 'అయ్యు' అనే రూపమే కన్పిస్తోంది. 'అయి'లోని ఇత్వం లోపించటంములోని యనారానికి ద్విత్వంరావటం విశేషం.

అయి+ అయి+యు అయ్+యు అయ్యు

"దానికి శివుడు ప్రత్యక్షమయ్యు " (భార.ఆది. 7-35)

"చక్రధరుండయ్యు జలరుహనాభుండు గాండీవధరుడయ్యు ఁబాండవుండు" (భార. ఆది. 8-261)

"ఏమ్యాదులయిత్తునకు సంధి వైకల్పికముగానగు" (బాలవ్యా.సంధి. 5 సూ)

అనిచిన్నయసూరి ఏమ్యాదులకు ఇత్వసంధి వైకల్పికమని తెలిపింది. కి, షష్ఠికి తప్ప మిగిలిన ఏమ్యాదుల ఇత్వానికి అచ్చుపరమైనపుడు సంధిలేని రూపాలే నన్నయ భారతంలో కన్పిస్తున్నాయి.

"వాక్యావసానంబున సంధి లేమి దోషంబుగాదని యార్యులంద్రు" (బాలవ్యా.సంధి.55) అనే సూరి సూత్ర ప్రకారం వాక్యాంతంలో సంధి చేయక పోవటం తప్పుకాదు అని సూరి తెలపి "ఇట్లు సంధి విగ్రహంబు కావ్యంబులందు అదాంతమంద చూపట్టెడు" అని స్పష్టపరిచారు. పద్యాలలో వాక్యాంతం పాదాంతం రెండూ కావాలని తాత్పర్యం. ఇది నన్నయ చిన్నయల మార్గం.

"సర్వ తీర్థాభిగమనంబు సర్వవేద
సమధి గమము సత్యంబుతో సరియు (గావు
ఎఱుగు మెల్ల ధర్మంబులకెందు బెద్ద
యం(డ్రు సత్యంబు ధర్మజ్ఞులైనమునులు" (భార. ఆది. 4-95)

మొదటి రెండు పాదాలతో వాక్యాంతం కావటంతో పాటు పాదాంతం కూడా అయింది. కాబట్టి తర్వాతి "ఎఱుగుమెల్ల ధర్మంబులకెందు (బెద్దయం(డ్రు సత్యంబు...." అనేది వేరేవాక్యం కాబట్టి ఇక్కడ సంధిలేదు. ఇది తప్పుకాదు అని ఆంధ్రవ్యాకరణజ్ఞుల అభిప్రాయం. ఛందోభంగం కాని విధంగా సంధి చేసినా చేయవచ్చు అని వైయాకరణులు నిర్ణయించారు.
అచ్చు పరమయినపుడు 'ఏని' శబ్దంలోని ఇత్వానికి లోపం వైకల్పికంగా కలుగుతుంది.

"తిరముగానిష్టంబు దీర్చితేనిందు" (భార.ఆది. 5-145)

"ఎందైనిట్టి సభసూచియెఱుంగుదురే " (ఆది.సభా.1-57)

"నాకు నీవెన్నండేని నవమానంబు దలంచితి" (భార.ఆరణ్య.2-154)

"ఇతనినెద్దియేని యొక్కయపూర్వం బయినదాని నిర్మింపనియోగింపుమనిన" (భార.సభా.1-4)

"క్త్వార్థంబైనయిత్తునకుసంధిలేదు" (బాల వ్యా.సంధి.8సూ.)

అవి చిన్నయసూరి. భారతంలో నన్నయ కాని నన్నయకాలం నాటి శాసనాలలోకాని క్త్వార్థకసంధి లేదు. క్త్వార్థకానికి ప్రత్యేకమయిన అర్థం ఉండటంతో ఆకాలంలో అర్థభంగం కలగకుండా చూసుకుని ఉంటారు.

ఓటమి, ఆనతి "పదాలకు అచ్చుపరమయినప్పుడు నన్నయ సంధి కావించాడు. వీటిని ఏమ్యాది గణంలో పఠించుకోవాలి.

"ఓటమెడ(దలేకయున్నవాడు" (భార. ఆరణ్య. 3-63)

(ఓటమి+ఎడ(ద)

"ఆనతిచ్చినట్ల" (భార. ఆది. 1-117)

(ఆనతి+ఇచ్చినట్ల)

ప్రాసస్థానాల్లోద్రుతానికి మకారం పరమయినప్పుడు ద్రుతంమకారంగా మారుతుంది.

"కమ్మనిలతాంతములకుమ్మొనసివచ్చు" (భార.ఆది.5-138)
(కమ్మనిలతాంతములకున్+మొనసి)

చేసెమ్మహానది దీర్ఘికాసరసీ నందుబులనిండ(గాన్" (భార.ఆది.ఆరణ్య.3-113)
(చేసెన్ + మహానది)

తత్సమపదాలకు తత్సమపదాలు పరమైనప్పుడు కూడా గసడదవాదేశం జరగటం నన్నయ భారతభాగంలో ఉంది. ఈవిధంగా ఉండటం ఈ యుగశాసనాలలో ఉండటం ఇది వరకే గమనించాం.

చేసెమ్మహానది దీర్ఘికాసరసీనదంబులునిండ(గాన్" (భార.ఆది. ఆరణ్య.3-113)

(చేసెన్+మహానది)

తత్సమపదాలకు తత్సమ పదాలు పరమైనప్పుడు కూడా గసడదవాదేశం జరగటం నన్నయ భారతభాగంలో ఉంది. ఈవిధంగా ఉండటం ఈ యుగ శాసనాలలో ఉండటం ఇది వరకే గమనించాం.

"చోరభయవర్జితముగాధారుణి పాలింతె" (భార.సభా.1-41)

(ధారుణి +పాలింతె)

"తెనుఁగులమీది సాంస్కృతిక పరుషములకు గసడదవలురావు" (బాలవ్యా.సంధి.14)

అని చిన్నయసూరి పేర్కొన్నారు. కాని తెలుగు మాటలపై సాంస్కృతిక పరుషాలకు గసడదవలు వచ్చినరూపాలు నన్నయ భారతంలోనే ఆనాటి శాసనాలలోను కనబడుతున్నాయి.

"ఏమిగారణంబునయోనిజయయ్యె" (భార.ఆది. 7-4)

(ఏమి+కారణంబున్)

"పెద్దగాలంబు" (భార.ఆరణ్య.3-81)

(పెద్ద+కాలంబు)

"ఆమ్రేడితంబుపరంబగునపుడువిభక్తిలోపంబుబహుళంబుగానగు

ఇంచుకనాఁడిత్యాదులందు బహుళగ్రహణము చేతనంతిమాక్షరలోపంబునగు" (బాలవ్యాసంధి. 41)

ఇంచుక,నాడు శబ్దాలలో అంతిమాక్షరలోపం నన్నయ భారతంలో కన్పించదు.

"అలయకనాఁడు నాఁటికిలతాంగి" (భార.ఆది.8-183)

"మూడు, రెండు,ఇరు,నలు"శబ్దాలకు సమాసంలో తొలి అచ్చు మిది వర్ణాలకు లోపం వచ్చి మీది హల్లుకు ద్విత్వం కల్గుతుంది.

"మున్నూటయేఁబండువీరభటులును" (భార.ఆది.1-81)

"పదపడిరెన్నాళ్లనెఉక్కపగలున్రేయున్" (భార.ఆది.1-8)

"ఎన్నూఱుశ్లోకంబులు గలిగి" (భార.ఆది. 1-64)

"చిత్రరథుండనువాఁడు నన్నూఱు గంధర్వహయంబులునిచ్చె" (భార. సభా. 2-113)

'ఎనిమిది' కి మారుగా 'ఎనమ' అని నన్నయ ప్రయోగం.

"ఇరువదియొక్కవేయునెనమన్నూట డెబ్బది రథంబులు" (భార.ఆది. 1-81)

'తొమ్మిది' కిమారుగా 'తొమ్మ' అని నన్నయ ప్రయోగం.

"నాలుగువేలుందొమ్మన్నూఱుశ్లోకంబులు గలిగి" (భార.ఆది. 1-48)

పుంప్వాదేశ రూపాలు నన్నయకాలంనాటి శాసనాలలోను, నన్నయ భారతంలోను కూడా ఉన్నాయి.

ద్రాక్షారామ శిలాశాసనం (క్రీ.శ. 1058) లో "లోహపుదివియ" అనే లేఖనాన్ని గమనించవచ్చు.

నన్నయ భారతంలో "బలితంపురక్కసు (భార. ఆది. 6-214)

"లోకనాథయిట్టిలోక విరుద్ధంపువరము" (భార.ఆది. 7-260)

"వీనిపుట్టినపాపంపువేళ" (భార.ఆరణ్య. 1-19)

"నల్లనైన దీర్ఘపుఁదనువును జూచి" (భార.ఆది. 4-253)

నన్నయ భారతంలో తత్పురుష సమాసంలో 'ము' వర్ణానికి పుంపులు లేవు.

ఉదా:- "అమర లోకంబువేశ్యలమైనమాకు" (భార. ఆరణ్య.1-363)

"దమయంతికట్టిన పుట్టంబువెలుఁగు" (భార.ఆరణ్య.2-68)

నన్నయ భారతంలో అ, ల, ఆగాగమానికి మారుగా ఉలఆగమం కన్పిస్తోంది.

ఉదా:- "సంసారము సంసారమ
ఖిలదుఃఖావహముభయనికేతనమతిచం
చలముపరాధీనంబిం
దులజీవనమేలనమ్ముదురుతత్త్వజ్ఞుల్" (భార.ఆది. 6-215)

ఇక్కడ 'ఇందుల'= ఈసంసారం (ప్రపంచం)లోని అరుంధతీసహితుండై వసిష్ఠుఁడిందులవసియించె"
ఇక్కడ 'ఇందుల' సప్తమ్యంతంగా వాడ బడింది.
'ఉల' అనేదే 'లో'గా తర్వాత కాలంలో మారింది.

**పదాంశాలు**

'-ణ్డు' అనే మహాదేకవచన ప్రత్యయం దేశిపదాలలోను,సంస్కృత పదాలలోను కన్పిస్తోంది.

"గణ్డణ్డు" (దీర్ఘాసిశిలాశాసనం క్రీ.శ.1075-76)

"బుద్ధనాయకుణ్డును" (ద.హిం.శా.సంపు. 10శా.సం. 645. క్రీ.శ.1060)

దేశిపదాలలో చాలా వాటికి ఏమహదేకవచన ప్రత్యయమూ చేరకుండా అన్న,అయ్య మొదలయిన ప్రత్యేక పదాలు ప్రత్యమయ (మహదేకవచన) కార్యం నెరవేర్చటానికి గాను ప్రయోగిండబడేవి.

"చామబోలవెణ్టియము
ంగమ్మబోల కాటిమయుబాద బోల
దొడ్డయముంగయమ్మకవ తల్లియము
బెరసిన బోలు (ద.హిం. శా.సంపు. 4. శా.సం. 1011 క్రీ.శ. 1073)

"రేకనుపెనిమిటి కలపన....." (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1117 క్రీ.శ. 1082)

అమహత్తులలో ప్రథమైకవచనం చేరిన రూపాలు ప్రథమైకవచన రూపం చేరని రూపాలు ఈ 11వ శతాబ్ది శాసనాలలో కన్పిస్తున్నాయి.

అమహత్తులలో ప్రథమై కవచనం చేరని రూపాలు.

"ఇల్లు" (ద.హిం.శా.సంపు. 10. శా.సం. 645 క్రీ.శ. 1060)

"నెత్తురు" (పైది)

"గొఱియ" (పైది)

"నెయు" (ద.హిం. శా.సంపు. 5. శా.సం. 1149 క్రీ.శ. 1060)

"పూట" (ద.హిం. శా.సంపు. 4 శా.సం. 1317 క్రీ.శ. (1081)

అమహత్తులతో ప్రథమైకవచన రూపం చేరిన రూపాలు

'-ము' ప్రత్యయం చేరిన రూపాలు ఫ

"పెండ్లము" (ద.హిం. శా.సంపు. 5. శా.సం. 1044 క్రీ.శ. 1098)

"గురువారము" (ద.హిం.శా.సంపు.5. శా.సం. 1129 క్రీ.శ. 1058)

"ఆచన్ద్రార్కము" (పైది)

"గంగ్గా సింధు పాతము" (ద.హిం.శా.సంపు. 5 శా.సం.1129 క్రీ.శ. 1056)

'-ము' పూర్వరూపంగా భావించబడేపంబు' ఉన్న రూపాలు నన్నయ కాలం నాటి శాసనాలలో కన్పిస్తున్నాయి.

"తటాకంబున" (ద.హిం.శా.సంపు.10 శా.సం. 644 క్రీ.శ. 1060)

"ఈశ్వరాలయంబునకు" (పైది)

"దేవాలయంబునకు" (పైది)

"స్వస్తి శకవరుషంబులు 1015 గు

నివద్యము... (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1347 క్రీ.శ. 1093)

"స్వస్తిసర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధమహా రాజులు ప్రవర్ధమాన విజయ రాజ్య సంవత్సరంబుళ్..."

(ద.హిం.శా.సంపు.5. శాసం. 23 క్రీ.శ. 1094)

అమహాదేకవచనంగా '-వు' కొన్ని శాసనాలలో కన్పిస్తోంది. "ప్రాకారువు"

(ద.హిం.శా.సంపు.10. శా.సం. 651 క్రీ.శ. 1090-91)

"ధమ్ముకావు" (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1300 క్రీ.శ. 1095)

కొన్ని సందర్భాలలోను మహదేకవచనం మీద '-రు' ప్రత్యయం చేరి బహువచన రూపం ఏర్పడింది

"వార్ణిద్దఱకు జీవిత...." (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1015 క్రీ.శ. 1084)

మహదమహద్బహువచన ప్రత్యయంగా సాధారణంగా చేరే ప్రత్యయంలు

"బోలవనమున నిచ్చిన ఎడ్లు" (ద.హిం.శా.సంపు. 11 శా.సం. 1010 క్రీ.శ. 1055)

"స్వస్తి శకవరుషంబులు శ్రీమదనంతవమ్మ దేవర ప్రవర్ధమాన సంవత్సరములు "

(ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1123 క్రీ.శ. 1058)

"శ్రీమన్మహామణ్ణలేశ్వర చంద్రాదిత్యరాజులు" (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 645 క్రీ.శ. 1060)

"మ్రాంకులు" (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1016 క్రీ.శ. 12087)

"పగ్గడ్లు" (రాజమండ్రి శాసనం క్రీ.శ. 1072)

"కోమట్లు" (ద.హిం.శా.సంపు. 4 శా.సంపు 4. శా.సం. 1014 క్రీ.శ. 1033

బహువచన ప్రత్యమయమున '-లు' పరమయినప్పుడు కొన్ని చోట్ల పదాంతంలో ఉన్న "ణ,ఱ,య,వ" లు లోపిస్తాయి

పదాంత -ణ కార లోపం :

"బ్రాహ్మల" (ద.హిం.శా.సంపు. 10.శా.సం. 645 క్రీ.శ. 1060)

పదాంత '-ఉ' లోపం

"కూన్తులున్" (ద.హిం.శా.సంపు. 647 క్రీ.శ. 1097)

(కూతుఋ, కూన్తుఋ అని శాసన రూపాలు) పదాంత -య కారలోపం.

"వ్రాలు" (ద.హిం.శా. సంపు10 శా.సం. 644 క్రీ.శ. 1060)

బహువచనం పరమయినప్పుడు ద్విరుక్త టకారంలోని ద్విరుక్తి లోపించటం ఈ యుగ శాసనాలలో కన్పిస్తోంది.

"జన్నియభట్ల కూంతుఋ.." (ద.హిం.శా.సంపు. 10. శా.సం. 8 క్రీ.శ. 1061)

(భట్టు + -లు + -అ)

"పెరువలి (న) గ్గియ షడంగవిభట్లు...." (ద.హిం.శా.సంపు. 10. శా.సం. 6. క్రీ.శ. 1043)

(సం.భట్ట- + -లు)

ఈలోపం సార్వత్రికమని చెప్పవచ్చు. ఐనా సార్వత్రిక వ్యాకరణాలు ఈ విషయాన్ని పేర్కోలేదు. ద్వితీయాది విభక్తులు నన్నయుగ శాసనాలలో కన్పిస్తున్నాయి.

ద్వితీయా విభక్తిగా-న్,-ని, -ను లు కన్పిస్తున్నాయి "దీని నడపనివారు "
(ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1122 క్రీ.శ. 1058)

"వారణి సావేయిగవిలలవేవురు బ్రాహ్మల జంపి నెత్తురు ద్రాగిన వారు"

(ద.హిం.శా.సంపు. 10 శా.సం. 645 క్రీ.శ. 1060)

దీనినా చంద్రార్క్కముగనడుపుది"

(ద.హిం.శా. సంపు. 5 శా.సం. 1114 క్రీ.శ. 1060)

చెఋవు నుం గుడియింవేయించె"

(ద.హిం.శా.సంపు. 6. శా.సం. 536 క్రీ.శ. 1074)

తృతీయావిభక్తి ప్రత్యయాలుగా" -తోన్, -తోడన్, తోఴ" ఈ యుగ శాసనాలలో కన్పిస్తున్నాయి. "-వెణ్డియణ్డతోనఖన్దితద్యుతి..."
(ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1007 క్రీ.శ. 1065)

"ఎల్లకాలంబునుమెచ్చుతోడందమకునిచ్చుమణ్డ"
("దీర్ఘాసిశాలా శాసనం క్రీ.శ. 1075-76)

"కాస్యుతోటి" (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1016 క్రీ.శా. 1087)

'-కిన్, -కున్' లు భాషాశాస్త్రరీత్యా చతుర్థీవిభక్తులే, షష్ఠికాదు. వీటికి శాసన ప్రయోగాలు.

"భీమేశ్వరదేవరకుంజక్రవర్తిన్" (ద.హిం.శా.సంపు. 4. శా.సం. 1010 క్రీ.శ. 1055)

"దివియయొకోణ్టికి నిచ్చిన గొఱియలేంబది" (ద.హిం.శా.సంపు. 10. శా.సం. 8 క్రీ.శ. 1061)

"-మీన్ద,-పైన్" అనేవి పంచమ్యర్థకాలుగా నన్నయయుగ శాసనాలలో ప్రయోగించబడ్డాయి.

"గుడిమీన్ది" (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1014 క్రీ.శ. 1038)

"భూసతిపై" (దీర్ఘాసిశాసనం క్రీ.శ. 1075-76)

షష్ఠికి ప్రత్యేక ప్రత్యయం ఈయుగ శాసనాల్లో లేదు. ఈ యుగ శాసనాల్లో '-న్' సప్తమ్యర్థాన్ని సూచించింది.

"భూపాలురనినెర్చె చలమర్తి గండడ్డె" (జనపతిశాలాశాసనం క్రీ.శ. 1075-81)

"-న, -లో, మ-అన్" అనేవి సప్తమ్యర్థకాలు.

"పడునుటమురిమముంబావనవారంపు విషయంబులోరుద్ద వృత్తి కాదు" (రావిమెట్టశాసనం క్రీ.శ. 1093)

రామ,కృష్ణ, శివ మొదలయిన అదంత పుంలింగ శబ్దాలు తెలుగులో ప్రవేశించేటప్పుడు ఆపదాలకు ఉత్వడుజ్ఞులు రావటం మనం గమనించాం. ఉత్వడుజ్ఞులు లేని తత్సమ రూపాలు కూడా నన్నయ భారతంలో ఉన్నాయి.

"నీవు మాకమరంగదూతనై" (భార. ఆరణ్య. 2-34)

"అనిలుఁడను దూతపోయితోడానియుఁదెచ్చె" (భార. ఆది. 3-56)

అసుర శబ్దానికి "అసుర,అసరుఁడు" అనే రెండు రూపాలూ నన్నయ భారతంలో ఉన్నాయి.

"అయ్యసురనిన్నెఱింగి" (భార.ఆది-132)

"ఈ యన్నిదేవుఁడసురకు" (భార.ఆది. 1-133)

"మూర్ఖ,వృద్ధ" అనే సంస్కృత పదాలలో ఉత్వం ఉంది కానీ డుజ్ లేదు.

"నీవుమూర్ఖవు శిశుపాల" (భార. సభా. 2-24)

"ఈ తనివృద్ధని యెఱిఁగిపూజించితే వసుదేవుఁడుండంగవసుమతీశ" (భార. సభా. 2-11)

నన్నయ భారతంలో ఇయాంత శబ్దరూపాలే కాని ఏదంత శబ్ద రూపాలు లేవు. అయినప్పటికి నన్నయ కృతమని భావించబడే ఆంధ్రశబ్ద చింతామణి వ్యాకరణ గ్రంథంలో "ఏదన్తతాచునావణ్నమన్యతరస్వామియాన్తానామ్" (ఆం.శాచిం. అజన్తపరి. 82) అనే సూత్రమూ "ఇయకుమాఱుగా నామాంతబునకెత్వంబు బహుళంబుగానగు" (బావ్యాఆచ్ఛికపరి.23 సూ.) అని బాలవ్యాకరణ సూత్రమూ తెలుగు పదాలలో ఏదంత రూపాలను అంగీకరించాము.

"పదివేలమొదవులు పదివేలగద్దియల్" (భార. ఆరణ్య. 1-344)

బలిమిఁగొనినధనము పదివేలు లోట్టియల్ (భార. సభా. 1-267)

"మల్లెయులంజెయుగద్దెయు నెల్లెయు ననుపగిది పలుకులోప్పవుకృతులన్" (ఆంధ్రభాషాభూషణము 176)
అని మూలఘటిక కేతన ఎదంత శబ్ద రూపాలను తప్పని చెప్పాడు.

ఉదంతపుంలింగ రూపాలుమకద్యాచ కాలమునపజ్ వర్ణాంత రూపాలుగాను, డుమంత రూపాలుగాను, కొన్ని ఉభయాలుగాను ఉంటాయి. ఉదా:-విష్ణువు, విష్ణుడు, శంభువు,శంఖుడు. కాని మనువటు శబ్దాలకు డుజ్ఞ్ చేరదు నన్నయ భారతంలో ఇది వాస్తవ స్థితి. "చండస్ఫూర్తి వటుండు గాంచె" వంటి (పాతనగారి) శబ్ద రూపాలు భారతంలోవేనని అర్థం.

నన్నయ భారతంలో వువర్ణక రహితంగా రాహుశబ్దం ప్రయోగించబడింది. "రాహు పర్వంబుగాకయభానుఁబట్టె" (భార. సభా. 2-298)

శరణరూప శబ్దాలకు '-ము'

ప్రత్యయం చేరని సందర్భాలలో '-ఉ' త్వం చేరుతుంది.

"శరణన్నఁగాచుచు" (భార.ఆది. 1-7)

"దానిదికలరూపెఱుంగనవనీపతియుత్సుకుండయ్యె" (భార. ఆది. 8-29)

నన్నయ భారతంలో అర్థ శబ్దానికి అర్థము, అర్థువు ధర్మ శబ్దానికి ధర్మము,ధర్మువు అనే శబ్దరూపాలు కన్పిస్తున్నాయి.

"అవనియురాజకంబయనయప్పుడ భూప్రజలందు సర్వధర్మువులు ద్రొలంగుదేవముని ముఖ్యులూ యుదు రోలిన వృష్టిరే దవుమతియర్థువుల్దఱుఁగునందురు...." (భార. ఆది. 4-250)

హంస శబ్దం స్త్రీ సమంగా ప్రయుక్తం. నన్నయ 'హంసము' అని ప్రయోగించలేదు.

"అంతరిక్షమునను హంసలెల్ల" (భార. ఆరణ్య. 2-13)

"కలహంస పలికిన పలుకుల గణియించి.... " (భార. ఆరణ్య. 2-26)

"ఋత్విగాదులు ప్రథమైకవచనాంతతుల్యంబులు విభాషనగు" (బాలవ్యాతత్సమపరి. 73) అనే సూరి సూత్రప్రకారం "ఋత్విజుఁడు " అనే రెండు శబ్దరూపాలు ఉండవచ్చు. కాని నన్నయ భారతంలో 'ఋత్విజుఁడు" అనే శబ్ద రూపమే కాని 'ఋత్విక్కు' అనే శబ్ద రూపంలేదు.

"ఋత్విజుండని విచారించి పూజించితే"

"స్నాతకుండును ఋత్విజుండును" (భార. సభా. 2-4)

మహద్బహు వచన ప్రత్యయం '-రు' 'సరు' చేరిన శబ్దరూపాలు నన్నయ భారతంలో ఉన్నాయి.

"నీయల్లురఁబాండుపుత్రుల" (భార.ఆది. 8-53)

"శూరులెందునీయట్టిరే" (భార.సభా. 1-236)

"బంధులకునెయ్యురకున్ హృదయ ప్రియంబు గావించె "(భార. సభా. 1-16)

'-ఱు' కూడా ప్రథమా బహువచన ప్రత్యయంగా కన్పిస్తోంది.

"పలుకులజెయ్యులఱ ఁబాండ వులకు బ్రీతిగల యట్లయుండుదు.. " (భార. ఆది. 8-21 )

"ఆంద-ఱు, ఇంద-ఱు, ఎంద-ఱు, కొంద-ఱు" వంటి శబ్దరూపాలలో '-ఱు' బహువచ ప్రత్యయమే వీటికి ఏకవచన రూపంలేదు.

ఏ ఱు శబ్దానికి నన్నయ భారతంలో ఏరులు బ.వ.రూపం

ఏ ఱు శబ్దానికి నన్నయ భారతంలో 'ఏళ్లు' బ.వ. రూపం లేదు.

బహువచనంపై బహువచనం చేరటం నన్నయ భారతంలో ఉంది.

"సుందరి నా కోడండ్రురమందభర్తృతవునీవ" (భార. సభా. 2-257)

"ఒక్కసతికి ఁబతులు పెక్కండ్రరగుటయిది"

"వారలు, వీరలు, మీరలు " (భార. ఆది. 8-25) కూడా బహువచనంపై బహువచనం చేరిన రూపాలే.

"జడంబు ద్వితీయకు బ్రథమ బహుళంగానగు" (బాలవ్యా.కారకం. 24)
అనే దానికి నన్నయ భారతంలో ప్రయోగం ఉంది.

"అమ్మదనాగమైదిర్చి క్రమ్మఱించిన పరికాడువ్వెలె " (భార. ఆది. 4-208)

'చేసి' అనే 'చేయు' ధాతుక్త్వార్థక క్రియ (అసమాపకం) తృతీయార్థంలో చేరుతుంది.

"భారతభారతీ శభాగభాస్తి చయంబులు జేసి......"

నన్నయ భారతంలో 'కోఅకు' అనే విభాక్త ప్రత్యమం లేకపోవటం విశేషం. -కయి, -వైలు ప్రయోగించబడ్డాయి. -కు+అయి -కయి, -కై

"అనఘ మామామ శకుని నాకైకడంగి" (భార.సభా. 2-172)

'-చేతన్' అనేది చతుర్థి విభక్తి ప్రత్యయంగా నన్నయ భారతంలో ప్రయుక్తం (భార. ఆది. 8-144 )
పంచమీవిభక్త నన్నయ లో '-వలన'.

"కచుండు శుక్రువలన సంజీవనివడసి" (భార. ఆది. 3-128)

'-కంటె' ప్రయోగం.

"సుతశతకంబు కంటె" (భార. ఆది. 4-93)

'యొక్క' అనే షష్ఠీ ప్రత్యయం నన్నయ భారతంలో లేదు.
'అందు' సప్తమీ విభక్తి ప్రత్యయం.

"జనమేజయు సర్పయాగంబు నందయ్యెడు" (భార.ఆది. 5-96)

"శుచులయందెల్లనత్యంతశుచినై" (భార. ఆది. 1-143)

'-నన్' కూడా సప్తమ్యర్థమే.

"తెనుఁగున రచియింపుమధికధీయుక్తిమెయిన్" (భార.ఆది. 1-6)

'ద్వారా' అనే అర్థంలో -నన్
"అహిలోకమునకరిగెభూవివరమునన్" (భార.ఆది. 1-102)

**నన్నయయుగ శాసనాలలోని సంఖ్యావాచకాలు :**

'ఒక్కంటి' అని శాసన శబ్దం. దీని నుండి నేటి ఒకటి ఏర్పడి ఉంటుంది.

"దివియ యెక్కణ్టికింగాలారమున" (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1010 క్రీ.శ. 1055)

11వశతాబ్దిశాసనాలలో 'రెణ్డు' కు ప్రయోగాలున్నాయి.

"విజయరాజ్యసంవత్సరంబులురెణ్డు" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 77 క్రీ.శ. 1073)

"మూడు,మూణ్ణు" సంఖ్యావాచకాలు-ఈయుగ శాసనాల్లో ఉన్నాయి.

"మూడుగుఁశ్రాహి...." (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 12 క్రీ.శ. 1074)

"మూణ్డు మానికలు" (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 109 క్రీ.శ. 1076)

"నాలు,నాలువు" శబ్దాలు నాలుగు అనే అర్థంలో కన్పిస్తున్నాయి.

"రట్టడికము నాలవు పాలు ఆఏనేల నాలువు పుట్లాను" (ద.హిం.శా.సంపు. 4. శా.సం. 1029 క్రీ.శ. 1100)

ఐదుకు ఈ యుగ శాసనాల్లో ప్రయోగంలేదు.

"మాడలేనింటికి" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1084)

ఏన=అయిదు.

"ఆర్వ్వురు" (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1014 క్రీ.శ. 1038)

ఇక్క 'ఆర్' అనేది విశేషణ రూపం.

"ఏఋ,ఏడు' లు నన్నయ యుగ శాసనాల్లో మృగ్యాలు.

'ఏన్మిది' ఒక్కచోట మాత్రమే ఈ యుగంలో శాసనాల్లో ఉంది.

"పదినెన్మిది" (ద.హిం. శా.సంపు. 10 శా.సంప. 65 ) క్రీ.శ. 1090-91)

'పది' చాలా శాసనాల్లో కన్పిస్తోంది.

"నేలయంబదిమఋతురు" (హనుమకొండ శిలాశాసనం క్రీ.శ. 1079)

'పంద్రెండు' ప్రయోగంశాసనాల్లో ఉంది.

"పంత్రెండుమానికలు" (హనుమకొండ శిలాశాసనం 1079)

'పదియేను' (పదిహేను) శాసనప్రయోగం

"పదియేనింటికి " (ద.హిం.శా.సం. సంపు. 5 శా.సం. 21 క్రీ. శ. 1078)

'వంద' అనే అర్థంలో 'నూఋ' ఈ యుగ శాసనాల్లో ఉంది.

వందలేదు.

"మున్నూఋ ఫలములు" (ద.హిం. శా.సంపు. 4 శా.సం. 1235 క్రీ.శ. 1076)

"వెయి,వేయి,వేయు" పదాలు సహస్రార్థంలో ఈ యుగ శాసనాల్లో కన్పిస్తున్నాయి.

"వేయిగవిలలవేగురు బ్రాహ్మల" (ద.హిం. శా.సంపు. 10 శా.సం. 644 క్రీ.శ. 1060)

సగం అనే అర్థంలో 'అర' అని శాసనప్రయోగం

"అరమానిక" (ద.కిం.శా.సంపు. 5 శా.సం. 21 క్రీ.శ. 1078)

నన్నయ 'ఒక' ను విశేషణంగా ప్రయోగించారు. ఈ కవి 'ఒక్కరుడు' అని ప్రయోగించారేకాని 'ఒక్కడు' అని పద్యవాచకంగా ప్రయోగించలేదు.

'ఒక్కడు' ప్రయోగాలకు పాఠాంతరాలున్నాయి. ఇరు విశేషణంగాను రెండు విశేషణ విశేష్యాలుగాను నన్నయ చే ప్రయుక్తాలు.

"ఇరుగడలందులకిడి" (భార. ఆది. 4-94)

"రెండుగా వ్రయ్యుటంజేసి" (భార. ఆది. 2-122)

మూడు, నాలుగు, నాల్గు, ఏను, అయ్యూరు, ఏడ్వురు, ఎన్మిది, తొమ్మిది, పది, ఇరువది, ముప్పది, ఏంబది, అఱువది, డెబ్బది, నూఱు, వేయి, కోట్లు మెదలయిన సంఖ్యావాచకాలు నన్నయ భారతంలో కన్పిస్తున్నాయి.

## క్రియావాచకాలు:

ప్రత్యేక కాలసూచక శబ్దాలను ప్రయోగించకుండా ధాతుజవిశేషణాలతో భావవ్యక్తీకరణ చేయటం ప్రాచీనాంధ్రశాసనాలలోను వాఙ్మయంలోను చోటు చేసుకున్న ఒక పద్ధతి. ఈస్థితిని నన్నయ యుగ శాసనాలు కొంతవరకు స్పష్టపరుస్తాయి.

చేతంగొనియిచ్చిన భూమి ఇరువెదినాలుగుమఱ తుర్లనేల...."

(నెల్లూరు శాసనాలు సంపు. 3 పుటలు 1202, 1203 క్రీ.శ. 1023 )

"బోలవనమునపెట్టినగొఱియలు" (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1014 క్రీ.శ. 1038)

ధాతుజ విశేషణానికి విభక్తి వివక్షించేటప్పుడు తచ్ఛబ్దం ఉపయోగించి శాసనాలలో వాక్యా నిర్మాణం కావిస్తారు. వీటిలోధాతుజ విశేషణాల ఉనికి సుస్పష్టం.

స్వస్తిసకాబ్దంఁడులు 960 దదిపట్టలక భీమేస్వదేవరకు నిచ్చిన యాఖణ్డవర్త్తి
దివియ దీనికి, యాచన్ద్ర
క్కఁణమునెయిసరియించువారు. (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1014 క్రీ.శ. 1038)

......త్రిపురుషదేవరకు
నాచన్ద్రార్కక్కడ్ముఖణ్డవత్తిన్దివియులు
మూణ్టికి దణ్డనాయకతిక్కనయ్యనాయకులిచ్చిన గొఱియలు నూట యేంభది...."

(ద.కిం.శా.సంపు. 10 శా.సం. 6 క్రీ.శ. 1043)

"................. నారాయణభట్లు కుంతురు పెట్టిన అఖణ్డ
వత్తి ఃలోహపుదివియ........." (ద.హిం.శా.శా. సంపు. 4 శా.సం. 1010 క్రీ.శ. 1055)

క్త్వార్థకాన్ని ప్రయెగించి తర్వాత తచ్ఛబ్దోత్తర తచ్ఛబ్ద ప్రయోగం చేయటం నన్నయయుగ శాసనాల్లో కన్పిస్తుంది.

"వేయిగవిలలవేగురు బ్రాహ్మలంజంపినెత్తురు
త్రాగిన మహాపాతకముసేసిన వారు " (ద.హిం.శా. సంపు. 10. శా.సం. 644 క్రీ.శ. 1060)

భూతకాలికసమాపక క్రియ నన్నయయుగ శాసనాల్లో కన్పిస్తుంది.

"కనకరుచిరరచితకల్హావనీరుహ
కుసుమమిచ్చెందమకుననసమునెరుగ
వెణ్డిమన్డతోనఖణ్డితద్యుతిదీప
మమరనిచ్చె విమలకమలనేత్రి" (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1007 క్రీ.శ. 1065)

"చలివిన్దిరివేసె..." (ద.హిం.శా. సంపు. 6 శా.సం. 536 క్రీ.శ. 10

"దీవియపెట్టె" (దీర్ఘాసిశాలాశాసనం క్రీ.శ. 1075-76)

"ఇచ్చితిమి" (ద.హిం.శా.సంపు 10. శా.సం. 10 క్రీ.శ. 1078)

"గుడిచ్చితిమి" (చిట్టివలసశాలాశాసనం.క్రీ.శ. 1086)

భవిష్యత్క్రియారూపాలు నన్నయ యుగ శాసనాలలోకన్పిస్తున్నాయి.

"................మానిక నాదిత్యచంద్రులకలయన్యతకు బొ్రయగవాణ్డు"
(ద.హిం.శా.సంపు. 5 శా.సం. 71 క్రీ.శ. 1099)

"మున్నూవ్వుఱు రూపాయలుంబ్రతిపాలింపంగలవారు"
(ద.హిం.శా.సంపు. 6 శా.సం. 109 క్రీ.శ. 1076)

ఈయుగ శాసనాలలోయత్తర్థక ప్రయోగాలు కర్మణి ప్రయోగాలు లభించక పోవటంగమనించతగ్గ విషయం.

వర్తమాన భూత భవిష్యత్కాలాలు తద్ధర్మాద్యర్థకం నన్నయ భారతంలో ఉన్నాయి.

**'వర్తమానకాల రూపాలు :**

"వార్తయందు జగము వర్తిల్లు చున్నది." (భార. సభా. 1-50)

"వచ్చుచున్నాడు, వచ్చుచున్నారు, వచ్చుచున్నావు, వచ్చుచున్నారు, వచ్చుచున్నాను. వచ్చుచున్నాము' వంటి దీర్ఘ మధ్య క్రియారూపాలు నన్నయ భారతంలోలేవు.

**భూతకాలం :**

భూతకాల క్రియాజన్యవిశేషణాలకు సర్వనామంచేర్చటంచేత భూతకాలక్రియ రూపాలేర్పడతాయి.

వచ్చినవాడు (ఏ.వ.) వచ్చినవారు (బ.వ)

ధాతువుకు భూతకాల ప్రత్యయం చేర్చటంవల్ల భూతకాల రూపాలు ఏర్పడ్డాయి.

వచ్చెను (ఏ.వ.) వచ్చిరి (బ. వ.)
వచ్చితిని (ఏ.వ.) వచ్చితిరి (బ.వ.)
వచ్చును, వత్తురు వంటివి తద్ధర్మాద్యర్థకాలు

**భవిష్యత్కాలం :**

తుమ్మన్నర్థక రూపానికి కలానుబంధం చేరిస్తే భవిష్యత్కాల రూపం ఏర్పడుతుంది. తమ్మున్నర్థకానికి కలానుబంధానికి నన్నయ భారతంలో వ్యవధానముంది.

భారతంలో వ్యవధానముంది.

"పరశురాముఁడొండె బలదేవుఁడొండెగా కొరులు నరులు శల్యుగెల్వఁగలరె "

**వాక్యాలు:**

ప్రాఙ్నన్నయ యుగ శాసనాలలో కర్మణి ప్రయోగాలు కేవలం మూడే మూడు ఉన్నట్టు మనం గమనించాం. సంస్కృతంలో యత్తదర్థక ప్రయోగాలు, యావత్తావత్, యథా తథా ప్రయోగాలు అధికంగా ఉన్నట్లు గమనించాం. నన్నయనాటి కాలపు భాషలో వీటి ప్రయోగ విస్తృతి లేక పోయినా పండిత ప్రయోగాలున్నాయి.

ఆనాటి శాసనాలలో కూడా ఇటువంటి ప్రయోగాలు అక్కడక్కడా కన్పిస్తున్నాయి.

శాసనాలలో "దేని(తేని" పదాలు అంతమందు ఉన్న వాక్యాలు కన్పిస్తున్నాయి. ఈ ప్రయోగాలు

"స్వదత్తాం పరదత్తాంవా
యోహరేతవసున్ధరామ్" వంటివి.
దేనికి మారుగా దీనికి అని ఆనాటి శాసన ప్రయోగాలు.
"వేంగినాటికెవ్వరు రాజులైరి వారుం బూర్వపు
స్థితిందప్పకపాలించువారు" (ఆహవమల్లదేవుని శాసనం క్రీ.శ. 1008)

ఇటువంటి సర్వనామాల తోకూడిన వాక్యాలు నన్నయ భారతంలో కన్పించినా కాలక్రమేణ వీటి ప్రయోగం తగ్గిపోయింది. "చదల(బ్రక్షు లామిషంబెట్లు భక్షించు నట్లు దివిరి యెల్లవారును........... భక్షింతురర్థవంతు............" (భార. ఆరణ్య. 1-27)

"ఎంతయోటువడిన నంతియ జూదంబు
నందు(దగలు (జలమునతిశయిల్లు" (భార. ఆరణ్య. 2-62)

"ఏవానినెఱింగిన సర్వజ్ఞాన సంపన్నులగుదురట్టి
మోక్షధర్మంబులుసెప్పుటయు" (భార.ఆది. 1-109)

"నాకు నీవెన్నండేనినవమానంబుదలంచితి
నా నిన్నుం బాసిపోదు (భార. ఆది. 2-154)

"నీవెయ్యేనినొక్కవేల్పునారాధించి తద్వేల్పు
నీకోరిన పుత్రకులనిచ్చు" (భార.ఆది. 5-18)

## కర్మణి ప్రయోగాలు :

"వా(డుతనయుండన(బడునే" (భార.3-199)

"ధృతరాష్ట్రుపట్టిచేసభ(దలపట్టియీడ్వంబడి
పాపకర్ముచేపరిధానమొలువంబడి" (భార. ఆరణ్య. 1-136)
"అందెఱు(గ(బడిరేని" (భార. సభా. 2-278)
"ఒరుల చేతంజేయంబడుటంజేసి...." (భార. ఆది. 6-272)

"పరమసుఖోపాయంబున
బరసంపదచేకొనంగ (బడునేని..........." (భార.సభా. 2-142)
"బ్రాహ్మచేతననుజ్ఞాతుండై" (భార. ఆది. 1-30)

"కర్ణుచేతప్రత్యఖ్యాతుండయిక్రమ్మఱివచ్చుటయు...." (భార. ఆది. 1-42)

నన్నయ భాష సంస్కృత భాషా ప్రభావానికి లోనయి కర్మణి ప్రయోగాలకు యత్తదర్థక ప్రయోగాలకు లోనయింది. సంస్కృతపద బాహుళ్యం నన్నయ భాషలో ఉంది. నన్నయ యుగ శాసనాలలో ఆనాటి వ్యావహారిక భాష స్పష్టమవుతుంది.

అప్ప కవి మొదలయిన వారు నన్నయ భారతంలోని భాష నే ఉపయోగించాలని నియమంకావించారు. ఈ కారణాలవల్ల వ్యావహారిక భాషకు గ్రాంధిక భాషకు భేధం అంతకంతకు అధికమయింది.

**ఆధార గ్రంధాలు :**


రాధకృష్ణ, బూదరాజు. 1971 ప్రాచీనాంధ్రశాసనాలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, కళాభవన్, హైదరాబాదు.

వేంకటావధాని, దివాకర్ల. 1960, ఆంధ్రవాఙ్మయారంభదశ, ఉస్మానియా విశ్వవిద్యాయం, హైదరాబాదు.

సోమయాజి,జి, జె. 1947. ఆంధ్రభాషావికాసము, ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖపట్నం.


**ప్రశ్నలు :**

1. నన్నయశాసన భాషలో నిలిపి వర్ణ పరిణామాల్నిసోదాహరణంగా వివరించండి.
2. నన్నయ యుగ భాషా విశేషాలను వివరించండి.
3. నన్నయయుగంలోని సంధి విశేషాలను పేర్కొనండి.
4. లింగ వచన విభక్తి విధానాలు నన్నయ యుగంలో ఏవిధంగా ఉన్నాయో వివరించండి.

-

**పాఠం - 4**

# మధ్యయుగాంధ్ర భాష - క్రీ.శ. 1101 నుండి 1600 సంవత్సరాల వరకు >\ శాసన సారస్వత భాష

**వ్యాససంగ్రహం :**

మధ్యయుగ (క్రీ.శ. 1101 నుండి 1600)
తెలుగు భాషలోని అచ్చులు, హల్లులు
వర్ణాల పరిణామం
శాసన భాషా విశేషాలు
సారస్వత భాషలోని విశేషాలు
విశిష్ట పదాలు
వాక్య విశేషాలు
మధ్యయుగ భాషలోని భాషా పరిణామం

**క్రీ.శ. 1101 నుండి 1600 వరకు కల శాసనభాష :**

11వ శతాబ్దికి పూర్వాంధ్ర శాసనాలు పరిమిత సంఖ్యలోనే ఉన్నా 11వ శతాబ్ది నుండి 16వ శతాబ్ది వరకు ఉన్న తెలుగు శాసనాల సంఖ్య దాదాపు 2,300 ఉంది. ఈ కాలం భాషా స్వరూపాన్ని నిరూపించటానికి ఈ శాసనాలు బాగా ఉపయోగపడతాయి.

**వర్ణాలు :**

**అచ్చులు**

| | తాలవ్యాచ్చులు | మధ్య | తాలవ్యేతరాచ్చులు |
|---|---|---|---|
| సంవృతాలు | ఇ ఈ | | ఉ ఊ |
| అర్థ సంవృతాలు | ఎ ఏ | | ఒ ఓ |
| వివృతాలు | | అ | |

“ఇ, ఉ, ఎ, ఒ, అ” లను అచ్చులుగా పేర్కొని వీటి దీర్ఘతను మరో వర్ణంగా పేర్కోవచ్చు. సంస్కృత భాషలో ఉన్న వర్ణాలు ఋూ వర్ణం తెలుగులో లేవు. శాసన భాషలో ‘ఋ’ వర్ణం ‘రి’ గా కాని ‘రు’ గా కాని మారుతుంది.

“రిషభ” (ద.హిం.శా. సంపు. 4 శా.సం. 990 క్రీ.శ. 1158)
< సం. ఋషభ -.
“పిత్రు స్థానము” (ద.హిం.శా. సంపు. 4 శా.సం. 1248 క్రీ.శ. 1112)
< సం. పితృస్థాన -.
“రుతు” (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 950 క్రీ.శ. 1346)
< సం. ఋతు-.

తెలుగులోని ఐ, ఔ లు క్రమంగా అయ్, అవ్‌లతో సమానం. సంస్కృత భాషలోని ఐ, ఔ లు సంధ్యక్షరాలు. ఈ ఐ, ఔ లు సంస్కృత సమ శబ్దాలతో కూడి తెలుగు భాషలో వ్యవహరించబడుతున్నాయి. వీటి ప్రయోగాలు తెలుగు శాసనాలలోను సాహిత్యంలోను కన్పిస్తాయి. తెలుగు సంస్కృత భిన్నోచ్చారణలు కారణంగా లిపిలో వీటిని వ్రాసేటప్పుడు గందరగోళ పరిస్థితి ఏర్పడి రకరకాలుగా ఈ ఐ, ఔ లు లిఖించబడేవి.

'పౌత్ర' - అనటానికి మారుగా

"పవుత్ర" (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 929 క్రీ.శ. 1088) అని 11వ శతాబ్దిలో కనిపించినట్లుగానే తర్వాతి శతాబ్దులలో కనిపించటమే కాకుండా ఈ పౌత్ర పదం "పవిత్ర" (ద.హిం.శా.సంపు. 6. శా.సం. 141 క్రీ.శ. 1143), (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 154 క్రీ.శ. 1152). మిగిలిన ఐదౌ దంత సంస్కృత పదాలలోను ఈ రూపాంతరాలు కన్పిస్తున్నాయి.

"వైశాఖ" (ద.హిం.శా. సంపు. 5 శా.సం. 1184 క్రీ.శ. 1403)
"వయిశాఖ" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1167 క్రీ.శ. 1414)
"గౌడీశ్వర" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1165 క్రీ.శ. 1460)
"గవుడేశ్వర" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1153 క్రీ.శ. 1470)
"గఊడేశ్వర" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1165 క్రీ.శ. 1460)

"కౌశిక గోత్రుండు" అనేవిధంగా రాయవలసి ఉండగా
"క ఊసిక గోత్రుండు" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1194 క్రీ.శ. 1194 క్రీ.శ. 1455)
అని శాసనంలో చెక్కటం దీనికి ఉదాహరణ.
ఈ కాలం శాసనాలలోని హల్లుల స్వరూపాన్ని గమనిద్దాం.

## హల్లులు

| | కంఠ్యాలు | | తాలవ్యాలు | | మూర్ధన్యాలు | | దంత్యాలు | | దంతమూలీయాలు | ఓష్ఠ్యాలు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శ్వాసం | క | ఖ | చ | ఛ | ట | ఠ | త | థ | | ప | ఫ |
| నాదం | గ | ఘ | జ | ఝ | డ | ఢ | ద | ధ | | బ | భ |
| స్పర్శోష్మం | | | శ | | ష | | స | | హ | | |
| ఆనునాసిక్యం | | | | | ణ | | | | న | | మ |
| పార్శ్వికోష్మం | | | | | ఱ | | | | | | |
| పార్శ్వికం | | | | | ళ | | | ల | | | |
| తాడితం (ఈషత్ స్పృష్టం) | | | | | | | | ర | | | |
| ఈషత్ స్పృష్టకంపితం | | | | | | | | ఱ | | | |
| అంతస్థం | | | | య | | | | | | | వ |

వర్గ పంచమాక్షరాలకు మారుగా అనుస్వారం (ం) రాయటం ఈ కాలంలో పూర్తయింది. అనుస్వారాన్ని వర్ణంగా గ్రహించి ఙ, ఞ లను ప్రత్యేక వర్ణాలుగా తెలుగులో గ్రహించనక్కరలేదు. సంస్కృతంలో వీటిని ప్రత్యేక వర్ణాలుగా మునిత్రయం గుర్తించింది. 'ఱ' కారం సంజ్ఞా వాచకాల్లో ప్రత్యేక వర్ణంగా కన్పిస్తోంది.

ఉదా : "తాలాంఱ" (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 674 క్రీ.శ. 1131)

"చోఱగంగ" (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 665 క్రీ.శ. 1124)

"ఱుత్తిక" (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 262 క్రీ.శ. 1218)

14వ శతాబ్ది నుండి 'ఱ' కారం శాసనాలలో లేదు. చ, చ, జ, జ లలో చ, జ లను గ్రహించి చ, జ లను మాత్రమే ప్రత్యేక వర్ణాలుగా గుర్తించాలి. లు, చ, జ లకు సవర్ణాలు. హల్లులలోని ర, ఱ లు ప్రత్యేక వర్ణాలు అని చెప్పటానికి శాసనాధారాలు ఈ యుగంలో కన్పించటం లేదు.

తత్సమ పదాలలో తాలవ్య హల్లుల తర్వాత 'అ' కారం 'ఎ' గా మారింది.

'విజెయవాడ' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 754 క్రీ.శ. 1135)

< సం. విజయ వాటీ

'ఆ చెంద్రార్క స్థాయి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1228 క్రీ.శ. 1503)

< సం. ఆచన్ద్రార్క స్థాయిన్

'హరిశ్చెంద్ర' (ద.హిం.శా. సంపు. 5 శా.సం. 165 క్రీ.శ. 1596)

'శెనివారానను' (ద.హిం.శా.సంపు.6 శా.సం. 850 క్రీ.శ. 1418)

< సం. శనివార -.

'యెథోచిత' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 982 క్రీ.శ. 1296)

ఈ మార్పు తెలుగు పదాలలోను య కారం మీద కన్పించటం విశేషం.

'ఊరుంగాయెల తోడను' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 381 క్రీ.శ. 1518)

అ > ఎ మార్పు దేశి పదాలలో య కారం తర్వాత కన్పిస్తోంది.

'యవ్వరు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 219 క్రీ.శ. 1494)

< ఎవ్వరు

'యట్లు' (నె.శా.సంపు. 1 శా.సం. 23 క్రీ.శ. 1347)

< ఎట్లు

'ఋ' వర్ణం 'రి' గాను 'రు' గాను ఈ యుగశాసనాలలో కన్పిస్తుంది.

'రిషభ' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 990 క్రీ.శ. 1158)

< సం. ఋషభ-.

'శ్రింగార' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 5 క్రీ.శ. 1404)

< సం. శృఙ్గార -.

ఋ > రు

'పిత్రు స్థానము' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1248 క్రీ.శ. 111)

< సం. పితృస్థాన-

'రుతు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 950 క్రీ.శ. 134)

< సం. ఋతు -.

'బుందావనం' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 104 క్రీ.శ. 142)

< సం. బృన్దావన-.

'సుక్రుతము' (ద.కిం.న. సం.పూ. 5 శా.సం. 48, క్రీ.శ. 1450)

< సం సుకృత

విలోమ విలేఖనం <

'తల్లితండ్రులకు' (ద.హిం.సం.హి.క.శా.సం. 47, క్రీ.శ. 1424)

< తల్లిదండ్రులకు

'కాశ్యపగోత్రులై (ద.కిం.లో.సంపు. 5 శా.సం. 1158 క్రీ.శ. 147)

< కాశ్యపగోత్రులై

ఈ = ఇ ('ఈ' విశేషణ రూపం)

ఇదీపము (ద.హిం.శ.సంపు. 5 శా.సం. 160 క్రీ.శ. 1136)

ఇ,ఈ = యి, యీ

ఉదా : 'నెఇ' (ద.హిం.స.సంపు. 5 శాసం. 5 క్రీ.శ. 1404)

'పినబోఇన' (ద.హి. న. సంపు. శా.సం.5. 26, క్రీ.శ. 1412)

పినబోయిన

ఉ, ఊ = వు, వూ

ఉదా : ధేనుఉన్ను' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 29)

(క్రీ.శ. 1402) = ధేనువున్ను

పోఉవాండు' (ద.హిం.శా.సంపు.5, శా.సం. 104, క్రీశ. 1423)

'చేనువూరి' = పోవువాడు

చేను ఊరి = చేనూరి (ద.హిం.శా.సంపు. 5, శా.సం. 149, క్రీ.శ. 1402)

తెలుగులో ఐ / అయ్‌లకు ఔ/ అవ్‌లకు భేదం లేదు. తెలుగులో ఐ,ఔ లు ప్రత్యేక వర్ణాలుకావు. కాగా సంస్కృత పదాలలో ఐ,ఔ లు సంధ్యక్షరాలు. సంస్కృత సమపదాలలో ఐ, ఔ ఘటితశబ్దరూపాలు అనేక విధాలుగా కన్పిస్తున్నాయి.

'గౌడేశ్వర' (ద.హిం.శా.సంపు.5, శా.సం. 1165 క్రీ.శ. 1460)

'గవుడేశ్వర' (ద.హిం.శా.సంపు. 5, శా.సం. 1153 క్రీ.శ. 1470)

'గఊడేశ్వర' (ద.హం.శ. సంపు. 5, శా.సం. 1165 క్రీ.శ. 1460)

'వయిశాఖ' (ద.హిం.శ.సంపు. 5, శా.సం. 1167 క్రీ.శ. 1414)

ఇయాంత శబ్ద రూపాలు పలు విధాలుగా కన్పిస్తున్నాయి.

**ఇయాంతం :**

'గౌఁటియలు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 667 క్రీ.శ. 1422)

-ఇయ > -య

'గౌఁడ్యలు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1180 క్రీ.శ. 1402)

'పళ్యాలు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 981 క్రీ.శ. 1518)

-ఇయ > -యె

'పళ్యెము' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 47 క్రీ.శ. 1424)

-ఇయ > -అ

విడం పోంకలు (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 5 క్రీ.శ. 1404)

'పళ్ళం' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 981 క్రీ.శ. 1518)

-ఇయ > -ఎ

'గొట్టెలు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 656 క్రీ.శ. 1417)

పళెం (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 694 క్రీ.శ. 1516)

ఈ మార్పు తత్సమ పదాలలో కూడా ఈ యుగంలో ఉండటం విశేషం.

సం. హత్య - > హత్తె (తె.) (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 745 క్రీ.శ. 1530)

ఒడయలు శబ్దం ఒడెలుగా మారటం గమనించండి.

'ఒడెలుంగారు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 748 క్రీ.శ. 1577)

కొన్ని పదాలలోని కకారం గకారంగా మారుతుంది.

'సుగ్రుతంగాను' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 94 క్రీ.శ. 1482)

'సుగ్రుతంగాను' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 104 క్రీ.శ. 1423)

'అఖండము' అవడా(టా) నికి మారుగా 'అగండం' అని రాయటం శాసనాలలో కన్పిస్తుంది.

'అగండ దీపానను' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 667 క్రీ.శ. 1422)

'జ్ఞ' కారానికి 'గ్న' కారోచ్చారణ ఉందని విలోమ విలేఖనం (Inverse yelling) వల్ల తెలుస్తోంది.

'ఆజ్ఞేయభాగం' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 749 క్రీ.శ. 1588)

పదాది డకారం దకారంగా మారటం 10వ శతాబ్ది నుండి జరిగింది. ఈ శాసన కాలంలో పదాది డకార రూపాలు అనేకం కన్పిస్తున్నాయి.

'డాయు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 734 క్రీ.శ. 1132)

'డున్ను' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 14 క్రీ.శ. 1213)

దకారాదిరూపాలు కూడా కన్పిస్తున్నాయి.

'దుత్తిక' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 364 క్రీ.శ. 1259)

(< డుత్తిక < ఊత్తిక)

'దున్ను' (నె.శా.సంపు. 2 క్రీ.శ. 1314)

టకారాది రూపాలకు మారుగా తకారాదిరూపాలు.

'తెంకాయ' (ద.హిం.శా.సంపు. 5. శా.సం. 1236 క్రీ.శ. 1277)

< టెంకాయ (కొబ్బరికాయ)

పదాదిని హల్లుతో కూడి ఉన్న రేఫ లోపించటం ఈ యుగంలో విశేషం.

'సమప్పించు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 5 క్రీ.శ. 1305)

< సమప్పిర్ంచు

'కొత్త యింటికి' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 711 క్రీ.శ. 1593)

< క్రొత్త

'పెగ్గడ' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1027 క్రీ.శ. 1415)

< ప్రెగ్గడ

'చెఱువు కింద' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 702 క్రీ.శ. 1518)

< క్రింద

దీర్ఘం తర్వాత ఉన్న యకారానికి ద్విత్వం రావటం ఆ దీర్ఘానికి హ్రస్వం రావటం ఈ యుగ శాసనాలలో తరచుగా కన్పిస్తుంది.

'పొయ్యంగలారు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 617 క్రీ.శ. 1408)

'చెయ్యంగాను' (తెలంగాణ శాసనాలు సంపు. 1 శా.సం. 168 క్రీ.శ. 1551)

పదమధ్యంలోని యి -హి- గా మారుతుంది. (-యి- > -హి-).

'నాహిండు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 321 క్రీ.శ. 1248)

> నాయిండు

'ఆచంద్రార్కస్థాహిగా' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 510 క్రీ.శ. 1315)

< స్థాయి

పసిండి > పయిండి (బంగారం). ఈ శబ్దాలకు మారుగా పహిండి రూపం 12 శతాబ్ది నుంచి కన్పిస్తోంది.

'పహిండి' (ద.హిం.శా. సంపు. 4 శా.సం. 1142 క్రీ.శ. 1142)

తెలుగు మాటలలో 'హ' కార ఘటిత రూపాలలో ఇది మొదటిది.

తాలవ్యాచ్చు పరమౌతున్నప్పుడు సకారం శకారంగా ఈ యుగ శాసనాలలో తరచుగా కన్పిస్తుంది.

'పడశిన' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 845 క్రీ.శ. 1273)

'చేశిన' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 465 క్రీ.శ. 1290)

'శీతాదేవి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1125 క్రీ.శ. 1349)

'పుట్టెండేశి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 26 క్రీ.శ. 1412)

'చేశెను' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 87 క్రీ.శ. 1494)

-స- > -శె- > -శ-

'శలవు ఇచ్చి' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 751 క్రీ.శ. 159)

< శెలవు < సెలవు

'సమర్పణ చేశను' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1073 క్రీ.శ. 1402)

< . . . చేశెను < . . . చేసెను

ద్విత్వానునాసికానికి (-న్ను మొ.) ముందు తరచుగా అనుస్వారం (ం) కన్పించటం విశేషం.

'పుచుకొంన్న గ్రామాలు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 695 క్రీ.శ. 1519)

'దుంన్ని' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 747, క్రీ.శ. 1574)

మూర్థన్యద్విత్వరూపాలలోని ద్విత్వం ఈ యుగశాసనాలలో వైకల్పికంగా లోపిస్తుంది.

ఉదా : సోమారెడ్డి (ద.హిం.శా.సంపు.5, శా.సం. 10 క్రీ.శ. 1404)

'సోమారెడి' (ద.హిం.శా.సంపు.శా.సం. క్రీ.శ. 1404)

'ఇంతపట్టు' (ద.హిం.శా.సంపు.శా.సం. 5, క్రీ.శ. 1404)

'ఇంతపటు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 26, క్రీ.శ. 1412)

జ్యేష్ఠమాసానికి మారుగా శ్రేష్ఠమాసమని జానపదవ్యుత్పత్తి (Fork etymology) ని శాసనాలలో గమనించవచ్చు.

'శ్రేష్ఠ' (ద.హిం.శా.సంపు. 5 శా.సు. 109, క్రీ.శ. 1428)

వర్ణ సమీకరణం పొందిన కొన్ని శబ్దరూపాలు శాసనాలలో కన్పిస్తున్నాయి.

డ్ల > ళ్ళ

'డ్ల' రూపాలన్నీ 14వ శతాబ్ది కాలానికి ళ్ల రూపాలుగా మారాయి.

'మాడ్లు' (ద.హిం.శా.సంపు 10, శా.సం. 476, క్రీ.శ. 1293)

> మాడలు

'మూడ్లు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 70 క్రీ.శ. 1177)

< మూరలు

'మూళ్లు' (ద.హిం.శా.సంపు.10 శా.సం. 84, క్రీ.శ. 1122)

'గుళ్లు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1379 క్రీ.శ. 1381)

'నేరేళుంన్ను' (ద.హిం.శా.సంపు. 10, శా.సం. 737, క్రీ.శ. 1526)

'దేవుళు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 634 క్రీ.శ. 1516)

'మాళు' (ద.హిం.శా. సంపు. 6 శా.సం 731, క్రీ.శ. 1406)

పదాదిని పదమధ్యంలోను హల్లులు అన్ని అచ్చులతోను వస్తాయి. ఢ ఘటిత శబ్దరూపాలకు ఈ నియమం వర్తించదు. మూర్ధన్యఘటిత శబ్దరూపాలలోని మూర్ధన్య హల్లులు సాధారణంగా అ, ఆ లతో కూడి ఉంటాయి.

'టంకమాడలు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1183 క్రీ.శ. 1221)

'ఠక్కురు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 897 క్రీ.శ. 1298)

'ఠావు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 111 క్రీ.శ. 1142)

'ఆటిక' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1033 క్రీ.శ. 1396)

పదాది డకారం మాత్రం అన్ని అచ్చులతో కూడి ఉంటుంది.

'డంగుంబ్రాలు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం 1248 క్రీ.శ. 1112)

'డాపల' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 1034 క్రీ.శ. 1132)

'డిగ్గ' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 201 క్రీ.శ. 1219)
'డున్నవారు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1200 క్రీ.శ. 1175)
'డెబ్బదేను' (ద.హిం.శా.సంపు. 2 శా.సం. 28 క్రీ.శ. 1253)
'డేరా' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1216 క్రీ.శ. 1314)

**సంధి వచ్చే రూపాలు :**

**సంధి :**

రెండు పదాలు కలిసినప్పుడు సంభవించే మార్పులు వ్యాకరణ శాస్త్రాలు ఏర్పరచిన నియమాలను బట్టి ఈ శాసనభాషలో జరగవు.

"శాసన భాషలో సంధి కార్యాలు బహుళం" అని చెప్పవచ్చు.

**అత్వ సంధి :**

'తమన్న' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 416 క్రీ.శ. 1280) < తమ + అన్న.

**ఇత్వ సంధి :**

'మహిదేవైన' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1097 క్రీ.శ. 1378) < దేవి + ఐన.

**సంధి రాని రూపాలు :**

'కొట్టరువు ఎఱియమ' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1114 క్రీ.శ. 1163)
'దేవసెమ్మెళను ఎవ్వండైన' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 9824 క్రీ.శ. 1181)

**యడాగమం వచ్చే రూపాలు :**

'కుంభవాసము యమావాస్య' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1343 క్రీ.శ. 1146)
< కుంభవాసము + అమావాస్య
'సత్త్యెరాజు యిచ్చిన' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1098 క్రీ.శ. 1152)
< సత్త్యెరాజు + ఇచ్చిన

**వడాగమం వచ్చే రూపాలు :**

'విచ్చేశి వుదయగిరి' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 248 క్రీ.శ. 1515)
< విచ్చేశి + ఉదయగిరి
'పఱచూరను వూరగరణము' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 586 క్రీ.శ. 1446)

**గసడదవాదేశం రాని రూపాలు :**

'ఘడియారము పెట్టి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 10 క్రీ.శ. 1404)

## ద్రుతకార్యం జరగని చోట్లు

'బియ్యంను తిరుబోనములో సపుపెసలును పిండివంటకు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 4 (క్రీ.శ. 1404)

గుణసంధికి మారుగా తెలుగులో వలె సంధి జరగటం (పరరూప సంధి). వీటిలో పర శబ్దం ఈశ్వర పదం కావటం విశేషం.

'భీమీశ్వర' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 510 (క్రీ.శ. 1171)

(< సం. భీమ- + సం. ఈశ్వర -)

'నీలీశ్వర' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 712 (క్రీ.శ. 1183)

(< సం. నీల- + సం. ఈశ్వర . . . )

'మల్లీశ్వర' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 39 (క్రీ.శ. 1241)

(< సం. మల్ల- + సం. ఈశ్వర-)

## గుణసంధి జరిగిన రూపాలు కూడా ఉన్నాయి :

'భీమేశ్వర' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 510 (క్రీ.శ. 1315)

(< సం. భీమ- + సం. ఈశ్వర-)

'నీలేశ్వర' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 712 (క్రీ.శ. 1183)

(< సం. నీల- + సం. ఈశ్వర-)

'మల్లేశ్వర' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 89 (క్రీ.శ. 1241)

(< సం. మల్ల- + సం. ఈశ్వర -)

శాసన భాషలో ద్రుతం 'ను' గా ఉంటుంది. శాసనాల్లో ద్రుతం అజంతంగా ప్రవర్తిస్తుంది.

'వీని సే కొని' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1000 (క్రీ.శ. 1166)

(< వీని + చేకొని)

'భోజనార్థములకు నెట్టింపులకుంగా' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1098 (క్రీ.శ. 1153)

ద్రుతకార్యం జరిగిన రూపాలు లేకపోలేదు.

'క్రిందనుబెట్టిన' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1046 (క్రీ.శ. 1187)

(< క్రిందను + పెట్టిన)

'పరలోకానికింజనితేని' (తె. శా. సంపు. 1 శా.సం. 78 (క్రీ.శ. 1276)

(< పరలోకానికిని + చనిలేని)

## పదాది సంయుక్తాక్షరాలు :

తెలుగు పదాలలో రేఫ సంయుక్త వర్ణంగా ఉన్నవి కన్పిస్తున్నాయి.

'క్రొత్త' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 472 (క్రీ.శ. 1292)

'గ్రొచ్చు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 655 క్రీ.శ. 1105)

'త్రాసు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 443 క్రీ.శ. 1278)

'ప్రత్తి' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 935 క్రీ.శ. 1268)

'బ్రతుకు' (నె. శా.సంపు. 2 శా.సం. 727 క్రీ.శ. 1314)

'మ్రొక్కు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1302 క్రీ.శ. 1106)

**పదాంశ విజ్ఞానం :**

నామ ప్రాతిపదికలు (noun sterms) రెండు రకాలుగా ఉంటాయి. 1. అవిభాజ్యాలు (simple sterms), 2. విభాజ్యాలు (conflex sterms). అవిభాజ్య దేశి శబ్దాలు, అవిభాజ్య అన్యదేశ్యాలు అని ఇవి మరో రెండు విధాలుగా ఉన్నాయి.

**అవిభాజ్యదేశి పదాలు :**

'ఊరు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 70 క్రీ.శ. 1177)

'ఇల్లు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 134 క్రీ.శ. 1154)

**అవిభాజ్య అన్యదేశ్య పదాలు :**

**అ) సంస్కృత పదాలు (సంస్కృత సమాలు) :**

'భూమి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1046 క్రీ.శ. 1187)

< సం.భూమి -.

**ఆ) ప్రాకృతభవాలు (తద్భవాలు) :**

'ఠక్కురు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 897 క్రీ.శ. 1298)

'డేరా' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1216 క్రీ.శ. 1314)

**విభాజ్య ప్రాతిపదికలు :**

**కృద్రూపాలు :** మూల క్రియాధాతువుపై ప్రత్యయం చేరటం ద్వారా ఈ రూపాలేర్పడతాయి.

అ) -ఇకి, -ఇక, -క

'ఏలికి' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 649 క్రీ.శ. 1160)

(< ఏలు + -ఇకి)

'ఏలిక' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 465 క్రీ.శ. 1290)

(< ఏలు + -ఇక)

'కాన్కి' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 639 క్రీ.శ. 1147)

(< కాను + -క)

ఆ) -అపు / -ఉపు / -పు

'అడపు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1020 క్రీ.శ. 1118)

(< అడు + -అపు)

'కొలుపు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 756 క్రీ.శ. 1113)

(< కొల్ + -ఉపు)

'కాంపు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 162 క్రీ.శ. 1169)

(<* కాన్ + -పు)

ఇ) -అవు / -ఉవు / -వు

'తొడవు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 162 క్రీ.శ. 1169)

(*తొడ + -వు)

'తెరవు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1178 క్రీ.శ. 1198)

(<* తెరు + -వు)

'పూవు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 897 క్రీ.శ. 1169)

(<* పూ + -వు)

ఈ) -ఇమి / -మి

'కూరిమి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1075 క్రీ.శ. 1128)

<* కూర్ + -మి

'పేర్మి' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 132 క్రీ.శ. 1151)

<* పేర్ + -మి

ఉ) -ట

'తోణ్ట' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 203 క్రీ.శ. 1163)

* తోణ్ + -ట

ఊ) - $\phi$

'తప్పు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1290 క్రీ.శ. 1230)

< తప్పు + $\phi$

**తద్ధిత రూపాలు :**

తెలుగు దేశిప్రాతిపదికలపై వచ్చే తద్ధిత ప్రత్యయాలు కొన్ని ఉన్నాయి.

**అ) -కా- :**

ఈ ప్రత్యయంపై నిత్యంగా మహత్ప్రత్యయం -ణ్డు మహతీ ప్రత్యయం -త్య చేరతాయి. మహతీ ప్రత్యయం ముందున్న -కా- హ్రస్వమౌతుంది.

'అవఱకాణ్డు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 384 క్రీ.శ. 1251)

ప్రిత్తికత్త్య (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 13 క్రీ.శ. 1141)

**ఇ)** -అరి / ఆరి / -అఱ / -అటి / -ఱ

'కొట్టరి' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1114 క్రీ.శ. 1163)

< కొట్ట - + -అరి.

'కోనారి' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 924 క్రీ.శ. 1369)

< కోన + -ఆరి

'తలాఱ' (నె. శా. సంపు. 2 శా.సం. 8 క్రీ.శ. 1188)

తల + -ఆఱ

'తలాటి' (నె. శా. సంపు. 2 శా.సం. 10 క్రీ.శ. 1188)

-తనము / -తనం

'తలారితనము' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 207 క్రీ.శ. 1209)

సంస్కృత సమశబ్దంపై కూడా ఈ ప్రత్యయం చేరింది.

'స్థానాపతి తనము' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 709 క్రీ.శ. 1139)

**లింగ ప్రత్యయాలు :**

**మహదేకవచన ప్రత్యయం :**

తెలుగులో మహదేకవచన ప్రత్యయంగా -న్టు ఉంది. దీని నుండి కలిగిన -ంఱు, -ణ్డు, ండు ఈ యుగశాసనాలలో కన్పిస్తున్నాయి.

'ప్రిత్తికాంఱు' (నె.శా.సంపు. 1 శా.సం. 24 క్రీ.శ. 1187)

'అల్లుణ్డు' (ద.హిం.శా. సంపు. 6 శా.సం. 628 క్రీ.శ. 1262)

'ఉద్దండ ఖానుండు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 248 క్రీ.శ. 1515)

**మహతి ఏకవచన ప్రత్యయం :**

-ఙాలు / -ఆలు / -త్య

'నాయకుఙాలు' (ద.హిం.శా. సంపు. 5 శా.సం. 1030 క్రీ.శ. 1141)

< నాయకు + - ఙాలు

'మఱందలు' (ద.హిం.శా. సంపు. 6 శా.సం. 634 క్రీ.శ. 1153)

< మఱంది + - అలు (< ఆలు)

'ప్రిత్తికత్య' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 110 క్రీ.శ. 1141)

**క్లీబం ఏకవచన ప్రత్యయం :**

-ంబు / -మ్ము / -ము / -ం (అనుస్వారం)

'దేశంబు' (ద.హిం.శా.సంపు. 1 శా.సం. 402 క్రీ.శ. 1264)

'సుంకమ్ము' (నె. శా. సంపు. 1 శా. సం. 25 క్రీ.శ. 1284)
'కూటము' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1102 క్రీ.శ. 1150)
'రక్తం' (నె. శా. సంపు. 1 శా. సం. 24 క్రీ.శ. 1187)

**వచనం :**

డ ల ర ల తో బహువచన 'లు' (< ళ్) ప్రత్యయం కలిసినప్పుడు ళ్లు (ళ్ళు) గా మారుతుంది. '-డ్లు' వంటి రూపాలు ఈ యుగంలో అరుదు.

'దేవుళ్లు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 749 క్రీ.శ. 1583)
'గుడ్లు గట్టించి' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 749 క్రీ.శ. 1583)

'రాత్రి' కి బహువచనం రాత్రిల్లు

'రాత్రిల్లు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1165 క్రీ.శ. 1460)

'ఱాయి' శబ్దానికి బహువచనం 'రాళ్లు'

'రాళ్లు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 789 క్రీ.శ. 1518)

'కూఁతురు' శబ్దానికి బహువచన రూపాలు "కూంతులు, కూతుఌ్లు" కన్పిస్తున్నాయి.

'కూంతులు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 688 క్రీ.శ. 1437)
'కూతుఌ్లు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 954 క్రీ.శ. 1441)

గౌరవార్థంలో బహువచన ప్రత్యయాలు చేరతాయి.

'చక్రవర్తులు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 667 క్రీ.శ. 1422)

**బహుధాతుకం (సమాసం) :**

**1) దేశిపదాలతో ఏర్పడే సమాసాలు :**

'చలి పందిలి' (తె.శా.సంపు. 1 శా.సం. 37 క్రీ.శ. 1215)
'గుండకుడ్క' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1172 క్రీ.శ. 1293)
'నల్లిల్లు' (తె. శా.సంపు. 1 శా.సం. 17 క్రీ.శ. 1115)

(< నల్- + ఇల్లు) (నల్‌కు స్వతంత్ర ప్రయోగం లేదు)

'ఆంబోతు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 334 క్రీ.శ. 1293)

(<ఆన్- + పోతు 'ఆన్' నిబద్ధ పదాంశం.)

'మేన మామ' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 634 క్రీ.శ. 1153)

(< మేను + -అ- + మామ)

'ఇనుప ఎడ్లు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1156 క్రీ.శ. 1135)

(< ఇనుము + ఎడ్లు) నల్లని ఎడ్లు అని అర్థం.

పైవన్నీ కర్మధారయ సమాసాలని భావించవచ్చు.

**ద్వంద్వ సమాసం :**

'తల్లిదండ్రులు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 125 క్రీ.శ. 1172)
'కూరకాయలు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 334 క్రీ.శ. 1251)
సంస్కృత భాషలోని సమాసాలను సిద్ధ సమాసాలుగా యధాతథంగా తీసుకోవటం గమనార్హం.
'సహస్ర నామార్చన' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1212 క్రీ.శ. 1210)
'జలధార' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 943 క్రీ.శ. 1192)

**మిశ్ర సమాసం :**

తెలుగు సంస్కృత పదాల కలయిక వల్ల ఏర్పడ్డ సమాసం.
'వెంజామర' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1190 క్రీ.శ. 1143)
'చామర కొలుపు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 756 క్రీ.శ. 1113)
'మంజుతెర' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1216 క్రీ.శ. 1374)
(< సం. మంజిష్ఠ - + తెర)

**విభక్తి ప్రత్యయాలు :**

ప్రథమావిభక్తికి ప్రత్యేక ప్రత్యయాలు లేవు. ద్వితీయాది విభక్తి ప్రత్యయాలు నామపదాలకు చేరతాయి.

'శ్రీ కూర్మనాథుడి సంముఖమందు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1172 క్రీ.శ. 1583)

'దేవుడికి' (నె.శా.సంపు. 3 శా.సం. 19 క్రీ.శ. 1583)

'బ్రాంహ్మణి జంపిన దోషాన' (ద.హిం.శా.సంపు. 745 క్రీ.శ. 1530)
(< బ్రాహ్మడిని)
'నివేద్యములకు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 90 క్రీ.శ. 1177)
(< నివేద్యములు + -అ- + -కు)

-ను, -లు, -రు లు చివర ఉన్న కొన్ని పదాలకు -ఇ పాక్షికంగా చేరుతుంది.
'చేనికి' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 488 క్రీ.శ. 1199)
(< చేను + -ఇ + -కు)
'పొరిలోన' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 117 క్రీ.శ. 1118)
(< పోరు + -ఇ + లోన)
'నీరునేల' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 704 క్రీ.శ. 1167)
'నీటినేల' (నె.శా.సంపు. 1 శా.సం. 39 క్రీ.శ. 1141)
(< నీరు + నేల)

'-తి' చేరేటప్పుడు ప్రాతిపదిక చివరి 'యి' లోపిస్తుంది.

'నేతికి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1107 క్రీ.శ. 1139)
(< నేయి + -తి + -కు)

**తృతీయా విభక్తి ప్రత్యయాలు :**

-న్ / -అన్ / -నన్; -చేతన్ / -చేన్ ; -తోడన్ / -తన్

'సుఖంబున' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 73 క్రీ.శ. 1115)

'వినోదంబులన్' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 384 క్రీ.శ. 1251)

పైవన్నీ సహార్థంలో వచ్చాయి.

**కరణార్థంలో వచ్చినవి :**

'కాలందుడిచెను' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 628 క్రీ.శ. 1124)

'వొడాడదేవన చేతను యెత్తించి' (ద.హిం.శా.సంపు. 14 క్రీ.శ. 1410)

'తిరుమలదేవి అమ్మవారి చేతను' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 248 క్రీ.శ. 1515)

'తల్లి సూరాంబ చే' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 582 క్రీ.శ. 1415)

'ఊరుంగాయల తోడను ఆరగించి' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 981 క్రీ.శ. 1518)

**చతుర్థీ విభక్తి :**

-కొఱకు

'ఆయుష్యాభివృద్ధి కొఱకుంన్ను' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1153 క్రీ.శ. 1471)

'వెలింగిడి కొఱకై' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1184 క్రీ.శ. 1430)

**పంచమీ విభక్తి :**

-నుండి

'గంగకఱుత నుండి' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1190 క్రీ.శ. 1143)

'ఏలానది వల్ల నుండి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 3781 క్రీ.శ. 1491)

'భూమిలోన నుండి' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 889 క్రీ.శ. 1518)

-కంటెన్

'నాకాధీశపురంబు కంటె నిది మేలు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 235 క్రీ.శ. 1158)

ప్రాతిపదికే షష్ఠీ విభక్తి అవుతుంది.

'ప్రోలె బోయు తమ్ముండు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 667 క్రీ.శ. 1132)

**సప్తమీ విభక్తి :**

-న్, -అన్, -నన్, -లోన్, -లోనన్, -లోపలన్, -అందు / -నందు / -న యందు

| | |
|---|---|
| పడుమటన్' | (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 167 క్రీ.శ. 1200) |
| 'శ్రీ కూర్మమున' | (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1338 క్రీ.శ. 1188) |
| 'ఉత్తర సీమలో' | (ద.హిం.శా.సంపు. 5. శా.సం. 1114 క్రీ.శ. 1164) |
| 'చెల్లావలోన' | (ద.హిం.శా.సంపు. 4. శా.సం. 167 క్రీ.శ. 1200) |
| 'పోరకి నాంటి లోపలన్' | (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 690 క్రీ.శ. 1139) |
| 'చెఱువందు' | (తె.శా.సంపు. 1 శా.సం. 16 క్రీ.శ. 1170) |
| 'భోగము నందు' | (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1081 క్రీ.శ. 1132) |
| 'ఉత్తరాయణమున యందు' | (ద.హిం.శా.సంపు. 10 శా. సం. 177 క్రీ.శ. 1171) |

**సంఖ్యా వాచకాలు :**

'ఒకటి' మాట ఏకార్థంలో ఈ యుగ శాసనభాషలో స్థిరమై పోయింది.

'రెండు, మూడు' అంకెలు అలానే ఉన్నాయి.

'నాలు, నాలుగు' అనే రెండు శబ్దరూపాలూ చతురర్థంలో ఉన్నాయి.

'నాలుకుంచాలు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1057 క్రీ.శ. 1514)

ఈ యుగంలో 'ఏను' శబ్దానికి ప్రచారం తగ్గి 'ఐదు' పదానికి ప్రాచుర్యం పెరిగింది.

| | |
|---|---|
| 'ఏను' | (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 101 క్రీ.శ. 1187) |
| 'ఐదు' | (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 228 క్రీ.శ. 1187) |

"ఆఱు, ఏడు" శబ్దాల్లో విశేషాలు లేవు.

"ఎనిమిది, ఎన్మిది, ఎనుమిది" శబ్దాలు అష్టార్థంలో శాసనాలలో ప్రయోగించబడ్డాయి.

ఎణ్ + పది > ఎనిమిది, ఎన్మిది, ఎనుమిది అవుతుంది.

| | |
|---|---|
| 'ఎనిమిది' | (తె. శా.సంపు. 1 శా.సం. 19 క్రీ.శ. 1195) |
| 'ఎన్మిది' | (ద.హిం.శా.సంపు.4 శా.సం. 1248 క్రీ.శ. 1112) |
| 'ఎనుమిది' | (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1173 క్రీ.శ. 1104) |

తొణ్ + పది > తొమ్మిది. ఈ శబ్దం ఈవిధంగానే ఈ యుగశాసనాలలో కన్పిస్తోంది.

'పది, నూఱు' పదాలలో విశేషాలు లేవు. 'వంద'కు ప్రయోగం లేదు. నూఱు సంఖ్యావాచకానికి మరో సంఖ్యను చేర్చేటప్పుడు 'నూంట' గా మారటం ఈ యుగంలోని విశేషం.

| | |
|---|---|
| 'నూంట పది' | (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 743 క్రీ.శ. 1428) |
| 'మూన్నూంట ముప్పది యేడు' | (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 582 క్రీ.శ. 1415) |

'వేయి, వెయి, వెయు, వెయ్యి' సంఖ్యా వాచకాలు సహస్రార్థంలో ఈ యుగ శాసనాలలో కన్పిస్తున్నాయి.

| | |
|---|---|
| 'వేయి' | (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 207 క్రీ.శ. 1141) |
| 'వెయి' | (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1013 క్రీ.శ. 1148) |

'వేయు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 930 క్రీ.శ. 1165)

'వెయ్యి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1202 క్రీ.శ. 1214)

**సర్వనామాలు :**

ఉత్తమ పురుష సర్వనామాలు 'ఏను, ఏము, మేము' పదాలు.

'ఏను' (తె. శా. సంపు. 1 శా.సం. 150 క్రీ.శ. 1170)

'ఏము' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1186 క్రీ.శ. 1153)

'మేము' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 122 క్రీ.శ. 1561)

మధ్యమ పురుష సర్వనామాల్లో 'మీరు' మాత్రం ఈ యుగ శాసనాల్లో కన్పిస్తోంది.

'మీరు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1375 క్రీ.శ. 1444)

ప్రథమ పురుష బహువచన రూపాలుగా 'తారు, తాము' శబ్ద రూపాలు కన్పిస్తున్నాయి.

'తారు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1168 క్రీ.శ. 1434)

'తమలోఁదాము' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 748 క్రీ.శ. 1577)

'వాండు, వీండు' అనే ప్రథమ పురుష ఏకవచన సర్వనామాలకు బహువచనంగా 'వారు, వీరు' అనే రూపాలే పూర్వయుగంలో ఉండగా ఈ యుగ శాసనాలలో 'వాండ్లు' రూపం ఉండటం విశేషం.

'అయినవాండ్లు' (ద.హిం.శా.సంపు. 10 శా.సం. 751 క్రీ.శ. 1592)

'పిల్లవాండ్లు' (నె.శా.సంపు. 3 శా.సం. 11 క్రీ.శ. 1570)

**క్రియలు :**

అవిభాజ్య ధాతువులు విభాజ్య ధాతువులు అని క్రియాపదాలు రెండు రకాలు.

**అవిభాజ్య ధాతువులు :** విభజించరానివి.

'అగు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 672 క్రీ.శ. 1139)

'అమ్ము' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 637 క్రీ.శ. 1147)

**విభాజ్య ధాతువులు :**

-ఇంచు చేర్చటం వల్ల ఏర్పడే ధాతువులు

'ఉదయించు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1067 క్రీ.శ. 1149)

'సరియించు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1138 క్రీ.శ. 1140)

**భూతకాలం :**

'సమర్పించిరి' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 47 క్రీ.శ. 1424)

'ఇస్తిమి' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 860 క్రీ.శ. 1513)

**వర్తమాన భవిష్యత్కాలం :**

"పాదాలు మా సిరస్సున ధరించేము" (ద.హిం.శా.సంపు 6 శా.సం. 248 క్రీ.శ. 1515)

**తద్ధర్మాద్యర్థకం :**

'వరియింతురు' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 945 క్రీ.శ. 1152)

'పోదురు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 1316 క్రీ.శ. 1113)

**భవిష్యత్కాలం :**

'జరపంగలవాండు' (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 129 క్రీ.శ. 1422)

'కొలువంగలరు' (ద.హిం.శా.సంపు. 6 శా.సం. 1072 క్రీ.శ. 1413)

**శత్రర్థకం :** -చు

'వరగుచును' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 675 క్రీ.శ. 1140)

**విధ్యర్థకాలు :**

'నడపునది' (ద.హిం.శా.సంపు. 4 శా.సం. 1104 క్రీ.శ. )

కొను ధాతువు అను ప్రయుక్తంగా ఉన్న ధాతువులు ఈ యుగ భాషలో ఉన్నాయి.

'చేసుకొని' (ద.హిం.శా.సం. 4వ శా.సం. 709 క్రీ.శ. 1558)

**వాక్యాలు :**

సామాన్య వాక్యాలు సంశ్లిష్ట వాక్యాలు అని వాక్యాలను రెండు రకాలుగా ఈ యగశాసన వాక్యాలను విభజించవచ్చు. సామాన్య వాక్యాలలో క్రియా సమాపక వాక్యాలు విశేషణ సమాపక వాక్యాలు అని మరో రెండు రకాల వాక్యాలు ఈ యుగ శాసనాలలో కన్పిస్తున్నాయి.

"మల్లసానమ్మ సమర్పించెను" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 34 క్రీ.శ. 1434)

"యీ మండపము నరహరి నేనింగారి పంపున కిరి లేంక శిరిగిరి నేండు గట్టించెను"
(ద.హిం.శా.సంపు. 5 శా.సం. 133 క్రీ.శ. 1416)

"నరహరింనేశిగారి కల్యాణ మండపం గట్టించెను" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 138 క్రీ.శ. 1416)

కర్త బహువచనంలో ఉండగా క్రియ ఏకవచనంలో ఉండటం విశేషం.

**విశేషణ సమాపక వాక్యం :**

"ఇయ్యవసరం ఆచంద్రార్కస్థాయి" (ద.హిం.శా.సంపు. 5 శా.సం. 14 క్రీ.శ. 1404)

ఈ శాసన వాక్యంలో ఇయ్యవసరం కర్త కాగా, ఆంచంద్రార్క స్థాయి విధేయ విశేషణం.

**సంశ్లిష్ట వాక్యం :**

ఉపవాక్యం ప్రధాన వాక్యం సంశ్లిష్ట వాక్యంలో ఉంటాయి.

"యీ ధర్మానకు యవ్వరు తప్పినాను, గంగలోను గోవు బ్రాహ్మణ వధ చేసిన పాపానం బోవు వారు"
(ద.హిం.శా.సంపు. 4 శా.సం. 981 క్రీ.శ. 1518)

యీ ధర్మానకు యవ్వరు తప్పినాను" - ఉపవాక్యం

"గంగలోను గోబ్రాహ్మణవధ చేసిన పాపానంబోవు వారు" - ప్రధాన వాక్యం.
కావ్యాలలో చోటు చేసుకున్నాయి.

'క్ష' కారానికి సంయుక్తాక్షరంతో ఈ యుగ కావ్యభాషలో యతిలేశారు; ష కారంతో యతివేయటం విశేషం. 'ఱ' కారం కావ్యభాషలో పూర్తిగా నశించింది. తెలుగులో చ, జ లు స్పృష్టోష్మాలు.

దీర్ఘం మీద ఉన్న అనుస్వారం ఊది పలకబడటం కొన్ని మాండలికాలలో ఉండేదని కావ్యప్రయోగాల వల్ల తెలుస్తోంది.

"పోండిగనగజత పశ్మిఖ
మూండు జగమ్ములను . . . .
. . . . కాచిన కాంచన
భాండము క్రియఁదాల్చెఁదత్ప్రభా భాసితమై" (కుమార సంభవము)
అనినన్ని చోడుని ప్రయోగం.

**ధ్వనులలోని కొన్ని మార్పులు :**

లోప దీర్ఘతలు
'మరాకుము' (భార. ఉద్యో.) < మరువకుము
'కళ్యాలన్' (భార. విరాట 1-65) < కళ్యములన్.
'నమ్మి నమ్మల్' (భార. శాంతి. 2-35) < నమ్మియు + నమ్మల్
ఇయాంతాలు ఎదంతాలుగా మారటం ఈయుగ కావ్యాలలో తరచు కన్పిస్తుంది.

"ఎదన్త తాచనామ్నామన్య తరస్యామియన్తానామ్" అనే ఆంధ్ర శబ్ద చింతామణి సూత్రం ఈ విషయాన్నే తెలుపుతోంది. ఇయాంతాలు ప్రాచీన రూపాలు కాగా ఎదంతాలు అర్వాచీన రూపాలు.

గద్దియ > గద్దె

**క్రీ.శ. 1101 నుండి 1600 వరకు కల సారస్వత భాష :**

**ధ్వనులు :**

అచ్చుల్లో తెలుగు వర్ణాలతో పాటు ఋ, ౠ, వర్ణాలు హల్లుల్లో ఖ, ఛ, ఠ, థ, ఫ, ఘ, ఝ, ఢ, ధ, భ, శ, ష లు సంస్కృత సమశబ్దాల ద్వారా తెలుగులో ప్రవేశించాయి. 'హ' కారం సంస్కృత కర్ణాటక పదాల ద్వారా తెలుగులో ప్రవేశించింది. ఙ, ఞ, ః లకు ప్రత్యేక వర్ణస్థాయి లేదు. జ్ఞానాది శబ్దాలలో 'ఞ' కారం సంయుక్త వర్ణంగా తెలుగులో ప్రవేశించింది. 'జ్ఞ' కు 'గ్న'

ఉచ్చారణ ఈ యుగభాషలో ఉంది. అందుకే అప్పకవి 'జ్ఞ' కారానికి 'క' కారంతో యతివేయవచ్చును అని 'విశేషవళి' పేర పేర్కొన్నాడు. ఋ, ఌ ప్రాచీనకాలంలో రి, లి లు గాను తర్వాతి కాలంలో రు,లు గాను క్రమంగా ఉచ్చరించబడేవి. 'ఋ -రి' యతి దీనిని నిరూపిస్తోంది.

"రు రువర్ణ దేహంబు ఋగ్వేదమునకు" అనే పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర ప్రయోగం.

"సప్త ఋషులైరి వారు మరుద్గణంబు" (భార. శల్య. 2-160) అనే తిక్కన ప్రయోగం ఋకారానికి రువర్ణోచ్చారణ ఉండేదని నిరూపిస్తున్నాయి.

రేఫ ఱకారోచ్చారణల మధ్య భేదం ఈ యుగాల్లో లోపించింది. "రాయి, ఱాయి. ముందర, ముందఱ" వంటి ద్విరేఫ ఘటితరూపాలు.

పల్లియ > పల్లె; కన్నియ > కన్నె
లొట్టియ > లొట్టె; తేనియ > తేనె
ఉట్టియ > ఉట్టె; మల్లియ > మల్లె
అయి > ఐ; అవు > ఔ

ఈ మార్పులు కావ్యభాషలో చోటుచేసుకున్నాయి. విలోమ విలేఖనం కూడా ఉంది.

సం. యౌవన- < యవ్వన (కుమారసంభవము 8-157)

రేఫ సంయుక్తాక్షరం గాకల శబ్దాలే కావ్యాలలో ప్రయోగించబడ్డాయి. రేఫ రహితంగా అంటే 'కొత్త' వంటి శబ్ద రూపాలు కావ్యాలలో లేవు.

**వర్ణ వ్యత్యయం :** వర్ణాలు పదాలలో మారటం.

"నావుడు నవ్వుటాలకనినంబవనాత్మజ . . . " (భార. ఉద్యోగ. 3-116)

'నవ్వులాట' పదసముదాయం వర్ణవ్యత్యయం కారణంగా 'నవ్వుటాల' గా మారింది.

అనవుడు (హర. 1-137) > నావుడు (శృం. శై. 5-71)
ఎలదీగ (శృంశై. 3-177)> లేఁదీగ (కాశీ. 3-239)
నారికేళము (భీమే. 2-53) > నాళికేరము (హర. 6-58)

**లోప దీర్ఘత :**

ఒక పదంలోని వర్ణం ఊనిక లోపం వల్ల లోపించినప్పుడు తత్పూర్వ స్వరం దీర్ఘమవుతుంది. దీన్నే లోపదీర్ఘత (Comfrensatory lengthening) అని అంటారు. ఈ యుగకావ్యభాషలో దీనికి అనేకోదాహరణలున్నాయి.

కడవసము (భీమే. 4-33) > కళాసము (శృం.నై. 6-115)
మొగసాల (కాశీ. 4-105) > మోసాల (కాశీ. 2-4)
సగము (హర. 4-25) > సాము (హర. 5-25)

**స్వరభక్తి** (Anastyscis) :

పదాలలోని సంయుక్తాక్షరాలలో ఒక సంయుక్త వర్ణానికి అచ్చు చేర్చి ఉచ్చారించటం వల్ల స్వరభక్తి ఏర్పడుతుంది.

కన్య (హర. 4-9) > కన్నియ (శృం.నై. 6-12)

నిద్ర (కాశీ. 1-127) > నిదుర (కాశీ. 3-22)

రాత్రి (కాశీ. 5-89) > రాతిరి (హర. 5-13)

**వర్ణ సమీకరణం** (Assimilation) :

రెండు భిన్న వర్ణాలు కలిసి ఒకే వర్ణంగా (సమీపవర్ణ ప్రభావం వల్ల) మారటం వర్ణ సమీకరణం. రెండు వర్ణాలూ ఒకే రకంగా మారి ద్విరుక్తి నొందుతాయి.

కొలది (హర. 4-18) కొద్ది (పల్నా. 25)

భక్తుఁడు (హర. 2-86) బత్తుఁడు (హర. 2-77)

**సంధి** :

పదంలో ప్రాతిపదికకు ప్రత్యయానికి మధ్య జరిగే సంధిని అంతస్సంధి (internal sandhi) అంటారు.

'రెండవ తీర్థము' (భీమే. 3-66)

< రెండు + -అవ

రెండు స్వతంత్ర పదాల మధ్య జరిగే సంధిని బహిస్సంధి (external sandhi) అంటారు.

'అడియాస' (కాశీ. 2-111) < అడి + ఆస

'చదలేఱు' (శృం.నై. 3-6) < చదలు + ఏఱు.

సంధి కార్యంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి.

ఉత్తుకు అచ్చుపరమైతే సంధి నిత్యం.

| | | | |
|---|---|---|---|
| కదలు + -ఇంచు | > | కదలించు | (హర. 6-45) |
| జాల + -అరి | > | జాలరి | (శివరాత్రి. 2-101) |
| నీవు + ఆడెదు | > | నీవాడెదు | (హర. 7-57) |
| మేలు + ఓగిరము | > | మేలోగిరము | (హర. 2-128) |

**అత్తుకు సంధి బహుళం** :

| | | | |
|---|---|---|---|
| మేనల్లుఁడు | (భీమే. 2-52) | < | మేన + అల్లుఁడు |
| వంటిల్లు | (భీమే. 3-51) | < | వంట + ఇల్లు |
| ఊరకు + ఉండె | (కాశీ. 4-228) | < | ఊరక + ఉండె |
| కోలుఁది కొని | (హర. 2-88) | < | కోల + ఊఁది కోని |
| ఎంతేని | (శృం.నై. 1-109) | < | ఎంత + ఏని |
| ఇంతొప్పునె | (శృం.నై. 1-144) | < | ఇంత + ఒప్పునె |

వినతయోటువడి (కాశీ. 6-54) < వినత + ఓటువడి

సంస్కృతీయానికి కూడా అత్వసంధి జరగటం విశేషం.

సీమటు (భీమే. 5-77) < సీమ + అటు

అది అని శబ్దాల అత్తుకు సంధి బహుళం.

నాది (హర. 2-55) < నా + అది
నాయది (బీమే. 2-120) < నా + అది
అట్టిది (కాశీ. 1-76) < అట్టి + అది
ఇట్టిది (శృం.నై. 3-144) < ఇట్టి + అది
ఎట్టిది (భీమే. 4-202) < ఎట్టి + అది

ప్రామాణిక కావ్యభాషలో క్త్వార్థమయిన ఇత్తుకు సంధి లేదు.

అరసియరసి (భీమే. 5-28) < అరసి + అరసి
నిండియున్నది (శృం. నై. 7-161) < నిండి + ఉన్నది

త్రికం మీది హల్లు ద్విత్వం కావటం త్రికం హ్రస్వం కావటం ఈ యుగంలో చోటుచేసుకొంది. ఇది వైకల్పికం.

అక్కన్నియ (శృం.నై 3-128) < ఆ + కన్నియ
అవ్వేళ (హర. 3-82) < ఆ + వేళ
ఆవేళ (కాశీ. 2-243) < ఆ + వేళ

ఊష్మ రేఫాలకు ద్విత్వహ్రస్వాలు రావు.

ఈ రహస్యంబు (భీమే. 6-41) < ఈ + రకస్యంబు
ఆ శశాంకవదన (శృం.నై. 5-191) < ఆ + శశాంకవదన
ఆ హరిణాక్షి (శృం.నై. 6-8) < ఆ + హరణాక్షి

ద్రుత నకారానికి అచ్చుపరమైతే ద్రుతానికి ద్విత్వం వస్తుంది.

వినిపించెన్నశరీర భారతి (భీమే. 2-123) < వినిపించెన్ + అశరీరభారతి
దక్ష వాటికిన్న నిచిన (భీమే. 6-10) < దక్షవాటికిన్ + అనిచిన

ధ్వన్యనుకరణ శబ్దాలకు 'అను' ధాతువు పరమైనపుడు రుగాగమం రావటం ఈ యుగంలోని విశేషం.

బుస్సురనఁగ (హర. 5-16) < బుస్సు + అనఁగ

**పదాంశ విజ్ఞానం :**

లింగ వచన ప్రత్యయాల విషయంలో శాసన కావ్యభాషలలో పెద్ద భేదం లేదు.

తెలుగు భాషలోని పెక్కు ధాతువులు ధాత్వర్థంలోను నామార్థంలోను ఏవిధమయిన ప్రత్యయం చేరకుండా యధాతథంగా ప్రయోగించబడుతున్నాయి.

| ధాతువు | అర్థం | ప్రయోగం | నామార్థం | ప్రయోగం |
|---|---|---|---|---|
| అంటు | కలియు | (కాశీ. 3-32) | మురికి | (క్రీడా. 42) |
| అలరు | కలుగు | (హర. 3-74) | పుష్పం | (క్రీడా. 212) |
| ఉఱుము | గర్జించు | (హర. 2-19) | గర్జన | (భీమే. 3) |
| ఒప్పు | ప్రకాశించు | (హర. 2-3) | కాంతి | (శృం.నై. 6-82) |
| కదలు | చలించు | (కాశీ. 2-32) | చలనం | (కాశీ. 3-84) |
| చదువు | పఠించు | (కాశీ. 4-199) | విద్య | (హర. 5-32) |
| వెలుఁగు | ప్రకాశించు | (హర. 4-52) | ప్రకాశం | (శృం.నై. 7-169) |

ధాతువుకు కొన్ని కృత్ప్రత్యయాలు చేరటం వల్ల కృద్రూపాలేర్పడతాయి.

-అ

అలుక (శృం.నై. 8-72) < అలుగు + -అ

పాట (హర. 4-11) < పాడు + -అ

-అడ

కట్టడ (భీమే. 5-77) < కట్టు + -అడ

-ఇ

చేయి (శృం.నై. 1-28) < చేయు + -ఇ

-అవు

తగవు (శృం.నై. 8-55) < తగు + -అవు

**తద్ధిత రూపాలు :**

నామాల నుండి నిష్పన్నమయిన నామవాచకాలను తద్ధితరూపాలని వ్యవహరిస్తారు. తద్ధిత ప్రత్యయాలు స్వార్థంతో లేదా త్యార్థ భావార్థ మతుబాద్యర్థాల్లో నామాలకు చేరతాయి.

**మతుబర్థం :**

చెలువ (శృం.నై. 2-13) < చెలువు + -అ

**స్వార్థం :**

ఇఱు కటము (శృం.నై. 4-124) < ఇఱుకు + -అటము

చెలువము (శృం.నై. 6-39) చెలువు + -అము

మతుబర్థంలో -అరి

నేర్పరి (శివరాత్రి. 1-22) < నేర్పు + -అరి

తెరువరి (కాశీ. 1-92) < తెరువు + -అరి

మతుబర్థంలో -ఆలు

ఇల్లాలు (హర. 7-125) < ఇల్లు + -ఆలు

బావార్థకంలో -ఇమి

చెలిమి (శృం.నై. 3-159) < చెలి + ఇమి

వేఁడిమి (శివరాత్రి. 3-28) < వేఁడి + -ఇమి

పరిమాణార్థంలో -ఎఁడు

చిప్పెఁడు (హర. 6-128) < చిప్ప + -ఎఁడు

తూమెఁడు (హర. 1-17) < తూము + ఎఁడు

మతుబర్థంలో -కత్తియ / -కత్తె తద్ధిత ప్రత్యయాలు

కటారి - కత్తియ (క్రీడా. 92)

కుంటె న కత్తియ (క్రీడా. 274)

అపాణినీయ ప్రయోగాలను శ్రీనాథాది కవులు ప్రయోగించారు.

బృహస్పతి శబ్ద సామ్యం వల్ల గీష్పతి రూపాన్ని రూపొందించి శ్రీనాథుడు ప్రయోగించాడు.

"గీష్పతి యేమి చెప్పెన్" (శృం.నై, 4-28)

గీః పతి, గీర్పతి శబ్దాలు మాత్రం పాణిని సమ్మతాలు

**ముష్టా ముష్టి :**

ముష్టితో ముష్టిని తీసుకొని పోరాడటం 'ముష్టాముష్టి' అని శ్రీనాథుడు ప్రయోగించాడు.

"ముష్టాముష్టిని బాహాబాహిఁగచాకచి" (కాశీ. 5-150)

'ముష్టీ ముష్టి' అనేదే పాణిని సమ్మతిని పొందిన శబ్ద సంపుటి.

కన్యాసంతానం అనే అర్థంలో "కన్యాయాః కనీన చ" అనే పాణిని సూత్ర ప్రకారం కానీన శబ్దం ఏర్పడుతుంది. తెలుగులో 'కానీనుఁడు' అని ప్రయోగించాలి. కాని శ్రీనాథుడు 'కానినేయుఁడు' అని ప్రయోగించాడు.

"కాశికాపట్టణము మీఁద గానినేయ" (భీమే. 2-144)

ప్రౌఢి, ప్రౌఢత్వ శబ్దాలే తద్ధిత రూపాలుగా సంస్కృతంలో ఉన్నాయి; కాని ప్రౌఢిమ శబ్దం సంస్కృతంలో లేదు. కాని తెలుగులో శ్రీనాథుడు ప్రౌఢిమ శబ్దాని ప్రయోగించాడు.

"గంభీర వాక్ప్రౌఢిమన్" (శృం.నై. 1-12)

ఈ యుగ కావ్యభాషలో కొన్ని వ్యావహారిక ప్రయోగాలు కన్పిస్తున్నాయి.

"ఇరువై నాలుగు మూళ్లమేర" (కాశీ. 1-53)

"ఇరువది నాలుగు మూరలమేర" అనేది గ్రాంథికం.

"ఎంత జడుఁడైన ఁగానీ' (శృం.నై. 6-23)

"ఎంత జడుఁడైన ఁగానిమ్ము" అనేది గ్రాంథికం.

"మోహింపఁజేతురు" (శృం.నై. 2-88)

"మోహింపఁజేయుదురు" అనేది గ్రాంథికం.

"వినీ వినని భంగి" (శృం.నై. 6-33)

"వినియును వినని భంగి" అనేది గ్రాంధికం.

"అంతామిథ్య తలంచి చూచిన" (కాళహస్తీశ్వర శతకం)

'అంతయు' అనేది గ్రాంథిక రూపం.

ఈ యుగంలో అనేక అన్యదేశ్య పదాలు తెలుగు కావ్యాలలో ప్రవేశించాయి.

"త్రాసులంబోని చిత్తంబుల తోడు తఁ

బ్రజవివాదము లెడ భయములుడిగి"

(భార. శాంతి. )

అని తిక్కన పారస తరాజు శబ్దం నుండి వచ్చిన 'త్రాసు' ను తన భారతంలో ప్రయోగించారు. 'తరాజు' శబ్దం కూడా తర్వాతి కవులచే ప్రయోగించబడింది.

"ఖుసిమీఱన్ సురథాణి నిండుకొలువై కూర్చున్నచో" (హర. 1-22) అని శ్రీనాథ ప్రయోగం.

ఖుసి (సంతోషం) < పారసి. ఖుసీ

సురధాణి < అరబీ సుల్తాన్

మహమ్మదీయుల తోడి సంపర్కం వల్ల తెలుగులో అనేక పారసీ అరబీ (ఉర్దూ) పదాలు ప్రవేశించాయి.

ఈ పదాలలో "అపరంజి, అరబీ, అసివారు, కాగితము, కుల్లా, గులాము, జబ్బు, తేజీ, బాజారు, బిబ్బీ, రోజు, లాహిరి, మసీదు, సేబాసు, హద్దు" పదాలు ఈ కోవకు చెందాయి.

రావు, బిడారు, సొగటాలు మొదలయిన పదాలు తెలుగులో ప్రవేశించాయి.

## క్రియలు :

'ఎదురు' (కు.సం. 4-46) అని నన్నిచోడుడు ప్రయోగించగా అనంతర కవులు ఎదిరించు అని ప్రయోగించారు.
'తెప్పిరు' (కు.సం. 10-10) అని కుమారసంభవ ప్రయోగం ఉండగా తర్వాతి కవులు 'తెప్పిరిల్లు' అని ప్రయోగించారు.
వలయు వంటి క్రియలు తిక్కనాదులు ప్రధాన క్రియలుగా వాడగా ప్రబంధ కవులు సహాయ క్రియలుగా వాడారు.
"ఏమి వలతు నీవడుగు మనిన" (కు.సం. 1-70)
"పోయిరావలయు మాకు" (భార. ఉద్యో. 1-42)
క్రియలు సంపూర్ణాలు అసంపూర్ణాలు అని రెండు రకాలుగా ఉన్నాయి.

**సంపూర్ణ క్రియలు :**

**భూతకాలం** : -ఇ- / -ఇతి- / -టి - / -ఎ -

'చేసిరి' (హర. 7-62)

< చేయు + -ఇ- + -రి-

'ఇచ్చితిని' (భీమే. 5-81) < ఇచ్చు + -ఇతి- + -మి

'పోయితిరి' (శృం.నై. 7-103) < పో + -ఇతి- + రి

'కంటిని' (హర. 1-9) < కను + -టి- + ని

'వింటిని' (భీమే. 2-120) < కను + -టి- + ని

**క్త్వార్థకం** : -ఇ

'చేసి' (భీమే. 4-24) < చేయు + -ఇ

'తెలిసి' (శృం.నై 3-41) < తెలియు + -ఇ

**శత్రర్థకం** : -చున్

'అనుచున్' (శృం.నై. 3-141) < తెలియు + -ఇ

'చేయుచున్' (శృం.నై. 5-27) < చేయు + -చున్

మిగిలిన క్రియా ప్రయోగాలు ఈ యుగ శాసనాలలోలాగే కావ్యాలలో కూడా ఉన్నాయి.

**వాక్యాలు :**

సామాన్యవాక&యం (Simple Sentence), సంశ్లిష్ట వాక్యం (Complex Sentence), సంయుక్త వాక్యం (Compound Sentence) అని వాక్యాలు మూడు విధాలుగా ఆంగ్ల వ్యాకరణ పద్ధతిననుసరించి తెలుగు వాక్యాన్ని విభజించారు.

**సామాన్యవాక్యం :**

ఇందులో ఒకే సమాపకక్రియ ఉంటుంది. క్రియావిరహితంగా కూడా వాక్యం ఉండవచ్చు.

"నీవు తుంబురుడవు" (హర. 2-138)

"అవ్వీర మహేశ్వరు నాకుంజూపవలయు" (హర. 2-14)

**సంశ్లిష్ట వాక్యం :**

రెండు క్రియలున్న వాక్యం సంశ్లిష్ట వాక్యమవుతుంది. వీటిలో ఒకటి అసమాపకక్రియ ఔతుంది.

"భూభువనంబు భరియింపనివాఁడు, భుజంగమ
శేఖరుండు మృగాల 'పేశలంబగు' ఫణామండ
లంబున విడి భరింప సమర్థుండగునే? (హర. 4-63)

**సంయుక్తవాక్యం :**

రెండు వాక్యాలు కలిగిన ఏకవాక్యం సంయుక్త వాక్యం.

"నామై సెమర్చుటకుంగారణంబు సెప్పెద నాకర్ణింపుము" (హర. 1-26)

ప్రాఙ్నన్నయ నన్నయ యుగభాషలలోని భాషా విశేషాలను పరిశీలించిన తర్వాత ఈ యుగ (క్రీ.శ. 1101 నుండి 1600) శాసన కావ్యభాషా విశేషాలను గమనించి భేద సాదృశ్యాలను తెలుసుకున్నాం.

**ప్రశ్నలు :**

1. మధ్యయుగాంధ్ర (క్రీ.శ. 1101 నుండి క్రీ.శ. 1600) శాసనభాషలోని విశేషాలను వివరించండి.
2. మధ్యయుగాంధ్ర (క్రీ.శ. 1101 నుండి క్రీ.శ. 1600) సారస్వత భాషలోని విశేషాలను వివరించండి.
3. మధ్యయుగాంధ్ర (క్రీ.శ. 1101 నుండి 1600) భాషలోని భాషా విశేషాలను విశేషాలను వివరించండి.
4. ఆంధ్రభాషా పరిణామం మధ్య యుగాంధ్రంలో ఏవిధంగా జరిగిందో సోదాహరణంగా వివరించండి.

**ఆధారగ్రంథాలు :**

అనంతరామశాస్త్రి, నేతి. 1982. శ్రీనాథ భాషా పరిశీలన, అరుణా పబ్లికేషన్స్, బి-82, పట్టాభిపురం, గుంటూరు 522 006.

కృష్ణమూర్తి, భద్రిరాజు, 2000, తెలుగు భాషాచరిత్ర, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాదు - 4.

Ranganadhacharyulu, K.K. 1987. A Histrorical Grammar of Inscriptional 'Telugu, Centre of Advanced Study in Linguistics, Hyderabad - 7.

పాఠం - 5

# ఆధునిక తెలుగు భాష : 1801 నుంచి నేటి వరకు

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


5.1 పరిచయం

5.2 వర్ణాలు

5.2 ఇతర భాషల నుంచి వచ్చి చేరిన హల్లులు

5.3 వర్ణసంయోజన నియమావళి

5.4 సంధి

5.5 నామవాచకం

5.6 ప్రాతిపదికలు

5.7 లింగ ప్రత్యయ సహిత ప్రాతిపదికలు

5.8 లింగం

5.9 వచనం

5.10 విభక్తులు

5.11 ఔపవిభక్తులు

5.12 సర్వనామాలు

5.13 సంఖ్యా వాచకాలు

5.14 క్రియలు

5.15 వాక్య నిర్మాణం


**లక్ష్యం :**

క్రీ.శ. 1801 నుంచి నేటి వరకు వాడుకలో ఉన్న తెలుగు భాషా స్వరూపాన్ని వివరించటం.

5.1.0 ఏదయినా ఒక భాషలో వచ్చిన మార్పుల్ని తెలుసుకోవాలంటే ముందుగా ఇతర భాషల నుంచి వచ్చి చేరిన శబ్దజాలం లేదా పదజాలాన్ని వేరుచేసి చూడాలి. చారిత్రక నేపథ్యాన్ని బట్టి చూసినప్పుడు తెలుగు భాషమీద సంస్కృతం, ప్రాకృతం, ఉర్దూ, అరబిక్, పారశీక భాషలే గాక, సజాతీయ భాషలయిన తమిళ, కన్నడాది భాషలు, భౌగోళికంగా సమీపవర్తి అయిన మరాఠీ, హిందీ, ఒరియా భాషలు, ఇంకా వ్యాపార నిమిత్తమై వచ్చి భారతదేశంలో ఉండిపోయిన ఆంగ్లం, ఫ్రెంచి, డచ్, పోర్చుగీసాది భాషల ప్రభావం కనిపిస్తుంది. పయిన పేర్కొన్న భాషలలోని శబ్దజాలం ఎంతో తెలుగులోకి వచ్చి చేరింది.

సంస్కృతాది భాషల నుంచి ఆవిధంగా వచ్చిచేరిన పదజాలం కొంత అంతకుముందే ఉన్న మాటలతో వేరుచేసి చూపించలేనంతగా కలసిపోయాయి. మరికొంత వేరుగా ఉండిపోవడం జరిగింది. వేరుగా ఉన్న మాటల్ని తత్సమాలనీ, కలసిపోయిన వాటిని తద్భవాలనీ అన్నారు. ఆధునిక తెలుగులోని ధ్వనుల నిర్మాణాన్ని సమగ్రంగా పరిశీలించాలంటే దేశ్యశబ్దాల్ని అన్య భాషా

శబ్దాల నుంచి వేరుచేసి చూడాలి. అలాంటప్పుడు మాత్రమే ఏ ధ్వనులు తెలుగుకు సహజ పరిణామ సిద్ధాలో, ఏవి అన్య త్రావచ్చి చేరాయె తెలుసుకోవటం వీలుపడుతుంది.

### 5.2.0 వర్ణాలు :

ఇప్పటి తెలుగులో దేశ్యభాగాన్ని, తద్భవ భాగాన్ని మాత్రమే దృష్టిలో ఉంచుకొని పరిశీలిస్తే వర్ణవిభాగం ఇలా ఉంటుంది.

### 5.2.1 అచ్చులు :

| | పురస్ | కేంద్ర | పశ్చాత్ |
|---|---|---|---|
| అగ్ర | ఇ ఈ | | ఉ ఊ |
| మధ్య | ఎ ఏ | | ఒ ఓ |
| అధస్/నిమ్న | ఏ | అ ఆ | |

5.2.3. హల్లులు :

| | | ఓష్ఠ్యాలు | దంత్యాలు | దంతమూలీయాలు | మూర్ధన్యాలు | తాలవ్యాలు | హనుమూలీయాలు |
|---|---|---|---|---|---|---|---|
| స్పర్శాలు | శ్వాసాలు | ప | త | | ట | | క |
| | నా దాలు | బ | ద | | డ | | గ |
| స్పృష్టోష్మాలు | శ్వాసాలు | | | | | చ | |
| | నాదాలు | | | | జ | | |
| ఊష్మాలు | | | | స | | | |
| అనునాసికాలు | | మ | న | | ణ | | |
| పార్శ్వికాలు | | | | ల | ళ | | |
| కంపితాలు | | | | ర | | | |
| అంతస్థాలు | | వ | | | | య | |

### 5.2.4. ఇతర భాషల నుంచి వచ్చి చేరిన హల్లులు :

| | | | | |
|---|---|---|---|---|
| ఫ | థ | ఠ | ఛ | ఖ |
| భ | ధ | ఢ | ఝ | ఘ |
| ఫ (F) | | ష | శ | హ |
| | | | ఞ | ఙ |

పైన పేర్కొన్న వాటిలో ఒక్క 'ఫ' తప్ప మిగిలిన వర్ణాలన్నీ సంస్కృత, ప్రాకృత, హిందీ వంటి హింద్వార్య భాషలనుంచి వచ్చి చేరాయి. 'హ' కారం మాత్రం కన్నడం నుంచి వచ్చిన మాటల్లో కూడా ఉంది.

ఉదా: హత్తు, హెచ్చు, హోన్ను, మొదలయినవి.

నలభై, యాభై, డెభ్భై, ఎనభై మొదలైయిన మాటల్లోని మహాప్రాణాలకు మూలం ఏదో చెప్పడం కష్టం. కారణం వీటిలో ఉన్న మహాప్రాణత్వానికి ఇతర భాషల ప్రభావం ఉందనడానికి సరయిన ఆధారాలు లేవు.

ఏదో కొన్ని వర్గాలలో తప్ప చదువుకున్న వారిలో అయినా తెలుగువారి ఉచ్చారణలో మహా(ప్రాణోచ్చారణ తక్కువే. కంఠం,ఘంఠ లాంటి కొన్ని మాటలలో తప్ప మిగిలినవి కావ్యభాషకే పరిమితమయినట్లు కనిపిస్తుంది.

ఉదా: ఠావు, ఠేవ, ఛత్రము, ఛాత్రుడు, ఝషము, ఝుంకారము మొదలైన తెలుగు భాషలో మహాప్రాణోచ్చారణకు అర్థభేదక సామర్థ్యంలేదు. మహాప్రాణాలున్న మాటల్ని అల్ప ప్రాణాలుగా ఉచ్చరించినా అర్థావగాహనకు లోటురాదు. ఆయావ్యక్తుల సాంఘిక, సాంస్కృతిక, విద్యాది ఔన్నత్యాన్ని సూచించడానికి మహాప్రాణోచ్చారణ ఉపకరిస్తుంది.
తెలుగులిపిలో కనపడే శషసలలో ఒక్క 'స' మాత్రమే ప్రాచీన భాషల నుంచి వచ్చింది. కాగా శ, షలు సంస్కృతం, హిందీ నుంచి తెలుగులోకి వచ్చాయి. 'శ' వర్ణానికి నిర్దిష్టమయిన ఉచ్చారణ తెలుగులో అతి తక్కువగా వినిపిస్తుంది. అతి కొద్దిమంది ఉచ్చారణలో మాత్రం ఓష్ఠ్యాచ్చుల ముందు ఇది వినిపిస్తుంది.

ఉదా: శుక్రవారం, శనివారం, శుభ్రం, త్రిశూలం, శోభనం, శోభ

ఫ ఉర్దూ, ఆంగ్లం నుంచి వచ్చిన మాటలలో వినిపిస్తుంది.

ఉదా: ఫసిలీ, ఫైసలు, కైఫీయత్తు , కాఫీ, ఆఫీసు

అచ్చుల విషయంలో ఇతర భాషల నుంచి తెలుగులోకి వచ్చి స్థిర పడ్డవి కనిపించవు. అయితే విస్తృతమయిన ఏ మాత్రం గుర్తించదగనంతగా చాలామంది వ్యవహారంలో ఉంది.
ఉదా: bank, bat, mat, ban, cash, cap, glass. మొదలుగున్నవి.

తెలుగులో తాటాకు, మేక మొ॥న భూతకాలసమాపక క్రియలలోనూ కనిపిస్తుంది. వివృతాచ్చయిన ఏ ని ప్రత్యేకవర్ణంగా గుర్తించాలనే వారి సంఖ్యే ఎక్కువ. దీనిని ప్రత్యేక వర్ణంగా గుర్తిస్తే మరికొన్ని వర్ణాల్ని గుర్తించాల్సిన అవసరం ఉందనే వారు కూడా ఉన్నారు. ఆధునికులు అనేక మంది వాడడం చేత దీనిని ప్రత్యేక వర్ణంగా గుర్తించడమే భావ్యంగా ఉంటుంది.

## 5.3.0 వర్ణ సంయోజన నియమావళి :

ఏభాషను పరిశీలించినా అన్ని వర్ణాలూ, అన్ని పరిసరాలలోనూ రావు. కొన్ని రకాల సంయోజనాలు మాత్రమే సాధ్యమవుతాయి. తెలుగు భాషా విషయంలో య,ణ,ళ అనే వ్యంజనాలు పదాదినరావు. (యాభై, యాస, యాలుక - దీనికి అపవాదాలు) ట వర్ణం పదాదిన చాలా అరుదు 'డ వర్ణం కొన్ని మాటలలో కనిపిస్తుంది.

ఉదా: టక్కరి, టెక్కు, టెంకాయ, టెంకె
డేకు, డోకు, డబ్బు, డెక్క, డేగ, డెబ్బై

పదాది 'వ' వర్ణం తర్వాత ఓష్ఠ్యేతర అచ్చులే వస్తాయి.
ఉదా: వల, వాడు, విల్లు, వీలు, వెన్న , వేట

పదాదిలో ద్విరుక్త , సంయుక్త వ్యంజనాలు ఉండవు. ప్రాచీన భాషలో వర్ణవ్యత్యయంవల్ల ఏర్పడ్డ క్రంత, త్రిప్పు, ప్రూను, క్రొత్త, ప్రాత, క్రింద, బ్రతుకు లాంటి మాడలలో రెండో వ్యంజనమయిన రూఫ ఆధునిక తెలుగు భాషలో పోయింది. (కొంతమంది వ్యవహారంలో అరుదుగా ఉండవచ్చు వ్రాత, వ్రాలు రాత, వాలుగా మారిపోయి చేవ్రాలు దీనికి అపవాదుగా మిగిలింది)

ధాతువుల్లో మొదటి అక్షరంలో మాత్రమే దీర్ఘాచ్చు ఉంటుంది. అంటే పదమధ్యంలో గానీ, పదాంతంలో గానీ దీర్ఘాచ్చు ఉండదు.

నామాలలో జంతు, పక్షి, వృక్ష, నగర వాచక శబ్దాలలో మాత్రమే ఏ, ఓ లు మధ్యాచ్చుగా కనిపిస్తాయి. అబ్బాయి, అమ్మాయి అనే మాటలలోనూ, తల్లాడ, మంటాడ మొదలైన గ్రామనామాల్లోనూ 'ఆ' మధ్య స్వరంగా కనిపిస్తుంది. తాబేలు, కుందేలు, పొటేలు, నేరేడు, మారేడు, పూరేడు, తంగేడు, గన్నేరు, పల్లేరు, నల్లేరు మొదలైనవి ఉన్నాయి. అయితే -ఏ లు జంతువాచక శబ్దంగానూ, -ఏరు, -ఏడు లను వృక్ష వాచక శబ్దాలుగానూ భావిస్తున్నారు. అయితే వీటిని నిరూపించడం కొంత ప్రయాసతో కూడుకున్న విషయం. ఒకప్పుడు ఇవి బిన్న శబ్దాలు కావచ్చు. నేటి వ్యవహర్తలకు ఇలాంటి పరిజ్ఞానం ఉందని చెప్పడం కష్టం. ఒంగోలులో లు-ఓ లు ప్రోలు కు రూపాంతరంగా భావించడం జరిగింది.

దీర్ఘాచ్చు తర్వాత ద్విరుక్తవ్యంజనం ఉండదు. కొన్ని బంధు వాచక శబ్దాలు దీనికి అపవాదులుగా కనిపిస్తున్నాయి.

ఉదా: నాన్న, అమ్మ

త్ర= పాత్రం. దీని రూపాంతరం పొత్తరం.-ంద్ర= తండ్రి, కొండ్ర మాటల్లోని 'డ్ర' ని 'ణ్ర' అనే సంయోగంగా గ్రహిస్తే మూడు వ్యంజనాల సంయోజనం తెలుగులో లేదని చెప్పవచ్చు.

మూడచ్చుల మాటల్లో చివరి అచ్చు నిరోష్ఠ్యమయితే మధ్యాచ్చు నిరోష్ఠ్యం. చివరి అచ్చు తాలవ్యేతరమయితే మధ్యాచ్చు తాలవ్యేతరమూ అవుతుంది. 'అ' వర్ణం తాలవ్యేతరమూ, నిరోష్ఠ్యమూ, మిగిలిన శబ్దాల్లో మధ్య అచ్చు అ,ఇ,ఉ లలో ఒకటి మాత్రమే గాక 'ఏ' వర్ణం కూడా ఉంటుంది. అయితే 'ఓ' వర్ణం మాత్రం ఉండదు.

| అచ్చు1 | అచ్చు2 | అచ్చు3 |
|---|---|---|
| | ఇ అ | ఇ ఎ అ |
| | ఉ అ | ఉ అ |

ఉదా: పొడుగు, కుడితి, ములికి, గాడిద, ఎలికె

ధాతువుల్లో దీర్ఘాచ్చు మొదటి అక్షరంలోనే ఉంటుంది. చివరి అచ్చు 'ఉ' వర్ణేతరం ఉండదు. మధ్యాచ్చులు ఇ, అ, ఉ లు మాత్రమే ఉంటాయి.

ఏక శబ్దంలో స,ణ వర్ణాలకు ద్విత్వం లేదు. కస్సు, బుస్సు అనే ధ్వన్యనుకరణాలకు శబ్ద పరిగ్రహణ జరగలేదు. 'ణ' కు ద్విత్వం కొన్ని మాటలలో కనిపిస్తుంది. గొణ్ణెం, దణ్ణం దణ్ణెం వంటి కొన్ని మాటల్లో కనిపిస్తుంది. కళ్ళెం, కళ్ళె, గొళ్ళెం, పళ్ళెం, తాళ్ళా, కళ్ళు, పళ్ళు వంటి నామాలు, కుళ్ళు, తుళ్ళు, మళ్ళు, వెళ్ళు వంటి క్రియలలో తప్ప 'ళ' వర్ణ ద్విత్వం కూడా కనిపించదు. బహుశః ఇవి ఆధునిక కాలంలో ఏర్పడ్డ రూపాలు కావచ్చును.

ద్విరుక్తవర్ణాలు మొదట హ్రస్వాచ్చు తర్వాతే ఉంటాయి. పయిన చెప్పిన నియమావళి ఏక శబ్ద పరిమితికి మాత్రమే వర్తిస్తాయి.

## 5.4 సంధి :

త్వరిత ఉచ్చారణ జరిగేటప్పుడు అవ్యవహితంగా వచ్చిన శబ్దాలలో జరిగే ధ్వనుల మార్పిడిని సంధి ఉంటారు. వ్యవహిత ఉచ్చారణలో సంధి చేయవలసిన పని ఉండదు. తెలుగులో సంధి కార్యాలు జరిగేటప్పుడు స్వరలోపమూ, దాని ఫలితంగా దగ్గరగా వచ్చిన వ్యంజనాలలో సమీకరణాది మార్పులు జరుగుతాయి.

ఒక దాని కొకటి దగ్గరగా వచ్చిన రెండు అచ్చులలో మొదటి హ్రస్వాచ్చు లోపిస్తుంది.

ఉదా : బండి+ అంతా = బండంతా
కోడి+అది = కోడది
వచ్చి+ఉంటాడు = వచ్చుంటాడు

దీర్ఘస్వరాంత రూపాలకు తాలవ్యాచ్చులు పరమయితే 'య', ఓష్ఠ్యాచ్చులు పరమయితే 'వ' ఆగమంగా వస్తాయి.

ఉదా: మా+ఇల్లు = మాయిల్లు
మా+ఊరు = మావూరు

రెండు సమవ్యంజనాలలో పూర్వవ్యంజనం ల, నలలో ఒకటయి, పరవ్యంజనం దంత్య, దంతమూలీయ, తాలవ్య, మూర్థన్య వర్ణాలలో ఒకటయినప్పుడూ, పూర్వ్యంజనం మూర్థన్యమయి పరవ్యంజనం దంతమూలీయమయినప్పుడు, పరవ్యంజనం దంత్యమయి పరవ్యంజనం స్పృష్టోష్మమయినప్పుడూ (చ జ) మధ్యన ఉన్న హ్రస్వాచ్చుకు లోపంవస్తుంది.

ఉదా: చేప+పిల్ల = చేప్పిల్ల పిరికి+గుండె = పిరిగ్గుండె
కాలి+తో = కాల్తో తల+నూనె = తల్నూనె
మూట+లో =మూట్లో వాడి+ని = వాణ్ణి
పాత+చెప్పు = పాచ్చెప్పు కొత్త+చీర = కొచ్చీర

అచ్చుకు లోపం జరిగిన తర్వాత చ జ ల పరంగా ఉంటే దానికి ముందున్న త, ద లు కూడా చ జ లుగా మారతాయి. రెండో హల్లు శ్వాస మయితే మొదటి హల్లు శ్వాసంగానూ, నాదమయితే నాదం గానూ మారుతుంది. న,ల లు మూర్థన్యవర్ణ సంయోజనలో (పూర్వమయినా, పరమయినా) మూర్థన్య వర్ణాలుగా మారతాయి.

ఉదా: పాత+జగ్గు = పాజ్జగ్గు
కొత్త+తట్ట=కొత్తట్ట
ఇరుకు+గది = ఇరుగ్గది
నీడ+లో = నీళ్ళో

సంధి జరగడానికి వీలున్న రెండు పరిసరాలు వెంటవెంటనే ఉండి సంధి జరిగితే కొన్ని చోట్ల మూడు హల్లుల సంయోగం ఏర్పడుతుంది. అలాంటి చోట్ల పరసంధిముందుగా జరిగి పరసంధిని నిరవకాశం చేస్తుంది.

ఉదా: మాటలు+రావు = మాటల్రావు
గుడ్డలు + లేవు = గుడ్డల్లేవు

కొన్నిచోట్ల పూర్వపరసంధులలో ఏదయినా జరగవచ్చు.
కారు+లు+లో = కారుల్లో / కార్లలో

ద్విరుక్తవ్యంనం ఇంకోవ్యంజనం ముందు అద్విర్తుమవుతుంది.

చెట్టు+లు = చెట్లు గుడ్డు+లు = గుడ్లు
తొట్టి+లు = తొట్లు మట్టి + లో = మట్లో

## 5.5 నామవాచకం :

వాక్యంలో కర్తగానీ, కర్మగానీ ప్రయోగించ దగిన శబ్దాల్ని నామవాచకాలని స్థూలంగా చెప్పవచ్చు. వాస్తవానికి సంఖ్యా వాచకాలూ, సర్వనామాలూ నామవాచకాలనే పెద్ద సముదాయంలో అంతర్విభాగాలు. ఇవి గాక క్రియలమీద కృత్ప్రత్యయాలు చేర్చడం వల్ల ఏర్పడిన కృదంతాలు కూడా నామవాచకాలలో ఒక విభాగం అవుతాయి. ఆధునిక తెలుగులో నామవాచక పద నిర్మాణం.

ప్రాతిపదిక+(బహువచనప్రత్యయం)+(ఔపవిభక్తికం)+(విభక్తిప్రత్యయం లేక విభక్త్యర్థక శబ్దం) అనే విధంగా ఉంటుంది. బ్రాకెట్లలో ఇచ్చిన ప్రత్యయాలు విభాషగా అంటే వ్యవహర్త ఇష్టానుసారంగా ప్రాతిపదికకు చేరతాయి.

## 5.6.0 ప్రాతిపదికలు :

కృదంతప్రాతిపదికలు: క్రియకి ఒక ప్రత్యయం చేర్చడం ద్వారా ఏర్పడిన నామవాచకాల్ని కృదంతాలంటారు. నామప్రాతిపదికలలో చాలావరకు నీరు, కాలు, ఎద్దు, అన్న మొదలైన ఏక పదాలుగానే ఉంటాయి.

భావార్థక ప్రత్యయాలు : అటం/- అడం చేరడంవల్ల నామవాచకాలవుతాయి.

చెప్పటం, చెయ్యటం, కొనడం, వినడ మొదలైనవి.

అలాగే -క, -ఇమి, -త, -కువ, -ట, -టు, -పము, -ంత, -వు, -బడి, -గడ, -ఇకి, -వు, -అ, -అకము, -డు, -వడి, -వి, -అవు, -అవు, -ఇ, -కలి మొదలయిన ప్రత్యయాలు చేరి నామవాచకాలవుతాయి.

## 5.7.0 లింగ ప్రత్యయ సహిత ప్రాతిపదికలు :

నామ ప్రాతిపదికలలో లింగప్రత్యయాలు అరుదుగానే ఉంటాయి. నామవాచకం లింగం అర్థం వల్లనే తెలుస్తుంది. పురుష వాచక ప్రత్యయం: -డు, తమ్ముడు, మనవడు, అల్లుడు మొదలైనవి.

స్త్రీవాచక ప్రత్యయాలు : -అలు, -ఆలు, -ఇ, -త్తె

కోడలు, చెలియలు (చెల్లెలు), మనుమరాలు, చూలాలు, బాలెంతరాలు, వగలాడి, కులుకులాడి, ఆటకత్తె, అందగత్తె మోసగత్తె.

## 5.8 లింగం :

సాధారణంగా మహద్వాచకాలకి ఒక బహువచన ప్రత్యాయమూ, అమహద్వాచకాలకి వేరొక బహువచన ప్రత్యయమూ ఉన్నాయి. బహువచన ప్రత్యయంలో బహువచనార్థమే గాక లింగభేదం కూడా అంతర్లీనమయి ఉండడం చేత ఒక్కోచోట లింగవచనాలని కలిపి చర్చించడం జరుగుతుంది. ఆధునిక తెలుగులోని లింగం మహద్వాచకాలు, అమహద్వాచకాలని రెండు విధాలు.

తెలుగులో నామవాచకం లింగాన్ని అనుసరించి దానితో సంబంధించిన సర్వ నామంగానీ, సమాపక క్రియగానీ, ఆఖ్యాత సర్వనామం గానీ, మారుతూ ఉంటుంది. నామవాచకంలో లింగం దాని అర్థం వల్లే తెలుస్తుంది. గాని నామవాచకంలో లింగ ప్రత్యయాలు సాధారణంగా ఉండవు.

తమ్ముడు, అల్లుడు, మనవడు లాంటి పదాలలో 'డు' ప్రత్యయం ఉన్నా అన్న, తండ్రి, కొడుకు లాంటి పదాలలో లింగప్రత్యయంలేదు. అయినా ఈ పదాలు అర్థం ఆధారగానే మహత్తులుగా పరిగణించబడతాయి. జంతువులలో లింగభేదాన్ని విశేషణాల ద్వారా సూచించవచ్చు. ఆడకుక్క, మగ సింహం మొదలైనవి. అయితే క్రియారూపంలో ఈ భేదం కానరాదు (సీత వచ్చింది, ఆవు వచ్చింది మొదలైనవి) సర్వనామాలలో స్త్రీలని సూచించే ఆమె, ఆవిడ, అనే ప్రత్యేక పదాలున్నాయిగాని వీటిలో వచ్చేక్రియ పురుషులకు చెందినదిగాని (ఆమె వచ్చారు) మనష్యేతరాలకు సంబంధించినదిగాని (ఆమెవచ్చింది) అయి ఉంటుంది.

మహద్వాచకాలలో మళ్ళీ ఏకవచన, బహువచనాలూ, అమహద్వాచకాలలో కూడా ఏకవచన, బహువచనాలూ ఉన్నాయి.

| | |
|---|---|
| మహత్ ఏకవచనం | మహత్/మహతీ బహువచనం |
| వాడు | వారు / వాళ్ళు |
| మహతీ/ అమహత్ ఏకవచనం | అమహత్ బహువచనం |
| అది | అవి |

## 5.9 వచనం:

సంస్కృత భాషలో ఏక, ద్వి, బహు వచనాలని మూడు విధాలు తెలుగులో రెండు వచనాలే ఉన్నాయి. కొన్నింటిలో ఏకవచనాన్ని తెలియజెయ్యడానికి-డు ప్రత్యయం ఉన్నా అన్ని నామ ధాతువులకూ ఏకవచన ప్రత్యయాలు చేరతాయని చెప్పలేం. ఏక వచన నామానికి 'లు' అనే ప్రత్యయం చేరిస్తే బహువచనం నామం అవుతుంది. ప్రకృతి ప్రత్యయం విభాగం లేకుండానే కొన్ని నామాలు బహువచన బోధకాలుగా కనిపిస్తాయి. వీటిని నిత్యబహువచనాలనవచ్చు.

ఉదా : పాలు, నీళ్ళు, పెసలు, పేలాలు, బియ్యం, ఉసిళ్ళు మొదలైనవి.

ఏకవచన నామాలకు బహువచన ప్రత్యయాలు చేరేటప్పుడు ఏకవచన నామానికి కొన్ని మార్పులు వస్తాయి. వాటిని పరిశీలిద్దాం.

1. అన్యదేశ్యాలయిన దీర్ఘ స్వరాంత శబ్దాలలో ఎలాంటి మార్పులూ ఉండవు.
   లుంగీ+లు = లుంగీలు, లంగా+లు = లంగాలు, బాడీ+లు = బాడీలు
2. కొన్నింటిలో తుది అక్షరం లోపిస్తుంది.
   పేను+లు = పేలు, చేను+లు = చేలు, పూవు+లు = పూలు
3. ఇదంతశబ్దాల్లో అకారేతర దీర్ఘస్వర పూర్వకమయిన యకారానికి తకారం వస్తుంది.
   చేయి+లు =చేతులు, గోయి+లు = గోతులు, నూయి+లు =నూతులు
4. న్ను అంతంలో వచ్చే ఔపవిభక్తిక నామాలకు 'ండు' ఆదేశంగా వచ్చి ఆతర్వాత -ళ్ళుగా మారుతుంది.
   కన్ను+లు = కండ్లు/కళ్ళు, పన్ను+లు = పండ్లు / పళ్ళు.
5. లి అంతంలో వచ్చే చతుర్మాత్రాకశబ్దాల్లో '-ండి' ఆదేశంగా వచ్చి ఆతర్వాత '-ళ్ళు' గా మారుతుంది.
   రోకలి+లు = రోకండ్లు/రోకళ్ళు, కౌగిలి+లు = కౌగిండ్లు/కౌగిళ్ళు.
6. రెండక్షరాల కన్నా ఎక్కువ ఉన్న ఇదంత శబ్దాలలో చివర వ్యంజనమయిన 'ల' మూర్ధన్యమవుతుంది.
   మొసలి+లు = మొసళ్ళు, నెమలి+లు = నెమళ్ళు

7. ఉదంత శబ్దాలలో చివర స్వరానికి ముందున్న లకారం మూర్ధన్యమవుతుంది.
   వేరు+లు = వేళ్ళు, ఊరు+లు =ఊళ్ళు, గోరు+లు =గోళ్ళు

8. యకారేతర వ్యంజన పూర్వకమయిన నామాంత ఇ వర్ణం ఉ వర్ణంగా మారుతుంది.
   గది+లు = గదులు, కాకి+లు = కాకులు, కోతి+లు = కోతులు

9. నామాంతంలోని 'ఉ' మూర్ధన్యవర్ణపూర్వకమయితే లోపిస్తుంది.
   చెట్టు+లు = చెట్లు
   కోటు + లు = కోట్లు

10. అకార, ఎకార పూర్వకమయిన 'మ' కారాంత శబ్దాలలో తుది మకారానికి లోపమూ, పూర్వ స్వరానికి దీర్ఘమూ వస్తాయి.
    గుర్రం+లు = గుర్రాలు, మంచం+లు = మంచాలు

ఎద్దు శబ్దానికి బహువచనం 'ఎడ్లు' అనే రూపం వికల్పంగా ఉంది. దీనికి లు ప్రత్యయం చేరి ఎడ్లుగా కూడా వాడులకలో ఉంది. ధాన్యానికి వడ్లు, వడ్లు అనే రూపాలు నిత్య బహువచనంగా కనిపిస్తాయి.

పెండ్లి, రాత్రి శబ్దాలకు క్రమంగా పెండ్లిండ్లు, పెళ్ళిళ్ళు, రాత్రిండ్లు, రాత్రిళ్ళు అనే బహువచన రూపాలున్నాయి.

సర్వనామాలు నేను-మేము, మనం
నువ్వు,నీవు -మీరు
అతను,అతడు,ఆయన, వాడు - వారు, వాళ్ళు
ఆమె,ఆవిడ/ఆవెడ- వారు,వాళ్ళు
అది - అవి

ఏక, బహువచనాలుగా ఉంటాయి.

విశేష నామాలను సామాన్య నామాలుగా వాడాలన్నప్పుడు 'లు' వర్ణంతో బహువచన నామాలుగా వాడుతున్నారు. రామారావులు, సుబ్బారావులు, వెంకట్రావులు.

## 5.10 విభక్తులు :

ఆధునికి తెలుగుభాషలో 'ను' కర్మ అర్థంలోనూ, 'కు' సంప్రదానాది అర్థాలలోనూ నామానికి చేరతాయి. వీటికి ఇకారాంత శబ్దాల తరువాత ని,కి అనే రూపాలున్నాయి. విభక్తి చేరినప్పుడు సర్వనామరూపాల్లో కొన్ని మార్పులు జరుగుతాయి. అవి : నా+ను=నన్ను, నీ+ను=నిన్ను, మా+ను= మమ్మలిన, మీ+ను= మిమ్మల్ని మన+ను= మనని, మనల్ని.

నా, నీ, మా, మీ ల తర్వాత ఎప్పుడూ కు, ను లే ఉంటాయి. మిగతా శబ్దాల్లో ఇకారేతర స్వరం తరువాత ని, ను, లు, కి, కులలో ఏదయినారావచ్చు.

మాటకు-మాటికి, ఆవును-ఆవుని

-కు కింది అర్థాలలో వస్తుంది.
'ఉండు' క్రియతో సామ్యర్థంలో వస్తుంది.
నాకు రెండు ఇళ్ళున్నాయి.
వాడికి పది ఎకరాల పొలం ఉంది.

దేహ,మనస్థితి బోధక ఆఖ్యాతాలతో వస్తుంది.

నాకు ఆకలిగా ఉంది.

'అని' కాంక్షార్థంలో వచ్చినప్పుడు వస్తుంది.

నాకు వెళ్ళాలని ఉంది.

వాడికి తినాలని ఉంది.

దానార్థక్రియ ఉన్నప్పుడు గ్రహీతకు వస్తుంది.

వాడికి ఉంగరం ఇచ్చాను

నా

నాకు చాక్లెట్లు ఇచ్చాడు.

తో:

కరణార్థంలో-

నోటితో మాట్లాడి నొసలుతో వెక్కిరిస్తాడు.

సహార్థంలో-

శ్రద్ధతో చదువుతాడు

కర్తృవిశేషణంగా-

ఆకలితో వచ్చాడు

జ్వరంతో పరీక్షరాసింది

ప్రతిక్రియా ప్రేక్షక క్రియలతో-

భారతదేశం పాకిస్తాన్‌తో యుద్ధం చేసింది

సీత పక్కవాళ్ళతో పోట్లాడుతుంటుంది.

**మూలపదార్థంలో-**

కర్రతో చేసిన కుర్చీ, పిండితో చేసిన రొట్టె, బంగారంతో చేసిన ఉంగరం.

లో:

ఔపశ్లేషికార్థంలో-

గిన్నెలోపాలున్నాయి.

కాలార్థంలో-

ఆంధ్రప్రదేశ్ 1956లో ఏర్పడింది.

దేశకాలాల వాతావరణార్థంలో-

బెజవాడలో ఎండలెక్కువ

విశాఖపట్నంలో ఉక్క ఎక్కువ.

ఇంకా అభివ్యాపకార్థంలోనూ, వైషయికార్థంలోనూ, నిర్ధారణార్థంలోనూ వస్తుంది.

**నుంచి:**

1. గమనార్థక ధాతువులతో దేశకాలాల్లో వ్యాపారాది అర్థాలలో వస్తుంది.
   అతను వాళ్ళ ఊరి నుంచి వస్తున్నాడు.
   పిల్లవాడు 8 గంటల నుంచి చదువుతున్నాడు.
2. పర్యంతార్థంలో-
   రామారావు 10 ఏళ్ళ నుంచి మెడిసిన్ చదువుతున్నాడు
3. హేత్వర్థంలో-
   నీ నుంచి నాకీ కష్టాలువచ్చాయి.
4. మూల స్థలార్థంలో-
   చెట్లు నుంచి కాయలు కోశాడు

విభక్తులు కాకపోయినా ఇంకా దగ్గర, వరకు, కోసం, మీద, పైన, కింద, పక్క, గురించి, వల్ల, పట్టి, నుండి, కన్న మొదలయిన పదాలు భిన్న విభక్త్యర్థాలలో వస్తాయి.

## 5.11 ఔపవిభక్తులు :

నామాలు విభక్తుల ముందు, విభక్త్యర్థక శబ్దాలముందు, ఇతర నామాల ముందు ప్రయోగించి నప్పుడు కొన్ని మార్పులకు లోనవుతాయి. వీటినే ఔపవిభక్తులంటారు.

1. అ- బహువచన ప్రత్యయం 'లు' లోని 'ఉ' లోపించి 'అ' గా మారుతుంది.
పుస్తకాలను, పుస్తకాలపురుగు

**2. ంటి, టి:**

ఇల్లు, కన్ను, పల్లు మొదలైన రూపాలకు మొదటి అచ్చు తరువాత భాగానికి 'ంటి' ఆదేశమవుతుంది.

ఇల్లు-ఇంటికి, ఇంటిలో

కన్ను-కంటికి, కంటిలో

కొన్ని ర,రు, లు, డు అంతంలో ఉన్న శబ్దాలకు చివరి అక్షరానికి 'టి' ఆదేశమవుతుంది.

గోరు-గోటి, ఏరు-ఏటి, నోరు-నోటి, గూడు-గూటి

**3. తి :**

ఇదంతమయిన రెండుచ్చుల మాటల్లో దీర్ఘస్వర పూర్వకమయిన 'య' వర్ణానికి 'త' వర్ణం ఆదేశమవుతుంది.

| | |
|---|---|
| చేయి-చేతి | రాయి-రాతి |
| గోయి-గోతి | నేయి-నేతి |

**4. ఇ-**

ను, లు, రు, డు అంతంలో ఉన్న శబ్దాల్లో చివరి 'ఉ' 'ఇ' గా మారుతుంది.

ఊరు-ఊరికి , కాలు-కాలికి, చేను-చేనికి, కోడలు-కోడలికి

## 5.13 సంఖ్యావాచకాలు :

భాష ప్రాచీన స్థితి, సంస్కృతి, నాగరికతలు ఆ భాషలో ఉన్న సంఖ్యా వాచకాలని బట్టి చెప్పవచ్చు. తెలుగుకు సంబంధించినంతవరకు వెయ్యి/వేయి వరకు దేశయపదాలుండగా, లక్ష, కోటి మొదలైనవి సంస్కృతం నుంచి తెచ్చుకొన్నాం.

ఒకటి, రెండు, మూడు, నాలుగు, అయిదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది- తర్వాత మళ్ళీ పదుల మీద ఒకటి, రెండూ.. చేరుతూపోతాయి. రెండు పదులు ఇరవై గానూ, మూడు పదులు ముప్పయి గానూ.... ఇలా నలభై, అరవై, డెభ్భై, ఎనభై, తొంభై, నూరు/వంద- తర్వాత మళ్ళీ నూట (నూరు ఔపవిభక్తిక రూపం) ఒకటి.... ఇలా ఉంటాయి సంఖ్యా వాచకాలు.

తెలుగులో నిర్మాణాన్ని బట్టి సంఖ్యా వాచకాలను మూడు విధాలుగా విభాగించవచ్చు.

### 1. లెక్కింపు సంఖ్యలు :

ఒకటి, రెండు, మూడు.... మొదలైనవి.

### 2. పూరణార్థక సంఖ్యలు :

రెండో అబ్బాయి, మూడో అమ్మాయి.... మొదలైనవి.

### 3. వ్యక్తిబోధక లేదా మనుష్యవాచకసంఖ్యావాచకాలు:

మహన్మహతీ వాచకాలకు మాత్రమే గురు, మంది చేరడం వల్ల ఏర్పడతాయి. ముగ్గురు, నలుగురు, నూరు మంది, పదిమంది, వెయ్యిమంది మొదలైనవి.

'ఒక' శబ్దానికి పుం, స్త్రీ, నపుంసక భేదాలున్నాయి.

ఒకడు, ఒకతె/ఒకర్తె, ఒకటి

## 5.14 క్రియలు :

క్రియలు రెండు విధాలు. 1. సంపూర్ణాలు 2. అసంపూర్ణాలు

1. సంపూర్ణక్రియలు: వరుసగా ధాతువు, కాలబోధక ప్రత్యయం, వ్యక్తిబోధక ప్రత్యయం ఉంటుంది.

2. అసంపూర్ణక్రియలు:- అలా ఉండవు. ఏదో ఒకటి లోపిస్తుంది.

ఆధునిక తెలుగులో అకర్మక, సకర్మక, ప్రేరణార్థక ధాతువులు విడిగా ఉండటమే గాక ప్రత్యయాదుల చేత ఒక వర్గాన్ని మరో వర్గంగా మార్చవచ్చు కింది వాటిని పరిశీలించండి.

అకర్మకం - సకర్మకం
వంగు - వంచు
పెరుగు - పెంచు
జరుగు - జరుపు
తడియు - తడుపు

ఆగు - ఆపు

చూచు - చూపు

గడచు - గడపు

మాయు - మాపు

సకర్మకం - ప్రేరణం

తిట్టు - తిట్టించు

అను - అనిపించు

కాలుచు - కాల్పించు

అడుగు - అడిగించు

తిను - తినుపించు

మొలుచు - మొలిపించు

కురియు - కురిపించు

చూచు - చూపించు మొదలైనవి.

ప్రాచీన భాషలో ఉన్న చేయు, వేయు లాంటి ధాతువులు అకర్మధాతువులను సకర్మధాతువులుగా చేస్తాయి. ఆధునికి భాషలో కొట్టు, తీయు, పెట్టు వంటి ధాతువులు కూడా ఈ పని చేస్తాయి. ఈ ధాతువులను అనుబంధించినప్పుడు ప్రధాన క్రియలు అన్నంత రూపంలో ఉంటాయి. అనుబద్ధ ధాత్వాది పరుషం సరళంగా మారుతుంది.

పగలు - పగలగొట్టు

తెలియు - తెలియజేయు

పడు - పడగొట్టు

అరుగు - అరగదీయు

విరుగు - విరగదీయు

కాగు - కాగబెట్టు

నాను - నానబెట్టు / నానవేయు

ఆరు - ఆరవేయు / ఆరబెట్టు

కరుగు - కరగబెట్టు

కొను ధాతువు భిన్నార్థాలలో ధాతువుకు అనుబంధించబడుతుంది. ప్రధాన క్రియ ధాతురూపంలోనే ఉంటుంది. యోపధ ధాతువుల్లో 'య' కారం 'స' కారం గా మారుతుంది.

చేయు - చేసుకొను

చదువు - చదువుకొను

అమ్ము - అమ్ముకొను

తెలయు - తెలిసికొను

తిట్టు - తిట్టుకొను

పోయు - పోసికొను

మాట్లాడు - మాట్లాడుకొను

కొన్ని ధాతువులు 'కొను' తోనే వస్తాయి.

అనుకొను, ఊరుకొను, ఒప్పుకొను, పుంజుకొను, మొత్తుకొను మొదలైనవి.

కొన్ని శబ్ద పల్లవాలు ఆయా అర్థాలలో అలాగే వస్తాయి.

కూరుచుండు, నిలుచుండు, కనబడు, నిలబడు మొదలైనవి.

కొన్ని నామా దులను కూడా ప్రత్యయాదులు చేర్చి క్రియలుగా వాడవచ్చు.

భయం - భయపడు, భయపెట్టు

కష్టం - కష్టపడు, కష్టపెట్టు

లో - లో బడు

వెనుక - వెనుక బడు

పాత - పాతబడు

సంతోషం - సంతోషించు, సంతోషపెట్టు, సంతోషపడు

క్షమ - క్షమించు

## 5.14 క్రియాపదాలు :

ఆదునిక తెలుగులో క్రియా పదాలు సమాపక, అసమాపక భేదాలతో రెండు విధాలుగా ఉంటాయి.

### 5.14.1 సమాపక క్రియలు :

సమాపక క్రియలకు చాలా వరకు క్రియావిభక్తులు ఉంటాయి. కాలబోధక క్రియలతో పాటు లింగ-వచన-పురుష బోధక క్రియావిభక్తులు చేరతాయి. భూతాకాలంలో, ఇన, వర్తమాన కాలంలో - తున్న, తున్, భవిష్యత్ కాలంలో -త, ఉభయ ప్రార్థనంలో -ద ప్రత్యయాలు చేరతాయి. బహువచనంలో 'అండి' చేరుతుంది. తెలంగాణా మండలికంలో ్రి, రి, ండి, చేరతాయి.

రా్రి, రారి, రాండి.

**క్రియావిభక్తులు :**

| | ఏకవచనం | బహువచనం |
|---|---|---|
| ఉత్తమ | ను | ము |
| మధ్యమ | వు | రు(మహన్మహతి) |
| ప్రథమ మహత్తు | డు | |
| ఇతర | ది | వి(యి) (అమహత్తు) |

ఇవే క్రియావిభక్తులు వ్యతిరేక సమాపక క్రియల్లో కూడా వాడతారు. కాని ది,వి ప్రత్యయాలు దు, వు లుగా మారతాయి. కొన్ని తెలంగాణా మాండలికాల్లో ది, వి లు దీర్ఘ స్వరాంత క్రియా రూపాల తర్వాత మాత్రమే దు, వు లుగా మారతాయి.

### 5.14.1.2 అసమాపక క్రియలు :

అసమాపక క్రియారూపాలు ఉపవాక్యాంతంలో గానీ, ప్రధాన వాక్యంలో ఒక పదబంధం స్థానంలో కాని వస్తాయి. అసమాపక క్రియకు కాల బోధకత ఉంటుంది. క్రియావిభక్తులు ఉండవు.

### 1. అసమాపక క్రియా ప్రత్యయాలు :

అవ్యతిరే క్రియా ప్రత్యయాలు కావర్థకంలో ఇ: శత్రర్థకంలో తూ, తా: చేదర్థకంలో ఇతే : అప్యర్థకంలో ఇనా : భావార్థకంలో అటం, అడం: నుజ్యంతంలో అ(న్) వస్తాయి. వ్యతిరేకార్థంలో క్త్వార్థకంలో అక, అకుండా: చేదర్థకంలో అకపోతే: అప్యర్థకంలో అకపోయినా: భావార్థకంలో అకపోవటం/అకపోవడం వస్తాయి.

ఉదా: అడుగు

అడిగి - అడగక

అడగకుండా

అడుగుతూ

అడుగుతా

అడిగితే - అడగకపోతే

అడిగినా - అడగకపోయినా

అడగటం - అడగకపోవటం

అడగన్

### 5.14. 3 వ్యతిరేకక్రియలు :

భూతకాలవ్యతిరేకక్రియలు అన్నంత రూపాలకు 'లేదు' చేర్చడం వల్ల ఏర్పడతాయి.

ఉదా: రాలేదు.

వర్తమాన వ్యతిరేక క్రియలు 'అటం' కి 'లేదు' చేర్చడంవల్ల ఏర్పడతాయి.

ఉదా: రావటం లేదు.

భవిష్యత్ బోధక వ్యతిరేక క్రియలు అన్నంత రూపాలకు క్రియా విభక్తులు చేర్చటం వల్ల ఏర్పడతాయి.

ఉదా: రాను - రాము

రావు - రారు

రాడు - రారు

రాదు - రావు, రారు

వ్యతిరేక విధి అన్నంత రూపాలకు వద్దు చేర్చటం వల్ల ఏర్పడుతుంది.

ఉదా: రావద్దు, రాకు, రాబోకు, రామాకు, రామోకు మొదలైనవి.

### 5.14.1.4 అన్నంత క్రియ :

1. సామ్యార్థంలో కల అనే క్రియకు 'కలుగు' ఆదేశమవుతుంది. వ్యతిరేకంలో 'లే' ఆదేశంగా వస్తుంది.

ఉదా: రాగలడు, రాగలుగుతాడు, రాలేడు

2. అనుమతి నివ్వడం అనే అర్థంలో 'వచ్చు' వస్తుంది.

ఉదా: లోపలికి రావచ్చు, బయటకు వెళ్ళవచ్చు మొదలైనవి.

3. నిషేధార్థంలో కూడదు, రాదు వస్తాయి.

ఉదా: అ సత్యమాడరాదు, అబద్ధం చెప్పకూడదు.

4. తప్పనిసరి అర్థంలో 'ఆలి' వస్తుంది.

ఉదా: చెప్పాలి, చదవాలి, తినాలి మొదలైనవి.

ఇంకా కర్మణ్యార్థంలో పడు, అనుమతి అర్థంలో ఇచ్చు, సమీప భవిష్యార్థంలో పో, అన్నంతరూపానికి ప్రయోజనార్థంలో అక్కరలేదు, అవసరంలేదు. అనే రూపాలు వస్తాయి.

### 5.14.1.5. క్రియా ధాతువుల్లో మార్పులు :

ప్రత్యయ వర్గాలను బట్టి ప్రత్యయాలు చేరినప్పుడు ధాతువులో కొన్ని మార్పులు జరుగుతాయి. ఈ మార్పులు ప్రత్యయవర్గాలను బట్టి ఉంటాయి.

1. విధ్యాదులు క్త్వార్థక ప్రత్యయాలు కాక మిగతా ప్రత్యయాలు ముందు ఉండు, ఉన్ గా మారుతుంది.
2. అనుబంధ క్రియలుగా వచ్చిన ఉండు, కొను ధాతువులు విధ్యాదుల్లో ఓ, కోలుగా మారతాయి.

   ఉదా: కూర్చో, చేసుకో
3. అనుబద్ధమయిన ఉండు, కొనులు భూతాది ప్రత్యయాలముందు వికల్పంగా ఉన్, కున్ లుగా మారతాయి.

   ఉదా: కూర్చున్నాడు, చేసుకున్నాడు.
4. ధాతువు చివర 'యు' విధ్యాదికేతర ప్రత్యయాలముందు న కారంగా మారుతుంది.

   ఉదా: చేయు, చేసి, చేశాడు, చేస్తే, చేస్తాడు.
5. రెండక్షరాల ధాతువుల్లో దీర్ఘ స్వరపూర్వకమయిన 'చ' వర్ణానికి విధ్యాదిక ప్రత్యయాలు ముందు కొందరి వ్యవహారంలో 'య' వర్ణాదేశమవుతుంది.

   ఉదా: తూచు - తూయి, తూచటం, తూయటం

   దాచు - దాయి, దాచటం, దాయటం
6. మూడక్షరాల ధాతువుల్లో చివరి వ్యంజనమయిన 'చ' వర్ణానికి విధ్యాదిప్రత్యయాలముందు 'వ' వర్ణాదేశమవుతుంది.

   ఉదా: పిలుచు - పిలువు, పిలవటం
7. మూడక్షరాల ధాతువుల్లో ప్రత్యయాది అ, ఇ ల ననుసరించి ధాతువుల్లో ప్రథమేతరాచ్చులు కూడా క్రమంగా అ, ఇ లుగా మారతాయి. దీనిని సమస్వరత అంటారు.

   ఉదా: అడుగు - అడగ, అడిగి

   కరగు - కరగ, కరిగి

   తెలియు - తెలియదు, తెలవదు

8. పడుధాతువు భూతాదిక ప్రత్యయాలతో కలిసి వస్తాయి.

   ఉదా: పడు - పడ్డాడు, పడ్డా, పడినా

   చెడు - చెడ్డాడు, చెడ్డా - చెడినా

### 5.14.1.6 ప్రత్యయాల్లో మార్పులు :

1. 'అను' మొదలయిన ధాతువుల తర్వాత ప్రత్యయంలో 'త' 'ట' గా మారుతుంది.

   అను - అంటే, అంటాడు, అంటున్నాడు

   కొను - కొంటే, కొంటాడు, కొంటున్నాడు

2. దీర్ఘ స్వరాంత ధాతురూపాలకు అటం చేరినప్పుడు 'వ' కారం ఆగమంగా వస్తుంది.

   ఉదా: రా+అటం = రావటం

   తే+ అటం = తేవటం

3. దీర్ఘ స్వరాంత ధాతువుల తర్వాత స్వరాది ప్రతయాల స్వరానికి లోపం జరుగుతుంది. కొందరి భాషలో అటంలోని మొదటి కొందరి భాషలో అటంలోని మొదటి అచ్చు కూడా లోపిస్తుంది.

   ఉదా: రా+అక =రాక

   తే + అక = తేక

4. అన్నంత క్రియారూపాల తర్వాత పరుషాలు సరళాలవుతాయి.

   ఉదా: రాన్ + కలడు = రాగలడు

   పోన్ + కూడదు = పోగూడదు.

కొన్ని స్వరలోప, సమీకరణ కార్యాలు భిన్న మాండలికాల్లో భిన్న విధాలుగా ఉన్నాయి.

### 5.15.0 వాక్య నిర్మాణం :

ఒక వాక్యంలో పదాలు ఏవిధంగా పరస్పరం కలిసి ఆ వాక్యం ఏర్పడింది అని చర్చించేది వాక్య నిర్మాణం వాక్యాలు మూడు రకాలు

1. నిర్దేశక వాక్యాలు (Declarative Sentences)
2. ప్రశ్న వాక్యాలు (Interrogati Sentences)
3. విధి వాక్యాలు (Imperative Sentences)

1. నిర్దేశకవాక్యాలు : ఇవి ఒక విషయాన్ని గురించి తెలియజేస్తాయి.

   ఉ: రాముడు నిన్నవచ్చాడు.

2. ప్రశ్నవాక్యాలు : ఒక విషయాన్ని ప్రశ్నిస్తాయి.

   ఉ: మీరు ఎప్పుడు వచ్చారు? ఎందరువచ్చారు? ఎలావచ్చారు?

3. విధి వాక్యాలు : శ్రోతికి ఆదేశాన్నిస్తాయి.

   ఉ: నువ్వు రేపురా.

   రేపు ఆ పుస్తకాలు తెచ్చిపెట్టు.

### వాక్యం నిర్వచనం :

ప్రాచీన పాశ్చాత్య వ్యాకరణాలు సంపూర్ణార్థాన్ని ఇచ్చేవి వాక్యాలు అని నిర్వచించాయి. పై నిర్వచనం పూర్తి సంతృప్తి కరంగా లేదు. ఒక్కోసారి ఒక్క పదమే సంపూర్ణార్థాన్నిస్తుంది.

ఉదా: ఆయనెప్పుడు వస్తారు?
రేపు

'రేపు' అనేది ఒక వాక్యం, ఒక పదం కూడా. కాబట్టి పయినిర్వచనం అసమగ్రం అనవచ్చు. ఆధునికులు ఉచ్చారణలో రెండు విరామాల మధ్య ఉండే ధ్వని సముదాయాన్ని వాక్యం అన్నారు.

వాక్యాన్ని గురించి చామ్స్కి స్థాపించిన పరివర్తన వ్యాకరణం భాషలో వాక్య నిర్మాణ పరిశోధనకి ప్రాముఖ్యం ఇచ్చింది. తెలుగుకు సంబంధించినంతవరకు ఆచార్య చేకూరి రామరావు గారు తెలుగు వాక్య నిర్మాణం మీద విశేష కృషి చేశారు. (వారి కృషి ఫలితమే ఈ వ్యాసం)

### వాక్య నియామాలు :

కొన్ని పదాలు కలసి ఒక వాక్యంగా ఏర్పడటంలో ప్రతిభాషలోనూ కొన్ని నియమాలు ఉంటాయి.

నేను ఇల్లు చూశాను మీ ( ఈ వాక్యం అంగీకారంకాదు)
మీఇల్లు నేను చూశాను
నేను చూశాను మీ ఇల్లు
చూశాను నేను మీఇల్లు
నేను మీఇల్లు చూశాను
చూశాను మీఇల్లు నేను.

అంటే పదాలు ఒక నిర్దిష్టక్రమంలో ఉంటేనే అవి సాధువాక్యాలవుతాయి. ఇది భాషకీ భాషకీ మారుతుంటుంది. తెలుగులో వేటగాడు పులిని చంపాడు అన్నా పులిని చంపాడు వేటగాడు అన్నా అర్థం మారదు. కాని అదే అర్థంలో వచ్చే ఆంగ్ల భాషలోని వాక్యాన్ని చూడండి.

The hunter killed the Tiger.
The tiger killed the hunter.

పై వాక్యాలలో ఒక వాక్యానికి వేటగాడు పులిని చంపాడు.
రెండో వాక్యానికి పులి వేటగాణ్ణి చంపింది.

అంటే రెండు వాక్యాలు ఒకటి కాదు. దీనికి కారణం తెలుగులో ద్వితీయా విభక్తి ప్రత్యయం ఉంది ఆంగ్లంలో ద్వితీయా విభక్తి ప్రత్యయంలేదు.

పదాలకు పరస్పరం ఉన్న సంబంధం మూడు విధాలు.

1. స్థాన సంబంధం
2. యోగ్యతాసంబంధం
3. ఆదేశసంబంధం

### 1. స్థాన సంబంధం :

కొన్ని పదాలు కలిసినప్పుడు అవి నిర్దిష్టక్రమంలో స్థానాలు మార్చడానికి వీలులేకుండా ఉండటం.

రెండు పెద్ద పుస్తకాలు రెండు పుట్ల బియ్యం

పుస్తకాలు పెద్ద రెండు బియ్యం పుట్ల రెండు

**2. యోగ్యతా సంబంధం :**

వాక్యంలో ఉన్న ఒక రకం పదం కొన్ని రకాల పదాలతోనే కలుస్తుంది. మరికొన్ని రకాల పదాలు దానికి చేరిస్తే ఆ వాక్యం వింత అర్థాన్ని ఇవ్వడమో లేక అంగీకార యోగ్యం కాకపోవడమో జరుగుతుంది.

కమల ఆలోచించింది.

రాయి/చెట్టు ఆలోచించింది.

**3. ఆదేశ సంబంధం :**

ఒక వాక్యంలో ఒక పదం స్థానంలో ఇంకొక పదాన్ని గాని, పదాలను గాని పెట్టడం సాధ్యమయితే అలాంటి పదాల పరస్పర సంబంధాన్ని ఆదేశ సంబంధం అంటారు.

ఆ..... పెద్దది (ఖాళీలో ఇల్లు, చెట్టు, పుస్తకం మొదలైనవి. రావచ్చు, కాని తిని, విని, కొత్త, చూశాడు చేశాడు మొదలైనవి రావు)

తెలుగు భాషలోని వాక్యాలను ప్రధానంగా మూడు విధాలుగా విభజించవచ్చు. అవి:

1. సామాన్య వాక్యాలు (Simple Sentences)
2. సంశ్లిష్ట వాక్యాలు (Complex Sentences)
3. సంయుక్త వాక్యాలు (Compound Sentences)

**1. సామాన్య వాక్యాలు :**

సామాన్య వాక్యాలలో ఒకే ఆఖ్యాతం ఉంటుంది. ఇవి తెలుగులో 1. క్రియారహితాలు 2. క్రియా సహితాలు అని ద్వివిధాలు. 1. క్రియారహితాలు: ఒకే విషయాన్ని బోధించే రెండు నామాలు ఒక చోట చేరిస్తే క్రియారహిత వాక్యాలు ఏర్పడతాయి. ఇందులో మొదటిది ఉద్దేశ్యం, రెండోది విధేయం. మొదటి నామం సామాన్యంగా సర్వనామంగాని, విశేషణంగాని అయ్యుంటుంది. రెండవది. సిద్ధనామంగాని విశేషణాదుల నుంచి నిష్పన్నమయినది గాని కావచ్చు.

ఆయన టీచరు

ఆమె సీత

వాడు మంచివాడు

అది బల్ల

ఉత్తమ పురుష, మధ్యమ పురుష సర్వనామాలు ఉద్దేశాలుగా ఉన్నప్పుడు విదేయనామం క్రియాపురుషల్ని బోధించే ప్రత్యయాన్ని గ్రహిస్తుంది.

| | ఏ.వ | బ.వ |
|---|---|---|
| ఉ. పురుష | ను,ని | ము,మ్, మి |
| మ. పురుష | వు,వి | - |

ఇకారాంత శబ్దాల మీద ని,వి, మి వస్తాయి.

నేను మనిషిని

మేం మనుషులం

నువ్వు ఆడదానివి

ప్రాధాన్య వివిక్ష కోసం ఉద్దేశ్య, విధేయవ్యత్యాసం జరగవచ్చు.

నువ్వు గాడిదవు - గాడిదవునువ్వు

మేం తెలుగు వాళ్ళం - తెలుగు వాళ్ళం మేము

క్రియారహిత వాక్యాలను ఉపవాక్యాలుగా వాడేటప్పుడు 'అయితే', అయినా' వస్తాయి.

ఆయన ధనవంతుడు అయినా గుణవంతుడు

అతను పొట్టివాడు అయితే గట్టివాడు

విభక్తి బంధాలు కూడా క్రియారహిత వాక్యాలలో వస్తాయి.

విశాఖపట్నం నాకు కొత్త

మాలో సుధాకర్ పొడుగు

సంబంధ బోధకాలు 'కు' విభక్తి బంధంతో ఉంటుంది.

వాడు నాకు తమ్ముడు

ఆమె నాకు స్నేహితురాలు.

విధేయనామానికి 'కాదు' చేర్చడం వల్ల అన్ని పురుషులోలనూ వ్యతిరేక రూపాలు ఏర్పడతాయి.

నువ్వు లత కాదు

ఆయన పాల్ కాదు

వాడు నాకు తమ్ముడు కాదు

మేం అన్నదమ్ములం కాదు.

**2.** క్రియా సహిత వాక్యాలు: ఇవి **1.** కర్తృరహితాలు, **2** కర్తృసహితాలు అని రెండు విధాలు.

కర్తృరహిత వాక్యాలలో 'ఉంది' అనే క్రియా రూపం ఉంటుంది. దేహ, మన, స్థితుల్ని తెలిపే నామాలు 'గా' అనే ప్రత్యయంలో కూడ ఉంటుంది.

నాకు ఆకలిగా ఉంది.

వాడికి జబ్బుగా ఉంది

కర్తృ సహిత వాక్యాల్ని క్రియల్ని బట్టి అకర్మక, సకర్మక ప్రేరణ వాక్యాలుగా విభజించవచ్చు. అకర్మక వాక్యాలలో కర్మ ఉండదు. సకర్మక వాక్యాలలో కర్మ ఉంటుంది.

సీత అన్నం వండింది.

ప్రేరణ వాక్యాలలో కర్తృప్రేరక నామం ఉంటుంది.

ఆమె అతన్ని నిద్రలేపింది.

ప్రత్యేకమయిన ప్రాధాన్యాన్ని చెప్పవలసి వచ్చినప్పుడు ఆపదాన్ని క్రియా పదానికి సన్నిహితంగా జరపడం ఒక పద్ధతి.

నేను రేపు హైదరాబాద్‌లో ఇంగ్లీషు సినిమా చూస్తాను.
నేను హైదరాబాద్‌లో ఇంగ్లీషు సినిమా రేపు చూస్తాను.
నేను రేపు ఇంగ్లీషు సినిమా హైదరాబాద్‌లో చూస్తాను.

ప్రశ్నవాక్యాలు, సామాన్యంగా ఏ భాష అయినా మూడు రకాలుగా ఉంటాయి.

1. వాక్యాంత శబ్దాపేక్ష ప్రశ్నలు.
2. వాక్యేతర శబ్దాపేక్షప్రశ్నలు
3. విషయ నిర్ధారక ప్రశ్నలు

### 1. వాక్యాంతర శబ్దాపేక్ష ప్రశ్నలు:

'ఆ' చేర్చడంవల్ల ఏర్పడతాయి.
రామారావు హైదరాబాద్ నుంచి వచ్చాడా?
(వచ్చాడు/రాలేదు సమాధానం)
సీత బడి నుంచి వచ్చిందా?
(వచ్చింది/రాలేదు సమాధానం)

### 2. వాక్యేతర శబ్దా పేక్ష ప్రశ్నలు:

ఎవరు, ఎందుకు, ఎప్పుడు, ఎలా లాంటివి చేర్చడం వల్ల ఇవి ఏర్పడతాయి.

రామారావు హైదరాబాద్ నుంచి ఎప్పుడు వస్తాడు?
సీత బడి నుంచి ఎప్పుడు వస్తుంది?
(ఈ రోజు, రేపు, ఎల్లుండి...... సమాధానం)

### 3. విషయనిర్ధారక ప్రశ్నలు :

'కదూ,' కాదా' చేర్చడం వల్ల ఇవి వస్తాయి.

రామారావు హైదరాబాద్ నుంచి వచ్చాడు కదూ?
సీత బడి నుంచి వచ్చింది కదా౹
(వచ్చాడు/వచ్చింది, రాలేదు సమాధానం)

### కర్మప్రధాన వాక్యాలు:

కర్మపదాన్ని ఉద్దేశ్యం చేసి కర్తృపదాన్ని విధేయంలో భాగంగా చేసి చెప్పేవి కర్మప్రధాన వాక్యాలు.

కెల్లీ తెలుగు వ్యాకరణం రాశాడు

తెలుగు వ్యాకరణం కెల్లీ చేత రాయబడింది.

రెండో వాక్యంలో ప్రధాన మయినది 'తెలుగు వ్యాకరణం' తెలుగులో కర్మణివాక్యాలు రచనా భాషలోనూ, ఉపన్యాసాలలోనూ కనిపిస్తాయి. కర్త ప్రాధాన్యతను తగ్గించటమే కర్మణి వాక్యలప్రయోజనం.

## 2. సంశ్లిష్ట వాక్యాలు:

ఒక ప్రధాన వాక్యానికి కొన్ని ఉపవాక్యాలు చేరడం వల్ల సంశ్లిష్ట వాక్యాలు ఏర్పడతాయి. అసమాపక క్రియాయుక్త ఉపవాక్యాలు చేరిన సామాన్య వాక్యాలు సంశ్లిష్ట వాక్యాలవుతాయి. సంశ్లిష్ట వాక్యాలలో క్రియలు ఒకటికన్నా ఎక్కువ ఉంటాయి.

సంశ్లిష్ట వాక్యాలలో క్త్వార్థకం, శత్రర్థకం, అప్యర్థకం, చేదర్థకం - ప్రధాన పాత్రను వహిస్తాయి.

క్త్వార్థకం : చిన్నయసూరి తన బాలవ్యాకరణంలో క్త్వార్థకాన్ని గురించి 'సమానాశ్రయంబులం బూర్వ కాలం బునందివర్ణకంగు' (క్రియ. 3) అంటాడు. దీనిని బట్టి 'ఇ' వర్ణకాన్ని క్త్వార్థకంగా చెప్పవచ్చు.

1. సమాన కర్తృకమయిన రెండు క్రియల్లో పూర్వ క్రియ క్త్వార్థకమయి ఉంటుంది.

సుజాత అన్నం తిని నిద్రపోయింది

రవి ఇంటికి వెళ్ళి కాఫీ తాగాడు

ఈ వాక్యాలు ఇలాంటి అర్థంలో భిన్న కర్తృకాలు కావటానికి వీలులేదు.

రామారావు అన్నంతిని సుబ్బారావు కాఫీతాగాడు.

అయితే పరస్పర విరుద్ధార్థ బోధ ఉన్న క్రియలు వాడినప్పుడు భిన్న కర్తృకాలయినా పరవాలేదు.

1983 ఎన్నికల్లో కాంగ్రెసు ఓడిపోయి తెలుగు దేశం గెలిచింది.

2. కొన్ని క్రియల్లో క్త్వార్థకం హేత్వర్థకమవుతుంది.

అతను జ్వరం వచ్చి పడుకున్నాడు

రామారావు పాఠాలు చదవక ఫెయిలయ్యాడు.

3. కొన్ని క్రియలతో రీత్యర్థక క్రియావిశేషణం అవుతుంది.

అతను లంచాలు తిని సంపాదించాడు

వాడు రిక్షాలాగి బతుకుతున్నాడు

4 ప్రకృతిలో సహజసిద్ధంగా వ్యాపారంతో క్త్వార్థకం హేత్వర్థకం అవుతుంది.

వానలు కురిసి చెరువులు నిండుతాయి.

తుఫాను వచ్చి పంటలు పోయాయి.

5. కాలబోధకంగా కొన్ని క్త్వార్థక రూపాలు ఉన్నాయి.

పొద్దెక్కి నిద్ర లేచాడు.

చీకటిపడి ఇంటికి వెళ్ళాడు.

**శత్రర్థకం :**

ఏక కర్తృకంగా ఏక కాలంలో జరిగే వ్యాపారాలు బోధించటం శత్రర్థక క్రియల ప్రధాన ప్రయోజనం. ప్రధాన క్రియలతో పాటు జరిగే వ్యాపారాన్ని సూచించడానికి ఉపవాక్యంలో క్రియకు 'తూ' ప్రత్యయం వస్తుంది.

అతను కాఫీ తాగుతూ పేపరు చదువుతున్నాడు
కమల సినిమా చూస్తూ బఠానీలు తింటోంది.

**అప్యర్థకం :**

ధాతువుకు 'ఇనా' ప్రత్యయం చేరడంవల్ల అప్యర్థక క్రియలు ఏర్పడతాయి. రెండు వ్యాపారాల్లో వైరుధ్యాలు ఉన్నప్పుడే ఈ వాక్యాలు వాడతారు.

విద్యాశాఖామంత్రి వచ్చినా పరవాలేదు
రామారావు రాకపోయినా పని అవుతుంది

**చేదర్థకం :**

ధాతువుకి 'తే' 'ఇతే' ప్రత్యయాలు చేరిస్తే చేదర్థకక్రియలు ఏర్పడతాయి. ఒక వ్యాపారం మీద ఆధారపడి ఇంకో వ్యాపారం జరిగినప్పుడు ఈ వాక్యాలు ఉపయోగిస్తారు.

మా ఇంటి కొస్తే పాఠం చెబుతాను
హైదరాబాద్ వెళ్తే పుస్తకం తెస్తాను

జరగవలసింది జరగలేదు అనే భావాన్ని వ్యక్తం చేయటానికి క్త్వార్థక క్రియ మీద ఉండు ధాతువు చేదర్థకరూపం చేరుతుంది.

మీరు నిన్న వచ్చిఉంటే పాఠం చెప్పేవాణ్ణి
రామారావు పరుగుపందెంలో పాల్గొని ఉండి ఉంటే గెలిచేవాడు.

**సంయుక్త వాక్యాలు :**

కొన్ని సమాన ప్రతిపత్తి గల వాక్యాలు కలసి ఒక వాక్యంగా ఏర్పడితే సంయుక్తవాక్యం అవుతుంది. ఆ వాక్యంలో భాగాలయిన వాటి ప్రతిపత్తి అలానే ఉంటుంది. వాక్యాల సంయోజనంవల్ల సంయుక్త వాక్యాలు ఏర్పడతాయి. 'కాని', 'అయితే' లాంటి కొన్ని అవ్యయాలు రెండు వాక్యాలనూ అనుసంధించగలవు. ఆంగ్లంలో and, or, but అనేవి, హిందీలో ఔర్, యా, మగలర్ ఇలాంటివే. ఈ వాక్యాలు సంకలన, వికల్ప, వైరుధ్య సంబంధాలవల్ల మూడు రకాలు.

**1. సంకలన సంబంధం :**

కొన్ని సామాన్య వాక్యాలను ఒకే సారి ప్రయోగించి నప్పుడు వాటి మధ్య ఉన్న సంబంధం సంకలన సంబంధం.
లత పాటలు పాడుతుంది, గేయాలురాస్తుంది, వీణవాయిస్తుంది, కథలురాస్తుంది.
సుజాత ఇంటికివచ్చింది, చీరమార్చుకొంది, పొయ్యి మీద కాఫీ నీళ్ళు పెట్టింది.

**2. వికల్పసంబంధం :**

రెండు వాక్యాలు ప్రతిపాదించే విషయాలమధ్య సంబంధం వైరుధ్య సంబంధం: రెండు వాక్యాల మధ్య 'కాని', 'అయితే' వస్తాయి.

వెంకట్రావు చదువు తాడుకాని తలకెక్కదు
రామారావు తింటాడు గాని అరిగించుకోలేడు
సుబ్బారావు బాగా చెబుతాడు అయితే గర్వం ఎక్కువ
అతని దగ్గర డబ్బుంది అయితే ఖర్చు పెట్టడు.

**సమీక్ష:**

క్రీ.శ. 1801 నుంచి నేటి వరకు ఉన్న ఆధునిక తెలుగు భాష, దాని స్వరూప స్వభావాలను ఈ పాఠంలో చర్చించడం జరిగింది.

**ప్రశ్నలు :**

1. ఆధునిక తెలుగు భాషలోని ధ్వనులు, వర్ణాలు, సంధి, నామవాచకం, లింగం వచనాలను సోదాహరణంగా వివరించండి.
2. ఆధునిక తెలుగులోని విభక్తులు, ఔపవిభక్తులు, సర్వనామాలు, సంఖ్యా వాచకాలు, క్రియ, వాక్యం గురించి తెలియజెయ్యండి.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. కృష్ణమూర్తి, భద్రిరాజు (సంపాదకుడు) తెలుగు భాషా చరిత్ర, ఆంధ్రప్రదేశ్ తెలుగు సాహిత్య అకాడమీ, కళాభవన్, సైఫాబాదు, హైదరాబాదు, 1974.
2. జోగిసోమయాజి, గంటి-ఆంధ్రభాషావికాసము, త్రివేణీపబ్లిషర్సు, మచిలీపట్నం, 1968.

-

పాఠం - 6

# వర్ణ నిర్మాణం : తెలుగు వర్ణాలు - మూలద్రావిడం నుంచి పరిణమించిన తీరు

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

- 6.0 లక్ష్యం
- 6.1 వర్ణ నిర్మాణం
- 6.2 మూలద్రావిడ భాష
- 6.3 పునర్నిర్మాణ పద్ధతి
- 6.4 తెలుగు వర్ణాలు
- 6.5 అచ్చులు
- 6.6 హల్లులు
- 6.7 తెలుగు భాషలో జరిగిన సాధారణ పరిణామాలు

## 6.0 లక్ష్యం :

వర్ణ నిర్మాణం గురించి తెలుసుకోవటం, పునర్నిర్మాణ పద్ధతుల ద్వారా మూలద్రావిడ భాషను ఎలా పునర్నిర్మిస్తారో తెలుసుకోవటం, మూలద్రావిడ భాషా వర్ణాలను పునర్నిర్మించటం, అవి తెలుగు భాషలో ఎలా పరిణామం చెందాయో తెలుసుకోవడం ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

## 6.1 వర్ణ నిర్మాణం :

మనం మాట్లాడే భాష ధ్వనులమయం. ఈ ధ్వనులలో కొన్ని ముఖ్యమైనవి. కొన్ని ముఖ్యం కానివి ఉంటాయి. ముఖ్యమయిన ధ్వనికే వర్ణమని వ్యవహారం. దీనిని బట్టి వర్ణాలన్నీ ధ్వనులే గాని, ధ్వనులన్నీ వర్ణాలు కావని తెలుసుకోవాలి. అముఖ్యమయిన ధ్వనుల్ని ముఖ్యమయిన ధ్వనులలోనే పరిగణించవచ్చు. అముఖ్యమయిన ధ్వనుల్ని ప్రత్యేక లిపి చిహ్నాల ద్వారా నిరూపించవలసిన అవసరం లేదు. అవి ముఖ్యమయిన ధ్వని చిహ్నంతోనే వ్యవహరించడం జరుగుతుంది. ఉచ్చారణలో భేదమున్నా ఇబ్బంది లేదు.

భావ ప్రకటనమనేది వాక్యం ద్వారానే సాగుతుంది. వాక్యం నుంచి పదాల్ని పదాల నుంచి వర్ణాల్ని పృథక్కరించటం జరుగుతుంది.

ఉ : సీత - (స్+ఈ+త్+అ) నాలుగు వర్ణాల సమ్మేళనం ద్వారా ఏర్పడ్డది. తొలి రెండు వర్ణాలు ఒక అక్షరంగానూ, మలిరెండు వర్ణాలు ఒక అక్షరంగానూ ఏర్పడ్డాయి. తరువాత ఈ రెండక్షరాలు మేళవించగా పదం ఏర్పడింది. అక్షరమంటే (Sylable) రెండు గాని అంతకంటె ఎక్కువగాని వర్ణాల సమ్మేళనం. ఇందులో ఒక వర్ణం అయినా స్వరం కావాలి. కేవల స్వరం కూడా అక్షరం కావచ్చు.

స్వతంత్రోచ్చారణం కలిగిన స్వరాన్ని మాత్రం వర్ణమని గాని, అక్షరమని గాని అనవచ్చు. కేవల హల్లులు వర్ణాలే గాని అక్షరాలు కావు. అంటే వర్ణాలన్నీ అక్షరాలు కావు. అక్షరాలన్నీ వర్ణాలే.

సమాన హల్లుల కలయికను ద్విత్వం (క్క, గ్గ) అని, భిన్న హల్లుల కలయికని సంయుక్తం (క్త, క్న) అని అంటారు. తెలుగు మొదలయిన ద్రావిడ భాషలలో ద్విత్వ హల్లులే అధికంగా ఉంటాయి.

## 6.2 మూలద్రావిడ భాష :

క్రీ.పూ. 3000 సంవత్సరాల నాడు భారతదేశంలో మూలద్రావిడం అనే ఒక భాష ఉందనీ ఆ తరువాత అది వివిధ భాషలుగా విడిపోయిందని ప్రొఫెసర్ ఆండ్రినోవ్, భద్రిరాజు కృష్ణమూర్తి మొదలయిన భాషావేత్తలుంటున్నారు.

1816లో A.D. Campbell రాసిన 'A Grammar of Gentoo or Teloogoo Language' అనే పుస్తకానికి ఉపోద్ఘాతాన్ని ఇండియన్ సివిల్ సర్వీస్‌లో పనిచేసే Francis Whyte Ellies అనే ఆయన రాశాడు. దానిలో మొట్టమొదట

1. తమిళం
2. మలయాళం
3. కన్నడం
4. తెలుగు
5. తుళు
6. కొడగు
7. మాల్తో

అనే భాషలు ఒకే భాషా కుటుంబానికి చెందినవనీ, వాటికే సంస్కృతానికీ ఎలాంటి జన్మ సంబంధం లేదనీ చెప్పాడు. ఈ భాషల్ని ఆయన 'Dialects of Southern India' అన్నాడు.

ఈ భాషలకు ద్రావిడ భాషలు అని నామకరణం చేసింది మాత్రం ద్రావిడ భాషా పరిశోధన పితామహుడని పేరు పొందిన రాబర్టు బిషప్ కాల్డ్‌వెల్. ఈయన 1856లో 'A Comparative Grammar of Dravidian or South Indian Family of Languages' అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఇందులో 'ద్రవిడయన్' అనే పదాన్ని ఆయన భాషలకు మొట్టమొదటగా వాడగా ఆ తరువాత పరిశోధన చేసిన భాషా శాస్త్రజ్ఞులు దానిని ఆమోదించి ఆయా భాషలకు ద్రావిడ భాషలు లేదా ద్రావిడ భాషా కుటుంబం అని వాడటం మొదలుపెట్టారు.

ఇప్పటివరకు జరిగిన పరిశోధనలలో ద్రావిడ భాషలు 26 అని తేలింది. (ఇంకా పరిశోధన జరగవలసిన భాషలు ఉన్నాయి) వీటన్నింటికి మూలం 'మూలద్రావిడ భాష' (Proto-Dravidian) అనేది పరిశోధకుల నిర్ణయం. ఈ భాషను గురించి విన్నవారు గాని, లేఖనం చూసిన వారు గాని లేరు. మరి ఈ భాష గురించి గాని, భాషలోని వర్ణాల గురించి గాని ఎలా చెప్పగలరు?

## 6.3 పునర్నిర్మాణ పద్ధతి :

ఇప్పటి వరకు జరిగిన పరిశోధనలలో 26 ద్రావిడ భాషలు ఉన్నాయని చెప్పుకోవటం జరిగింది. వీటిని సోదర భాషలు అంటారు. సోదర భాషలలో ఉన్న వర్ణాలు, భిన్న భాషలలో ఉన్న వర్ణాల పరస్పర సంబంధం ఆధారంగా తులనాత్మక పద్ధతి

(comparative method) సహాయంతో మూలభాషలోని వర్ణాలను పునర్నిర్మించవచ్చు. దీనికి భాషా శాస్త్రజ్ఞులు కొన్ని ప్రామాణిక, శాస్త్రీయ పద్ధతుల్ని అనుసరించారు. వాటిని పునర్నిర్మాణ పద్ధతులు (reconstruction methods) అంటారు. వీటిని ఆధారం చేసికొని మూలద్రావిడ భాషలోని వర్ణాలను పునర్నిర్మించారు.

తులనాత్మక పరిశోధనలో ధాతువు (root), నిష్పాదక ప్రత్యయం (derivative suffix) - ఈ రెంటికీ ఉన్న భేదాన్ని తెలుసుకోవడం అవసరం. సోదర భాషలలో ఉన్న సమాన పదాల (cognates) లో మొదట కొన్ని వర్ణాలే తుల్యంగా ఉంటాయి. ఇలా అన్ని భాషలలోనూ తుల్యంగా ఉన్న వర్ణ సముదాయాన్ని ధాతువు అంటారు. ధాతువులో వర్ణాలు తుల్యంగా లేకపోయినా కొన్ని భాషలలో నియతమయిన ధ్వని పరిణామాలు పొంది ఉండవచ్చు. ధాతువు తర్వాత ఉన్న వర్ణ సముదాయాన్ని నిష్పాదక ప్రత్యయం అంటారు. కొన్ని కొన్ని సందర్భాలలో నిష్పాదక ప్రత్యయం లేకుండా కేవలం ధాతువు మాత్రమే ఉంటుంది. ద్రావిడ భాషా కుటుంబంలోని ధాతువుల్ని వాటి స్వరూప స్వభావాల్ని బట్టి ఆరు రకాలుగా విభజించడం జరిగింది.

పునర్నిర్మాణ పద్ధతుల ద్వారా మాత్రమే నిర్మించే భాష కాబట్టి మూలద్రావిడ భాషని పునర్నిర్మాణ భాష లేక పునర్నిర్మిత భాష అంటారు.

అలా పునర్నిర్మితమయిన ఈ మౌలిక ద్రావిడ భాషా వర్ణాలు ఈ కింది విధముగా ఉంటాయి.

**అచ్చులు :**

| | అగ్రం (Front) | కేంద్రం (Center) | పశ్చిమం (Back) |
|---|---|---|---|
| ఉన్నతం (High) | ఇ ఈ | | ఉ ఊ |
| మధ్యమం (Middle) | ఎ ఏ | | ఒ ఓ |
| నిమ్నం (Low) | | అ ఆ | |

(ఐ కారం అయ్‌తో తుల్యమయినది. అలాగే ఔకారం అవ్‌తో తుల్యం. కాబట్టి ఐ,ఔ లను ప్రత్యేక వర్ణాలుగా పరిగణించరు)

**హల్లులు :**

| | కంఠ్యం | తాలవ్యం | మూర్ధన్యం | దంతమూలీయం | దంత్యం | ఓష్ఠ్యం |
|---|---|---|---|---|---|---|
| స్పర్శం | క | చ | ట | త | <u>త</u> | ప |
| అనునాసికం | | ఞ | ణ | (<u>న</u>) | న | మ |
| అంతస్థం | | య | | | | వ |
| కంపితం | | | | ర | | |
| పార్శ్వికం | | | ళ | ల | | |
| ఈషత్స్పృష్ట పార్శ్వికం | | | ఴ | | | |

మొత్తం మీద ద్రావిడ భాషా వర్ణాలు పది అచ్చులు, పదహారు హల్లులతో కలసి 26 వర్ణాలు. మూలద్రావిడ భాషలో వర్ణాల వ్యాప్తి ఈ కింది విధంగా ఉంటుంది.

1. మూర్ధన్య వర్ణాలయిన ట, ణ, ళ, ఱ, దంతమూలీయ వర్ణాలయిన త, (న), ర, ల లూ పదాదిన రావు. తెలుగు, కువి ఉపకుటుంబంలో మాత్రం వర్ణ వ్యత్యయం వల్ల కొన్ని పదాలలో పదాదికి రావడం జరిగింది.
2. ట,ణ,ళ, త, ల (ర, ఱ లు తప్ప మిగిలినవి) ద్విరుక్తంగా కూడా ఉంటాయి.
3. మూలభాషలో కంఠ్యానునాసికం (ఙ) ఒక్క కకారం ముందు మాత్రమే ఉండటం చేత దానిని ప్రత్యేక వర్ణంగా పరిగణించరు.
4. దంతమూలీయ నకారాన్ని (న) ప్రత్యేక వర్ణంగా చెప్పవచ్చని పి.ఎస్. సుబ్రహ్మణ్యం గారు కొన్ని ఉదాహరణలు కూడా ఇచ్చారు. వారు చేసిన చర్చ సశాస్త్రీయమే అయినా భాషా శాస్త్రజ్ఞులు ఆమోదం పొందవలసి ఉంది).
5. మూలద్రావిడ భాషలో నాదస్పర్శాలు (గజడదబ) ప్రత్యేక వర్ణాలు కావు. అవి కేవలం సవర్ణాలు మాత్రమే. తమిళ, మలయాళాలు తప్ప మిగిలిన భాషలలో ప్రాచీనమయిన శ్వాస స్పర్శాలు (కచటతతప) కొన్ని పదాలలో నాద స్పర్శాలుగా తర్వాత కాలంలో మారాయి.
6. పదాదిన ఙ, ట, ఞ, ణ, ళ అనే వర్ణాలు రావు.
7. పదాదిన సంయుక్త వర్ణాలూ, ద్విరుక్త వర్ణాలు లేవు.

## 6.4 తెలుగు వర్ణాలు :

సంప్రదాయ వ్యాకరణంగా పేరుగాంచిన చిన్నయసూరి బాలవ్యాకరణం సంజ్ఞా పరిచ్ఛేదం లో 'తెలుగునకు వర్ణములు ముప్పది ఆఱు' అని సూత్రించి 'అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః క గ చ చ జ జ ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళ' లను పేర్కొన్నాడు.

ఆ తర్వాత సూత్రంలో 'ఋ ౠ ః ఖ ఛ ఠ థ ఫ ఘ ఝ ఢ ధ భ ఙ ఞ శ ష లు సంస్కృత సమంబులను గూడి తెలుగున వ్యవహరింపబడు' అంటాడు. దీనిని బట్టి తత్సమాది భేదాలతో గూడిన తెలుగు భాషకు 55 వర్ణాలు అని అర్థమవుతుంది. కాగా బహుజనపల్లి సీతారామాచార్యులు ప్రౌఢ వ్యాకరణంలో 'ఆంధ్రభాషకు వర్ణంబు లేబది యైదు' అని సంస్కృత ప్రాకృతాల నుంచి వచ్చి చేరినా అవి తెలుగు భాషలో అంతర్భాగంగానే భావించి మొత్తం వర్ణాలను ఆంధ్రభాషావర్ణాలుగా పరిగణించాడు.

తెలుగులో తత్సమాల వలన ప్రవేశించిన మహా ప్రాణాలూ, శ ష స వర్ణాలు కాక కేవల దేశ్య వర్ణ మాలను ఏర్పాటు జేస్తే ఆ దేశ వర్ణమాల ఈ కింది విధంగా ఉంటుంది.

**అచ్చులు :**

| | అగ్రం | కేంద్రం | పశ్చిమం |
|---|---|---|---|
| ఉన్నతం | ఇ ఈ | | ఉ ఊ |
| మధ్యమం | ఎ ఏ | | ఒ ఓ |
| నిమ్నం | | అ ఆ | |

**హల్లులు :**

| | | కంఠ్యం | తాలవ్యం | మూర్ధన్యం | దంతమూలీయం | దంత్యం | ఓష్ఠ్యం |
|---|---|---|---|---|---|---|---|
| స్పర్శం | శ్వాసం | క | | ట | | త | ప |
| | నాదం | గ | | డ | | ద | బ |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| స్పృష్టోష్మం | శ్వాసం | చ | | | | |
| | నాదం | జ | | | | |
| ఊష్మం | | | | స | | |
| అనునాసికం | | | ణ | | న | మ |
| పార్శ్వికం | | | ళ | ల | | |
| కంపితం | | | | ర | | |
| అంతస్థం | | య | | | | వ |

చిన్నయసూరి 'హ' కారాన్ని కూడా తెలుగు వర్ణమాలలోనే చేర్చాడు. అంటే ఆయన ఉద్దేశంలో 'హ' కారం దేశీయ వర్ణమేనన్నమాట. కాని భాషా శాస్త్ర పండితులు 'హ' కారాన్ని దేశీయ వర్ణంగా భావించడం లేదు. ఇది కన్నడ భాష నుంచి వచ్చి చేరిన ఎరవు వర్ణం అంటున్నారు.

దేశీయ వర్ణమాలలో లేకుండా తెలుగు వర్ణమాలలోకి సంస్కృతాది భాషల మూలంగా వచ్చి చేరిన వర్ణాలు ఋ, ౠ, () విసర్గ, ఖ ఛ ద థ ఫ ఘ ఝ ఢ ధ భ ఙ ఞ శ ష లు.

మూలద్రావిడ భాషలో ఉండి తెలుగులో లేని వర్ణాలు ఙ ఞ ఱ, త లు. మూలద్రావిడంలో లేకుండా తెలుగులో అధికంగా ఉన్న వర్ణాలు :

గ జ డ ద బ ఛ జ న లు (సంస్కృత భాష నుంచి వచ్చి చేరిన వర్ణాలు అదనం) కాగా 'తి' కారం ప్రాచీన భాషలో అంటే ప్రాఙ్నన్నయ కాలం నాటికి ఉండి ఆ తర్వాత కాలక్రమేణా డ ల ర ళ య గా మారిపోయింది. ఇక ఙ ఞ లకు ఈనాటి తెలుగులో వ్యస్త ప్రయోగం లేదు. ఙ ఞ లకు పదాదిలో గాని పదమధ్యమంలో గాని ఎక్కడా ప్రయోగం కనిపించదు. ఙ ఞ ల స్థానంలో బిందువు కనిపిస్తుంది. ప్రాచీన కాలంలో ఎక్కడయినా సంయుక్తాక్షరాల స్థానంలో ఉన్న ఙ ఞ లు అనుస్వారం వాడుకలోకి రాగానే భ్రష్టమయిపోయాయి.

మూలద్రావిడ వర్ణాలని, తెలుగు వర్ణాలని పరిశీలిస్తే కొన్ని భేద సాదృశ్యాలను గమనించవచ్చు. అవి.

**అచుఉచలు :**

ఎ) తెలుగులో అకార ఎ కారాల మధ్యగా ఉండే ఉన్నతాచ్చు 'ఏ' ఆధునిక తెలుగు భాషలో ప్రత్యేక వర్ణంగా చేకూరి రామారావు గారి లాంటివారు గుర్తిస్తున్నారు.

ఉదా : తాటాకు, మేక, వెళ్ళాడు, వచ్చాడు మొ॥నవి.

బి) మూలద్రావిడ భాషలో పదాదిన ఉన్న ఇ, ఉ లు తెలుగులో ఎ, ఒ లుగా పరిణమించాయి.

ఉదా : *ఇర్ > ఎర్ > రె(ండు)

*ఉళ్ > ఒళ్ > లో (న)

సి) మూలద్రావిడంలో పదాదిన అచ్చు ఉండి రెండవ స్థానంలో డ, ల, ర, ళ, తి - లలో ఏ హల్లు అయినా ఉంటే తెలుగులో వర్ణ వ్యత్యయం జరిగి ఆ హల్లు పదాదికి వస్తుంది.

*అట > డాగు

*పుతిల్ > ప్రోలు

*ఉళ్ > లో

*ఇల్ > లే (త)

డి) మూలద్రావిడంలో తాలవ్యాచ్చుతో కూడిన పదాది కకారం తెలుగులో చకారంగా మారుతుంది.

కివి > చెవి

కిళి > చిలుక

ఇ) మూలద్రావిడ భాషలోని చకారం సకారంగా మారింది.

* చాగు > సాగు

* చుటి > సుడి

## 6.5.0 అచ్చులు :

తెలుగులోని అచ్చులు ఏ మూల భాషా వర్ణాల నుంచి వచ్చాయో పరిశీలించండి :

**అ < *అ**

మూల ద్రావిడ భాషలోని అకారం నుంచి తెలుగు అకారం వచ్చింది.

| | | |
|---|---|---|
| ఉదా : | తమి. | అరై |
| | మల. | అర |
| | తొాద. కోత. | అర్ |
| | కన్నడం, తుళు | అరె |
| | తెలుగు | అర (సగం) |

**ఆ < *ఆ**

మూల ద్రావిడ 'ఆ' నుంచి వచ్చింది.

| | |
|---|---|
| తమిళం, మలయాళం | ఆటు |
| కోత. | ఆడ్- |
| తొాద. | ఓడ్- |
| కన్నడం, తుళు | ఆడు |
| కోలామీ, నాయకీ | ఆడ్- |
| తెలుగు | ఆడు |

**ఇ < *ఇ**

మూలద్రావిడ 'ఇ' నుంచి వచ్చింది.

| | |
|---|---|
| త.మ. | ఇల్, ఇల్లం |
| క.తు.కు. | ఇల్లు |
| కో.నా. | ఎల్ల |
| ప, పెం. మం. | ఇల్ |

| | |
|---|---|
| కొండ | ఇలు |
| తెలుగు | ఇల్లు |

**ఈ < *ఈ :**

మూలద్రావిడ 'ఈ' కారం దీనికి మూలం.

| | |
|---|---|
| త. | ఈ |
| మ. | ఈచ్చ |
| తొ. | ఈవ్య |
| కోత. | ఈవ్ |
| కో.నా. | నీంగ |
| కూ.మా. | ఈ |
| బ్రా. | ఈల్ |
| తెలుగు | ఈగ |

**ఉ < *ఉ :**

మూలద్రావిడంలో 'ఉ' కారం దీనికి మూలం.

| | |
|---|---|
| త.మ. | ఉళ్ |
| తొ. | ఏ్ద్ |
| కోత. | ఒళ్ |
| క. | ఉళ్, ఒళ్ |
| కొ.తు | ఉళ్లో |
| బ్రా. | ఉట్ |
| తెలుగు. | ఉండు |

**ఊ < *ఊ :**

మూలద్రావిడ 'ఊ' నుంచి వచ్చింది.

| | |
|---|---|
| త.మ. కోత. తొ. క | ఊర్ |
| కొడగు | ఊరు |
| కోలామీ, నాయకీ | ఊర్ |
| బ్రాహూఈ | ఉరా |
| తెలుగు | ఊరు |

**ఎ < *ఎ :**

మూలద్రావిడం 'ఎ' నుంచి వచ్చింది.

| | |
|---|---|
| త.మ. | ఎలి |
| కోత. | ఎయ్జ్ |

| | |
|---|---|
| క.తు. | ఎలి, ఇలి |
| కొ. | ఎలి |
| కో.నా. | ఎల్క |
| పర్జీ | ఎల్ |
| గోండి. | అల్లీ, ఎల్లీ |
| కొండ. | ఎల్క |
| బ్రా. | అల్ |
| తెలుగు | ఎలుక |

**ఏ < *ఏ**

మూలద్రావిడ 'ఏ' నుంచి వచ్చింది.

| | |
|---|---|
| త.మ. | తేళ్ |
| క. | తేళ్, తేళు |
| కొ. | తేళు |
| తు. | తేళు |
| మా. | తేలె |
| బ్రా. | తేల్ |
| తె. | తేలు |

**ఒ < *ఒ :**

మూలద్రావిడ 'ఒ' నుంచి వచ్చింది.

| | |
|---|---|
| త. | ఒన్తు |
| బ్రా. | అసిట్ |
| తె. | ఒకటి |

**ఓ < *ఓ**

మూలద్రావిడ 'ఓ' నుంచి వచ్చింది.

| | |
|---|---|
| క.త.మ.కోత. | పోర్ |
| తొద. | పీర్ |
| తెలుగు, కుఇ | పోరు |

## 6.6 హల్లులు :

ఎ) మూలద్రావిడంలో కేవలం సవర్ణాలుగా ఉన్న సరళాలు పరిణామదశలో తెలుగులో ప్రత్యేక వర్ణత్వాన్ని పొంది ఉన్నాయి. ఇవి పదాదిలో కనిపిస్తాయి.

| | | | |
|---|---|---|---|
| పడి | తగ్గు | చూలు | కసి |
| బడి | దగ్గు | జూలు | గసి |

తెలుగులో సరళాలు ప్రత్యేక వర్ణాలుగా ఏర్పడటానికి సంస్కృతాది అన్యభాషల ప్రభావం కొంతవరకు కారణమయి ఉండవచ్చు. కాబట్టే తెలుగులో ఎక్కువ పదాలు సాధారణంగా మొదట పరుషాలుగా ఉండి తరువాత సరళాలుగా కనిపిస్తాయి.

పుక్క తూఱు కడప చప్పున

బుక్క దూఱు గడప జప్పున

బి) చ జ లకు మూలద్రావిడంలో లేని దంత్య తాలవ్య భేదం తెలుగులో కనిపిస్తుంది. అయితే ఈ భేదం అంతటాగాక కొన్ని వర్ణాలకు ముందు మాత్రమే కనిపించడంతో దంత్య, తాలవ్యాలు ప్రత్యేక వర్ణాలుగా కాక సవర్ణాలుగానే చెప్పవచ్చు.

సి) మూలద్రావిడంలోని పదాది చకారం కొన్ని చోట్ల తెలుగులో లోపిస్తుంది.

*చుప్పు > ఉప్పు

డి) మూలద్రావిడంలో లేని దంతమూలీయ ఊష్మధ్వని 'స' తెలుగులో క్రమంగా ఏర్పడింది. ఇది మూలద్రావిడ 'చ' కారం నుంచి ఏర్పడినట్లుగా నిర్ధారించవచ్చు.

చుటి > సుడి

ఇ) మూలద్రావిడంలో లేని 'హ' తెలుగులో ఉంది. ఇది మూలద్రావిడ 'ప' వర్ణం నుంచి పరిణామం చెందిన వర్ణం. ఈ పరిణామం మొదట కన్నడంలో జరిగి ఆ తర్వాత కన్నడం నుంచి తెలుగులోకి ప్రవేశించింది. అందుచేతనే కన్నడ ప్రభావంవల్ల తెలుగులోకి ప్రవేశించిన హకారయుత రూపాలతో బాటుగా సరాసరి మూలద్రావిడం నుంచి వచ్చిన పకారయుత రూపాలు కూడా తెలుగులో ఉన్నాయి.

| మూలద్రావిడం | కన్నడం | తెలుగు |
|---|---|---|
| *పేర్ | హెచ్చు | హెచ్చు |
| *పేర్ | - | పెచ్చు |
| *పొన్ | హొన్ను | హొన్ను |
| *పొన్ | - | పొన్ను |

ఎఫ్) మూలద్రావిడంలో ప్రత్యేకవర్ణమయిన 'ఞ' తెలుగులో 'న' గా మారింది. అంతేగాక 'ఞ' 'ఆ' వర్ణాక్షరంతో కూడినప్పుడు అనునాసిక ధ్వనిని సూచించే సవర్ణంగా ఏర్పడింది.

*ఞా ఞ్చిల్ > నాగలి

*ఞె రిప్పు > నిప్పు

జి) మూలద్రావిడంలోని 'ణ' 'న' గా మారింది.

*అణ్ణ > అన్న

*కణ్ > కన్ను

హెచ్) మూలద్రావిడంలో రేఫాది పదాలు లేవు. తెలుగులో వర్ణ వ్యత్యయం వల్ల రేఫ పదాదికి వస్తుంది.

ఇరణ్టు > రెండు

ఐ) మూలద్రావిడ 'ళ' 'ల' గా మారింది.

*కళ్ > కల్లు

*తేళ్ > తేళు

జె) తెలుగు శాసనాల్లోనూ, ప్రాచీన కావ్యభాషలోనూ కనిపించే 'ఱ' నేటి వ్యవహారంలో లేదు. అంటే సాధు శకటరేఫలకు ఉచ్చారణలో భేదం లేదు. ఇప్పుడు ఎవరన్నా 'ఱ' వాడినా ఒకే రేఫానికి లేఖన చిహ్నంగా మాత్రమే వాడుతున్నారనేది గ్రహించాలి. అంటే తప్ప వాటిలో ధ్వని భేదం మాత్రం లేదు.

కె) మూలద్రావిడంలోని ద్విరుక్తశకటరేఫ తెలుగులో 'ట' గా మారింది.

* మాఱ్ఱ > మాట

ఎల్) మూలద్రావిడంలోని అచ్చుల మధ్య గల దంతమూలీయ తకారమే (త్) తెలుగులో శకటరేఫ (ఱ) గా మారింది.

*కుత్ > కుఱ్ఱ

ఎమ్) మూలద్రావిడంలోని 'ఱ' అచ్చుల మధ్య 'డ' గానూ, పదాదిన సంయుక్తంగా, వర్ణ వ్యత్యయం వల్ల రేఫగానూ మారింది.

*ఏఱు > ఏడు

*ప్ఱోలు > ప్రోలు

హల్లులు మూలద్రావిడ భాష నుంచి తెలుగులోకి పరిణామం చెందినప్పుడు ఆయా వర్ణాలు ఎలా పరిణామం చెందాయో పరిశీలిద్దాం.

ఒక్క తమిళ, మలయాళాలు తప్ప తెలుగాది అన్ని భాషలలోనూ క చ ట త ప లూ, గ జ డ ద బ లూ ప్రత్యేక వర్ణాలే.

హల్లులు పదాదిలోనూ, పదమధ్యంలోలనూ, పదాంతంలోనూ, పదమధ్యంలో ద్విరుక్తంగా కూడా ఉండవచ్చు. రెండు రకాల ధ్వనులకు భేదక ప్రవృత్తి (Contrastive distribution) ఉంటే వాటిని ప్రత్యేక వర్ణాలుగా పరిగణిస్తారు.

తెలుగులో కొన్ని ఉదాహరణలను పరిశీలించుదాం.

**ఉదా :**

ఎ) కట్టు ఆకు మొక్క వంక

గట్టు ఆగు మొగ్గ వంగ

పయి ఉదాహరణల వల్ల క, గ లు ప్రత్యేక వర్ణాలు.

బి) చరుపు కాచు గుచ్చు ముంచు

జరుపు బూజు గుజ్జు ముంజె

చ, జ లు ప్రత్యేక వర్ణాలు

సి) టేకు పాడు గుట్ట పెంట

డేకు పాటు గుడ్డ ఎండ

ట, డ లు ప్రత్యేక వర్ణాలు

డి) తడి బాతు ఎత్తు అంతం
దడి బాదు ఎద్దు అందం
త, ద లు ప్రత్యేక వర్ణాలు

ఇ) పాట ఉప్పు డప్పు చెంప
బాట ఉబ్బు డబ్బు చెంబు
ప, బ లు ప్రత్యేక వర్ణాలు

మూలద్రావిడంలో ఉన్న హల్లులు తెలుగుభాషా వర్ణాలుగా మారినప్పుడు అవి ఎలా పరిణమించాయో చూడండి.

**హల్లులు :**

క

క - < * క- (తాలవ్యేతర అచ్చుల ముందు మూలద్రావిడ భాషలోని క కారం క కారం గానే ఉంది. తాలవ్యాచ్చుల ముందు 'క' 'చ' కారంగా మారింది. దీనినే తాలవ్యీకరణ అంటారు)

-క-, -క్క-< *, *-ర్క-

-ంక-<* -ంక్క-

గ

గ- < * (బహుళంగా)

-గ- < *-క-

-గ్గ- < *-ఱగ-, < *-ఞ్ గ-

-ంగ- < *-ంక-

చ

చ- < *క (తాలవ్యాచ్చుల ముందు), < *చ-

-చ-, -చ్చ- < *-చ్చ-

-ంచ-< *-ంచ్చ-

జ

జ- < *చ (బహుళంగా)

-ంజ- < *-ంచ-

ట

-ట-, -ట్ట- < *-ట్ట-, *ఱ్ఱ

-ంట- < *-ంట్ట-

డ

-డ- < *-ట-, *-ఱ-

-డ- < *-ట-, *-ఱ-

-డ్డ- < *-ట్ట-

-ండ- < *-న్ట-, *-ంట-

ణ

-ణ- < *-ణ-

-ణ్ణ- < *ణ్ణ (ప్రాఙ్నన్నయ యుగశాసనాలలో ప్రచురంగా ఉంది. తరువాత తెలుగులో ‘న’ గా మారింది).

త

త- < *త-

-త-, త్త < *-త్త-

-ంత- < *-ంత్త-

ద

ద- < *త- (బహుళంగా), *-తి-, *-ట-

-ద- < *-త-

-ద్ద- < *-ర్త- *-త్తి-

-ంద- *-ంత-, *-న్ట-

న

న < *న, *న, *ఞ, *ణ

ప

ప- < *ప-

ప-, -ప్ప- < *-ప్ప-, *-ర్ప-

-ంప- < *-ంప్ప-

బ

బ- < *ప (బహుళంగా) *వ- (క్వాచిత్కంగా)

-బ్బ- < *-ప్ప-, *-ర్ప-

-ంబ- < *-ంప-

మ

మ- < *మ-

-మ- < *-మ్మ- *-మ-, *-ంప-

య
-య- < *-య-

ర
ర < *ర, *ఱ, *ఱ

ఱ
ఱ < *ఱ (*త)

ల
ల < *ల, *ళ

వ
వ < *వ

స
స< *చ (క్వాచిత్కంగా)

హ
హ- * కన్నడ హ- *ప- (తెలుగులో హత్తు, హెచ్చు, హొన్ను మొదలయిన హకారాది పదాలు కన్నడ భాష నుంచి ఎరవు తెచ్చుకున్నవి. ఇలాంటి పదాల సంఖ్య చాలా స్వల్పం.)

### 6.7.0 తెలుగు భాషలో జరిగిన సాధారణ పరిణామాలు :

మొత్తం మీద తెలుగు భాషలో జరిగిన సాధారణ పరిణామాలు అయిదు ఉన్నాయి. అవి :

1. దీర్ఘాచ్చు నిష్పాదక ప్రత్యయం ముందు హ్రస్వం కావడం.
2. యకారం ముందు హ్రస్వాచ్చు దీర్ఘం కావడం.
3. వర్ణ వ్యత్యయం
4. మూలద్రావిడ పదాది *చకార లోపం
5. మూలద్రావిడ శ్వాస స్పర్శాలు కొన్ని పదాలలో నాదస్పర్శాలుగా మారడం.

పైన పేర్కొన్న విధంగా మూలద్రావిడ వర్ణాలు క్రమపరిణామానికి లోబడి తెలుగు భాషలోకి ఆవిష్కరించబడడం జరిగింది.

### సమీక్ష :

మూలద్రావిడ వర్ణాలు (అచ్చులు, హల్లులు) తెలుగు వర్ణాలుగా ఎలా పరిణమించాయో ఈ పాఠంలో తెలుసుకున్నారు.

### ప్రశ్నలు :

1. మూలద్రావిడ వర్ణాలు తెలుగులో పరిణమించిన తీరును సోదాహరణంగా వివరించండి.

### ఉపయుక్తగ్రంథాలు :

సుబ్రహ్మణ్యం, పి.ఎస్ : ద్రావిడభాషలు, సత్యవతీ పబ్లికేషన్సు, నెం. 4, చంద్రారెడ్డి రోడ్డు, అన్నామలైనగర్-608101, 1977.

**ఆచార్య పి. సుబ్బారావు**

పాఠం - 7

# సంధి - చరిత్ర

## సంధి - నిర్వచనం :

'సమ్' పూర్వక 'ధా' ధాతువు నుంచి 'సంధి' శబ్దం వచ్చింది. సంధి అనే దానికి కూడిక, కలయిక, చేరిక మొదలైన అర్థాలున్నాయి. వ్యాకరణశాస్త్రవ్యవహారాల్లో 'సంధి' అంటే వర్ణసంయోగం. దీనినే సంహిత అని కూడా అంటారు. భాషల్లో ఉచ్చారణ సౌలభ్యం కోసం ఒక శబ్దం చివర్లో వుండే వర్ణం దానికి సన్నిహిత పరమైన ఇంకో శబ్దం యొక్క ఆదివర్ణం కలిస్తే 'సంధి' అవుతుంది. భాషాస్వరూపాన్ని బోధించే వ్యాకరణ ప్రక్రియాలిన్నింటిలోనూ 'సంధి' చాలా ముఖ్యమైంది. భాషా చారిత్రక దృష్టితో సంధి స్వరూప స్వభావాల్ని తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

## సంస్కృతంలో సంధి :

తెలుగు భాషలోని 'సంధి' విధానానికి సంస్కృత భాషలోని 'సంహిత' (వర్ణ-సంయోగం) కు చాలా తేడా ఉంది. "పరస్సన్నికర్షస్సంహితా" (అష్టాధ్యాయి 1-4-109) అని పాణిని పెర్కొన్నాడు. మిక్కిలి సన్నికర్షముకల ధ్వనుల కూడిక 'సంహిత' సంస్కృతవైయాకరణులు, రెండు అక్షరాలు ఉచ్చరించే టప్పుడు అర్థమాత్రకమైన కాలం కంటే అధిక వ్యవధానం లేకపోవడాన్ని 'సంహిత' అని అన్నారు. సంస్కృతంలోని సంధులకు ద్రావిడ భాషలోని సంధులకు ఎలాంటి సంబంధం లేదు. సంస్కృత సంధులైన సవర్ణ దీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశం, మొదలైన సంధులు ద్రావిడ భాషలు స్వభావానికి పూర్తిగా భిన్నమైనవి.

## ద్రావిడ భాషలు :

సంధి స్వరూప స్వభావాల విషయాల్లో ప్రాచీన తెలుగు వైయాకరుణులకు, ఆర్వాచీన తెలుగు, వైయాకరణులకు కొంచెం భేదం కన్పిస్తుంది. ప్రాచీన వైయాకరణులైన కేతన, విన్నకోట పెద్దన, మొదలగున్నవారు చెప్పిన సంధి లక్షణాలను, ఇతర ద్రావిడ భాషావ్యాకర్తలు చెప్పిన సంధి లక్షణాలను నిశితంగా పరిశీలిస్తే సంస్కృత వ్యాకరణ సంప్రాదాయాల్ని తు.చ. తప్పకుండా అనుసరించి ముఖ్యంగా సంస్కృతంలో - రచించిన అధర్వణ కారికల్ని అనుసరించి చెప్పినట్లు కన్పిస్తుంది. సర్వసాధరణంగా దక్షిణ భారతదేశ భాషవ్యాకరణాలన్ని అంటే తెలుగు, కన్నడం, మళయాళం మొదలైన భాషలన్ని సంస్కృతవ్యాకరణ సంప్రదాయాల్ని అనుసరించాయి. అయితే సంస్కృత వ్యాకరణ సంకేత పద్ధతిని కూడా విశేషణంగా అవలంబించి, అనుసరించి, ఆర్వచీన వ్యాకర్తల్లో బాల వ్యాకరణకర్త చిన్నయసూరి మొదటివాడు అని చెప్పక తప్పదు.

## 1. తమిళంలో సంధి: తొల్కాప్పియనార్ - తొల్కాప్పియం :

ద్రావిడ భాషల్లో చాలా ప్రాచీనమైన వాఙ్మయం గల భాష తమిళం. తమిళ భాషలో మొట్టమొదటిగ్రంథం "తొల్కాప్పియం" దీన్ని రాసినావాడు తొల్కాప్పియనార్ - తొల్కాప్పియం లో సంధి స్వరూపం చాల చక్కగా చెప్పబడింది.

పూర్వపదాంత్యభాగానికి పరపదాది భాగానికి సంధి జరుగుతుంది. తమిళంలో సంధి నాలుగు విధాలుగా జరుగుతుంది. అచ్చుకు అచ్చుపరమైనపుడూ, హల్లుకు అచ్చు పరమైనపుడూ, అచ్చునకు హల్లుపరమైనపుడు, హల్లుకి, హల్లుపరమైనపుడు సంధి అవుతుంది. ఇవి నామపదాలుకాని, క్రియాపదాలుకాని కావచ్చు. సంధికార్యాలు నాలుగు విదాలు. అందులో మూడు విధాలుగా మార్పుతో కూడుకున్నవి. ఒకటి మార్పులేనిది. ఈ మార్పు మూడు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆదేశం, రెండు ఆగమం, మూడు లోపం.

**1. ఆదేశం :**

ఉదా: మణ్+కుడుం = మట్కుడం

**2. ఆగమం :**

ఉదా: అనై+కొడు = అనైకోడు

**3. లోపం :**

ఉదా: మరమ్ + వేర్ = మరవేర్

మొత్తం మీద తమిళభాషలో సంధి జరిగే సందర్భాలు రెండు విధాలుగా కన్పిస్తున్నాయి. ఒకటి ప్రతిపదికకు విభక్తి ప్రత్యయం పరమైనప్పుడు సంధి జరుగుతుంది. అప్పుడు ఒక వర్ణంగాని, ఔపవిభక్తి ప్రత్యయం కాని ఆగమం అవుతుంది.

## 2. కన్నడంలో సంధి : కేశిరాజు -"శబ్దమణిదర్పణం" :

కన్నడ వైయాకరణుల లక్షణాలు తమిళవైయాకరణుల లక్షణాలకు దగ్గరగా వున్నాయి.

"ఎరడం పలవుల వర్ణం
పరస్పరం కూడు వందమదు సంధివలం
స్వర రహితవ్యంజనమవు
పరవర్ణమనైదు తిర్పునా సంహితెయుళ్ " (శబ్దమణి దర్పణం-49)

రెండుకాని, అంతకంటే ఎక్కువగాని వర్ణాలు పరస్పరం కలిస్తే 'సంధి' అవుతుందని కేశిరాజు చెప్పాడు. ఆ సంహితలో స్వరరహితమైన వ్యంజనం పరస్పరంతో కలుస్తుంది.

ఉదా: కుర్తు +ఈవం = కుర్తీవం
ఎన్న + అరసం = ఎన్నరసం

పరమద్యం పద దంత్యం
దిదగ్గరిం సంధి విషయమెరడక్కుమిళా,
విదిత ప్రకృతి ప్రత్యయ
మొదవిద పదముగద చెరకెచేడిర్దుర అం " (శబ్దమణి దర్పణం - 50)

కన్నడ భాషలో వ్యాకర్తలు సంధిని రెండు విధాలుగా విభజించారు.

1. పదమధ్య సంధి 2. పదాంత్య సంధి.

**1. పదమధ్యసంధి :**

ఉదా: 1. నామవిభక్తి : మాతు + అం = మాతం
2. ధాతు విభక్తి : నుడిద + అం = నుడిదం, నుడిద + ఇర్ = నుడిదిర్.

## 2. పదాంత్య సంధి :

ఉదా: అవన + అళనం = అవనాళ్తనం

జెసదిదెవు+బళ్ళం = బెససిదెవొళ్ళం

కన్నడంలో సంధికార్యలు మూడు విదాలుగా ఉంటాయి, ఒకటి లోపం రెండు ఉచితాక్షరాగమం, మూడు అంత్యాక్ష రదిత్వం.

## 1. లోపం :

స్వరం పరమైనపుడు విభక్తి స్వరానికి , ప్రకృతి స్వరానికి (ఆ,ఇ, ఉ, ఎ లకు ) లోపం అవుతుంది.

ఉదా: క్రమద + ఆయ్తు = క్రమదాయ్తు

చలద + ఆణ్మం = చలదాణ్మం

అరస + ఆళ్ = అరసాల్

## 2. ఆగమం :

ఆ,ఇ,ఈ,ఎ,ఏ,ఐ,ఓ, వర్ణాలకు అచ్చు పరమైనపుడూ, అవధారణార్థక 'ఏ' కారం, పరమందుగల షష్ఠివిభక్త్యంత 'అ' కారానికి మధ్య 'యు' కారం వస్తుంది.

ఉదా : ఆ + ఇర్ద = అయుర్థ

కవి + అర్ = కవియార్

పసె + ఇర్దం = పసెయిర్దం

జో+ఎందు = జో యెందు

అతన + ఎ = అతనయె - ఉ, ఊ, ఋ, ౠ, ఓ,ఔ, ల తర్వాతా 'వ' కారం వస్తుంది.

ఉదా: మనవిన, పూవిన, గోవిన

## 3. ద్విత్వం :

ఉదా: కణ్ + అం = కణ్ణం

పన్ + బన్డు = పన్నెండు

## 3. తెలుగులో సంధి - వ్యాకర్తలు :

1. మూల ఘటిక కేతన - "ఆంధ్రభాషా భూషణం"

"మొదలి పదము తుది వర్ణము
వదలకై పదము మొదలి వర్ణము తోడం
గదియఁగ సంధులు నాఁదగు
విదితపఁతద్సంధులెల్ల వివరింతుఁదగన్ " - (ఆంధ్రభాషా భూషణం - 44)

పై చెప్పిన సంధి నిర్వచనంలో రెండు పదాలు కలిసేటప్పుడు మొదటి పదంలోని చివరివర్ణం, తర్వాత పరమయ్యోపదంలోని మొదటివర్ణం కలిసేటప్పుడు సంధి జరుగుతుందని చాలా స్పష్టంగా తెలియజేసాడు కేతన.

ఒ - విన్నకోట పెద్దన - "కావ్యాలంకార చూడామణి'

ఆది శబ్దాంతవర్ణంబు నంత్యశబ్ద
పూర్వవర్ణంబుతోఁ గూడఁ బొత్తు
చేత సంధియగు..............................నని విన్న కోట పెద్దన చెప్పాడు.

-(కావ్యాలంకార చూడమణి = 9-45)

బాగా పరిశీలిస్తే కేతన, విన్నకోటపెద్దనలు ఇద్దరూ చెప్పిన సంధి లక్షణాలకు తమిళ, కన్నడ, వ్యాకర్తలు, చెప్పిన సంధి లక్షణాలకు దగ్గర పోలిక ఉంది.

## 3. అదర్వణా చార్యులు : "వికృత వివేకం".

"అద్యంత వర్ణయోరైక్యం
సన్ధిరిత్యూచ్యతేబుధైః
పూర్వ స్యపరరూపత్వ

మత్రైవనియతం భవేత్" - (వి.విః సంధిః1) - అని తన కారికాల ద్వార తెలియజేసాడు. సంస్కృత భాషలో కన్పించే పరరూప సంధి, తెలుగు భాషలో స్వర సంధి విషయంలో సర్వేసర్వత్ర నియతంగా జరగడం విశేషమని అదర్వణాచార్యులు చెప్పారు.

## 4. - "అప్పకవీయం" : అప్పకవి :

"ఎచటం సంధి గలుగునఁచట బూర్వపదాంత
హల్లుతోఁడ గూడనట్టిస్వరము
లోపముగ నొనర్చి మాపొల్లుతోమీది
మక్షరంబు గుర్చనయ్యె సంధి"

పూర్వ పదం చివర హల్లుతో కలిసివున్న స్వరాన్ని లోపింపజేసి మిగిలిన పొల్లుహల్లుతో తర్వతి పదంలోని మొదటి అక్షరం (పోలిస్తే) కలిస్తే సంధి అవుతుందని అప్పకవి చెప్పాడు.

## 5. పరమస్తుచిన్నయసూరి - "బాలవ్యాకరణం"

"పూర్వ పరస్వరంబులకు పరస్పరం
బేకాదేశంబగుట సంధి యనంబడు" - (బాల-సంధి-01)

మూలఘటిక కేతన, విన్నకోట పెద్దన, ఇరువురూ పూర్వాత్య వర్ణాలు- అచ్చులు మాత్రమే అని కాని, పరరూపత్వం అని కాని, స్పష్టంగా తెలియజేయలేదు. అదర్వణాచార్యులు. అచ్చు అనకుండా వర్ణశబ్దం వాడినప్పటికి పరరూపాన్ని చెప్పాడు . చిన్నయసూరి స్వరం అని నిర్దేశించడమే కాక పరరూపత్వాన్ని విధించాడు. అయితే సూరి బాలవ్యాకరణంలో సంధి పరిచ్ఛేదంలో హల్సంధుల్ని, కూడా రాశాడు. బహుజన పల్లి సీతారామాచార్యులు" ప్రౌఢవ్యాకరణం" లో ఇదే విషయాన్ని గూర్చి పూనరుద్ఘాటించాడు కూడా.

దినికి కారణం ఏమంటే సంధి, సంధితుల్యాలైన వాని నన్నింటిని అతడు గ్రహించడాని తెలుస్తుంది. అంటే సంధిశబ్దం, సంధి కార్యవిశేషంలో రూఢమైందని తెలుసుకోవాలి.

తెలుగు భాష అజంత భాష కాబట్టి చిన్నయసూరి స్వరాలకు సంబంధించిన మార్పులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. అంచేత పరస్పర ఏకాదేశ రూప కార్యమే 'సంధి' అని చెప్పాడు. అదర్వణా చార్యులు, కూడా ఇలాగే చెప్పాడు ఇలాగే చెప్పాడు. "పూర్వస్య,పరరూపత్వ మత్రైవ నియతంభవేత్" చిన్నయసూరి పూర్వాంధ్రవైయాకరణులు మతానుసారం పరరూప సంధియే 'సంధి' అని గ్రహించాడు.

పై విధంగా 'సంధి' అనే పదాన్ని గూర్చి ప్రముఖ వ్యాకర్తలు పలు విధాలుగా నిర్వచించారు. ఎవరు ఎన్ని రకాలుగా 'సంధి' ని నిర్వచించినా భావం మాత్రం ఒక్కటే. ఒక్క మాటలో చెప్పాలంటే అద్యంత వర్ణాల కలయికే 'సంధి'.

## 2. తెలుగులో సంధి :

చిన్నయ సూరి "బాల వ్యాకరణం" లో సంధి పరిచ్ఛేదంలో వరసగా మొదటి అచ్చంధుల్ని తర్వాతా హల్సంధుల్ని రాశాడు. అచ్సంధుల్లోనూ, హల్సంధుల్లోనూ, అనేక రకాలైన అంతర్భాగాలు చోటు చేసుకున్నాయి. వాటి వివరాలు విపులంగా విశ్లేషణ పూర్వకంగా ఇందులో పొందుపర్చపడ్డాయి. పరిశోధకులు గమనించగలరు.

సాధరణంగా అ, ఇ, ఉ, అనే వరుస క్రమాన్ని బట్టి ఈ సంధుల్ని "అత్వసంధి" తో ప్రారంభించాలి. అయితే చిన్నయసూరి "ఉత్వసంధి" తో సంధి పరిచ్ఛేదాన్ని మొదలుపెట్టాడు. ఇలా చిన్నయసూరి సూత్రాల వరస మార్చడంలో కారణాలు లేకపోలేదు. నిశితంగా పరిశీలిస్తే నిగ్గుతేలుతుంది.

తెలుగు భాషలో "అత్వసంధి" 'బహుళం', 'ఇత్వసంధి' వైకల్పికం' ఉత్వసంధి' నిత్యం, తక్కిన అచ్చులకి ఇంచుమించు సంధి జరగలేదు. జాగ్రత్తగా పరిశీలిస్తే తెలుగులో అచ్చులకు సంధి జరిగే చోటులకంటే సంధిలేని తావులే ఎక్కువగా కన్పిస్తాయి.

చిన్నయ సూరి సంధిపరిచ్ఛేదాన్ని మంగళాదికంగా రాయాలని అనుకొని ఉండవచ్చు. అందువల్ల బహుళంగా విదించవలసిన ఆకారసంధితో ప్రారంభించడం ఎందుకని అక్షర క్రమం కొంచెం అటూఇటూ మార్చుకొని సంధికార్యం నిత్యంగా వచ్చిన ఉత్వసంధితో సంధి పరిచ్ఛేదాన్ని మొదలుపెట్టి ఉండవచ్చు. ఏది ఏమైనా సంధి పరిచ్ఛేదం ప్రారంభం బాగుంది. సంధి పరిచ్ఛేదం రచనా ప్రణాళిక విశిష్టమైంది. ఈ సంధి పరిచ్ఛేదంలో మొదటి అచ్చంధులు తర్వాతా హల్సంధులు చోటు చేసుకున్నాయి. మొదటి 11 సూత్రాలు అచ్చందులకు మాత్రమే సంబంధించనవి అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి.

"సంధియగును" అని సంది శబ్దం ఉచ్చరించి రాసనవి సంధి పరిచ్ఛేదం, మొత్తం 55 సూత్రాల్లో 11 మాత్రమే ఉన్నాయి. అంతేకాక ఇవి ఇన్ని 1 నుండి 11 వరకు వరుస క్రమంలో వున్నాయి. ఈ 11 స్వరసందుల్ని సాంకేతిక సంధులు. పరరూపసంధులు, చిన్నయసూరి 12వ సూత్రం నుండి 54 వ సూత్రం వరకు ఏ సూత్రంలోను "సంధి" శబ్దాన్ని ప్రయోగించలేదు. 55వ సూత్రంలో మరల సంధి శబ్దాన్ని ప్రయోగించాడు. ఎంతో మొలుకువతో, కడు జాగ్రత్తగా, సూరి రచనా ప్రణాళికను వేసుకొని ఈ పరిచ్ఛేదాన్ని చాల చక్కగా తీర్చిదిద్దారు. పండితులు విమర్శకుల మన్ననల్ని ప్రశంసల్ని అందుకున్నాడు. అందరితో శభాష్ అనిపించుకున్నాడు.

అచ్చంధులు మూడు. 1. ఉత్త్వసంధి , 2- అత్వసంధి, 3 - ఇత్వసంధి., పరమస్తు చిన్నయసూరి 'బాలవ్యాకరణం' లో "ఉత్త్వసంధి" నిత్యం అనీ "అత్వసంధి" బహుళం అని, 'ఇత్వసంధి' వైకల్పికం అని చెప్పాడు వ్యాకరణంలో హ్రస్వఉకారాన్ని 'ఉత్తు' అనీ హ్రస్వ అకారాన్ని "అత్తు" అనీ హ్రస్వ ఇకారాన్ని 'ఇత్తు' అనీ వ్యవహరిస్తాడు. సంస్కృతంలో దీనినే 'తపకరణం' అని అంటారు.

తెలుగు భాషలో సంధి నాలుగు విధాలుగా వుంటుంది.

1. స్వరసంధులు 2. ఆగమసంధులు, 3. ఆమ్రేడిత సంధులు 4. ఇతర సంధులు.

## 1. స్వర సంధులు :

'ఉత్వసంధి' నిత్యమని, ఇత్వసంధి వైకల్పికమని, అత్వసంధి బహుళమని బాల వ్యాకర్త సోపపత్తికంగా నిరూపించాడు. అకారాన్ని 'అత్తు' అని అంటారు.

## 1. ఉత్వసంధి :

1. నిత్యం 2. వైకల్పికం

"ఉత్తునకచ్చు పరంబుగునపుడు సంధియగు" (బాల-సంది.01) అని సూరి "ఉత్త్వసంధి" నిత్యంగా వస్తుందని చెప్పాడు.

ఉదా: సోముడు + ఇతడు = సోముడితడు

ఇతడు + ఒకడు = ఇతడొకడు - ఉత్వ సంధి వికల్పం అని కూడ చిన్నయసూరి చెప్పాడు. "ప్రథమేతర విభక్తి శత్రర్థ చువర్ణంబులందున్న యుకారంబునకు సంధి వైకల్పికంబుగానగు" (బాల.సం.2)

ఉదా : వినుచున్ + ఉండెను = వినుచుండెను, వినుచుచుండెను.

నాకొఱకున్ + ఇచ్చె = నాకొఱకిచ్చె, నాకొఱకునిచ్చె.

## 2. అత్వసంధి :

"అత్వసంధి" ని వ్యాకర్తలు బహుళకార్యంగా పేర్కొన్నారు. స్త్రీవాచక, తత్సమ, సంబోధాంతాలలోని అత్వానికి సంధిలేదని నిషేదించాడు.

1. "అత్తునకు సంది బహుళమునగు" అని సూరి సూత్రీకరించాడు (బాల- సంది 4)

(ఉదా: మేన + అల్లుడు = మేనల్లుడు, మేనయల్లుడు,

పుట్టిన + ఇల్లు = పుట్టినిల్లు, పుట్టినయిల్లు

చూడక + ఉండెను = చూడక నుండెను, చూడకుండెను

ఈ సూత్రంలో సంధి వచ్చిన రూపాలు, సంధిరాని రూపాలు రెండు ఉన్నాయి. సంధి రూపాలు జన సామాన్యవ్యవహారంలో వున్నాయి. సంధిరాని రూపాలు కవుల వ్యవహారంలో ఉన్నాయి. మేనయల్లుడు పుట్టిన యిల్లు, చూడకయుండెను, అని యడగమా రూపాలు, ఎవ్వరూ ఎక్కడా వ్యవహారంలో వాడరు.

2. పై సూత్రానికి అనుబంధంగా సూరి "బహుళ గ్రహణంబు చేత స్త్రీవాచక తత్సమ సంబోధానాంతంబులకు సంధిలేదు. అని చెప్పాడు.

ఉదా: అమ్మ+ఇచ్చెను = అమ్మెచ్చెను, అమ్మయిచ్చెను.

దూత +ఇతడు = దూతితడు, దూతయితడు.

చెలువుడ + ఇందము = చెలువుడిందము, చెలువుడు యిందము.

'అమ్మ' స్త్రీవాచకం కాబట్టి అత్వానికి సంధిలేదు. సంధిలేని చోట, యడాగమం వచ్చింది. 'దూత' అనే పదం = తత్సమం, కావున అత్వానికి సంధిలేదు. సంధిలేని చోట యడాగమం, చెలువుడయిందము, చెలువుడ, అనేది సంబోదనాంతం కాబట్టి అత్యానికి సంధిలేదు. సంధిలేని చోట యడాగమం వచ్చింది, చెలువడయిందము.

3. సూత్రవివరణలో సంస్కృతీయంబునకు సందీయగునని యదర్వణాచార్యులు చెప్పిరి. కాని దానికిం బూర్వ కావ్యంబులందు ప్రయోగంబు మృగ్యంబు. ఆధునిక కృతులందు నొకనొక చోట స్త్రీవాచక తత్సమంబులకు సంధిగానంబడియెడి". అని సూరి చెప్పాడు. ఆధునికలు ఇచ్చిన సంధి రూపాలు నెలతిచ్చెను. నెలత+ఇచ్చెను= నెలతిచ్చెను. అనే రూపం ఏర్పడింది. "గంగ" శబ్దం తత్సమం అయినప్పటికి అత్వసంధి గంగ+అనుకాసె=గంగనుకాసె అని రూపమైంది. ఈ రెండు రూపాలు శ్రీకృష్ణదేవరాయలు రాసిన ఆముక్తమాల్యద' గ్రంధంలోనిది.

"వెలయాల్వాదులు సంధి లేమి బాహుళకంబు చేతనే యని యూహించునది. అని సూరి చెప్పాడు. ఇక్కడ బహుళకం చేత వెళయాల్వదులు సంధిలేదని తెలుస్తుంది. సూరి వెలయాలును. గూర్చి చెప్పాడు. కాని 'వెలాలు' ను గూర్చి సూత్రీకరించలేదు. అంటే వెలాలు, రూపం, చిన్నయసూరి అంగీకారం కాదని తేటతెల్లమౌతుంది. వెలయాలు (వెల+య్+అలు) అనే రూపం జన వ్యవహారంలో లేదు కాని సాహిత్యంలో చోటు చేసుకుంది. వెలయాలు అంటే వేశ్య, ఉంపుడుగత్తె, అనే అర్థాలున్నాయి. 'వెల'కు 'వచ్చెడి' 'ఆలు' అని ఆర్థం.

## 3. ఇత్వసంధి :

తెలుగు భాషలోని ఇత్వసంధి మూడు రకాలుగా విభజించవచ్చు.

ఇత్వసంధి

1. వైకల్పికం 2. నిత్యం అప్రవృత్తి

1. "ఏమ్యాదులు ఇత్తునకు సంధి వైకల్పికముగానగు" (బాల-సంధి-5) ఏమి+ఆదులు = ఏమ్యాదులు. ఏమి, మఱి, కి(షష్ఠి), అది, ఇది, అవి, ఇవి, ఏది. ఏవి, మొదలైనవి. 'ఏమి' పదం మొదలుగా గలది కాబట్టి ఏమ్యాదులు అని అర్థం. ఇది ఆకృతి గణం. ఆకృతి గణం అంటే ఆకారాన్ని బట్టి పోల్చుకోదగిని పదజాలం. ఏమి మొదలగుగా గల పదంలోని హ్రస్వమైన ఇకారానికి అచ్చుపరమైనపుడు సంధికార్యం వికల్పంగా వస్తుంది. ఏమి+అంటివి. = ఇందులో 'ఏమి' ఏమ్యాదులందలిది. 'ఏమి' ఇకారానికి అంటివిలోని 'అ' కారం (అచ్చు) పరంగా ఉంది. కాబట్టి సంధివికల్పంగా వస్తుంది. సంధివచ్చిన రూపం ఏమీ+అంటివి = ఏమంటివి. వికల్పం కాబట్టి సంధి జరగకపోతే యడాగమం వచ్చి ఏమి+య్+అంటివి=ఏమియంటివి అని అవుతుంది. మఱి+ఏమి=మఱేమీ, మరియేమి, ఇందులోని సంధి రూపాలు జనవ్యవహారంలో వున్నాయి. యడాగమ రూపాలు పండిత ప్రయెగాలని మనం గ్రహించాలి. తెలుగు వ్యాకరణాలన్నీ ఇంచుమించు సంస్కృత భాషా , పయనించాయి. అంతేకాక ఈ వ్యాకరణాల పరిధి కూడా చాలా తక్కువ. తెలుగు వ్యాకరణ సంప్రదాయాలిన్ని కావ్య భాషను మాత్రమే , ఆధారంగా చేసుకున్నాయి. వ్యావాహారికి భాషను వ్యాకర్తలు ప్రామాణికంగా తీసుకోలేదు.
2. క్రియాపదంబులందిత్తునకు సంధి వైకల్పికముగానగు (బాల.సం.6) క్రియా పదంలోని హ్రస్వం 'ఇ' కారానికి అచ్చుపరమైనపుడు సంధి వికల్పంగా అవుతుందని సూత్రార్థం. వచ్చిరి +అపుడు. వచ్చిరి అనేది క్రియాపదం ఇందులో చివర 'రి' లోని ఇకారానికి, అప్పుడులోని 'అ'కారం (అచ్చు) పరంగా ఉంది. కాబట్టి పై సూత్రంవల్ల సంధి వికల్పంగా ఉంది. సంధివచ్చిన రూపం వచ్చిరి+అపుడు = వచ్చిరపుడుగా అవుతుంది. వచ్చితిమి + ఇప్పుడు = వచ్చితిమిప్పుడు, వచ్చితిమియిప్పుడు, ఇందులోని రూపాలు సామాన్య జనవ్యవహారంలోలేవు. జనవ్యవహారంలో వచ్చారపుడు, అప్పుడొచ్చారు.

వచ్చామిపుడు, ఇప్పుడే వచ్చాము. అనే రూపాలు చోటు చేసుకున్నాయి. మన వ్యాకర్తలు వ్యావహారికి భాషను పట్టించుకోలేదు. అంచేత మన వ్యాకరణాల్లో వ్యావహారికి భాష చోటు చేసుకోలేదు.

**3. "మధ్యమ పురుష క్రియలందిత్తునకు సంధియగు" (బాల - సంధి - 7 )**

నీవు, మీరు, కర్తలుగా వున్నపుడు వచ్చే క్రియాలు మధ్యమ పురుష క్రియలు. ఆలాంటి మధ్యమ పురుష క్రియాల్లో చివరి ఉన్న హ్రస్వ 'ఇ' కారానికి అచ్చు పరమైనపుడు సంధి నిత్యంగా వస్తుంది. ఏలితివి+అపుడు= ఇందులో "ఏలితివి" అనేది మధ్యమ పురుష ఏకవచన క్రియ. దీనిలోని చివర ఉన్నా 'వి' లోని ఇకారానికి అప్పుడులోని ఆకారం (అచ్చు) పరంగా వుంది. కాబట్టి సంధి ఇక్కడ నిత్యం. అందువల్ల ఏలితివపుడు అవుతుంది. ఏలితివి+ఇపుడు, ఏలితివిపుడు. ఏలితిరి+ఇపుడు= ఏలితిరిపుడు ఏలితిరి మధ్యమపురుష బహువచన క్రియ. రూపాలు జనవ్యవహారంలో లేవు. ఇపుడే రావు, ఇపుడేలుతున్నావు, ఇ.పుడేలుతున్నారు. అనే రూపాలు సామాన్య జనవ్యవహారంలో వున్నాయి.

4. 'క్త్వార్థంబైన యిత్తునకు సంధిలేదు" (బాల.సంధి. 8) త్వక్త్వా(విడిచి) కృత్వా (చేసి) గత్వా (వెడలి) మొదలైనవి సంస్కృత భాషలో'క్త్వా' ప్రత్యయాంతక్రియలు సంస్కృత భాషలో క్త్వా ప్రత్యయాంతక్రియలు ఎలాంటి అర్థాన్ని ఇస్తాయో ఆలాంటి అర్థాన్ని ఇచ్చే తెలుగు క్రియాలు క్త్వార్థాన్ని (ఇచ్చే తెలుగు క్రియాలు అంటారు) తెలుగు క్రియాక్త్వార్థాలు అవుతాయి. వీటినే భూతకాల అసమాపక క్రియలని అంటారు. క్త్వార్థాన్ని ఇచ్చే తెలుగు క్రియలు యొక్క హ్రస్వ ఇకారానికి అచ్చుపరమైనపుడు సంధిరాదని సూత్రార్థం. వచ్చి+ఇచ్చెను= ఇందులో వచ్చి అనేది క్త్వార్థక క్రియ. ఇందులోని ఇకారానికి 'ఇచ్చెను' అనే పదంలోని 'ఇ' పరంగా ఉంది. ఇపుడు ఈ సూత్రం చేత సంధి రాదు కాబట్టి యడాగమం వచ్చి వచ్చి + య్ + ఇచ్చెను = వచ్చియిచ్చెను అవుతుంది. జనవ్యాహారంలో ఈ రూపం వచ్చిచ్చెను అని అవుతుంది.

**5. 'ఇ' ప్రత్యయాంతవ్యయంబునకు సంధియుఁ జూపట్టెడి"** (ప్రౌఢ-సంధి-2)

ఉదా : అంది+ఇమ్ము=అందిమ్ము, వెఱచి+ఇట్లు = వెఱచిట్లు
ఎటెంగి+ఎటెంగి = ఎటెంగెటెంగి, చెప్పి + అంపఁడే = చెప్పంపఁడే

ద్రావిడ భాషల్లో ప్రతీ పదానికి తొలి అచ్చు మీది 'ఉనికి' ఉంటుంది. 'ఊనిక' తో కూడినపుడు అచ్చు "ఊది" పలకబడ్తుంది. కాబట్టి అది ప్రధానమై ఉంటుంది. 'అ' ఉచ్చారణలో తుది అచ్చు మిక్కిలి నీరసమైనదై క్రమంగా జారవిడవ బడ్తుంది అయితే ప్రత్యేకార్థాబోధకం కావడం తటస్థించితే అంటే అది లోపించితే ఆపద స్వరూపానికి ఏ మాత్రం భంగం కలిగినా అర్థహానికలుగుతుంది. కాబట్టి ఆ అచ్చు తన స్థానంలో నిలిచే ఉంటుంది. అపుడు ఆ రెండు అచ్చు మధ్య సంధ్యక్షరమ్ 'య్' వచ్చి చేరుతుంది. దానినే యడాగమం అంటారు.

ఇ, ఈ, ఎ, ఏ ల సందర్భంలో తాలవ్యాంతస్థమైన 'య'కారం ఉచ్చారానికి సహకారమైంది కావడం సహజమైకాని మా+ఊరు, నా+ఉంగరం, మొదలైన సందర్భాల్లో 'య' గాగమమే రావడం విచిత్రంగా తోచకపోదు వ్యవహారిక భాషల్లో ఇక్కడ ఒష్ఠ్యాంతస్థమైన 'వ' కారం వస్తుంది. కావ్యభాషలో మాత్రం 'య' కారమే సర్వత్రవిధించటానికి కారణం ఏమిటంటే సామాన్యంగా 'ఉ'కార 'ఓ' కారాన్తశబ్దాలన్నింటిని 'ఉ' వర్ణాంతాలుగా గ్రహిండటం అందువల్లనే తెలుగు భాషలో 'వ' కార ఆగమానికి అవశ్యకం లేకపోయింది.

సంస్కృత 'ఉ'కారాంత శబ్దాలు తత్సమాలైనపుడు తుదిని 'ఉ' వర్ణం గ్రహించడంగా తలచడం చేత ఈ భాషల్లో అచ్చుపరమైనపుడు 'ఉ' వర్ణం పైనున్న 'ఉ'కారం లోపించి, పరస్పర ఏకాదేశ సంధి జరగటానికి అవకాశం ఏర్పడింది. నిత్యంగా వర్తిస్తుంది. 'ఉ'కారం. కారణంగా ఏమంటే ఈ ద్రావిడ భాషలో చాలా (రకాల) వరకు పదాలు హలంతాలు. ఒక కాలంలో

ఉచ్చారణకై ఒక 'ఉ' కారాన్ని గ్రహించి 'ఉ'కారాంతాలైనాయి. ఈ 'ఉ'కారం సంధిలో లోపించినా, నామరూఢికి భంగం కలగదు. ఈ విషయాన్ని మనం చాల జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.

స్త్రీవాచక తత్సమ సంభోదానాంత శబ్దాల్లో తుది 'అ'కారం సహజంగా శబ్దగతమవడమో, తేదా ప్రత్యేక అర్థాన్ని బోధించడమో జరుగుతుంది. కాబట్టి ఇక్కడ 'అ' కారం లోపించదు. కొన్ని శబ్దాల్లో సంధి వైకల్పికం మేనత్త, మేనయత్త, కాబట్టి ఇక్కడ మేనత్త, (మేని+అ+అత్తా).

అంత,అమ్మ, ఇత్యాది శబ్దాల 'అ' కారానికి సంధి నిత్యం. కారణం ఇవి స్వీమార్థం కొల్పోయి. మొదటి పదంతో కలిసి లింగభేదాన్ని మాత్రమే సూచించే పైభాషలో చిరకాలం కిందటనే ఏర్పాడ్డాయి.

గంగనుకాసె, చేష్టుడిగె, రంగభర్తంచు, ఇత్యాది సందర్భాల్లో తత్సమ అకార సంధిని కవులు చేశారు. ఊనికస్వరం: ఊదా: గంగ+అనుకాసె = గంగనుకాసె.

క్వార్థక కారం ప్రత్యేకార్థంలో వచ్చింది కాబట్టి అది లోపిస్తే, అర్థానికి భంగం కలుగుతుంది. కాబట్టి ఇది లోపించదు కావునే క్వార్థానికేకారానికి సంధి లేదని సూత్రం. అయితే కొన్ని ప్రయోగాలు సంధికలిగిన ఉదహరణలు కూడ వున్నాయి.

ఉదా: వెఱచిట్లు = వెఱచి+ఇట్లు - పరమందు 'ఇ'కారమే వున్నది కాబట్టి ఇక్కడ అర్థస్ఫురణకు భంగం వాటిల్లలేదు. మధ్యమ పురుష క్రియలకు (వాటిల్ల) సంధి నిత్యంగాను, ఉత్తమ, ప్రథమ పురుషుల 'ఇ'కారానికి వైకల్పికంగాను, వ్యాకరణాల్లో విధించబడింది. నిజానికి మూడు పురుషుల్లోనూ సంధి నిత్యంగానే జరగవలసి ఉంది. కారణం ఏమంటే ఈ పురుషద్యోతకు ప్రత్యయాలు ప్రాచీనకాలంలో హలంతాలై ఉచ్చరణ విషయంలో అజంతాలైనవి. భూతకాలిక 'ఇ' కారం మీద ఇకారాంతాలైన (ఊ,నీ+,మా) ఈ రూపాలన్నీ ఒక్కరీతిగా ఏర్పడినవై వుండుటచే తుది 'ఇ' కార సంధి విషయంలో మధ్యమ పురుష క్రియకు భేదం ఏర్పడటానికి అవకాశం ఉంది. మూడు పురుషుల్లోను కూడా ఈ క్రియా రూపంలో ఈ 'ఇ'కారం అచ్చుపరమైనపుడు లోపించడమే సహజమైకన్పిస్తుంది. ఇదే విధంగా భాషలో కూడా లోపిస్తునే ఉన్నాయి. అయితే మరికొంత కాలానికి ఈ శబ్దాల తుది 'ఇ' కారాలు ఆ శబ్దాలకు సహజలే అని తలంచడం చేతా, లేక ఛందస్సు సౌకార్యానికి కొందరు కవులు సంధిచే 'య' డాగమం చేసిన రూపాలు వాడడం చేతా 'య' డగమ రూపాలు సహితం భాషలో బయలుదేరాయి.

ఏమ్యాదులు ఇత్తునకు సంధి వైకల్పికం. అని చెప్పబడింది. కాబట్టి ఈ శబ్దాల తుది 'ఇ' కారం సహజమో ఆగంతకమో అనే విషయం విచారించవలసి వుంది. ఇతర ద్రావిడ భాషారూపాలతో పోల్చి పరిశీలింపగా ఈ శబ్దాల్లోని ఇకారాంత శబ్దాల సామ్యంవల్ల ఈ రూపాల్లో కూడ ఇకారం సహజం అనే భ్రాంతిచే 'య' డాగమ రూపాలు భాషలో బయలు దేరి ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికం అయ్యాయి.

### 2. ఆగమ సంధులు :

తెలుగు వ్యాకర్తలు ఆగమ సంధుల్ని కూడ పేర్కొన్నారు. ఆగమం అంటే వర్ణాధిక్యం. (APPEARNACE OF AN EXTRA PHONEME IN SANDHI) వున్న అక్షరాలు యధాతదంగా వుండగా అదనంగా మరో వర్ణంకానీ. వర్ణసముదాయంకానీ వచ్చి చేరితే దాన్ని 'ఆగమం' అంటారు.

### 1. యడాగమం :

"సంధిలేని చోట స్వరంబుకంటే బరంబయిన స్వరంబునకు యడాగమం బగు' (బాల-సంధి.3)

మా+య్+అమ్మ = మాయమ్మ     మా+య్+ఊరు = మాయూరు వ్యవహారంలో
మీ+య్+ఇల్లు + మీయిల్లు     'మావూరు' అని అంటారు.

## 2. నుగాగమం :

1. సమాసంబులనుదంతంబులగు స్త్రీసమంబులకుం బుంపులకుం పురుష సరళంబులు పరంబగునపుడు నుగాగమంబగు (బా-సంధి-25)

   ఉదా: సింగమ+కొదమ = సింగపుంగొదమ, సింగపుంగొదమ, సింగపునొదమ.

2. "ఉదంతంబగు తద్దర్మార్థ విశేషణంబున కచ్చు పరంబగునపుడు నుగాగమంబగు" (బాల-సంధి.33) ఉదా: చేయు+అతడు, చేయు+న్+లతడు, చేయున్ + అతడు. = చేయునతడు, చేసేడు + అతడు, చేసెడునతడు.
3. "షష్ఠి సమాసమునందుకార ఋకారములకచ్చు పరంబగనపుడునుగాగమంబగు (బాల- సంధి. 34) ఉదా: రాజు(యొక్క)+అజ్ఞ = రాజునాజ్ఞ, విధాతృ(యొక్క)+అనతి= విదాతృనానతి.
4. కొన్ని చోట్ల షష్ఠి సమాసంబునందుకారంబున కచ్చు పరంబగునపుడు నుగాగమంబునకు లోపంబునగు (ప్రౌఢ-సంధి -10 ) ఉదా: గోకులము+ఇల్లిలు =గోకులమిల్లిలు.
5. ఉదంత స్త్రీ సమంబులకును బుంపులకును నొదంతగుణ వాచకంబులకును దనంబు పరంబగునపుడు నుగాగమంబగు (బాల-సంధి.35)

   ఉదా: సొగసు+తనము= సొగసుందనము, సొగసుదనము, సొగసున్తనము

## 3. టుగాగమం :

1. "కర్మదారయంబులందుత్తున కచ్చు పరంబగునపుడు టుగాగమంబగు" (బాల.సంధి. -28)

   ఉదా: కఱకు + అమ్ము = కరకుటమ్ము, నిగ్గు +అద్దము = నిగ్గుటద్దము.
2. "కర్మదారయంబునందు బేర్వాది శబ్దంబుల కచ్చు పరంబగునపుడు టుగాగమంబు విభాషనగు" ఉదా: పేరు+ఉరము = పేరుటురము, పేరురము, చిగురు + ఆకు = చిగురుటాకు, ప్రధానంగా టుగాగమం కర్మదారయన సమాసంలో వస్తుంది. కర్మదారయణ సమాసం విశేషణ, విశేష్యభావ సంబంధం గల రెండు పదాలు చేసిన సమాసం.
3. కర్మధారయమున ఉత్వేతరమునకు కూడా టుగాగమము కానాంబడియెడి'

   ఉదా: తేనె+ఈగ= తేనె+ట్+ఈగ = తేనేటిగ, దుక్కి + ట్ +ఎద్దు = దుక్కిటెద్దు.
4. షష్ఠిసమాసము నందుతు&తన కచ్చు పరంబగునపుడు టుగాగమము కానంబడియెడి" ఉదా: వేలుపు +ఆవు = వేలుపు+ట+ఆవు = వేలుపుటావు.

   సముద్రపు +ఒడ్డు - సముద్రపు +ట్ + ఒడ్డు = సముద్రపుటొడ్డు.

## 4. రుగాగమం :

1. పేదాది శబ్దంబుల కాలుశబ్దం పరంబగునపుడు కర్మధారయంబునందు రుగాగమంబగు (బాల-సంధి-30) ఉదా: పేద + ఆలు =పేదరాలు, బీద+ ఆలు = బీదరాలు,

2. కర్మధారయంబునాందత్సమంబులకాలు శబ్దముపరంబగునపుడు డత్వంబునకు కుత్వంబును రుగాగమంబగు (బాల-సంధి. 31)

ఉదా: ధీర+ఆలు = ధీరురాలు, గుణవంత+ఆలు = గుణవంతురాలు.

## 5. అలిగిగమం :

'అంద్వాదులకలిగాగమంబు సమాసంబునందగు ' (బాల- సంధి. 44) అందు మున్నగు వానికి సమాసములందు 'అలి' ఆగమం అవుతుంది.

ఉదా: నాయందు + కరుణ - నాయందు + అలి+ కరుణ + నాయందలి కరుణ

ఇందున్ + జనులు = ఇందలిజనులు, ఎందున్ +వారు =ఎందలి వారు.

## 6. పుగాగమం :

"తామర కాకు పరంబగునపుడు పుగాగమంబగు"

ఉదా: తామర+ఆకు = తామర + ప్ + ఆకు. తామరపాకు, 'తామర' శబ్దానికి 'ఆకు' శబ్దం పరంబగునపుడు పుగాగమమవుతుంది. పుక్+ఆగమం = పుగాగమం.

## 7. ముగాగమం :

ధ్వన్యనుకరణ శబ్దములకనుధాతువు పరంబగుచో గొన్నియెడల 'ము' గాగమంబగు" (ప్రౌఢ -సంధి -19) ఉదా: కలకల+అని = కలకలమని, సలసల + అని = సలసలమని

## 8. దుగాగమం :

"యుష్మదస్మదాత్మార్థకం బులకుత్తరపదంబు పరంబగునపుడు దుగాగమంబువిభాషనగు" (బాల-సమాస-19) ఉదా: నీ+కరుణ = నీదుకరుణ, నా+ నెరమి = నాదునెరమి,

తన+రూపు = తనదురూపు.

## 3. ఆదేశ సంధులు :

తెలుగు పదాల్లో సంధి జరిగే టపుడు కొన్ని అక్షరాలు తొలగి దాని స్థానంలో మరి కొన్ని అక్షరాలు చేరుతాయి. దీనిని ఆదేశం (New phoneme Replacing Another) అంటారు. తెలుగు భాషలో కచటతపలకు, గజడదబలు, గసడదవలు ఆదేశమవడం ఉంది.

## 1. గసడదవాదేశ సంధి :

### 1. "ప్రదమం మీది పరుషములకు గసడదవలు బహుళంబుగానగు"

ఉదా: వాడు + కొట్టె = వాడుగొట్టె, అపుడు + చనియె = అపుడుసనియె

నీవు + టక్కరివి = నీవు డక్కరివి, మీరు + తలడు = మీరదలడు.

కళలైన క్రియాపదంబుల మీది సహితం పరుషములకు గసడదవలు వస్తాయి ఉదా: రారు+కదా = రారుకదా, వత్తురు + పోదురు = వత్తురువోదురు. ఈ రూపాల్లో రారు గదా అనేది సామాన్య వ్యవహారం, వత్తురు వోదురు, అనేది పండిత కృతం, దేశిపదాలపైన పరుషాది పదాలు పరమైనపుడు గసడదవాదేశం వస్తుంది. కాని దేశీ పదాలకు సంస్కృత పరుషాది పదాలు పరమైనపుడు గసడదవలు ఆదేశంగా రావు.

**2. "తెనుగు మీది సాంస్కృతిక పరుషములకు గసడదవలు రావు "**

(బాల-సంధి = 14) ఉదా: వాడు +కంసారి = వాడుకంసారి, మీడు +చక్రపాణి = వీడు చక్రపాణి, అయది+ టంకృత = అయదిటంకృతి, అది+తద్యము = అదితథ్యము, ఇది+పధ్యము = ఇది పధ్యము.

**3. ద్వంద్వంబునం పదంపై పరుషములకు గసడదవలుగు (బాల-సంధి -15)**

ఉదా: కూర+కాయ = కూరగాయ, కాలు + సేతులు = కాలుసేతులు, టక్కు + డెక్కు = టక్కుడెక్కులు, తల్లి + తండ్రి = తల్లిదండ్రులు, ఊరు+పల్లె = ఊరువల్లెలు, ఇందులో కూరగాయలు, కాలుసేతులు, తల్లిదండ్రులు అనేవి సామాన్య జనవ్యవహారంలోని రూపాలు టక్కుడెక్కులు, ఉరువల్లెలు అనేవి పండిత వ్యవహారంలోనివి.

**4. "కొన్ని యెడల ద్వంద్వంబునంబదంబు మీది చతపలకు సదవలు గానంబడవు" (ప్రౌఢ - సంధి -6)**

ఉదా: అందచందములు.

**5. "కొన్ని యెడల దెనుఁగుమీది సాంస్కృతిక కతపలకు గదవలు గానంబడియెడి" (ప్రౌఢ. సంధి - 5 )**

ఉదా: వీరల్ + కోపించి = వీరల్గోపించిన, ఇట్లు+తపంబు = ఇట్లుదపంబు, వేయి + పణములు + వేయివణములు.

**2. సరళాదేశం :**

**"ద్రుతప్రకృతముమీది పరుషములకు సరళములగు" (బాల-సంధి-16)**

ఉదా: పూచెను+కలువలు=పూచెనుగలువలు, తోచెను + చుక్కలు = తోచెనుజుక్కలు, ఇక్కడ పరుషాలకు సరళాదేశం నిత్యంగా వస్తుంది.

**3. పుంప్వాదేశం :**

**"కర్మధారయంబున 'ము' వర్ణంబునకు పుంపులగు" (బాల -సంధి -32)**

ఉదా: సరసము+వచనము = సరసపువచనం, సరసంపువచనం,
విరసము+ మాట = విరసపుమాట, విరసంపుమాట

**4. ద్విరుక్తటకారాదేశం :**

**1. కుఱు, చిఱు, కడు, నడు, నిడు, శబ్దముల అడలకచ్చుపరంబగునపుడు ద్విరుక్తటకారంబగు" (బాల -సంధి -12)**

ఉదా: కుఱు + ఉసురు = కుట్టుసురు, చిఱు + ఎలుక = చిట్టెలుక

కడు+ ఎదుట = కట్టెదుట, నడు + ఇల్లు = నట్టిల్లు.

**2. ఆమ్రేడితంబు పరంబగునపుడు కడిదుల తొలి యచ్చుమీది వర్ణంబుకెల్ల అదంతంబగు, ద్విర్తుటకారంబగు" (బాల-సంధి- 40)**

ఉదా: కడ+కడ= కట్టకడ, ఎదుట + ఎదుట = ఎట్టయెదుట.

## 4. ఇతర సంధులు :

పడ్వాది సంధులు ప్రాతాది సంధులు మొదలైనవి ఈ వర్గీకరణలో వస్తాయి.

భాషా దృష్టితో సంధిని నిశితంగా పరిశీలిస్తే ఎన్నో ప్రత్యేక విశేషాలు కనబడుతున్నాయి. ప్రబంధ యుగానికి ముందు "తెలుగు సాహిత్య చరిత్రలో " నన్నయ యుగం, శివకవియుగం, తిక్కన, యుగం, ఎర్రనయుగం, శ్రీనాథయుగం, మొదలైన ఐదు యుగాలున్నాయి. ఈ ఐదు యుగాల్లోని భాష ఇంచుమించు ఒకే రకంగా వుంది. ప్రబందయుగం వచ్చేసరికి, తెలుగు భాషలో పెను మార్పులు వచ్చాయి అంటే ప్రాచీన నియమాల్ని, నిబంధల్ని కవులు చాలవరకు పాటించలేదు. అంచేతనే సూరి రాయుల యుగాన్ని. అంటే 16వ శతాబ్ధిని 'ఆధునికయుగం' గా పరిగణించాడు. బాలవ్యాకరణంలో ఇలా సూరి, రాయల యుగాన్ని "ఆధునిక యుగమని" అనడానికి చాల కారణాలున్నాయి. 11వ శతాబ్దంలో నన్నయ వైదిక మత ఉద్దరణ కోసం, నేను మహాభారతం రాస్తున్నాను అని నొక్కివక్కానించాడు. ఆ తర్వాత వచ్చిన కవుల, శివకవులు, శైవ సాహిత్యానికి, ప్రాముఖ్యం ఇచ్చారు. తిక్కన కవి, అయినప్పటికి ప్రముఖ రాజనీతిజ్ఞుడిలామనకు కన్పిస్తాడు. హరహరనాథతత్త్వం ప్రవేశపెట్టి రెండు మతాలు వారిని ఒక దగ్గర చేర్చి తగవులు లేకుండ సర్దుబాటు చేసిన మహానుభావుడు తిక్కన. ఎర్రన, నన్నయ, తిక్కనల మార్గాన్ని అనుసరించాడు. శ్రీనాథుడు తనముందు కవులు బాటనే పయనించాడు. ఈ 5 వందల సంవత్సారాల "తెలుగు సాహిత్య చరిత్ర" ను విమర్శనాదృష్టితో విశ్లేషించకుంటే, మతసాహిత్యానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చినట్లు కన్పడుతుంది. ఇలాంటి మత సాహిత్యానికి 'బ్రేక్' చేసి , నాయిక నాయకుల ప్రాముఖ్యం ఇచ్చి అనేక ప్రబంధాలు వచ్చాయి. ఈ దృష్టితోనే సూరి ప్రబంధయుగాన్ని "ఆధునిక యుగం" అన్నాడు. ఇది నూటికి నూరుపాళ్ళు నిజం. ప్రబంధయుగాన్ని భాషాపరంగా విమర్శన దృష్ఠితో నిశితంగా పరిశీలిస్తే ప్రబంధయుగం "ఆధునిక యుగమే".

ప్రబంధ కవులు వ్యాకరణ నియమాల్ని పూర్తిగా అనుసరించలేదు. కొత్త కొత్త వింత, వింత స్వతంత్ర్య పద ప్రయోగాలు చేశారు. రాయులు రాసిన "ఆముమాల్యద" లో క్వార్థకే కార సందులు, తత్సమాకార సంధులు, బాగా కనబడుతున్నాయి. కాసె సర్వప్ప చెప్పిన "సిద్దేశ్వర చరిత్ర" లో రకరకాల భాషాపరమైన మార్పులు, విసంధులు, వ్యావహారిక రూపాలు, అన్యదేశ్యపదాలు మాండలిక పదాలు చోటు చేసుకున్నాయి. ఈ ప్రబంధ యుగానికి ముందు తర్వాత కూడా కనబడుతున్నాయి. అరబ్బీ, పార్సీ, తమిళ, కన్నడ పదాలు ఈ ప్రబంధ యుగంలో చోటుచేసుకున్నాయి. వలపల గిలకలతో పాటు, నణలశషలు, తారుమారయ్యే ప్రయోగాలు య, వు, వూ, వొ, వో లతో ప్రారంభమయ్యే పదాలు ప్రబంద యుగంలో కనబడుతున్నాయి. ప్రాచీన వ్యాకరణ సంప్రదాయాల్ని ప్రబంధకవుల చరిత్ర పట్టించుకోలేదు. కారణం, ప్రబంధకవుల్లో ఆధునిక భావ జాలం బాగా చోటు చేసుకోవడమే ఈ భాషాపరిణామం "తెలుగు సాహిత్య చరిత్ర" లో హర్షించదగ్గవిషయం, అహ్వానించదగ్గవిషయం.

చిన్నయసూరి తన "బాలవ్యాకరణంలో" ప్రబంధకవులు ప్రయోగాల్ని, పరమ ప్రామాణికంగా తీసుకోలేదు. తన వ్యాకరణంలో ప్రబంధయుగానికి ముందుకవులు వాడిన ప్రయెగాల్ని ఎక్కువగా ఇచ్చాడు. ఇంకా చెప్పాలంటే కవిత్రయ ప్రయోగాల్ని సూరి

అధికంగా వాడాడు. ఈ కవిత్రయంలో నన్నయ ప్రయోగాల్ని మరి ఎక్కువగా వాడాడు. చిన్నయకు, నన్నయ అంటే అభిమానం. వ్యాకర్తలు "ప్రయోగశరణం వ్యాకరణం" అని అన్నారు. సూరి రాసిన బాలవ్యాకరణాల్ని బాగా విశ్లేషిస్తే మనకు అర్థమయ్యేది ఎమిటంటే, నన్నయ ప్రయోగమే చిన్నయకు శరణ్యం'' "బాల వ్యాకరణంలో అక్కడక్కడ తిక్కన ప్రయోగాల్ని అసాధువులు అని కూడ సూరి చెప్పాడు. అసలు "బాల వ్యాకరణం " తెలుగు సాహిత్యం మొత్తానికి అన్వయించడం, ఎనిమిది వందల సంవత్సరాల సంప్రదాయ సాహిత్యానికి మాత్రమే అన్వయిస్తుంది. అది కూడ మొత్తం సాహిత్యానికి కాదు.

చిన్నయ సూరి "బాలవ్యాకరణంలో" "అత్తునకుసంధి బహుళము'' (సంధి. 4) అని చెప్పాడు. ఈ సూత్రం కింద వికల్పరూపాలు, సంధి రాని రూపాలను కూడ ఉదా. గా ఇచ్చాడు.

చిన్నయ సూరి, రామయ్య, లక్ష్మమ్మ మొదలైన రూపాల్ని తన బాలవ్యాకరణంలో సాధించలేదు. ఇలాంటి శబ్దాలు తప్పనిసరిగా సంధి జరిగి తీరుతుంది. ఇందులో అనుమానమైనలేదు. నిత్య సంధుల్ని సాధించడానికి బహుజన పల్లి సీతారామాచార్యులు 'ప్రౌడవ్యాకరణంలో'' శ్రేష్టతో వాచకంబులగు నార్యాంచార్షక శబ్దంబులగుచో నన్నయచ్చుకును సంధి నిత్యము'' (సంధి-1) అని సూత్రించాడు.

సమాసగతాలైన అమ్మ, అక్క, అన్న మొదలైన శబ్దాల్లో ఒక్కొక్కపుడు. ద్విత్వం పోతుంది. ఇలాంటి శబ్దాలు ప్రబంధకవులు ప్రయోగించారు.

ఉదా: లక్ష్మమ్మ (తెనాలి రామకృష్ణుడు - పాండురంగామహాత్మ్యం -1-24)
గౌరమా (తెనాలి రామకృష్ణుడు - ఉద్భాటారాధ్య చరిత్రం -3-327)
కృష్ణమా (చరికొండ ధర్మాన్న -చిత్రభారతం -పీఠిక -19 )

చిన్నయ సూరి "బాలవ్యాకరణం'' (అత్తునకు సంధి బహుళంబుగానగు) ప్రకారం. తామర+ఆకు అని రాయాలి. అయితే 16వ శతాబ్ది ప్రబంధ సాహిత్యంలో కొన్ని చోట్లు "తామరపాకు'' అని 'పు' ఆగమంగా కనబడుతుంది.

ఉదా: తామరపాకు = తామర + ఆకు
(కృష్ణదేవరాయాలు - ఆయుక్తమాల్యద -3-82)
తామరపాకుల మీద
(పొన్నగంటి తెలగనార్యుడు - యయాతిచరిత్రం -4-9)
తామరపాకులన్ ( అద్దంకి గంగాదరకవి -తపతీ సంవారోపాఖ్యినం -3-10)

తామరకు, ఆకుపరమైనపుడు సంధిరాక యడగామం వచ్చిన రూపాలు కూడ ప్రబంధ సాహిత్యంలో కనబడుతున్నాయి.
ఉదా: తామరయాకుః (తెనాలిఅన్నయ = సుదక్షిణాపరిణమా -3-164)

తెనాలి రామకృష్ణుడు రాసిన "పాండురంగా మహాత్మ్యంలో'' "చింతయాకు'' అనే ప్రయోగం ఉంది.
చింతయాకంతైనన్ ః (తెనాలి రామకృష్ణుడు - పాండురంగమహాత్మ్యం -4-225)

బాలవ్యాకరణంలో సంధిపరిచ్ఛేదం నాలుగో సూత్రంలో వృత్తి వాక్యంలో "బహుళ గ్రహణం చేత స్త్రీవాచక తత్సమ సంబోధానాంతములకు సంధిలేదు''. అని సూరి చెప్పాడు. అయితే 16వ శతాబ్దంలో ప్రబంధాల్లో స్త్రీవాచక, తత్సమ, సంబోధానాంతాలకు సంధి కన్పిస్తుంది.

**1. స్త్రీవాచకాలపై సంధి రావడం :**

ఉదా: కొమ్మ+అంచున్ = కొమ్మంచున్
(రామరాజ భూషణుడు - వసు చరిత్ర -6-65)

చింతలమ్మ + అను = చింతమ్మను.

(తాళ్ళపాక చినతిరువేంగళానాధుడు - అన్నమాచార్యచరిత్ర -పు-6)

భద్రాంగన + అపుడు = భద్రాంగనపుడు (పచ్చకప్పరపుతిరువేగాళరాజు - చొక్కనాధ చరిత్ర -224)

**2. తత్సమ పదాలపై సంధిరావడం :**

ఉదా: చేష్ట+ఉడిగె = చేష్టుడిగె (కృష్ణదేవరాయులు - ఆముక్తమాల్యద -4-118)
చండవర్మ+అనువాడు = చండవర్మనువాడు (కొసెనర్వప్ప-సిద్దేశ్వర చరిత్ర -29)
దూత + అని = దూతని (సంకుసాల నృషింహకవి - కవికర్ణరసాయనం -2-128)

**3. సంబోధనాంతాలపై సంధి రావడం :**

ఉదా: చలమేలమ్మ+ అని = చలమేలమ్మని (రామరాజభూషనుడు - వసుచరిత్ర - 6-80)
అయ్యమ్మంచు (తెనాలి రామకృష్ణుడు - ఘటికాచలమహాత్మ్యం -2.24)
పాతుకులారని (శ్రీకృష్ణదేవరాయులు - ఆముక్తమాల్యద -7-13)

చిన్నయసూరి "బాలవ్యాకరణం" లో ఇకార సందులు గూర్చి చెప్తూ "క్వార్థంబైన యిత్తునకు సంధిలేదు" (సంధి-8) అని చెప్పాడు. అయితే ప్రబంధ కవులు సంధి నియమాల్ని పాటించలేదు. ప్రబంధ సాహిత్యంలో క్వార్థక 'ఇ'కారంపై సంధి చేయడం రెండు విధాలుగా కనబడుతుంది.

1. -'ఇ కారంపై 'ఇ-కారం వచ్చిన చోట్ల సంధి చేయడం ఒక విధానం

2.-'ఇ -కారంపై ఇతర అచ్చులు చేరేటప్పుడు సంధి చేయడం రెండో విధానం. రెండు ఇకార సంధుల్లో మొదటి విధానాన్ని కొంతమంది పండితులు ఆమోదించారు.

'ఇ- ప్రత్యయాంత వ్యయంబునకు సంధిజూపట్టెడి" (సంధి -2) అని బహుజన పల్లివారి "ప్రౌడవ్యాకరణంలో చెప్పాడు. ఉదా: గా అందిమ్మను, వెఱచిట్లంబుది, చెట్టువట్టిపుడు, మొదలైన ప్రయోగాలు ఇచ్చాడు.

ప్రబంధ సాహిత్యంలో పైన చెప్పిన రెండు రకాల సంధులు కన్పిస్తాయి.

**1.'ఇ'కారానికి 'ఇ'కారం పరమైనపుడు సంధి వచ్చేరూపాలు.**

ఉదా: కదలి+ఇటు = కదిలిటు (పచ్చికప్పురపు నృసింహకవి-చొక్కనాధ చరిత్ర -113)
ఎగసి +ఇలు = ఎగసిల (సంకుసాల నృసింహకవి - కవికర్ణరసాయనం -2-81)
సేవించీశ్వర (తెనాలి రామకృష్ణుడు - ఉద్భాటారాద్య చరిత్ర 3-315)

## 2. క్వార్థకేకారానికి ఇతర అచ్చులు పరమైనపుడు సంధి జరిగే రూపాలు.

ఉదా: మండి + ఆడగ = మండాడగ (పొన్నగంటి తెలగన - యయాతి చరిత్ర 3-16)
చెప్పి+అంప = చెప్పంప (తరిగొండ ధర్మన్నా - చిత్ర భారతం 6-79)
దూరి+ అటు బోవ = దూరటుబోవ (కాసెసర్వప్ప - సద్దేశ్వర చరిత్ర -57)
కూడి + ఆడు = కూడాడు ( తెనాలి రామకృష్ణుడు - పాండురంగమహాత్యం -2-95)

బాలవ్యాకరణంలో 'కుఱు' చిఱు, కడు, నడు, నిడు, శబ్దములు 'అడల' కచ్చు పరంబుగునపుడు ద్విర్తుటకారంబగు" అని చెప్పాడు. సూరి, దీనని ఉదాహరణంగా

చిఱు + ఎలుక = చిట్టెలుక అని విభజించాడు. బహుజన పల్లి సీతారామా చార్యులు "ప్రౌడవ్యాకరణం" లో ఈ సూత్రాన్ని సవరిస్తు "చిట్టడవిజిట్టి" (సంధి-4) అని సూత్రం చెప్పాడు. ప్రౌడ వ్యాకర్త "చిఱు" శబ్దం కాదు "చిట్టి" శబ్దమే అని చూపించాడు. అంతేకాక వీటికి సంధినిత్యం అని కూడా చెప్పాడు.

16వ శతాబ్దంలో ప్రబందాల్లో చిట్టుములు, చిట్టుట, చిట్టుట, లాంటి పదాలు కన్పిస్తాయి.

ఉదా: చిట్టంటు (పింగళి సూరన -కళాపుర్ణోదయం -7-155)
చిట్టముదంబు (ధూర్జటి-శ్రీకాళాహస్త్రీమహాత్మ్యం -3-27)
చిట్టుములు (అల్లసానిపెద్దన -మనుచరిత్ర -3-120)

'చిట్టి' శబ్దానికి హల్లుపరమైతే ద్విత్వానికి లోపం కన్పిస్తుంది. ద్విత్వం లోపించిన రూపాలే ఎక్కువగా కనబడుతున్నాయి.

### 1. ద్విత్వ సహిత రూపాలు :

ఉదా: చిట్టి బొట్టు ధరించి (తెనాలి రాముడు -పాండురంగమహాత్మ్యం -3-74)

### 2. ద్విత్వ రహిత రూపాలు :

ఉదా: చిటిపోటి (తెనాలి అన్నయ -సుదక్షిణ పరిణయం -3-19)
చిటిబొట్టు (మాదయగారి మల్లన -రాజశేఖర చరిత్ర -2.144)
చిటితాళములు (శ్రీకృష్ణదేవరాయలు -ఆముక్తమాల్యద -6-6)

చిన్నయ సూరి "ప్రథమ మీది పరుషములకు గసడదవలు బహుళముగా నగు" (సంధి-13) అని చెప్పాడు ప్రబంధ సాహిత్యంలో అక్కడక్కడ గసడదవలు మారుగా ప్రథమం మీది సరళాదేశం రావడం ఉంది.

ఉదా: ప్రజల్ + పొగడ = ప్రజల్పొగడ (కందుకూరి రుద్ర కవి - నిరంకుశోపాఖ్యానం -4.48)
పున్తుతుల్ జేసి (పచ్చకప్పరపుతిరువేగళరాజు-చొక్కనాధచరిత్ర -287)

బహుజనపల్లివారి ప్రౌడవ్యాకరణ ప్రకారం కొన్ని చోట్ల ద్వంద్వ సమాసంలో "పదం మీది చతపలకు, సదవలురావు" కొన్ని యెడల ద్వంబునం బదం మీది చతపలకు సదవలు గానంబడవు" -(ప్రౌడ -సంధి. 6)

ఉదా: దవ్వు చేరువల (అల్లసాని పెద్దన -మన చరిత్ర -4-115)
రాకపోకలు (తెనాలి రామలింగడు-పాండురంగ మహాత్మ్యత -3.40)
ఊరుపల్లె (ధూర్జటి-శ్రీకాళహస్తీమహత్మ్యం -4-66)

కందుకూరి రుద్రకవిరాసిన "నిరంకుశోపాఖ్యనం" లో ద్వంద్వ సమాసంలో పదం మీది 'స'కారానికి మారుగా సరళాదేశం కన్పిస్తుంది ఉదా: అక్కజెల్లెండ్రు (2-28)

చిన్నయసూరి "కర్మధారయంబులందుత్తునకు కచ్చుపరంబగునపుడు టుగాగమంబగు" (సంధి -28) అని చెప్పాడు. 16వ శతాబ్ది ప్రబంధాల్లో 'టు' గాగమం రాని రూపాలు కూడ కన్పిస్తున్నాయి.

ఉదా: సమీప పూరనె (శ్రీకృష్ణదేవరాయులు-ఆముక్తమాల్యద -6-82)
పట్ట పేనుగు (పిగళిసూరన - కళాపూర్ణోదయం -8-31)
పట్ట పేనుంగు (ముక్కు తిమ్మన -పారిజాతపాహరణం 3-38)
గారవల్లుని (మాదయగారి మల్లన -రాజశేఖర చరిత్ర 3-168)

బాల వ్యాకర్త కర్మ ధారయంబులందు 'ము' వర్ణకంబునకు బుంపులగు" అని చెప్పాడు. ప్రబంధ సాహిత్యంలో కర్మధారయంలో 'ము' వర్ణానికి 'పుంపు' లురాని రూపాలున్నాయి.

ఉదా: పట్టపేనుంగు (తెనాలి (రామకృష్ణుడు) అన్నయ - సుదక్షిణ పరిణయం -5 -110)
మదమేనుగు (కాసెసర్వప్ప-సిద్దేశ్వరచరిత్ర-34)

ఇక్కడ 'పు' ఆగమమూ 'టు' ఆగమమూ రెండు రాలేదూ. ప్రబంధకవులు స్వేచ్ఛగా పదాల్ని ప్రయోగించారని అనడానికి ఇది ప్రబంధల నిదర్శనం. సూరి తను "షష్ఠి సమాసంబునందుకారబుకారంబుల కచ్చు పరంబగునపుడు నుగాగమంబగను (సంధి-34) అని చెప్పాడు. అయితే ప్రబంధసాహిత్యంలోను 'ను' గాగమం రాని రూపాలు కూడ కన్పిస్తాయి.

బహుజనపల్లివారు 'ప్రౌడవ్యాకరణంలో' 'ను-గాగమానికి లోపం కలుగుతుందని చెప్పి, కళాపూర్ణోదయం, పాండురంగమహత్మ్యం, నుండి మాత్రమే ఉదా. లు ఇచ్చారు. ఇతర ప్రబంధాల్లో కూడా ఇలాంటి రూపాలు కన్పిస్తున్నాయి.

ఉదా: రాజండన్ (పొన్నగంటి తెలగన- యయాతి చరిత్ర . 2-27)
గట్టురాజల్లుడు (అయ్యలరాజరామభద్రుడు-రామాభ్యుదయం-పీఠిక-43)
సోమదేవరాజవులు (కాసెసర్వప్ప - సిద్దేశ్వర చరిత్ర -31)

'బాలవ్యాకరణ' కర్త "ఉదంతమగు తద్దర్మర్థ విశేషణంబున కచ్చు పరంబగునపుడు నుగాగమంబగు" (సంధి-33) అని అన్నాడు. ఉదంత తద్దర్మార్థ విశేషణానికి అచ్చుపరమైతే 'ను-గాగమం' రాని రూపాలు కూడ ఉన్నాయి.

ఉదా: నిగుడంబుజము (తెనాలి రామలింగడు- ఘటికాచలమహాత్మ్యం -2-69)
చిదమృతం (ధూర్జటి- శ్రీకాళాహస్తీ మహాత్మ్య-2-135)

'ఉదంత తద్దర్మార్థ విశేషణంబు అచ్చు పరమైనపుడు కాక, హల్లు పరమైనపుడు కూడా 'ను'-గాగమం కన్పిస్తుంది. ప్రబంధ సాహిత్యంలో.

ఉదా: ఊరుంగాయలున్ (శ్రీకృష్ణదేవరాయలు- ఆముక్తమాల్యద-1-82)
మించుంబ్రాయవు (అల్లసానిపెద్దన-మనుచరిత్ర -6-77)
అమరుందుమ్మచాలు ( రామరాజభూషుడు -వసుచరిత్ర-2-72)
పోలుందెలనాకున్ (తెనాలి రామలింగడు - పాండురంగమహాత్మ్యం -1-26)

చిన్నయసూరి బాలవ్యాకరణ సూత్రాన్ని లక్షణాల్ని చూపే సందర్భాల్లో ప్రయోగాలను ప్రమాణాలుగా చూపించాడు. అయితే ఉదా. లు ఏ ప్రబంధాల్లో ఉన్నయో, ఎక్కడున్నయో, కవి ఎవరో, సూరి ఇవ్వలేదు. ఉదా.లు ఇవ్వడం వరకు మాత్రమే దృష్టిపెట్టుకున్నాడు కాని. ఏ ప్రబందాల్లో వున్నాయో చెప్పలేదు. అందువల్ల 'బాలవ్యాకరణం'లోని ప్రయోగాలు ఏ గ్రంథం ఆధారంగా ఇచ్చాడో చెప్పడం చాల కష్టం.

ఉదా: గతానుగతికోలొకో (పెంగళి సూరన - కళాపూర్ణోదయం -7-110)
దుర్బలస్య బలం రాజాయనవినే (పెద్దన -మను చరిత్ర -4-74)
పేరురము (తరిగోండ ధర్మన్న - చిత్ర భారతం. 4- 56 )
పేరురంబున (తెనాలి రామకృష్ణుడు - ఉద్భటరద్య చరి. 2- 121)
ఇట్టింకులింక (శ్రీకృష్ణదేవరాయలు - ఆముక్తమాల్యద -4-43)
తుత్తుమురాడివచ్చు (మల్లన-రాజశేఖర చరిత్ర 2-39)
తుత్తుమురుగ (ధూర్జటి-శ్రీకాళాహస్తీశ్వర మహాత్మ్యం 2-130)

పై భాషా విశేషాల్ని బాగా పరిశీలిస్తే ప్రబంధకవులు వ్యాకరణ నియమాల్ని. సడలించిన స్వేచ్ఛగా, స్వతంత్ర్యంగా అనేక కొత్త ప్రయోగాలు ప్రవేశపెట్టారని చెప్పక తప్పదు. భాషకు మార్పు అనేది సహజలక్షణం. ప్రపంచంలో మార్పుకాని భాషంటూ ఏది లేదు. తెలుగు సాహిత్యంలో కాలాను గుణంగా భాషా పరిణమం చోటు చేసుకుంది. ఈ పరిణామం "ప్రబందసాహిత్యం" లో మరి ఎక్కువ కన్పిస్తుంది. పండితలోకం, వ్యాకర్తలు, ఈ విషయాన్ని గమనించాలి.

**ఆధునిక యుగంలో సంధి :**

చిన్నయాసూరి చెప్పిన సంధినియమాలకు భిన్నమైన రూపాలు ఆధునిక కావ్యాల్లో కూడ బాగా కన్పిస్తున్నాయి.
ఉదా: చొక్కనమిండ్లు- కట్టావరదరాజు రామయణం

పనసాకు పందిరి
వెండుంగరం
తనిచ్చ హంసవింశతి
దానిల్ల

అనవలసంటి, గారెరుగవ,-విజయవిలాసం, అనర్ఘరాఘవం

ఈ క్రింది పదాల్లో జరిగిన పదమధ్య సంధి విశేషంగా కన్పిస్తుంది.
రెన్నాళ్ళుతిరుమ
బంట్రోతు కట్టావరదరాజురామాయణం, తెప్పరిల్లి-ఉత్తర రామయణం

ఆధునిక తెలుగులో సంధికార్యాలు జరిగేటప్పుడు స్వరలోపము, దాని ఫలితంగా దగ్గరగి వచ్చిన వ్యంజనాల్లో సమీకరణాది మార్పులు జరుగుతాయి.

సర్వాదాది ప్రత్యయం పరమైనపుడు సంధికి వికల్పతలేదు.
ఉదా: మూర+ఎడు = మూరెడు
వచ్చింది+అ = వచ్చిందా

దగ్గరగా వచ్చిన రెండు అచ్చుల్లో పూర్వాచ్చులు లోపిస్తుంది.

ఉదా: అమశ+ఎదురు = అమశెదురు

వారు +ఉన్నారు = వారున్నారు.

దీర్ఘస్వర్యాతరూపాలు తాలవ్యాచ్చులు పరమైతే 'య' ఆగమం ఒష్ఠ్యాచ్చులు పరమైతే 'వ' ఆగమం వస్తాయి.

ఉదా: మాయిల్లు = మా+ఇల్లు, మా+ఊరు = మావూరు.

పుర్వవ్యంజనం మూర్తన్యమై పరవ్యంజనం దంతమూలీయమైనపుడు మద్యస్వరంలోపిస్తుంది.

ఉదా: మూట+లో = మూట్లో, వాడి+ని = వాణ్ని,

రెండు సమవ్యంజనాలు మద్య సమీకరణం జరుగుతుంది.

ఉదా:చేప+పిల్ల = చేప్పిల్లు, పిరికిగ్గుండే = పిరికి+గుండె.

నలలు మూర్ధన్య వర్ణ సంయోగంలో మూర్ధన్యవర్ణాలుగా మారుతాయి.

ఉదా: వేడి+నీళ్ళు = వేన్నీళ్లు

పూర్వవ్యంజనం 'ల- 'న' ల్లో ఒకటైన పరవ్యంజన దంత్యం దంతమూలీయ, తాలవ్యమూర్ధన్య వర్ణాల్లో ఒకటైనపుడు మద్యస్వరం

ఉదా : కాలి+తో = కాల్తో, నూనె+తో = నూన్తో

తల+నూనె = తల్నునె, మన + లో = మన్లో

ద్వికర్తువంజనంతో ఇంకో వ్యంజనం ముందు అద్విరుక్తమౌతుంది. బహువచనాది ప్రక్రియల్లో స్వరలోపం వల్ల ఈ రకంగా ఏర్పడటం జరుగుతుంది. ఉదా: చెట్+లు = చెట్లు

ఆధునిక, ప్రామాణికాంధ్ర వ్యాకరణంలో వజ్ఝల మేకటేశ్వర్లుగారు "వ్యావహారిక భాషావ్యాకరణం"లో వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు "తెలుగు వాక్యం" లో ఆచార్య చేకూరి రామారావు ఆధునిక యుగంలో సంధి జరిగే అనేక తీరుల్ని గూర్చి విపులంగా వివరంగా విశ్లేషాణాత్మకంగా తెలియాజేసారు.

## 3. ద్రావిడ భాషల్లో సంధి :

ద్రావిడ భాషల్లో పరరూప సంధివుంది. అర్య భాషల్లో సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి, యణదేశ మొదలైన సంధులున్నాయి. ఈ సంధులు ద్రావిడ భాషల్లో లేవు. 'య' డాగమ సంధి ద్రావిడ భాషలో ఉంది. 'య' డాగమసంధి ఆర్యభాషల్లోలేదు. ద్రావిడ భాషల్లో సంధి జరిగేటప్పుడు 'య' కార 'వ' కారలు ఆగమాలుగా వస్తాయన్నీ విషయం మనం గుర్తుంచుకోవాలి. విసంధి ద్రావిడ భాషల లక్షణం కాదు.

## ద్రావిడ భాషల్లో సంధి సాధరణంగా పరరూప సంధి

తెలుగు : ఉదా: వాడు+ఎక్కడ = వాడెక్కడ

తమిళం : ఉదా: ఆమ్బు+అదు = అమ్బదు, ఆదు + ఎన్న = ఆదెన్న

వాగ+ఎన = వాగెన

కన్నడం: ఉదా: మాతు+అమ్ = మాతమ్, మాతిన+ఒళ్ = మాతినొళ్

క్రమదె+ఆము = క్రమదాయు - ద్రావిడాది భాషల్లో రెండు అచ్చుల మధ్య జరిగే సంధి ఇది. సంస్కృత భాషల్లో స్వర, హల్సంధులు రెండూ వున్నాయి.

## 1 స్వరసంధులు :

సవర్ణదీర్ఘసంధి : ఉదా: కవి+ఇంద్రుడు = కవీంద్రుడు
గుణసంధి : ఉదా: చంద్ర +ఉదయం = చంద్రోదయం
వృద్ధి సంధి : ఉదా: ఏక + ఏక = ఏకైక
యణదేశసంధి : ఉదా: అతి+ ఆశ్చర్య = అత్యాశ్చర్యం
అయవాయవాదేశసంది : ఉదా: నై+అకః = నాయకః

## 2 హల్సంధులు :

అనునాసికం సంధి : ఉదా: వాక్ + మయ = వాఙ్మయ
వర్గసంధి : ఉదా: తపః + సాధనం = తపస్సాధనం.
శ్చుత్వసంధి : ఉదా: సత్ + చరిత్ర = సచ్చరిత్ర
జశ్త్వసంధి : వాక్ + అదిపతి = వాగదిపతి.

సంస్కృత భాషలో వున్న సవర్ణదీర్ఘ గుణ, వృద్ధి, యణాదేశ మొదలైన సంధులు ద్రావిడ భాషల్లో లేవు. అయితే సంస్కృత భాషనుంచి అనేక పదాలు తెలుగు, కన్నడ మళయాళ భాషల్లో ప్రవేశించాయి. ఇలా సంస్కృత పదజాలం ద్రావిడ భాషల్లో రావడానికి అనేక కారణాలున్నాయి. ద్రావిడ భాషల్లో సంస్కృత భాషల్లో సంస్కృత భాషల కలయికతో సంస్కృత భాషలోని సంధి విధానామే ఈ భాషల్లో కూడ చోటు చేసుకుంది. సంస్కృత భాషలోని సంధుల్ని ఈ భాషల్లో కూడ చెప్పుకొవలసిన అవసరం తప్పనిసరిగా ఏర్పడింది. అయితే తమిళ భాషలో పైన చెప్పన సవర్ణదీర్ఘసంధి, గుణ, వృద్ధి, యణాదేశాది సంధులు లేవు. ద్రావిడ భాషల్లో ప్రధాన భాషలైన తెలుగు, కన్నడం, మళయాళం, భాషల్లో సంస్కృత సంధులు ఉండాడానికి కారణం ఆయా భాషల వ్యాకర్తలు తమ తమ వ్యాకరణాలని, సంస్కృత వ్యాకరణ నియమాల్ని, పద్దతాల్ని, సూత్రాల్ని తు.చ. తప్పకుండా అనుసరించారు. ఆచారించారు. అయితే తమిళ భాషలో సంస్కృత భాషలు సంధులు లేకపోవడానికి కారణం ఉంది. తమిళ భాషలో మొట్టమొదటి వ్యాకరణం "తొల్కాప్పియం" ఈ వ్యాకరణానికి మూలం"ఇంద్రావ్యాకరణం" ఈ వ్యాకరణంలో తమిళవ్యాకర్తలు సంస్కృత వ్యాకర్తాల్ని అనుసరించలేదు. వ్యాకరణ విషయంలోనే కాక ప్రతీ విషయంలో కూడ ఇతర ద్రావిడ భాషల వారికంటే తమిళులు స్వంతంగా అలోచిస్తారనే దానికి ఇది ప్రబల ఉదాహరణ.

దక్షిణ భాషలైన ద్రావిడ భాషలన్నింటికి వున్నా వ్యాకరణాల్లో చాల ప్రాచీన మైంది (తెలుగు) తమిళభాషలోని 'తొల్కాప్పియం' ఈ వ్యాకరణాన్ని రాసినవాడు 'తొల్కాప్పియనార్'. ఇతరని కాల నిర్ణయంలో భాషావేత్తల్లో భిన్నాభిప్రాయాలు చోటు చేసుకున్నాయి. తెలుగు భాషల్లో మొట్ట మొదటి వ్యాకరణం "ఆంధ్రశబ్ద చింతామణి" ఈ వ్యాకరణ కర్త విషయంలో కూడా భాషా వేత్తలు - అభిప్రాయ భేదాలు చోటు చేసుకున్నాయి. కన్నడ భాషలో మొదటి వ్యాకరణం నాగవర్మరాసిన "కర్ణాటక భూషణం" "మళయాళం" లీలాతిలకం" తెలుగు, మళయాళ, కన్నడ భాషల్లో , వచ్చిన మొదటి వ్యాకరణాలు సంస్కృత వైయాకరణులు పద్ధతుల్లో జరిగింది. "తొల్కాప్పియం" లో సంస్కృత భాషా ప్రభావం లేదు. పాణిని ప్రభావం అంతకన్నా లేదు తమిళం ప్రత్యేకత ఇది.

తొల్కాప్పియంలో 1600 సూత్రాలు మూడు అధికారాల్లో వచ్చాయి. 1- ఎళుత్తీదాకారం(వర్ణాదిక్యం) 2. చొల్లదికారం (పదాధికారం) 3. పోరుళదికారం(అర్థాధికారం) ఎళుత్తధికారములో 480 సూత్రాలు తొమ్మిది విభాగాల్లో వున్నాయి. మొదటి రెండు విభాగాల్లో తమిళ ధ్వనులు, వాటి ఉచ్చారణ విధానం పదంలో వివిధ స్థానాల్లో ధ్వనులు ఉండటం లోని నియమాలు వున్నాయి. చివరి ఆరు భాగాలు సంధి గూర్చి వర్ణించ బడింది. చోల్లధికారంలో 460 సూత్రాలు తొమ్మిది విభాగాల్లో ఉన్నాయి. వాటిని మొదటి నాలిగింటిలో వాక్యనిర్మాణం, చివర అయిదింటిలో పదనిర్మాణం చోటు చేసుకున్నాయి. 'పోరులధికారం' అలంకారశాస్త్రం, ఛందస్సు, మొదలైన వాటికి సంబంధించింది భాషావేత్తలు "తొల్కాప్పియం". లో పద నిర్మాణం కన్నా వాక్యా నిర్మాణానికి ఎక్కవ ప్రాధాన్యం ఇవ్వబడిందని అభిప్రాయపడ్డారు.

తెలుగు భాషలో 'అ- కారానికి అచ్చు పరమైనపుడు సంధి జరగనిచో 'య'డాగమం వస్తుంది.

తెలుగు : 1. సంధి జరిగేటప్పుడు వచ్చే రూపాలు.

ఉదా: రాముడు+ అతడు = రాముడతడు

మనము+ ఉంటివి = మనముంటివి

## 2. సంధి జరిగనపుడు వచ్చే రూపాలు

ఉదా: మా + అమ్మ = మా +య్ + అమ్మ = మాయమ్మ

మీ+ఇల్లు = మీ + య్+ఇల్లు = మీ యిల్లు

మీా+ఊరు = మీ +య్+ఊరు = మీయూరు.

తెలుగు భాషల్లో స్వర సంధులు, హల్సందులు, సమాస సంధులు మొదలైనవి అనేకం చోటు చేసుకున్నాయి.

## 1. స్వర సంధులు :

తెలుగు భాషలో పదాలన్నీ చాలా వరకు అజంతాలు, కాబట్టి స్వరసంధికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడింది.

ఉదా : మేన+అత్త = మేనత్త, మేనయత్త

మఱి+ఏమి = మరిఏమి, మఱియేమి

## 2. హల్సంధులు :

ఉదా: వాడు + కొట్టె = వాడుగొట్టె

పూసెను+కలువలు = పుసెన్గులువలు

పూచెంగలువలు ద్రుతసంధి

పూచెఁగలువలు

## 3. సమాస సంధులు :

ఉదా: తేనె+ఈగ = తేనెటీగ (ట్ = ఆగమం వియ్యము + ఆలు = వియ్యపురాలు (పు. ఆదేశం, రుక్. ఆగమం)

తెలుగు భాషలోని ఇతర ద్రావిడ భాషల్లోను వి సంధి రూపాలుండవు.

తెలుగు భాషలో వలె తమిళ, కన్నడ, భాషల్లో 'అ-కారానికి అచ్చు పరమైనపుడు సంధి జరగనిచో 'య'డాగమమేకాక 'వ' ఆగమంగా కూడా వస్తుంది. తమిళం, కన్నడం, భాషల్లో 'వ' ఆగమం రావడం ప్రత్యేకం.

తమిళం : 1. సంధి జరిగేటపుడు వచ్చేరూపాలు

ఉదా: అదు+ఎన్న = అదెన్న

అమ్బు+అదు = అమ్బుదు

**2. సంధి జరగనపుడు వచ్చే రూపాలు :**

ఉదా: కరి+యన్ = కరియన్

చే+ఆగమ్ = చేయగమ్

అ+యాళ్ = అవ్యాళ్

అ+ఆడై = అవ్వాడై

అ+ఇలై = అవ్ఇలై

మక+ఇన్+కై = మకవ్ఇన్ కై

చే+ఎటి = చేవెటి

పలా+ఇన్ = పలావిన్

కన్నడం : 1. సంధిజరిగేటప్పుడు వచ్చే రూపాలు

ఉదా: మాతు + అమ్ = మాతమ్

క్రమదె + అము = క్రముదాము

2. సంధి జరగనపుడు వచ్చే రూపాలు

ఉదా: కవి+అర్ = కవియార్

మర+ఇల్లు = మరవిల్లు

ఆ+వద్ద = అయిద్ద

ద్రావిడ భాషల్లో సంధి లేని చోట య,వ లు ప్రకృతి భావ నివార్థమైవస్తాయి. ద్రావిడ భాషల్లో అచ్చుల్లో పరస్పర ఆకర్షణ లేదా, సమస్వరత ఎక్కువగా కన్పిస్తుంది.

ఉదా: హరి+కి = హరికి

ములికి + లు = ములుకులు

**మళయాళం :**

మళయాళ భాషలో అత్వానికీ ఇత్వానికీ రెండింటికీ 'వ' కారం వస్తుంది. దానికి ద్విత్వం. వైకల్పికం, సంధిలేని చోట 'ఉ' త్వానికి పరమందు 'ర' కారం మిగిలిన చోట్ల 'య' కారం వస్తుంది.

1. -'య' కార రూపాలు ఉదా: ఆ+ఎడె = ఆయెడె

సతి+ ఇవళ్ = సతియివళ్

2. -'వ' కారరూపాలు ఉదా: ఆ + ఉదకం = ఆవుదకం

కుడు+ఉదు = కుడువుదు

పూ+ఇల్లదు = పూవిల్లద

పితృ+ఇవం = పితృవివం.

ద్రావిడ భాషల్లో పూర్వ పదాంత్యస్వరం పరపదాది స్వరానికి సన్నిహితమై వుండగా, నామారూఢికి హానికాని అర్థానికి భంగం గాని కలగకుండా వుండే పూర్వస్వరం లోపించి, పరస్వరం ఏకాదేశం అవుతుంది. అంటే పరస్పర పూర్వ హల్లుతో కలియడమో, లేదా రెండు స్వరాల మధ్య ఉచ్చారణ సౌలభ్యం కోసం ఒక అక్షరం, ఆగమం కావడం జరుగుతుంది. ఇలా ప్రధానంగా సంధి కార్యం ద్రావిడ భాషల్లో కన్పిస్తుంది.

పూర్వస్వరం లోపించి వెనుకటి హల్లుముందు స్వరంతో కలసినా కొత్త హల్లు మరల వచ్చి అది ముందు స్వరంతో చేరినా ఒక హల్లు తర్వాతా అచ్చుతో కలవడమే ఇక్కడ సంధి కార్యం.

వర్ణ సమీకరణాది సంధికార్యాలు మరికొన్నివున్నపుడు ఈ సందర్భంలో సంస్కృత భాషలోని సంధికీ తెలుగు భాషలోని సంధీకి గల భేదాన్ని గూర్చి మళ్ళీమళ్ళీ ఇక్కడ తెలుసుకోవడం మంచిది. సంస్కృతంలోని ఏకాదేశ సంధి (అయితే) అంటే పూర్వ పరస్వరాలు రెండు లోపించి వానికి బదులుగా ఆ రెండు కంటే భిన్నమైన ఏకాక్షరం రావడం.

**"అవర్ణాదచి పరేపూపరయో రేకోగుణః ఆదేశః స్యాత్ "**

ఉదా: గంగా + ఉదకం = గంగోదకం

ఇక్కడ 'అ- కారానికి 'ఉ' కారం పరమైనపుడు 'గంగుదకం' అని కానీ, 'గంగయుదకం'' అని కానీ "గంగవుదకం' అని కానీ, రాక పూర్వ పరస్థానీయూలైన 'అ-కార 'ఉ' కారాలు రెండూ లోపించి వాటి స్థానంలో 'ఓ' కారం వచ్చింది.

ఇదే విధంగా గచ్ఛ+ఇత్ = గచ్ఛేత్ అని 'అ-' కార 'ఇ' కారాలస్థానంలో 'ఏ' కారం వచ్చింది. కానీ గచ్చిత్, గచ్ఛయిత్, అని కాలేదు.

ఈ విషయంలో అంటే ఏకాదేశ సంధి విషయంలో ద్రావిడ భాషల్లోని విధానానికి సంస్కృత భాషలోని విధానానికి ఏలాంటి సంబంధంలేదు.

ద్రావిడ భాషల్లో పూర్వ స్వరాలు లోపించి పరస్వరం ఏకాదేశం వచ్చినా, పూర్వ పరస్వరాలు రెండు లోపించి, ఆ రెండింటికి భిన్నమైన అచ్చు రెండు స్థానాలనూ అక్రమించడం వీటిలో కన్పించదు.

సంస్కృతంలోని పరరూపసంధి తెలుగులో కన్పిస్తున్నాప్పటికి తక్కిన విషయాలు అంటే 'య- డాగమ గుణ సంధ్యాదుల్లో చాల వత్యాసం వుంది.

తెలుగు భాషలోని సంధికీ, తమిళం, కన్నడం, మళయాళం, భాషల్లోని ఇతర ద్రావిడా భాషల్లోని సంధీకి నియమితమైన సబంధం ఉంది. నిశితంగా పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లమవుతుంది.

తమిళ, కన్నడ భాషల్లో అంత్యహల్లుల ద్విత్వం వుంది. తెలుగు అజంత భాషగా మారడం వల్ల ఇలాంటి దానికి అవకాశం లేదుకాని అనేక స్థలాల్లో ప్రాచీనంగా నిలిచివుంది.

తెలుగు : ఉదా: కణ్ + అఖగు = కణ్ణఖగు (కంటిసోగసు)

తమిళం : ఉదా: పెణ్ + అంతె = పెణ్ణంతె (స్త్రీవలె)

కన్నడం : ఉదా: అన్ + ఇష్టసఖి = అన్నిష్టసఖి

తటిత్ + ఉ = తటిత్తు

ప్రకృతి భావనివారణం అన్ని భాషలోని వుంది కాని తెలుగు భాషలో అది పరిపూర్ణం. య,వ,న,లు అన్ని భాషల్లోను, ఆగమాలుగా వచ్చి చేరుతాయి. అయితే తెలుగు భాషలో 'య-' న ' నిలిచాయి. 'వ' కారం జనవహారంలో నిలిచింది.

ద్రావిడ భాషల్లో పదాంతంలోని అ, ఇ, ఉ, ఏ లు లోపించి పరరూప సంధి జరగడం క్వాచిత్కంగా వుంది.-ఈ విధానం తెలుగు భాషలోనే పరిపూర్ణమై మిక్కిలి వ్యాప్తి చెందింది.

తెలుగు : ఉదా: మాతు + అమ్ = మాతమ్ (మాటను)
మాతిన + బళ్ = మాతినోళ్ (మాటలో)

తమిళం : ఉదా: వాఖగ+ఎన్ = వాకగెన (బ్రతుకుగా మతమనన్)

కన్నడం : ఉదా: అమ్ము+అదు = అమ్మదు (అది అమ్మ)
అదు+ ఎన్న = అదెన్నా ( అదేమి)

ద్రావిడ భాషల్లో పదాంత్యవర్ణం పరపదాది వర్ణంతో కలియడమే సంధి. అవుతుంది. సంధి కార్యాల్లో తమిళ, కన్నడ భాషల అంత్యహల్ ద్విత్వం. ప్రకృతి భావం. అనేవి విశేషాలు. తెలుగు వైయాకరణులు అంత్యహల్ ద్విత్వంను ప్రత్యేక విధిగా చెప్పుకున్నా పదాహతిన్ +ఎగసి = పదాహతిన్నెగసి, సర్వమున్ + అతని= సరమున్నతిని, అనేవి ఇలాంటి కవి ప్రయోగాల్లో అంత్యహల్ ద్విత్వం కన్పిస్తూనే ఉంది. ఇలాంటి స్థలాల్లో ద్విత్వం. 'న' కారం కలగడానికి కారణం తొలి పదాంతంలో చేరిన ఒక సముచ్చయ 'ను' కారమే కానీ వేరుకాదని కొందరు పండితులు అభిప్రాయపడ్డారు.

సంస్కృత భాషల్లో కూడ హ్రస్వపూర్వకమైన పదాంతానునాసికం అచ్చుపరమైనపుడు ద్విత్వాన్ని పొందుతుంది.

ఉదా : ప్రత్యఙ్ + ఆత్మా = ప్రత్యఙ్ఙాత్మా
సన్ + అచ్యుతః = సన్నచ్యుతః
సుగన్ +ఈశం = సుగణ్ణీశః

తమిళ భాషలో కూడ ఇలాంటి మార్పులు కన్పిస్తుంది.

ఉదా : కణ్ + ఆశై = కణ్ణాశై
ఎన్ + ఆశై = ఎన్నాశై
కల్ + అణువు = కల్లణవు
మెయ్ + ఆశై = మెయ్యాశై

ఇక్కడ విశేషం ఏమంటే సంస్కృత భాషలో ఒక అనునాసికమే, ద్విత్వాన్ని పొందుతుండగా హ్రస్వాచ్చు పూర్వకాలైనా, నాసికేతరా హల్లుకు అచ్చు పరమైనపుడు ప్రధానంగా అనుకరణంలో ద్విత్వం రావడం తెలుగు భాషలో ఉంది. ఉదా: కింతత్+అనియె = కింతత్తనియె.

కొన్ని స్థలాల్లో సంధి కలగకపోవడం, తమిళ, కన్నడ భాషల్లో వలెనే తెలుగు భాషలో కూడ ఉంది. అయితే సంధిలేనిచో ఉచ్చారణాసౌకార్యానికై సంధ్యక్షరంగా 'మీ-కారం నియమితంగా కలుగుతుందే కాని కేవల ప్రకృతి భావమనేది తెలుగు భాషలో లేదు. తమిళ కన్నడ భాషల్లో వలే 'వ-కారం సంధ్యక్షారంగా తెలుగు భాషలో గ్రహించడము లేదు.

ఈ ద్రావిడ భాషలో అచ్చు పరమైనపుడు పదాంతంలోని అ,ఇ,ఉ,ఏ లు సామాన్యంగా లోపించి సంధి జరుగుతుంది.

తెలుగు భాషలవలె ఈ భాషల్లో అచ్చు కంటే పరమై పదాది కతప వర్ణాలు, గదవలు అవుతాయి. కాని కన్నడంలోని విశేషమేమంటే 'స' వర్ణం 'బ' కారంగా మారడమే కాక ప, బ,మ లు మూడు కూడా 'వ' కారంగా మారుతున్నాయి.

తెలుగు భాషలో 'చ-కారం 'ప' కారమవుతుండగా, కన్నడ భాషలో 'ప-కారం 'చ-కారంగా మారడం కన్పిస్తుంది.

ఈ విధంగా ద్రావిడ భాషల్లోని సంధికి ఒకే రీతిగా జరుగుతూ ఉంటుంది. అందువల్లే భాషావేత్తలు, నిశితంగా పరిశీలించి ద్రావిడ భాషలు సంస్కృతం నుండి పుట్ట లేదని చెప్పారు. అంతేకాక ద్రావిడ భాషలన్ని ఒకే కుటుంబానికి చెందినవని పేర్కోన్నారు. ద్రావిడ భాషల్లో ప్రధానమైన తెలుగు తమిళం, కన్నడం, మళయాళ్ మొదలైన భాషల్లో స్వల్ప భేదం వున్నప్పటికి అనేక విషయాల్లో సామ్యం చాల స్పష్టంగా కన్పిస్తుంది. సంధి పండిత కృతమని అనుకుంటారు. కాని అది నిజం కాదు. సాహిత్యభాషలో సంధికార్యాలు చాలవరకు పండిత కృతాలేకాని సాధరణ వ్యవహారంలో ఈ సంధి నిరూప ధ్వని పరిణామంగా పరిగణిస్తారు. ఇక తెలుగులో సంధి ప్రవర్థిల్లిన వైనం గమనిద్దాం.

తెలుగు అజంతభాష "ఉత్తునకచ్చుపరంబగునపుడు సంధి యగునని" మొదట నిత్యసంధి ఎచ్చట కలుగుతుందో దానిని గూర్చి చెప్పుటకై చిన్నయసూరి సూత్రీకరించెను. పూర్వమందలి చివరి వర్ణం ఉత్తర పదమందలి తొలివర్ణముల స్థానంలో మలిపదంలో తొలవర్ణం నిలిచునని అతని వివరణము. దానికితోడు సూరి ఇచ్చిన ఉదాహరణలు.

రాముడు+అతడు = రాముడతడు

సోముడు+ఇతడు = సోముడితడు

మనము+ఉంటిమి = మనముంటిమి

అతడ+ఎక్కడ = అతడెక్కడ

ఇతడు+ఒకడు = ఇతడొకడు

ఈ సంధి స్వాభావికమే కాని ఇచ్చిన ఉదాహరణలో మన ముంటిమి. అనేది సూత్రం జన వ్యవహారంలో వినబుడుతుంది. మిగిలినవన్నీ పండిత వ్యవహారములు. కాగా రాముడతడు, అనేది కనబడుతుంది. వాడు రాముడట, మాత్రమే ఉంది. అట్లే మిగిలిన ఉదహరణలు (వాడక) వాడు సోముడు, వీడొకడు, అనేవి మిగిలిన వాటికి వ్యవహరమందుగలరూపాలు.

ఇక ఈ ఉకారముపై సంధి నిత్యమగుట కారణం పై పదగతంగా భాషించుచున్న, డుము,వులు (ప్రధమావిభక్తి ప్రత్యయాలు) అన్ని ఉత్త్యముతో అంతమౌతున్నాయి. కాని ఈ ఉత్వం స్వాభావికంగా ఇతర కారణాల వలన ఆ ప్రత్యయములపై చేరినది. అనగా ఆగమము, సంధివశాన ఈ ఆగమం తొలగి పరపదముపై గల అచ్చు ఆస్థానమున నిలిచినందున్న ఉత్త్య సంధి నిత్యమైంది. అయితే ప్రథమేతరములైన విభక్తులపై గల ఉకారానికి శత్రర్థము ఈ వర్ణములందున్న ఉకారమునకు సంధి వైకల్పికవటానికి కారణం, ఆరెంటి యందు ప్రవర్తించు చున్న ఉకారము అవయకమో၊ ఆగమమో၊ అనుదానిపట్ల భాషావ్యవహర్తలు గల సందేహమని, సోమయాజిగారి ఉవాచ అయితే సూరి ఇచ్చిన ఉదా.లోగల ద్వితిమాంత రూపాలన్నీ పండిత కృతమే తప్ప । జన వ్యవహారంలోనివి కావు నన్నడిగె, నాకిచ్చె, నాకాదరువ, నామీద,ఆశ,లేకా నాపైయాశ, ఇందున్నాడు, (నిజానికి ఇక్కడున్నాడు) అనేది స్వాభావికోచ్చారణ, (ఎందుంటుంది)(అక్కడుంటివి) వచ్చుచుండెను.(వస్తోంది, వస్తూఉండేను) వైకల్పికమనేది. కేవలం పండిత వ్యవహారంలోనే కన్పించున. అనగా కవులు తమ సౌలభ్యం కొలది సృష్టించినవి. సౌలభ్యం, కొరకై కేవలం పండిత. వ్యవహారంలోనే కన్పించదు. అనగా కవులు తమ సౌలభ్యం కోసం సృష్టించినవి. సౌలభ్యం కొరకై సంధి చేయకుండుట అట్టివారి అభ్యాసమున కలదు. నవ్వరు ఎవ్వరైనను నన్నుగనుగొని (సానందోపాధ్యానికి).

**ఇత్వసంధి:**

దీనికి కొన్ని చోట్ల నిత్యంగా సంధిరాకుండ, మరికోన్ని తావులు వైకల్పికంగాను, సూరి సంధిని సంఘటింప జేసేను. "క్వార్థంబైన యిత్తునకు సంధి లేదు' ఇది కూడ జనవ్యవహారంలో దూరమైన సూత్రీకరణలే । ఏమ్యాదుల యిత్తునకు సంధి వైకల్పికముగా అనునది ఒక సూత్రం. ఏమ్యాదులును ఆకృతి గణంగా నిరపించెను.

ఏమి అంటివి అనుదానికి ఏమంటివి అనే రూపం, ఏమియంటివి అనే యడాగమం రూపం సూరి చెప్పెను. వీటిలో మొదట రూపమే అనగా సంధిరూపమే జనవ్యవహారంలో ఉంది. రెండవది పండిత కృతం. అట్లే మిగిలినది.

మఱి-ఏమి : మఱేమి(మరేమి)-జనవ్యవహారం
మఱియేమి-పండితవ్యవహారంలో

హరికిన్+ఇచ్చె: హరికిచ్చె- జనవ్యవహారంలో
హరికినిచ్చె-పండితవ్యవహారం నిజానికి ద్రుతాంగమే పండితకృతంగదా। ఇక అకృత గుణంలోని పదములు విషయము.
ఆది-ఇచ్చె: ఆదిచ్చె,జనవ్యవహారంలో
ఆదిలయిచ్చె-పండి"

అవి-ఎక్కడ : అవెక్కడ, ఇవి-ఎక్కడివి = ఇవెక్కడివి
ఏది-ఎక్కడ : ఏదెక్కడ, ఏది-ఇక్కడ = ఏదిక్కడ
ఏవి-అవి : ఏవవి

పైవి జన సామాన్యమందున్నవి కాగా యడాగమం పండితకృతం, పిదప, 'క్రయాపదంబులందిత్తునకు సంధి వైకల్పికముగానగు

వచ్చిరి-అప్పుడు = వచ్చిరపుడు
= వచ్చిరియపుడు

ఇందలి యడగామరూపం స్వాభావికం కాదు. నిజానికి వచ్చిరపుడు అనేది కూడ సాధరణ జనవ్యవహారం కాదు. స్వాభావిక రూపం ఇచ్చారపుడు లేక అపుడొచ్చాడు.

వచ్చితిమి-ఇపుడు = వచ్చితిమిపుడు, వచ్చితిమిపుడు,

ఇందులో జనవ్యవహారంలో దగ్గరగా వచ్చితిమిపుడు రూపం మాత్రమే తప్ప, వచ్చితిమియిపుడు అనేది కాదు. అత్యంత స్వాభావిక రూపం వచ్చామిపుడు, ఇపుడేవచ్చాము అనేవి.

"మద్యమ పురుష క్రియలందిత్తునకు సంధియగును" ఉదహరణలుగా సూరి ఈ క్రింది చూపెను.
ఏలితివి-అపుడు = ఏలితివపుడు
ఏలితి-ఇపుడు = ఏలితిపుడు
ఎలితిరి-ఇపుడు = ఏలితిరిపుడు

ఉద్దిష్టరూపాలు పండిత భాషలోనివి. జన సామాన్యంలో 'ఇపుడేలా' ఇపుడేలుతున్నారు. అనే విధంగా ఉంటాయి. 'వ-రుగాగమలు సార్వనామికను బంధములు.

ఇక 'చివరగా' క్త్వార్థంబైనయిత్తునకు సంధిలేదు క్త్వార్థం అనగా భూత వ్యవాహారంలో వచ్చిచ్చెను. (ఇక్కడసంధిలేదు) అనే రూపముంటుంది. లేఖనంలోనూ ఇట్లువున్న ఉచ్చారణలో వచ్చియిచ్చెను. అనువిధంగా చకాద్విరుక్తంగా తర్వాత అవ్యవహితోచ్చరణమున కొద్ది విరామంలో మకారం చోటు చేసుకుంది. అనగా యడాగమం స్వాభావికం. వ్యవహారికంగాంలో ఆ భావాన్ని చూచించటానికి'చూస్తాడు' అనే దానినే ఉపయోగిస్తారు. అనగా భూతకాలిక సమకార్థస్ఫూర్తియే ఉంటుంది. కొంత నిశితంగా పరిశీలిస్తే వ్యవహారాన్ని భూతకాలిక సమాపక- అసమాపక భావాల మద్య పెద్ద భేదం ఉండదు. అనగా ఉచ్చారణను

లేఖనంలో చూపించిన కాని ఉచ్చారణలో అభేదం కన్పిస్తుంది. చూశాడురూపం. నిశ్చదురక భూత కాలిక, సమాపక క్రియారూపంగా యధాతదంగా వర్తిస్తుంది. కాని కొంత ఆర్ధోక్తిగా ఉచ్చరిస్తే అసమాపక క్రియాభావన కలుగుతుంది. లేఖన రూపం ఒక్కటే అవటంవలన ఉద్దిష్ట భావ ప్రసరణకు (బాగా) బాధ కల్గుతుంది. కావునా (లేఖ) కవులు లేఖనంలో భూత కాలిక అసమాపక క్రియా భావం సూచించుపట్ల సంధి చేయక యడాగమ రూపాన్ని స్వీకరించాలే తప్పా। అన్యం కాదని బోధపడ్తుంది. వ్యవహారానికి లేఖన పద్ధతికి గల భేదక కారణం ఇది. కానుక సంధి నిరూపణమున ఏకాసూత్రలే ఘటించు -ట దుర్ఘటము. ప్రత్యక్ష శ్రవణం బటి యిబ్బంది వల్ల భావమున కనబడదు. లేఖనమున (పరోక్షం) ఈ మారుపాటు సంభవించునదనుట స్పష్టం.

**అత్వసంధి:**

'అత్తునకు సంధి బహుళముగానగు'' అని సూరి సూత్రీకరించెను. దీనికి అనుబంధంగా "బహుళ గ్రహణం చేత స్త్రీవాచక తత్సమ సంబోధనాంతంబులకు సంధిలేదని'' చెప్పాడు. బహుళముగాఅని అనడం వలన ప్రవృత్తి , అప్రవృత్తి, విభాష, అన్యదేవ భావాలు కల్గుతాయి. సంధి రావటానికి మేనల్లుడు, పుట్టినిల్లు, పుట్టినయిల్లు, చూడకయుండెను, అనే ఉదా.లు ఇవ్వబడ్డాయి. సంధిరూపాలు తెలుగు వారి సామాన్య వ్యవహారంలోనివి సంధిలేని రూపాలు కేవలం కవుల వ్యవహారం (నుంచి) లోనివి.

'మేనయల్లుడు' అని తెలుగు వాడే వాడు పలుకడు. అట్టే, 'చూడకయుండెను' కూడ. పుట్టినయిల్లు అనే చోటు పుట్టినిల్లు అనడం ఉద్దిష్టార్థాన్నికి, భంగం కల్గుతుంది. కనుక , పుట్టినిల్లు' లను పుట్టినయిల్లు అను రూపం లోకంలో ప్రసిద్దంగా ఉంది. పుట్టినిల్లు అను రూపం మెట్టినిల్లు అను రూపసామ్యాం నుండి ఏర్పడింది. మాపుట్టింటివారు, ఆమె పుట్టింటికి వెళ్ళింది అని తప్ప మాపుట్టినింటి వారు, ఆమె పుట్టినింటికి వెళ్ళింది. అని వ్యవహారించరు. పుట్టినయిల్లు అంటే జన్మనిచ్చినయిల్లు కాక తాతక్కారమైన కుటుంబం వారు ఉంటే తావు అనే అర్థమేకాని గృహం కాదు కదా। కాని పుట్టిన యిల్లు అనుచోట జన్మనిచ్చిన ఇల్లు అను అర్థం వస్తుంద. ఇది వ్యవహరానికి విరుద్దం.

ఇక అనుబంధ సూత్రవిషయంలో అమ్మఇచ్చెను, అమ్మయిచ్చెను అనేది ఉదా. రూపం. ఇచ్చట సంధి చేస్తే 'అమిచ్చింది', అనే విక్రయార్థం స్ఫురించే అర్థం వస్తుంది. కనుక సంధిలేని రూపమే సమంజసంగా కనిపిస్తుంది. ఇక 'దూత ఇతడు' అనేది తెలుగు వారికి స్వాభావికం కాదు. తెలుగు వారి పలుకుబడివీడు (వీడుదూత), దూత అనిగాని దూతీడు అనిగాని ఉంటుంది. రెండవ రూపం దూతీయ ఉచ్చారణలో (యడాగమం వర్తిస్తుంది. 'చెలువదిందము' అనేది కేవలం పండిత సృష్టి.

సూత్ర వివరణలో ''సంస్కృతీయంబునకు సంధియగునని యదర్వణాచార్యులు చెప్పిరి కాని, దానికిం "పూర్వకావ్యంబులందు ప్రయోగంబుమృగ్యంబు'' అంటు గంగనుకాసె, నెలతిచ్చెను. అనే సంధి రూపాలను (స్త్రీవాచక ప్రత్యయాలగు) ఆధునికులు రాశారంటు చూపటంజరిగింది. అనగా సూరికి ఈ ప్రయోగాలు ఆంగీకార్యం కాదనుట స్పష్టం. అయితే జనవ్యవహారంలో గగంను కాసె, నెలతిచ్చెను. రూపాలకు ఎట్టి అభ్యంతరం లేదు. ఎట్లాగయిన సాధరణ వ్యవహారం అట్టి రూపాలు చోటు చేసుకొవుకదా।

ఇక బహుళకం చేత వెలయాల్వాదులకు సంధి లేదని' సూరి మతం. అనగా వెలాలు రూపం అయనకు ఆంగీకారం కాదని తెలుచున్నది. వెళయాలే అనే పదం, సాహిత్యంలో పలుపర్యాయాలు కన్పిస్తుంది. లోకవ్యవహారంలో లేదు. దీనికి అర్థం వేశ్య, ఉంపుడుగెత్తె మొ॥ నవి అయితే లోకంలో 'ఇల్లాలుంది' తతేరికంగా వెలియాలు(వెలయాలుకాదు) ఉన్నది. వెలుకవచ్చెడి, 'ఆలు- అనే అర్థం. ఇల్లాలు కానిది వెలయాలు. ఈ రెండింటికి గల భేదం అది వెలకు వచ్చిన, రాదా అనేది ఇక్కడ పుస్తకం కాద, అట్టి సందర్భాలలో

వెలి+ఆలు = వెల్వాలు (సంస్కృత సంధి ప్రభావం కావలేను)

'ఇట్టి రూపాలు తెలుగులో కలవు.

ఉదా : నంది-అలా = (అవస్త్రీ అను అర్థంకాదు) అపుడు 'నంద్యల' అవుతుంది. ఆ విధంగా వ్రాయుచున్నాము. ఆ పద్ధతిలో వెల్వాలు అవ్వాలి. (వ్రాతలో) కాని వ్యవహారంలో నంధ్య ఇచ్చటి 'ద- పై కొంత యత్వవిశిష్టత కలదు. అట్లే 'వెలి' - 'ఆలు = వెలాలు అని వ్రాసె అట్లే చదివినచో యిబ్బంది కలుగుతుంది. "అభ్యాసవాసన యత్వవిశిష్టంగా పలకటం జనవ్యవహారంలో ఉంది. అయితే 'వెలాలను' సూరి చెప్పాడు. గూర్చె కాని 'వెలి ఆలును' గూర్చి సూత్రించలేదు కదా। అనే ప్రశ్న వస్తుంది. ఇక్కడొక విషయం సాహిత్య ప్రయోగాలు గూర్చి సూరి సూత్రీకరణ చేయటం, ప్రయోగాలను కవులను తబ్బిబుపాటుతో ప్రయోగం చేయటం మూలం. వారు 'వెలి ఆటు' ను 'వెల ఆలుగా' భావించి ఉండాలి. లేదా। వేలాలు, (మత్వవిశిష్టరూపం) రూపమందలి మత్వోచ్ఛారణమును లేఖల రూపంలో చూపుట దుర్ఘటం కావునా। దని సమీపవర్తి అగు। 'మ- కారాన్ని ఆగమంగా చేసిండవచ్చు కనుక, ఈ వెలియాలు' శబ్దమే అత్వసంధి విషయాన్ని పుస్తకం కానవసరం లేదు.

## ఆగమ- ఆదేశ సంధి:

'మ- 'వ- ల ఆగమం, .. ఇవి తమిళ, కర్ణాటక భాషల్లో ఉంది. బాలవ్యాకర్త, సంధిలేని చోట స్వరంబుకంటే బరంబైన స్వరంబునకు యడాగమంబగు" అని సూత్రించెను. సన్నికర్షములైన పదాలలో రెండవ సదాదిని ఇ, ఈ, ఎ, ఏ లు ఉన్నచో యడగామం ఉ,ఊ,ఒ,ఓ లు ఉన్నచో 'వ-గాగమం తెలుగులో ప్రవర్థిల్లటం కన్పిస్తుంది.

ఆ+ఇల్లు = ఆయిల్లు, దినికి కారణం ముఖమంత్రం "ఆ" ధ్వని తీవ్రత 'ఇ' ధ్వనిని పలకటం కష్టం. అందువల్ల రెంటిమధ్య 'య-కారం సిద్దిస్తుంది. 'మాయమ్మ' అనేది గ్రాంధిక భాషకు (పుట్టి) బప్పతుంది. వ్యవహారంలో కుదరదు. 'మాఅమ్మ ఇంతస్పష్టంగా కాదుగాని' వ్యవహారంలో ఇట్లే ఉంటుంది తప్ప। యడాగమప్రసక్తి ఇక్కడుందదు. మా- ఊరు= మాయూరు. కూడ వ్యవహారంలో కూదరదు. ఇక్కడ 'వ- గామమం, నియంతగా వర్తిస్తుంది. కనుక 'మావూరు' అనేది మాత్రమే సిద్దిస్తుంది. సూరి యడాగమనం విధించటానికి కారణం 'వ- గాగమం నిరోధించటానికి 'సంధిలేని చోట యడాగమమే కల్గుతుందని అతని నిశ్చితాభిప్రాయం. పూర్వ శాసనాల్లో 'యడాగమం' కన్పించదు. పదాదిన, 'య-కారము లేదు. కనుకనే యకారంబును 'వు- 'వూ- ఒ, ఓ, లోను తెలుగు మాటలు మొదటన లేవు. అను సూత్రం ఏర్పడింది. సూరి లేవన్న వ్యవహారంలో ఉన్నవి. అన్నము, వన్నము, ఊరు, వూరు, వచ్చారు, వొచ్చారు. అట్లే ఎవడు -యెవడు, ఎందుకు-మెందుకు, ఏలా-యోలా, మెదులైనవి ఉచ్చారణలో వినపడుచున్నవి. ఏమైనప్పటికి ఈ ఆగమాలు తెలుగున స్వాభివికములు గ ఇవి కళలకు వర్తిస్తాయి. ద్రుతాంతములపై రావు. ద్రుతంపండిత భాషలో మాత్రమే కన్పిస్తుందన్నమాట మరవరాదు.

## ద్విరుక్తటకారం :

"కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల అడల కచ్చుపరంబగునపుడు ద్విరుక్తాటాకారంబుగు" అగునని సూరి. సూరి వ్యాకరణ పద్ధతి ప్రాదుకంగా వర్ణణాత్మక పద్ధతికి చెంది. అనగా కన్పిస్తున్న రూపాలను వివరించి, వాటిని సూత్రబద్దం చేయుట కుట్టసురు, చిట్టడవి, రూపాలను, కుఱు, చిఱు, అనేవి ప్రధమశబ్దాలని అయన భావన తమిళంలో కుఱ్రసురు, చిఱ్ఱై, అనే రూపాలన్నాయి. తెలుగు శాసనాల్లో "ముద్యులికుట్టు" అని పదం ఉపయోగించబడింది. ఇదే పదం నన్నయ నాటి శాషనాల్లో ముయ్యలి కుటుగా భాసిస్తుంది. సామ్యం వలన కుఱ్రు, చిఱ్రు అనేవి. కుట్టు, చిట్టుగా రూపొందాయి అనగా ద్విరుక్తటకారం పదాగలమే. తప్ప ఆగమం కాదు. కట్టుకడ, నిట్టనిలువు, అనేవి బ్రుషార్షంలో ఉన్నట్లు కనిపిస్తుంది. వీటిలో తొలిశబ్దం. 'కట్' అని కావచ్చు, లేకపోతే 'డా- కారాంతపదాలపై నియతంగా, 'ట-కారం ఆగమంగా వచ్చుట అనుభంలోని విషయం ఉదా: పురుడ-ఇల్లు, పురిటిల్లు దుక్కిటెదు&ద, దుక్కుడు ఎద్దు. కేవలం మహాద్వాచాకాలపై కాక ఇతరమైన చోట్లమైన కూడ కన్పిస్తుంది. ఉదా: ఆంకుడు, కుంకుడు, చిక్కుడు, ఇట్లేవుకూడ, బాతు, బాతువు, కనుక తేనెప 'డు' చేరిన రూపం కనించకుండా శూన్యప్రత్యయాగమం

భావిస్తే 'తేనిటీగ' ఏర్పడటానికి అభ్యంతరం ఉండదు. ఇది కేవలం 'ట- 'టు. ఆగమాలుగా ఆంగీకరించవలేను. అట్లే "చిట్టచివర" లో ' చిట్ట' యొక్క పూర్వరూపం 'చిఱ్ఱ', నట్టనడుమ, నిట్టూర్పు పదాలలో పూర్వరూపం 'నఱ్ఱ,'నిఱ్ఱ 'నిఱ్ఱ ' కావక, నిజానికి (ఛిట్ట) 'నిట్ట' కుమారుగా వ్యవహారంలో 'నిఱ్ఱ' శబ్దం ఉంది. 'నిఱ్ఱాడు' నిట్టాడు. తమిళశబ్దం 'కుఱ్ఱు' తెలుగులో కుట్టుగా కన్పిస్తున్నట్లుగా పైవి కూడ కట్ట, నట్ట, నిట్లగా తెలుగులో ఉండి ఉంచాలి. వ్యస్తంగా అట్టిపదాలు వ్యవహారంలో లేకపోవడం వలన 'ఋ' శబ్దం ద్విరుక్తట కల్గిందని భావించవలసివచ్చింది.

## గసడదవాదేశం :

తెలుగున కచట తపలకు, గజడదబల గసడదవలు, ఆదేశమవ్వటం కన్పించటం జరుతుగుంది. "ప్రథమమీది పరుషములకు గసడదవలు బహుళంగానగు" "తేనుఁమీది సాంస్కృతిక పురుషములకు గసడదవలు రావు, "ద్వంద్వంబునం పరంబుపయి పరుషములకు, గసడదవలగు" అను సూరి చిత్రీకరించెను.

మొ॥ సూత్రంలో బహుళముగా అవటం వలన అతడు చూపిన గసడదవలు కల్గిన రూపాలు, వాడుగొట్టె, అపుడుసనియె, మొదలగు రూపాలు పండిత కృతమని, పరుషాలు నిల్పుని రూపాలే, సాధరణ వ్యవహారంలో ఉన్నట్లు గ్రహించవలసివస్తుంది. కళలపై చూపిన రూపాలు, 'వత్తురువోదురు', పండిత కృతం, 'రారుగద' సామాన్యవ్యవహారంలో, ద్వంద్వ రూపాలలో కూరగాయలు 'కాలు చేతులు - తల్లిదండ్రులు అనేవి జనవ్యవహార సామాన్యాలు. టక్కుడెక్కలు, ఊరుపల్లెలు, పండిత వ్యవహరములు, సంస్కృత పరుషాల రూపాలు, అటుపండిత, ఇటు సామాన్య జనవ్యవహారాల్లో సామాన్యం. అయితే అట్టి పదవ్యవహారమే జన వ్యవహారంలో ఉండదనేది సత్యం.

పరుషాలు మారటానికి గల కారణం ఆచ్చుల నడుమ ఉండటం, అచ్చులు నాదములు కాగా 'చ' వర్ణం, 'స' వర్ణం, 'సవర్ణంగా మారటం ఎలాగంటే 'చ' తాలవ్యస్పర్శం. 'శ' తాలవ్యోష్మం, 'స' వర్ణం ఉష్మమము. 'చ- 'స' గా మారిన, 'స' గా పరిణామించింది ఐతే జనవ్యవహారంలో 'శ' వర్ణం వినిపిస్తునే ఉంది. కనుకనే కచటతపలు, గజడదబలు, గసడదవలు, ఉచ్చరింపబడుచున్నాయి.

ఏమైనప్పటికి సంధి రావడానికి, రాకపోవటానికి ఆగమాలు కారణం ఉచ్చరణ సౌలభ్యమే, వ్యవహారానికి భిన్నంగా కేవల సాహిత్యంలోనే కన్పించేవి వ్యవహార రూపాల సామ్యంతో పండితులు కల్పించినవి. ఇలా కల్పించబడిన వాటిలో కొన్ని వ్యావహారికంలోని మార్పును సమంగా గ్రహింపక తచ్చిచ్చుపడటం వలన ఏర్పడినవని ముందు నిరూపించబడింది.

## ఆధార గ్రంథాలు :


1. జోగి సోమయాజి, గంటి, ఆంధ్రభాషా వికాసము
2. రామకృష్ణయ్య, కోదాడ, సంధి
3. సిమ్మన్న, వెలమల, ఆంధ్రభాషా చరిత్ర
4. కృష్ణమూర్తి, భద్రిరాజు (ఎడిటర్) తెలుగు భాషాచరిత్ర


- ఆచార్య లకంసాని చక్రధరరావు

పాఠం - 8

# నామవాచకం - నిర్మాణం, లింగం, వచనం, విభక్తి - పరప్రత్యయాల చరిత్ర - ఔపవిభక్తులు సంఖ్యావాచకాలు - సర్వనామాలు - విశేషణాలు

**నామవాచకం :**

**లక్ష్యం :**

ఈ పాఠంలో నామవాచకం - నిర్మాణం, లింగవచనం, విభక్తి - పరప్రత్యయాల చరిత్ర - ఔపవిభక్తులు - సంఖ్యావాచకాలు, సర్వనామాలు - విశేషణాల గురించి తెలుసుకుందాం.

### 8.0. నామవాచకం - నిర్మాణం :

సంపూర్ణ భావాన్ని తెలిపే పదసముదాయాన్ని వాక్యం అంటారు. పదాలు వాక్యానికి అంగాలు. సందర్భాన్నిబట్టి (రా, చెట్టు) ఏకపదం వాక్యంగా ఏర్పడినా, చాలా మాత్రం వాక్యంలో ఒకటి కంటే ఎక్కువ పదాలుంటాయి పై "రా" "చెట్టు" అనే ఉదాహరణాల్లో కూడా "నీవు ఇటురా" అనే వాక్య అంతర నిర్మాణానికి బాహిర నిర్మాణంగా "రా" అనే ఏకపదమే వచ్చింది. అలాగే అదేమి ? అన్న ప్రశ్నకు జవాబుగా "అదిచెట్టు" అనే రెండు పదాలు వాక్య అంతర నిర్మాణానికి చెట్టు అనే ఏకపద వాక్యం బాహిర నిర్మాణంలో ఏర్పడింది.

### 8.1.1 పదవర్గీకరణ

సంస్కృత భాషలో "యాస్కుడు" తన "నిరుక్తము"లో పదాల్ని నాలుగు విధాలుగా విభజించాడు. 1. నామము, 2. ఆఖ్యాతము (క్రియ), 3. ఉపసర్గలు, 4.నిపాతములు అనేవి.

భర్తృహరి "వాక్యపదీయము"లో అయిదవ విభాగంగా 'కర్మ ప్రవచనీయములు" చెప్పబడ్డాయి.

1. నామాలు (సుబంతాలు) : గోవు, అశ్వము పురుషుడు మొదలైనవి
2. ఆఖ్యాతాలు (తిజంతాలు) : పచతి, కరోతి మొదలైనవి
3. ఉపసర్గలు : ప్ర, పరా, అప మొదలైనవి
4. నిపాతాలు : ఓమ్, నమః మొదలైనవి

### 8.1.2 తమిళభాష :

"తొలాప్పియం"లో 1) పెయర్ (పేరు = నామం)

2) విన్నై (క్రియ = ఆఖ్యాతం)

3) ఇడైచ్చొల్

4) ఉరిచ్చొల్ అని నాలుగు విధాలుగా విభజింపబడ్డాయి.

'ఇడైచ్చొల్' విభాగంలోని శబ్దాలకు స్వతంత్ర ప్రయోగం లేదు. ఇది నామాల్తో, క్రియల్తో ముందు వెనుకల ప్రయోగింపబడతాయి. అంటే నామవిభక్తులు, క్రియా విభక్తులు, ధ్వన్యనుకరణ శబ్దాలు మొదలైనవి ఈ విభాగంలో చేరతాయి.

"ఉరిచ్చొల్" విభాగం ధాతుశబ్దంతో సమానం. వ్యుత్పత్తి తెలియని మూలరూపాలు ఇందులో చేర్చబడ్డాయి. నామవిశేషనాలని క్రియావిశేషణాలని వేర్వేరు అభిప్రాయాలున్నాయి.

### 8.1.3 కన్నడం :

నామం, సర్వనామం, ఆఖ్యాతం, అవ్యయం, నిపాత (నాగవర్మకృత, కర్ణాటక భాషాభూషణం)

నామం, ఆఖ్యాతం, అవ్యయం (శబ్దమణి దర్పణం)

### 8.1.4 తెలుగు :

'ఆంధ్ర శబ్ద చింతామణి'లో పదవిభాగం లేదు కానీ ప్రాతిపదికము (నామం), క్రియ (ధాతువు) ప్రత్యయం (వర్ణకం) అనే వాటిని గూర్చి తెలుపబడింది. బాలవ్యాకరణంలో పదవిభజన లేదు. ప్రౌఢవ్యాకర్త 'పదములని నామములు, క్రియలు, అవ్యయంబులని త్రివిధంబులు' అని పదాల్ని మూడు విధాలుగా విభజించాడు.

### 8.1.5 నామపద స్వభావం :

కేవలం "ప్రాతిపదికము" అనే అర్థంలో చింతామణి "నామ" శబ్దాన్ని ప్రయోగించింది. ఇంగ్లీషులో 'Noun' అనేది ఒక భాషా భాగం. దాని అర్థం "నామ" శబ్దానికి ఉంది. వీటినే "నామవాచకాలు" అంటారు. ఇవే పేర్లు (A Noun is the name of a person, place or thing) వస్తువు, ప్రదేశం, మనుష్యులు అనే వాటి పేర్లు నామవాచకాలు)

తెలుగులో అనేక శబ్దాలకు ప్రథమా విభక్తి ఏకవచన ప్రత్యయం అక్కర లేకుండానే ప్రాతిపదిక తుల్యాన్నే ప్రయోగిస్తారు. ఉదా ॥ అమ్మ, నాన్న, తాత, అన్న, రాయి, పులి మొదలైనవి. అందువల్లే ఆచ్ఛిక శబ్దాలన్నీ తరచుగా స్త్రీ సమాల్లో, క్లీబసమాలో అయి వుంటాయని చిన్నయసూరి అన్నాడు. ప్రథమైక వచన ప్రత్యయం లోపించినది స్త్రీ సమాలు.

తెలుగులో నామాలకు, క్రియలకు ఒకటే మూలరూపం అదే భిన్నంగా ప్రయోగింపబడుతుంది.

"పండు" నామం ప్రథమావిభక్త్యంతం

"పండుగాయ" దీనిలో "పండు" విశేషణం

"పండుతున్నది" పండు + తు + ఉన్నది. ఇందులో "పండు" క్రియ ఇలాంటి పదాలు చాలా ఉన్నాయి.

తెలుగు నామాలు సంస్కృత నామాల కంటే భిన్నాలు ఇవి అలావాక్యాలు, ఒకదానికొకటి చేరి అర్థవిశేషాల్ని తెలుపుతుంటాయి. నామానికి ఉండే లక్షణాల్లో లింగ, వచన, విభక్తులు ఒకటి.

| | | |
|---|---|---|
| ఉదా : రాముడు | : | పుంలింగ, ప్రథమా విభక్తి |
| సీత | : | స్త్రీ లింగం, ఏకవచనం, ప్రథమా విభక్తి |
| పులి | : | అమహత్తు, ఏకవచనం, ప్రథమావిభక్తి |

ఇలా నామం ఏ లింగంలోనైనా, ఏ వచనంలోనైనా, ఏ విభక్తిలోనైనా ప్రయోగింపబడవచ్చు.

నామవాచకాల్ని సంజ్ఞా నామాలుగా సామాన్య నామాలుగా విభజించవచ్చును.

సంజ్ఞానామం వ్యక్తుల్ని, స్థలాన్ని, కాలాన్ని తెలిపేరు.

ఉదా ॥ రాముడు, తిరుపతి, నిన్న

కొన్ని ప్రత్యేక సందర్భాల్లో తప్ప సంజ్ఞానామం బహువచన ప్రత్యయాన్ని చేర్చుకోదు.

ఉదా ॥ ఎంతమంది గాంధీలు జన్మించినా ఈ దేశం గతి ఇంతే.

పై వాక్యంలో "గాంధీ" అనే సంజ్ఞానామానికి బహువచన ప్రత్యయం చేరడానికి ఎలా వీలయిందంటే - సంజ్ఞానామాన్ని సామాన్య నామంగా మార్చటం వల్లనే.

సామాన్య నామాల్ని లెక్కింపదగిన సామాన్యనామాలు అని విభజింపవచ్చు.

వస్తు, జాతి, స్థల, కాల బోధక నామాల్ని లెక్కింపదగిన సామాన్య నామాల క్రింద చేర్చవచ్చును.

ఉదా : పేనా, పులి, దేశం, దినం.

లెక్కింపదగిన నామాలలో పరిమాణాత్మకంగా ఉండే నామాల్ని చేర్చవచ్చు. ఇవి అవిభాజ్యాలు. అమూర్తాలు అని మళ్ళీ విభజించవచ్చు.

ఉదా : ఉప్పు, ఇనుము, వెండి, వడ్లు, పెసలు, పాలు, ఆకాశం, తెలుపు, తెలివి, కోపం, బలం, నిద్ర.

ఈ వర్గంలో నిత్య ఏకవచన, నిత్యబహువచన బోధకాలైన శబ్దాలన్నింటినీ చేర్చుకోవచ్చు.

అలాగే సమూహ వాచక నామాలయిన మంద, గుంపు, సమితి, సంస్థ, సభ సంఘం మొదలైనవి కూడా చేర్చుకోవచ్చు.

## సాధ్యనామాలు :

ఇతర భాషా భాగాల్ని నామవాచకాలుగా మార్చుకోగా ఏర్పడ్డవి సాధ్యనామాలు. వీటిని ఎనిమిది రకాలుగా చెప్పుకోవచ్చు.

### 1) సంఖ్యానామాలు :

ఒకటి, రెండు, మూడు, వంద, వేయి, లక్ష లాంటి సంఖ్యావాచకాలు అటు నామవాచకాలుగానూ, ఇటు విశేషణాలుగాను ఉపయోగపడతాయి. వీటిని వ్యక్తి బోధకాలుగా మార్చుకొన్నా ఈ రెండు విధాలుగా ప్రయోగించవచ్చు.

ఉదా : ఇద్దరు, ముగ్గురు, ఒకడు, ఒకతె, ఒకరు, వందమంది.

### 2) విశేషణ నామాలు :

విశేషణాన్ని నామవాచకంగా మార్చుకోవడం వల్ల ఏర్పడేవి.

ఉదా : తెల్ల - తెల్లన, ఎర్ర - ఎర్రన, మంచి - మంచితనం, వీటిని తద్ధిత నామాలలో కూడా చెప్పుకోవచ్చు.

### 3) క్రియా విశేషణ నామాలు :

క్రియా విశేషణాన్ని నామాలుగా మార్చుకోగా ఏర్పడేవి.

ఉదా : అప్పుడు, ఇప్పుడు, పై తర్వాత మొ॥నవి.

**4) భావార్థక నామాలు :**

క్రియా ధాతువు మీద అటం / అడం చేర్చగా ఏర్పడేవి

ఉదా : తిను - తినడం, వచ్చు - రావడం, కొట్టు - కొట్టడం, ఈ విభాగాన్ని కృదంతాల్లో చేర్చే వీలుంది.

**5) సార్వనామిక విశేష్యాలు :**

విశేషణం మీద సర్వనామం చేరి ఏర్పడేవి

ఉదా : కొత్త + అది > కొత్తది
మంచి + అది > మంచిది మొ॥నవి.
వీటిని సమాసాల్లో చేర్చు వీలుంది.

**6) కృదంత నామాలు :**

క్రియా ధాతువు మీద కృత ప్రత్యయం చేరి ఏర్పడేవి

ఉదా : చేయు + త > చేత
ఆడు + ట > ఆట మొదలగునవి

**7) తద్దిత నామాలు :**

నామపదం మీద తద్దిత ప్రత్యయం చేరి ఏర్పడ్డ నామవాచకాలు
ఉదా : ముక్కు + ఇడి > ముక్కిడి
ఆట + కాఁడు > ఆటకాడు

**8) సమస్త నామాలు :**

నామపదం మీద నామపదం చేరి ఏర్పడ్డ సమాసాలు. ఇవే సమాసాలు.

ఉదా : పిట్టగోడ, చెట్టుకొమ్మ మొదలగునవి

**8.1.6 తెలుగు భాషలో నామనిర్మాణం :**

తెలుగులో దేశ్యాలైన నామాలకు సాధారణంగా మూలద్రావిడ భాషలో పూర్వ రూపాలుంటాయి.

ఉదా : కణ్ (మూల ద్రావిడ భాష) తెలుగు. కన్ను
మలై (మూల ద్రావిడ భాష) తెలుగు . మల మొదలగునవి

**'ము' వర్ణం చేరే నామాలు :**

1. అమహత్తులు, అదంతాలు అయితే 'ము' వర్ణకం చేరుతుంది.
ఉదా : వృక్షము

2. 'మిత్ర' లాంటి కొన్ని శబ్దాలకు అటు 'ము' వర్ణకం, ఇటు 'డుజ్' చేరతాయి.

ఉదా : మిత్రము / మిత్రుడు; పాత్రము / పాత్రుడు

## 'వు' వర్ణకం చేరే తత్సమాలు :

1. ఉకారాంతాలు మహత్తులయినా, మహతీవాచకాలైనా, అమహత్తులైనా "వు" వర్ణకం చేరుతుంది.

విష్ణు - 'మహత్' పుంలింగం - విష్ణువు
జరత్కారు - మహతీ - స్త్రీలింగం - జరత్కారువు
తరు - అమహత్తు - న పుంసకలింగం - తరువు
ఉదా : పెర్షో - అరబిక్ : అమీర్ - అమీరు
గరీబ్ - గరీబు

ఇంగ్లీషు : స్కూల్ - స్కూలు
బ్రౌన్ - బ్రౌను

ఇలా నామాలు హలంతాలైతే చివర ఉకారం చేరి అజంతాలు కావడం తెలుగు భాషకు సహజమే.

## పెర్షో - అరబిక్ నామాలు కొన్ని :

| | |
|---|---|
| ఉర్దూ | తెలుగు |
| పర్హా | పారా |
| రోజ్ | రోజు |
| తమాషా | తమాషా |
| రోటీ | రొట్టె |

## పోర్చుగీసు నామవాచకాలు కొన్ని :

అనాస, గొయ్యా (జామ), గోబీ (క్యాబేజీ), బొప్పాయి, టమాటో తాళపుచెవి 'శావి' పోర్చుగీసు పదమే.
ఇంగ్లీషు పదాలు తెలుగులో వేలాది వున్నాయి. కొత్తకొత్తగా ఎన్నో చేరుతున్నాయి.
ఉదా : ఫ్యాన్, కంప్యూటర్ మొదలగునవి

## 2. లింగం

### 8 2 0 తెలుగులో లింగ నిర్మాణ ం :

తెలుగులో లింగ నిర్మాణాన్ని గురించి తెలుసుకుందాం

స్థూలంగా చెప్పాలంటే - సంస్కృత లింగ విధానానికి తెలుగు లింగ విధానానికి సాదృశ్యం లేదు. తెలుగుకు ఇతర ద్రావిడ భాషల్తో లింగ విధానంలో సాదృశ్యం ఉంది.

'లింగం' అంటే 'చిహ్నం' అని అర్థం. స్త్రీ పురుష చిహ్నాల్లోని భేదాల్ని బట్టి లౌకిక లింగం ఏర్పరచబడుతుంది.

శబ్దానికి చేరే ప్రత్యయాల్ని బట్టి ఏర్పరచుకునే లింగాన్ని 'శబ్ద లింగం' లేదా 'వ్యాకరణ లింగం' అంటారు.

### 8.2.1 సంస్కృత భాషలో లింగ నిర్మాణం :

సంస్కృతంలో లింగం మూడు విధాలు 1) పుంలింగం 2) స్త్రీ లింగం, 3) నపుంసక లింగం. సంస్కృతంలో లింగశబ్ద ధర్మమే గారి అర్థ ధర్మంకాదు.

ఉదా : కళాత్రమ్ (నపుంసక లింగం) దార (పుంసలిగం) భార్యా (స్త్రీ లింగం) ఇవన్నీ 'పెళ్ళాం' అనే అర్థాన్ని సూచిస్తున్నా వేర్వేరు లింగాల్లో ఉంటున్నాయి. అందువల్లనే సంస్కృత భాషలో లింగం శబ్ధధర్మం అని చెప్పబడింది. ఒకవేళ అర్థధర్మం ప్రధానమయితే కళత్రమ్, దార, భార్య అనే మూడు పదాలు స్త్రీ లింగాలుగానే వుండాలి.

అలాగే శిలా, జటా, చమూ, వేణి, జడాచకాలైనా సంస్కృతంలో స్త్రీలింగ శబ్దాలు. "వృక్ష" జడవాచకం అయినా పుంలింగం.

### 8.2.2. తమిళభాషలో లింగ నిర్మాణం :

ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటైన తమిళభాషలో లింగం అర్థాశ్రయం. తమిళంలో లింగం రెండు రకాలు. 1) ఉయర్‌తిణై, 2) అఫ్ఱిణై. ఉయర్‌తిణై అంటే ఉన్నత జాతి. మనుష్యుల్ని దేవతల్ని నరలోక వాసుల్ని తెలిపేది.

అఫ్ఱిణై (ఆల్ + తిణై) అంటే 'అది కాని జాతి' అని అర్థం. జీవమున్నా లేకున్నా తక్కినవన్నీ ఇందులోనే చేరతాయి.

'ఉయర్‌తిణై'లో 'అణ్‌పాల్' (మహత్), పెణ్‌పాత్ (మహతీ) అనే భేదం ఏకవచనంలో వుంటుంది. బహువచనంలో ఇలాంటి బేధం లేదు. బహువచనంలో 'పలర్‌పాల్' అని ఒకేవిధంగా 'తొల్కాపియం'లో చెప్పబడింది. 'అఫ్ఱిణై'లో లింగ భేదం లేదు.

### 8.2.2 కన్నడ భాషలో లింగనిర్మాణం :

ద్రావిడా భాషా కుటుంబంలో ఒకటైన కన్నడ భాషలో లింగం అర్థాన్ని ఆశ్రయించి ఉంటుంది. కన్నడ భాషలో పురుషుల్ని తెలిపే శబ్దాలు పుంలింగాలు. స్త్రీలను తెలిపే శబ్దాలు స్త్రీ లింగాలు. మిగిలినవి నపుంసక లింగాలు. ఈ సందర్భంలో పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగాలు అనే పారిభాషిక పదాలు సంస్కృతం నుండి తెచ్చుకున్నా సంస్కృతంలో వాటి (Concept) భావానికి కన్నడంలో వాటి భావానికి (Concept) భేదం ఉంది. ఈ విభజన కేశిరాజు "శబ్దమణి దర్పణం" లోనిది. క్రియా విభక్తి రూపాలు చివర్లో తమిళ, కన్నడ, మలయాళాల్లో మహతీవాచకాలను 'ళ్' అనే ప్రత్యయం నిరూపిస్తుంది.

### 8.2.3 తెలుగు భాషలో లింగ నిర్మాణం :

తెలుగు భాషలో లింగం అర్థాశ్రయం. లింగం రెండు రకాలుగా చెప్పబడింది.

1. **మహద్వాచకాలు** : పురుషుల్ని తెలిపే శబ్దాలు

2. **అమహద్వాచకాలు** : స్త్రీలను, తిర్యక్కుల్ని (పశుపక్ష్యాదుల్ని) జడవాచకాల్ని (అచేతనాల్ని) తెలిపే శబ్దాలు

స్త్రీలను తెలిపే శబ్దాలను 'మహతీ వాచకాలు' అని ప్రత్యేకంగా కూడా పిలుస్తారు.

ఉకారాంత శబ్దాల్లో కొన్నింటికి మాత్రమే 'వు' చేరుతుంది. ఈ డు, ము, వు ప్రత్యయాలు లేకుండానే ఆచ్ఛిక శబ్దాల్లో ఎక్కువభాగం ఉంటాయి.

### 18.2.4 తెలుగులో లింగబోధక ప్రత్యయం లేనివి :

| | | |
|---|---|---|
| మహత్ (పురుషుల్ని తెలిపేవి) | : | నాన్న, అన్న, అయ్య, తాత, పెనిమిటి మొదలగునవి. |
| అమహత్తు మహతీ (స్త్రీలను తెలిపేవి) | : | అక్క, అమ్మ, తల్లి మొదలగునవి. |
| అమహత్తు - జడ తిర్యక్కులు | : | కోడి, నక్క మొదలగునవి. |
| జడవాచకాలు | : | మొక్క, మాను మొదలైనవి. |

లింగ భేదాల్ని తెలపటానికి తెలుగులో కొన్ని పద్ధతులు పాటించబడ్డాయి.

1 ఎ) కొన్ని పదాల్ని చేర్చి స్త్రీ, పుం బేధం చెప్పబడింది.

ఆడు, మగ : ఆడుమనిషి, మగమనిషి

ఆడు గుర్రం, మగ గుర్రం

బి) పురుష వాచకాలైన అన్న, అయ్య, పుంజు లాంటి శబ్దాల్ని చేర్చడం ద్వారా లింగభేదం కల్పించబడింది.

ఉదా : రామన్న, కృష్ణయ్య, కోడిపుంజు

సి) స్త్రీ వాచకాలైన అక్క, అమ్మ, పెట్ట లాంటి శబ్దాల్ని చేర్చి కొన్ని పదాల్లో లింగభేదం కల్పించబడింది.

ఉదా : రామక్క, సీతమ్మ, కోడిపెట్ట

డి) అమ్మ / అప్ప / అయ్య ఉభయ లింగాన్ని తెలుపుతాయి.

ఉదా : రామప్ప ఉభయ లింగాల్ని తెలపుతుంది.

నాయుడమ్మ (పురుషుల్ని)

తాతమ్మ (స్త్రీలను)

అత్తయ్య (స్త్రీని)

మామయ్య (పురుషుల్ని) తెలుపుతాయి.

### 8.2.5 ఆధునిక భాషలో లింగం :

1. మొదటి నుండీ మహత్ ఏకవచనంలో వుండే ప్రత్యయాల్లో ఇప్పుడు - 'డు' మాత్రమే ప్రచారంలో వుంది. నిండు సున్నాతోగానీ, అరసున్నాతోగాని రూపాలు ప్రయోగించడం లేదు.

ఉదా : రాముడు, మధ్యయుగాల్లో పేర్లోపదాల మీద 'డుజ్' చేర్చినట్లుగా ఇప్పుడు చేర్చడం లేదు. ఉదా : ఫిరోజ్‌ఖాన్.

2. ంబు / మ్ము / ము / ం అనే అమహత్ ఏకవచన ప్రత్యయాల్లో ఆధునిక వ్యవహారం భాషలో అనుస్వారమే విశేషంగా వాడబడుతోంది.

ఉదా : ధర్మం, కర్మం మొదలగునవి

పూర్వకాలం నుంచి బెంటు, అమ్ము, పాము మొదలైనచోట్ల అవే ప్రత్యయాల్తో వాడుతున్నాం. "ము" కూడా వాడుతున్నాం.

ఉదా : బియ్యము

3. వు తో పూర్వం నుండి వచ్చిన రూపాలు అలాగే వాడుతున్నాం.

విష్ణువు, పూవు, ఆవు మొదలైనవి

## 3. వచనం

### 8 3 0 తెలుగులో వచన నిర్మాణ ం :

తెలుగులో వచన నిర్మాణం గురించి తెలుసుకుందాం. ఒక్కమాటలో చెప్పాలంటే సంస్కృత వచన విధానంలో తెలుగు వచన విధానానికి పోలికలేదు. తెలుగుకు ఇతర ద్రావిడ భాషలతో వచన నిర్మాణంలో పోలిక ఉంది.

వచనం అనేది నామధర్మం. అంటే ప్రతి నామవాచకం ఏదీ ఒక లింగాన్ని, వచనాన్ని, విభక్తిని కలిగే వాక్యంలో ప్రయోగింపబడుతుంది.

ఉదా : రాముడు, ఇది పుంలింగం, ఏకవచనం, ప్రథమా విభక్తి

### 8.3.1 సంస్కృతంలో వచన నిర్మాణం :

వేదకాలం నుంచి సంస్కృతంలో మూడు వచనాలున్నాయి. ఏకవచనం, ద్వివచనం, బహువచనం.

ఉదా : రామః (ఏక), రామౌ (ద్వి) రామాః (బహు)

(ఒక రాముడు) (ఇద్దరు రాములు) (ఇద్దరుకన్నా ఎక్కువమంది రాములు)

ప్రాకృతాలు ఏర్పడే నాటికే సామాన్యలలో 'ద్వి' వచనం అంతరించింది. ప్రాకృతాల నుంచి ఏర్పడిన నేటి ఉత్తర దేశ భాషల్లోనూ ఏకవచనం, బహువచనం మాత్రమే మిగిలాయి.

### 8.3.2 తమిళంలో వచన నిర్మాణం :

తమిళంలో నామాల్ని ఐదు విధాలుగా విభజించారు. ఏకవచనంలో మూడు రకాలు బహువచనంలో రెండు రకాలు. తమిళంలో లింగ - వచన భిన్నత్వం నిరూపించబడలేదు. ఒకే ప్రత్యయం అటు లింగాన్ని, ఇటు వచనాన్ని తెలుపుతుంది.

తమిళం : ఏక : 1. పురుష వాచకాలు

2. స్త్రీ వాచకాలు

3. జడ వాచకాలు

తమిళం : బహు :

1. మహన్మహతీ బహువచనం (పలర్పాల్)
2. అమహత్ బహువచనం (పలవిన్పాల్)

స్త్రీ పురుష సామాన్యమైన బహువచనం తమిళంలో ఉంది.

తమి. పురుషర్ స్త్రీకళ్ వరుకిరార్ / మహన్మహలీ బహువచనం

తె. పురుషులు స్త్రీలు వస్తున్నారు (పలర్పాల్)

త. మాడుగళ్ యెయ్కిన్టవ / అమహత్ బహువచనం

తె. పశువులు మేస్తున్నవి / (పలవిన్ పాల్)

'కళ్' ప్రత్యయం తెలుగులో 'లు' ప్రత్యయంగా మారి తెలుగులో మహత్ అమహత్ బహువచన ప్రత్యయంగా వచ్చింది. 'రు' ప్రత్యయం మహద్బహువచన ప్రత్యయంగా తెలుగులో ఉంది.

తొల్కాప్పియం నాటికే జడవాచకాలకు బహువచన ప్రత్యయాలు - నామాల మీద అక్కరలేదని అంగీకరింపబడింది.

ఉదా : మాడు వందన (పశువు వచ్చినవి) ఈ ఉదాహరణలో ఏకవచన నామం (మాడు = పశువు) బహువచన క్రియలో అన్వయించింది. తెలుగులో ఇలాంటి నిర్మాణం లేకపోలేదు.

ఉదా : వంద విస్తవి వేశారు
నూరు ఆకు తెచ్చారు
ఏభై మేక కొన్నాడు
వంద కాయ ఊరుగాయ.

## 8 3 3 తెలుగులో వచన నిర్మాణ ం :

తెలుగులో వచనం మహత్, అమహత్ బేధాన్ని ఆశ్రయించింది.
తెలుగులో అమహత్ బహువచన కర్తతో ఏకవచన క్రియ సరిపడుతుంది.

ఉదా : చిలుకలు వచ్చెను.
చెట్టు పండెను
చిలుకలు (అమహత్ బహువచన కర్త) (తిర్యక్కు)
చెట్లు ( అమహత్ బహువచన కర్త) (జడవాచకం)

## 8.3.4 ఆధునిక భాషలో ఏకవచన నిర్మాణం :

తొలినుంచే మహత్ ఏకవచనంలో ఉండే ప్రత్యయాల్లో ఇప్పుడు - డు మాత్రమే ప్రచారంలో ఉంది. నిండుసున్నాతో గానీ, అరసున్నాతో గానీ (ండు / ఁడు) రూపాన్ని ప్రయోగించడం లేదు.

ఉదా : రాముడు
మధ్యయుగాల్లో పెర్షి - అరబిక్ పదాల మీద 'డుజ్' చేర్చినట్లుగా ఇప్పుడు చేర్చడం లేదు.
ఉదా : ఫిరోజ్‌ఖాన్

2) అమహత్ ఏకవచన ప్రత్యయాల్లో ంబు / మ్ము / ము / ం (అనుస్వారం)లలో అనుస్వారమ్ విశేషంగా వాడబడుతుంది.
ఉదా : ధర్మం, కర్మం మొదలైనవి

పూర్వకాలంలో నుంచి వచ్చిన చెంబు, అమ్ము, పాము మొదలైనచోట్ల అనే ప్రత్యయాల్లో వాడుతున్నాం. 'ము' కూడా వాడబడుతున్నది.

ఉదా : బియ్యము

3) 'వు' తో పూర్వం నుండి వచ్చిన రూపాలు అలాగే వాడుతున్నాం.
ఉదా : విష్ణువు, పూవు, ఆవు మొదలగునవి

## 8.3.5 ఆధునిక భాషలో బహువచన నిర్మాణం :

- లు బహువచన ప్రత్యయంగా ఏకవచన నామం మీద చేరి బహువచన నామం ఏర్పడుతుంది. కొన్ని నామాలు నిత్య ఏకవచనాలు

ఉదా : లోహాలు : ఇనుము, రాగి, బంగారం మొదలైనవి

పంటలు : వరి, రాగ, సజ్జ మొదలగునవి

పంటల పేర్లు ఏకవచనంలో ఉండగా ఆ నామాల మీద 'లు' చేరి ధాన్యాలు నిత్యబహువచనాలు అవుతున్నాయి.

ఉదా : వరి + లు > వరులు > వడ్లు

జొన్న + లు > జొన్నలు

రాగి + లు > రాగులు మొదలైనవి.

ప్రాతిపదికలో మార్పుల్లో బహువచన నిర్మాణం జరుగుతుంది

1) దీర్ఘ స్వరాంత నామాల్లో మార్పుల్లేవు

ఉదా : లుంగీలు, లంగాలు, పకోడీలు

ఇవి సాధారణంగా అన్యదేశ్యాలు ఉంటాయి.

2) కొన్ని శబ్దాల్లో తుది అక్షర లోపం

పేను + లు > పేలు

చేను + లు > చేలు

వేయి + లు > వేలు

పూవు + లు > పూలు

కొందరి వ్యవహారంలో పేన్లు / పేండ్లు, చేనులు / చేండ్లు. పువ్వులు / పూవులు రూపాలున్నాయి.

3) ఇదంత శబ్దాల్లో అకారేతర దీర్ఘస్వరం ముందుంటే తుది 'యి' కారానికి తకారం ఆదేశం అవుతుంది.

ఉదా : చేయి + లు > చేతులు

గోయి + లు > గోతులు

నూయి + లు > నూతులు

పొయ్యి, వాయి, రాయి శబ్దాల్లో ఈ మార్పు రాదు.

ఉదా : పొయ్యిలు, వాయలు, రాళ్ళు

4) 'ల్లు, న్ను' అంతంలో ఉండే ఔపవిభక్తిక నామాల్లో 'ండు' ఆదేశం అవుతున్నది.

ఉదా : కల్లు + లు = కండులు > కండ్లు

కన్ను + లు = కండులు > కండ్లు

పన్ను + లు = పండులు > పండ్లు

5) '-లి' అంతంలో ఉండే నాలుగు మాత్రల శబ్దాల్లో -ండి ఆదేశం

రోకలి + లు - రోకండి + లు = రోకలు = రోకండ్లు

తిరగలి + లు - తిరగండ్లు

కౌగిలి + లు - కౌగిండ్లు

## 4. విభక్తి - పరప్రత్యయాల చరిత్ర

### 8.4.0 విభక్తులు :

వాక్యంలో పదాల్ని కలిపే ప్రత్యయాల్ని పరప్రత్యయాలు (Post possitional soffixes) అంటారు. వీటినే విభక్తులు అని పిలుస్తాం.

విభక్తులు రెండు రకాలు. 1. నామవిభక్తులు, 2. క్రియా విభక్తులు

నామవాచకాలపై; సర్వనామాలపై; సంఖ్యావాచకాల పైన వివిధ అర్థాల్లో నామ విభక్తి ప్రత్యయాలు చేరుతుంటాయి. నామవిభక్తుల్ని సంస్కృతంలో 'సుప్పులు' అంటారు. అవి చేరిన ప్రాతిపదికల్ని 'సుబంతాలు' అంటారు. ఏదో ఒక విభక్తి చేరనిదే; లేదా లోపించనదే సుబంతాలకు వాక్యంలో ప్రయోగం లేదు.

ఉదా : రాముఁడు రావణుని కోల చేత
లంక యందుఁగూల వేసెను.

ఈ వాక్యంలో 'రామ' కర్త. కర్త్రర్థంలో 'డుజ్' అనే ప్రథమా ప్రత్యయం 'రామ' అనే ప్రాతిపదికకు చేరింది. కర్మార్థంలో 'రావణ' అనే ప్రాతిపదికకు 'ను' అనే ద్వితీయా విభక్తి ప్రత్యయం చేరింది. 'చేత' అనే తృతీయా విభక్తి ప్రత్యయం కరణార్థంలో 'కోల' అనే ప్రాతిపదికకు చేరింది. అలాగే 'లంక' అనే ప్రాతిపదికకు అధికారణార్థంలో 'అందు' అనే సప్తమీ విభక్తి ప్రత్యయం చేరింది.

ఇలాగ వేర్వేరు అర్థాల్లో; వచనాల్లో; వివిధ నామవిభక్తి ప్రత్యయాలు ప్రాతిపదిక మీద చేరుతుంటాయి. నామం మీద చేరేవి కాబట్టి వీటిని నామ విభక్తి ప్రత్యయాలు అని అంటారు.

### 8.4.1 ప్రథమా విభక్తి :

డు,ము, వు చేరి తత్సమ నామాలు. ఇవి చేరికొన్ని, చేరకుండానే కొన్ని ఆచ్ఛిక నామాలు ప్రథమా విభక్తి.

### 8.4.2 ద్వితీయా విభక్తి :

న్; ను; ని కూర్చి, గురించి, గుఱిచి; గుఱియించి ద్వితీయా విభక్తి ప్రత్యయాలు.

ఆధునిక భాష - ను,ని

ఉదా : చెట్టును, హారిని
ఉకారాంతాలపై కూడా 'ని' చేర్తుంది. అవుని.

### 8.4.3 తృతీయా విభక్తి :

న, ం, చేత, తో, తోడ, తోడ, తోటి ప్రత్యయాలు.

ఆధునిక :

ఎక్కువగా 'తొ' వాడబడుతోంది.
కరణార్థంలో : నోటితో మాట్లాడి

రేతి అర్థంలో : శ్రద్ధతో చదువుతాడు
సహార్థంలో : దొంగ సొమ్ముతో పారిపోయాడు
చేత / చాత : వానిచేత / వానిచేత

## 8.4.4. చతుర్థి :

సంప్రదాన, నిమిత్త అర్థాల్లో కిన్, నకు, కై, కాన్ అనేవి ప్రత్యయాలు.

**ఆధునిక భాష :**

కు, కి, కోసం, కోసరం

కు - నాకు
కి - వానికి
కోసం - నా కోసం
కోసరం - వాని కోసం

## 8.4.5 పంచమీ విభక్తి :

ప్రత్యయాలు : మిన్న, మీన్న, కడ,పై
ఉదా : మహిమిన్న
గుడిమిన్న
భాషాదిత్యులకడాన్
భూపతివై
గ్రహ్యార్థంలో చేతన్, చేన్; వలనన్; వల్లన్ ఉన్నాయి.

**ఆధునిక భాష :**

వల్ల, నుంచి, కంటె, కన్న, పట్టి ఎక్కువగా ప్రయోగంలో ఉన్నాయి.

## 8.4.6 షష్ఠీ :

ద్వితీయాది విభక్త్యంగమే షష్ఠీరూపంగా ప్రయోగింపబడుతోంది. సంబంధార్థకంలో 'యొక్క' అనే అర్థాన్ని సూచిస్తున్నది. షష్ఠీ ప్రత్యయంగా 'న'కారం.

ఉదా : మూల స్థానంబు నాది మూర్తికి
కున్, కిన్
ఉదా : కొడుకునకు, నన్నయ
కుంతికి, నన్నయ

ఔప విభక్తిక రూపమే షష్ఠీరూపం
యొక్క

నీ యొక్క చేతుల యందు (శహాజీ)

ఆధునికభాష - కు, కి

ఉదా : సామ్యఅర్థంలో - నాకు కళ్ళజోడు ఉంది.
బాంధవ్య అర్థంలో - మాకు ఇద్దరు పిల్లలు
సంబంధ అర్థంలో - ఆవుకు రెండు కొమ్ములు
హేతువు అర్థంలో - చలికి వణుకుతున్నాడు.
కాలార్థకంలో - రేపటికి వస్తాడు.

### 8.4.7 సప్తమీ విభక్తి :

అ(ం), అన్, న, అందు, ఒళన, లో(ం) లోన, ళోన, లోపల అనేవి ప్రత్యయాలు

**ఆధునిక భాషలో :**

లో, దగ్గర, పైన, కింద, మీద పక్క మొదలైనవి
ఔపశ్లేషికార్థం - గిన్నెలో పాలున్నాయి.
కాలార్థం : 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చింది.
నిర్ధారణార్థంలో : వాళ్ళు ముగ్గురిలో ఇతడు మంచివాడు.

## 5. ఔప విభక్తికాలు

### 8.5.0 ఔప విభక్తులు :

"ఇ, టి, తి, వర్ణంబులు విభక్తి నిమిత్తంబులయి యాదేశాగమాత్మకంబుయినవి యౌపవిభక్తికము లనంబడును" అని చిన్నయసూరి సూత్రం. వీటినే అథర్వణుడు ఉపవిభక్తులని వ్యవహరించాడు. టి, ంటి మొదలయిన వర్ణాలు ఔపవిభక్తిక సంజ్ఞకలవిగా ఆంధ్రభాషలో ఉన్నాయని చింతామణి సూత్రించాడు.

విభక్తులయందు ప్రాతిపదికలకు ఆగమాలుగానో, ఆదేశాలు గానో చేరే ఇ. టి, ంటి, తి ల్ని ఔపవిభక్తికాలు అంటారు. వీటిని, ఇవి చేరిన ప్రాతిపదికల్ని కూడా 'ఔపవిభక్తికాలు' అనే అంటారు. ద్వితియా సప్తములకు 'అత్వం' ఆదేశం అవుతుంది. ఇది కూడా ఔపవిభక్తికమే. సాధారణంగా లు, లి, ల్లు; డు, డి, ను, యి అంతంలో ఉండే రూపాలు ఔపవిభక్తికాలు.

'ఇ' చేరే నామాలు : ఊరు - ఊరి; చేను - చేని
'అ' చేరే నామాలు : తాము, తమ, వారలు - వారల

టి / ంటి : త్రాడు - త్రాటిని (ఆదేశం)
అన్ని - అన్నింటిని (ఆగమం)
మన్ను - మంటిని (ఆదేశం)
అన్ని - అన్నింటిని (ఆగమం)

తి : నేయి - నేతిని (ఆదేశం)
అఱ్ఱు - అఱితిని (ఆగమం)

టి, తి వర్ణాల్లో 'ఇ' ఇంత ముందు చెప్పబడిన 'ఇ' వర్ణమే.

### 8.5.1 ంటి వర్ణం :

ప్రాచీన కాలంలో పదాంత ణ,ళ లు టకారంగా మారి వాటిపై 'ఇ' చేరి 'ంటి' తో కూడిన ఔపవిభక్తిక రూపాలేర్పడతాయి.

తమి. మణ్ + కుడమ్ > ముట్కుడమ్

తె. మను + కుండ > మట్టికుండ / మంటికుండ

తమి. ముళ్ + కుఱై > ముట్కుఱై

తె. ముల్లు + ముక్క > ముంటి ముక్క

### 8.5.2 'తి' వర్ణం :

తమిళంలో 'అత్తు' అనే ఆగమాన్ని తొల్కాప్పియం పేర్కొంది.

ఉదా : మరమ్ + అత్తు + ఇల్ > మరత్తిల్

కుళమ్ + అత్తు + ఇల్ > కుళత్తిల్

తమిళంలోని 'అత్తు' తెలుగులోని 'తి' కి మూలరూపంగా చెప్పవచ్చు.

కుఱ్ఱు > కుర్తి; పఱ్ఱు > పర్తి మొదలైన ద్వితీయాది విభక్త్యాంగాలు ఏర్పడి కాలక్రమేణ అనుచిత విభాగంతో అవే ప్రథమాంతాలుగా గ్రామనామాలయ్యాయి.

ఉదా : గంగలపఱ్ఱు - గంగలపర్తి; చింతలపఱ్ఱు - చింతపర్తి; రాయచోటు - రాయచోటి

ఇలాగే ఇ, టి/ంటి, తి అనే వర్ణాలు చేరి ఔపవిభక్త రూపాల ద్వితీయాది విభక్త్యంగాలు ఏర్పడ్డాయి.

బాలవ్యాకరణంలో చెప్పినట్లు కాకుండా ద్వితీయార్థంలో వచ్చే అన్ని విభక్తులు ద్వితీయావిభక్తి క్రింద అలాగే తక్కిన విభక్తుల్లో చెప్పబడతాయి. ఈ విభక్తుల పరిణామం ఇలా ఉంటుంది.

ఉదా : ప్రథమ ద్వితీయాది విభక్త్యంగంలో

ఇ

ఊరు - ఊరి - ని, ఊరి - చేత

చేను - చేని - ని, చేని - చేత

నోరు - నోరి - ని, నోరి - చేత

టి

నూరు - నూటి - ని, నూటి - చేత

అన్ని - అన్నిటి - ని, అన్నిటి - చేత

ంటి

మన్ను - మంటి -ని, మంటి - చేత

మిన్ను - మింటి - ని, మింటి - చేత

తి

నూయి - నూతి - ని, నూతి - చేత

నేయి - నేతి - ని, నేతి - చేత

## 6. సంఖ్యావాచకాలు

### 8.6.0 లక్ష్యం :

సంఖ్యావాచకాల చరిత్రను గురించి తెలుసుకుందాం.

### 8.6.1 పరిచయం :

తెలుగులోని సంఖ్యావాచకాలకు తక్కిన ద్రావిడ భాషలకు సారూప్యం ఉంది. సంస్కృతం - తజ్జన్య భాషల్తో సారూప్యం లేదు.

సంఖ్యావాచకాలు రెండు విధాలుగా ఉంటాయి. మొదటి రకం విశేష్యాలు. వీటినే ప్రాథమిక సంఖ్యావాచకాలు అంటారు. రెండో రకం విశేషణాలు. వీటిని సార్వనామిక విశేషణాలు అంటారు. ప్రాథమిక సంఖ్యావాచకాలకు 'అగు' ధాతురూపాల్ని చేర్చినప్పుడు ఏర్పడే సార్వనామిక విశేషణాలు ఒకరకం. అస్వతంత్రమైన సంఖ్యావాచక విశేషణానికి లింగవచన బోధక ప్రత్యయాల్ని చేర్చగా ఏర్పడేవి మరోరకం.

### 8.6.2 ఒకటి :

ఒకటి ప్రాథమిక సంఖ్యావాచకం. 'ఒక్క' 'ఒక' అనేవి విశేషణాలు ఒకటి అమహత్తులో ఇటు విశేష్యంగాను అటు విశేషణంగాను వాడబడుతున్నది.

ఒకటి, ఒక్కంటి, ఒక్కటి, ఒకడు, ఒకానొకడు, ఒక్కరుడు, ఒక్కొరుడు అమహద్విశేషణాలు.

ఒక్కర్తి, ఒక్కతె, ఒక్కొర్తి, స్త్రీ వాచక విశేషణ రూపాలు.

'ఒక్కడు' మహత్ అమహద్రూపం. పై రూపాలన్నీ 'ఒక్క (ఒక) అనే విశేషణం నుండి పుట్టినవే.

ఒండు, ఒరుఁడు, ఓర్తి అనే రూపాలకు 'ఒరు' అనే విశేషణం మూలరూపం.

**ఆధునిక భాష :**

ఒకటి, ఒకడు, ఒకరు, ఒకామె, ఒక, ఓ రూపాలు వాడుకలో వున్నాయి.

### 8.6.3 రెండు :

"రెండు" ప్రాథమిక సంఖ్యావాచకం. ఇది ద్రావిడ భాష నుండి వర్ణవ్యత్యం వల్ల ఏర్పడింది.

ఇరంటు - రంటు - రండు - రెండు

'ఇరు' సార్వనామిక విశేషణం.

**ఆధునిక భాష :**

రెండు విష్యం. ఇర - వై / ఇర - బై, ఇద్ -దరు

విశేషణంగా 'రెండు' ఎక్కువ వాడుకలో వుంది.

ఉదా : ఇరు - ప్రక్కల (కావ్యభాష)

రెండు పక్కల (ఆధునిక భాష)

### 8.6.4 మూఁడు :

'మూఁడు' శబ్దానికి పూర్వపదం "మూన్రు" పోల్చి చూడు.

తమిళం : మూన్రు

మూ - ము, అనేవి విశేషణాలు.

### 8.6.5 నాలుగు :

'నాలుగు' ప్రాచీనరూపం 'నాలువు' అర్వాచీన రూపం నాలు - నాలు - విశేషణ రూపాలు.

నాల్కు, నాలుగు, నాల్ - ఉను ప్రాథమిక సంఖ్యావాచకాలు.

'నల్ - తమ్ముడ్లు' లోని 'నల్' సార్వనామిక విశేషణం.

'నల్ -వురు' పురుషబోధక సంఖ్యావాచకం.

నాలుగు / నాలువు / నాలు ప్రాథమిక సంఖ్యా వాచకాలు

నలు - మూడ్లు, నాల్గు మూరలు వంటి రూపాలు అరుదు.

నాలు - విశాఖ - శ్రీకాకుళం ప్రాంతంలోనే ప్రయోగంలో ఉంది.

**ఆధునిక భాష :**

నాలుగు / నాల్గు వి. / విణ. నలు / నాల్ ఇప్పుడు కూడా వాడుకలో వున్నాయి.

ఉదా : నలు - గురు

నాల్ - నాళ్ళు

### 8.6.6. అయిదు :

అయిదు / ఏను ప్రాథమిక సంఖ్యావాచకాలు

ఏను / ఏన్ విశేషణాలు

ప్రాచీన "అయ్" రూపం నుండి అయిదు / ఏను రెండూ ఏర్పడి వుంటాయని సోమయాజి గారి సిద్ధాంతం.

### 8.6.7 ఆరు :

ఆఱు విశేష్యం / విశేషణం

అఱు - విశేషణం

'అఱు' ప్రాథమిక సంఖ్యావాచకం. అర , అఱు / ఆరు

**విశేషణం :**

ఉదా : అర - వాద్యది, అఱు - పది, సార్వనామిక విశేషణాలు.

'ఆరు - వ్వురు' పురుషబోధక సంఖ్యావాచకం. తర్వాత శతాబ్దాల్లో విశేషాలు లేవు.

**ఆధునిక భాష :**

'ఆరు' రూపం ఉంది. విశేష్యంగాను, విశేషణంగాను వుంది. ఆరు విశేషణంగా వుంది.
ఆరు - గురు / ఆర్ - గురు రూపాలున్నాయి.

## 8.6.8 ఏడు :

ఏడు విశేష్యం, విశేషణం.
డె - విశేషణం

ఏఱు / ఏడు ప్రాథమిక సంఖ్యావాచకాలు. విశేషణ రూపాలు అలభ్యాలు.

ఆధునిక యుగభాషలో "ఏడు" వాడుతున్నాం. అయినా "ఏడు"కు బదులు ఆరునొక్కటిని కూడా వాడుతున్నాం.
ఉదా : వాడు ఆరునొక్కరాగం ఆలపిస్తున్నాడు. అంటే 'ఏడుపురాగం' అన్నమాట.

## 8.6.9 ఎనిమిది :

'ఎనిమిది' లోని 'మిది' పది శబ్దం రూపాంతరం. ముందున్న 'ఎను' రెండు అర్థాన్నిచ్చే 'ఇరు' శబ్దభావం లేదా 'ఎణ్' అనే ప్రాచీన ధాతువు. 'రెండు తక్కువ పది' లేక 'పదికి వెనుక రెండవది' అని భాషా శాస్త్రవేత్తల సిద్ధాంతం

'ఎణ్బొది, ఎణుంబది, ఎనుబొది, ఎణ్మ, ఎన్మిది' అనేది ప్రాథమిక సంఖ్యావాచకాలు. ఎనమ్, అణ్ణకును (ఎనిమిది మందికి) పురుషబోధక సంఖ్యావాచకం.

పై రూపాల్లో 'ణ' కారం తోడి రూపాలు ప్రాచీనాలు.
'న' కారం తోడిని ఆర్వాచీనాలు.

## 8.6.10 తొమ్మిది :

తొమ్మిది విశేష్యం / విశేషణం
తొల్ - పది అని విభాగం
పోల్చిచూడు, తొన్నూఱు (90) తొలినూరు
తొల్లాయిరమ్ (900)
(తొల్ + ఆయిరం) 'ఆయిరం' - వేయి
తొమ్మ - విశేషణం.

తొమ్భ, తొంభ ప్రాథమిక సంఖ్యావాచకం నేటి వ్యవహారంలో చాలామంది అనే అర్థంలో 'తొంబ తొంబగా' అని వాడుతున్నాం.

## 8.6.11 పది :

పది విశేష్యం / విశేషణం
పదు - పన్, -పం, పది, పయి, పై, భై, వై అనేవి 'పది'కి సమాసాల్లో కనిపించే రూపాలు.
'పది' ప్రాథమిక సంఖ్యావాచకం.

ఇర - వది, ఇరు-భది, ఎట్-బొది, ఎణ్-మ, ఎన్-మీది, ఏ-బది, ఏం-భంమ్, ఏ-నది, నల్-వొది, పన్నెండు, పణ్-రెణ్ణు, పద్-ఏను, పన్-దంబు, ము-ప్పది విశేషణాలు.

'ఏదున్టు' పురుష బోధక సంఖ్యావాచకం.

### 8.6.12 వంద :

వంద ప్రాకృతం నుంచి వచ్చింది. నూరు ద్రావిడ భాష నుండి వచ్చింది.

నూరు / నూఱు ప్రాథమిక సంఖ్యావాచకం

నూర్ - వ్వురు : పురుష బోధక సంఖ్యారూపం

నూఱు నన్నయ, శ్రీనాథ, దక్షిణాంధ్రయుగం

మున్నూరు, ఏనూరు

**ఆధునిక భాష :**

నూరు, వంద అనే రూపాలు వాడుతున్నాం.

### 8.6.13 వేయి :

వెయ్యి / వెయి / వేయు / వేయి శాసనభాషలో వున్నాయి.

వేయి పూర్వపదం

వే - ల్ పోల్చిచూడు వేనకు - వేలు.

వే - గవిలాలు (7శ) సార్వనామిక విశేషణం

వే - వురు, వే - గురు పురుషబోధక సంఖ్యావాచకం.

## 7. సర్వనామాలు

### 8.7.0 లక్ష్యం :

ఈ పాఠంలో సర్వనామాలు ఏమిటో, వాటిలోని రకాల్ని గురించి తెలుసుకుందాం.

### 8.1.0 పరిచయం :

'సర్వనామాలు' అనే తత్సమపదం సంస్కృతం నుండి తెలుగులోకి వచ్చిన పారిభాషిక పదం. సర్వనామాలు నామాల్లో ఒక అంతర్భాగం. 'సర్వాదేని సర్వనామాని' అనిపాణినీయంలో చెప్పబడింది. ఇందులో 35 శబ్దాలు చేర్చబడ్డాయి. 'సర్వ' ఆదిగా గల నామములు సర్వనామములు అని వివరణ.

### 8.7.2 సర్వనామాలు - విభజన :

సర్వనామాలను నేటి సంస్కృత, ఆంగ్లాది ప్రణాళికలను అనుసరించి విభజిస్తే ఏడు జాతులుగా విభజించవచ్చు.

1. యుష్మత్ - అస్మదర్థకాలు : నీవు, మీరు, నేను, మేము
2. ఆత్మార్థకాలు : తన, తమ అనే వాటిని సంబంధించనవే.

| | | | |
|---|---|---|---|
| 3. | నిర్దేశ సర్వనామాలు | : | ఆ, ఈ, ఏ అనే వాటివల్ల ఏర్పడేవి |
| 4. | సంబంధార్థకాలు | : | ఏ, ఆ అనే వాటితో ఏర్పడే జంట శబ్దాలు |
| 5. | ప్రశ్నార్థకాలు | : | ఏ శబ్దరూపాలు |
| 6. | సంఖ్యావాచకాలు | : | ఒకటి,రెండు మొదలైనవి |
| 7. | అనిర్దిష్టార్థకాలు | : | పలు, కొన్ని మొదలైనవి |

## 8. విశేషణాలు

### 8.8.0 లక్ష్యం :

ఈ పాఠంలోని విశేషణానికి నిర్వచనం, అవి ఏర్పడే విధానం అందులోని రకాల్ని గురించి తెలుసుకుందాం.

### 8.8.1 విశేషణం - నిర్వచనం :

"విశేష్యతే అనేన ఇతి విశేషణమ్"

విశ్వేష్యంలోని విశేషాన్ని తెలియజేసేది "విశేషణం". నామవాచకాల్ని, సర్వనామాల్ని కలిపి విశేషములని అంటారు. నామవాచకాల యొక్క సర్వనామాల యొక్క విశేషణాల్ని తెలిపే పదాలు విశేషణాలు. ఈ విశేషణం ఒక జాతినికానీ, గుణాల్ని కానీ సంఖ్యనుకానీ, సంజ్ఞనుకానీ ఆశ్రయించి వుంటుంది.

విశేషణం రెండు రకాలు. ఒకటి నామవిశేషణం. రెండు క్రియా విశేషణం. నామాల్ని గూర్చి విశేషించేది నామ విశేషణం. దీన్నే విశేషణం (Adjective) అని అంటున్నారు. క్రియల అర్థాన్ని విశేషించేది క్రియా విశేషణం (Adverb) విశేషణ భాగాలైన నామవిశేషణాలకూ, క్రియావిశేషణాలకూ గల రూపభేదం చాలా స్వల్పం.

### 8.8.2. విశేషణాలు - వర్గీకరణం :

ప్రధానంగా విశేషణాల్ని కొన్ని విధాలుగా వర్గీకరించవచ్చు.

1. గుణ విశేషణం
2. విధేయ విశేషణం
3. సార్వనామిక విశేషణం
4. హేతుగర్భ విశేషణం
5. క్రియా విశేషణం
6. క్రియా జన్య విశేషణం

## సమీక్ష :

ఇంతవరకు నామవాచకం - నిర్మాణం, లింగం, వచనం, విభక్తి - పరప్రత్యయాల చరిత్ర - ఔపవిభక్తులు. సంఖ్యావాచకాలు - సర్వనామాలు - విశేషణాల గురించి స్థూలంగా చర్చించడం జరిగింది.

**ప్రశ్నలు :**

1. నామవాచకం - నిర్మాణం గురించి వ్రాయండి.
2. తెలుగులో లింగ నిర్మాణం గురించి వివరించండి.
3. తెలుగులో వచన నిర్మాణం గురించి విశదీకరించండి.
4. విభక్తి - పరప్రత్యయాల చరిత్రను గూర్చి తెలపండి.
5. ఔపవిభక్తికాలను గురించి వ్రాయండి.
6. సంఖ్యావాచకాల చరిత్రను వివరించండి.
7. సర్వనామాన్ని నిర్వచించి, అందులో ఎన్నిరకాలు ఉన్నాయో వాటిని గూర్చి వివరించండి.
8. విశేషణాలను గురించి వివరించండి.

**సంప్రదించవలసిన గ్రంథాలు :**


1. ఆంధ్రభాషా వికాసము : ప్రొఫెసర్ గంటి జోగిసోమయాజి
2. తెలుగుభాషా చరిత్ర : ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి (సంపాదకుడు)
3. సంధి : ఆచార్య కోరాడ రామకృష్ణయ్య
4. ద్రావిడ భాషలు : ఆచార్య పి. యస్. సుబ్రహ్మణ్యం
5. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు : ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యం
6. ఆంధ్ర భాషా చరిత్ర : డాక్టర్ వి. సిమ్మన్న
7. హిస్టోరికల్ గ్రామర్ ఆఫ్ తెలుగు : ప్రొఫెసర్ కె. మహదేవ శాస్త్రి
8. Early Telugu Inscriptions : డా॥ బి. రాధాకృష్ణ
9. A discriptive Analysis of Nannaya Usage : డా॥ కె. నాగభూషణరావు


-

పాఠం - 9

# క్రియలు

**విషయ సూచిక :**


9.1 క్రియా నిర్వచనం
9.2 క్రియా నిర్మాణం
9.3 సకర్మక క్రియలు
9.4 అకర్మక క్రియలు
9.5 ప్రేరణ క్రియలు
9.6 ద్రావిడ భాషలలో ప్రేరణ క్రియల విశిష్టత
9.7 క్రియా ప్రత్యయాలు
9.8 తెలుగు క్రియా విభక్తి ప్రత్యయాల వ్యుత్పత్తులు
9.9 విజ్ఞాన చారిత్రకాలు
9.10 సమాపక-అసమాపక క్రియా రూపాలు
9.11 కాల బోధక పురుష బోధక ప్రత్యయాలు
9.12 భూత, వర్తమాన, భవిష్యత్కాలాలు
9.13 తద్ధర్మం - ప్రాథమిక, ద్వితీయ, నిష్పాదక ప్రత్యయాలు


## 9.1 క్రియా నిర్వచనం :

"ఆఖ్యాతకు, ధాతుః, క్రియా" అనే మూడు పదాలు సంస్కృత వ్యాకరణ శాస్త్రంలో పర్యాయపదాలుగా ప్రయుక్తాలు. "క్రియతే ఇతి క్రియా" అనే పదవ్యుత్పత్తి చే క్రియ అంటే చేష్ట, వ్యాపారం అని అర్థం. ఆంధ్ర శబ్ద చింతామణిలో క్రియాధాతుః (ఆంధ్ర శబ్ద చింతామణి - సంజ్ఞా - అసూ.) ధాతువు క్రియ అనబడుతుంది అని ఉద్ఘోషించబడింది. "తద్వాని చత్వారి పద జాతాని నామాఖ్యా తేచోపసర్గ నిపాతా శ్చేతానీ మాని భవన్తి" అని నిరుక్తంలో యాస్కాచార్యులు ఆఖ్యాత శబ్దాన్ని క్రియాపరంగా ప్రయోగించారు. 'ఆ + ఖ్యా + -త = పూర్తిగా చెప్పేది అని ఆఖ్యాత శబ్ద వ్యుత్పత్తి. "క్రియా వచనో ధాతుః" అని ధాతు నిర్వచనం. క్రియా వచనమే ధాతుకని తాత్పర్యం. ఆంధ్ర శబ్ద చింతామణి కర్త క్రియా శబ్దాన్ని ప్రయోగించినట్లుగా (అద్యః క్రియాసు భూతార్థ ద్యోతినమాద్యగం వినాసర్వః" అనే సూత్రాన్ని బట్టి తెలుస్తోంది. "కారకాణాం ప్రవృత్తి విశేషః క్రియా" అని పతంజలి భగవానుడు క్రియా శబ్ద నిర్వచనాన్ని కావించాడు. ప్రవృత్తి పదానికి వ్యాపారం అని అర్థం. ఈ ప్రవృత్తి ఒక్కో కారకానికి ఒక్కో విధంగా ఉంటుంది. కర్తృ వ్యాపారం పొయ్యి మొదలయిన వాటి మీద కుండ ఉంచటం; కర్మ వ్యాపారం వండటం; కరణ వ్యాపారం కట్టెలు మండటం; అధికరణమయిన స్థాలీ వ్యాపారం వేడెక్కటం. ఈ వ్యాపారాలు ధాతు వ్యాపారాలని అనేకుల అభిప్రాయం. కారక వ్యాపార మాత్రాలని మరికొందరు. క్రియాత్వం, క్రియా వ్యాపారం, వచనం, కారకం, అన్వయం అనే అయిదింటికి ధాతువులే వాచకాలనీ లడాది ప్రత్యయాలు ద్యోతకాలనీ వ్యాకర్తల మతం. తెలుగులో క్రియా శబ్దం తిజంత రూపాలకు వాడబడింది. ఉదాః

**"మధ్యమ పురుష క్రియల యందిత్తునకు సంధియగు"**

(బాల వ్యాకరణం సంధి. 7)

**"వ్యతిరేక క్రియ యర్థ త్రయ బోధకంబగు"**

(ప్రౌఢ వ్యా. క్రియా. 8)

ధాతువు అనే మాట ప్రాచీనకాలం నుంచి ఒక ప్రత్యేకార్థంలో వాడబడింది. ఆ అర్థం మాట ఎలా ఉన్నా పస్తుతార్థాన్ని పరిశీలిద్దాం. ప్రసిద్ధంగా లోకవ్యవహారంలో ఉన్న శబ్దరూపాలకే లక్షణాలు చెప్పబడతాయి.
ఉదా : చేస్తున్నాడు, చేశాడు, చేస్తాడు, చేసింది మొదలయిన శబ్ద రూపాలను పరిశీలించి ప్రకృతి ప్రత్యయ విభాగాన్ని చేసి 'చేయు' ధాతువును వ్యాకర్త పేర్కొంటాడు. మూలం ప్రధానమయినది అనే అర్థంలో 'ధాతు' (root or vebsal base) శబ్దం వ్యవహరించబడుతోంది.

ధాతు శబ్దం క్రియా వాచి కాబట్టి భాష క్రియాజన్యమనే సిద్ధాంతాన్ని ప్రాచీన విపశ్చితులు ప్రతిపాదించారు. చేయు ధాతుజన్యాలయిన చేత, చేయుట, చెయ్యి, చేశాడు మొదలయిన శబ్ద రూపాలను అందరూ అంగీకరిస్తున్నారు. ఇల్లు, ముక్కు, చెవి, కాలు, రెండు, మూడు అయిదు శబ్ద రూపాలుకు కూడా ధాతురూపాలున్నాయా? అని ప్రశ్న. ఇవి ఏ ధాతుజన్యాలు అనేది మరో సూటి ప్రశ్న. ఇవే మూల రూపాలు కావచ్చు కదా! శాకటాయన మహర్షి శబ్దరాశి అంతా ధాతుజన్యమని వాక్రుచ్చినా అన్ని శబ్దాలనూ ఆ విధంగా భావించలేమని గార్గ్యాదులు, పతంజలి మొదలయిన వైయాకరణులు తెలిపారు. తొల్కాప్పియనారు కూడా నామాలన్నీ ధాతునిష్పన్నాలని పేర్కోలేదు. అహోబల పండితుడు తెలుగు పదాలలో కొన్ని ధాతుజన్యాలనీ మరికొన్ని ధాతుజన్యాలు కావనీ విశదీకరించాడు.

ఏ భాషలోని ధాతువులనైనా తెలుసుకోవాలంటే ఆ భాషలోని పదాలను ఆ భాషలోని మిగిలిన పదాలతోను, సజాతీయ భాషా పదాలతోను పోల్చి చూచి మూలరూపాలను తెలుసుకోవచ్చు. ఈ సూత్రాన్ని ధాతు నిర్ణయంలోను అనుసరించవచ్చు. తెలుగులో ఉన్న వెలుగు, వెల్ల, వెలయు, వెలు (ల్తు) తురు పదాలను సజాతీయ పదాలయిన తమిళంలోని 'విల్' విళంగు (ప్రకాశం) కన్నడంలోని 'బెళ్' (తెల్లని 'బెళమ్' (దీపం); బెళ్పు (తెలుపు) మొదలయిన శబ్ద రూపాలను పరిశీలించి మూ.ద్రా. 'వెళా' ను పునర్నిర్మించారు. తెలుగులోని 'వెలుగు' ధాతువుకు పూర్వరూపాన్ని తెలుసుకోవటమే కాకుండా 'వెలుగు' తెలుగులో ఒక ధాతు రూపంగాను నామధాతువుగాను పేర్కోవచ్చు.

తెలుగులోని ధాతువులు 1236 ఉన్నట్లు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు తమ "తెలుగు ధాతువులు (ఊలిజితివీతి జలిజీలీబిజి ఔబిరీలిరీ)" సిద్ధాంత వ్యాసంలో పేర్కొని నిరూపించారు. ధాతువుల నుండి భూత వర్తమాన భవిష్యదాది క్రియా రూపాలు, ప్రేరణ రూపాలు, సకర్మకాకర్మక రూపాలు కల్గుతాయని, పదార్థాల జన్మస్థితిలయాలకు కాలమే నిమిత్త కారణమని ప్రాచీన కాలం నుంచి పేర్కోబడింది. కాలమనే లౌకిక పదాన్ని కొందరు వ్యాకర్తలు వ్యాకరణ సంజ్ఞగా ప్రయోగించారు. పాణిని లకార సంజ్ఞను ప్రయోగించగా చిన్నయసూరి మొదలయిన ఆంధ్ర వ్యాకర్తలు ఆ సంజ్ఞనే ప్రయోగించారు. కాల శబ్దం నుంచి పాణిన్యాచార్యులు లకార సంజ్ఞను గ్రహించారని భావించటం సమంజసం.

"వర్తమానంబున లట్టగు" (బాల వ్యా. క్రియా. 2)

"భూతంబున లిట్టగు" (పైది 3)

"భావిని లృట్టగు" (పైది 4)

చిన్నయసూరి పాణిని సంజ్ఞలను యథాతథంగా తీసుకొని కొన్ని సొంత సంజ్ఞలను కూడా సృష్టించుకున్నారు. 'తద్ధర్మాదులందు లాట్టగు' అనే సూత్రంలో 'లాట్' ను ఆంధ్రశబ్ద చింతామణికర్త ప్రయోగించారు. తద్ధర్మాన్ని వ్యాకరణ సంహితా సర్వస్వకారులు విపులంగా వివరించారు.

"తద్ధర్మమనగా ధాత్వర్థమే. ధాతువులు వ్యాపార మాత్రార్థ మందె క్రియావిభక్తులతో గూడి పదములై వాక్య ప్రయోగార్హములగునని తాత్పర్యము. ధాతువుకు స్వార్థ వ్యాపారమాత్ర బోధకమగునపుడాయా స్థలములందలి సందర్భమును బట్టి యాయాచోటు లందు వర్తమాన భవిష్యదాద్యర్థములందును, దచ్ఛీల సంభావనా శీరాద్యర్థములును గ్రాహ్యములగుచుండునని యెఱుంగునది (పుటలు 132-133).

## 9.2 క్రియా నిర్మాణం :

ద్రావిడ భాషలలో క్రియలు సమాపకాలు అసమాపకాలు అని రెండు రకాలుగా ఉన్నాయి. తెలుగు ద్రావిడ భాషా కుటుంబానికి చెందినది కాబట్టి తెలుగులోని క్రియలను ఇదే పద్ధతిలో సమాపకాలు అసమాపకాలు అని రెండు విధాలుగా విభజించవచ్చు. సమాపక క్రియలు వాక్యాన్ని సమాప్తి చేస్తాయి. ధాతువు చివర లింగ వచన పురుష బోధక ప్రత్యయం ఉంటుంది. అసమాపక క్రియా విషయంలో ఈ ప్రత్యయం ఉండదు. ఇక అసమాపక క్రియలు వాక్యంలో విశేషణంగా లేదా క్రియా విశేషణంగా పనిచేస్తాయి. కాబట్టి అసమాపక క్రియలను విశేషణ అసమాపక క్రియలు, క్రియా విశేషణ అసమాపక క్రియలు అని రెండు విధాలుగా విభజించవచ్చు.

తెలుగులో (ద్రావిడ భాషలలో) క్రియా నిర్మాణం ఈ క్రింది విధంగా ఉంటుందని ద్రావిడ భాషా కర్తలు సూత్రించి సోదాహరణంగా వివరించారు.

### ఇదే క్రియా నిర్మాణ విధానం :

((క్రియా) ధాతువు + (సకర్మక ప్రత్యయం) + (ప్రేరణ ప్రత్యయం) + కాల ప్రత్యయం లేదా వ్యతిరేక ప్రత్యయం) + పురుష ప్రత్యయం).

సమాపక క్రియలలో పురుష ప్రత్యయమూ, ధాతుజ విశేషణాలలో ప్రత్యయమూ ఉంటాయి. క్రియా విశేషణాలలో కాల ప్రత్యయం / వ్యతిరేక ప్రత్యయం తర్వాత ప్రత్యయం ఏదీ ఉండదు."

**(ద్రావిడ భాషలు పుటలు 299-300)**

తర్వాత సకర్మక అకర్మక ప్రేరణ క్రియలకు భూత వర్తమాన భవిష్యత్కాల రూపాలకు ఇచ్చిన ఉదాహరణలన్నీ ఈ పై సూత్రానుగుణమయిన ఉదాహరణలే.

## 9.3 సకర్మక ప్రేరణ క్రియలు :

ప్రేరణ క్రియలు ద్రావిడ భాషలలో ఎక్కువ. ఇంత విస్తృతి సంస్కృతంలో లేదు. సకర్మక క్రియలు సిద్ధాలు సాధ్యాలు (derived) అని రెండు రకాలుగా ధాతువులు మిగిలిన ద్రావిడ భాషలలో లాగానే తెలుగులో కూడా ఉన్నాయి.

### సిద్ధాలు :

సహజంగా ఏ ప్రత్యయమూ చేరకుండా కర్మ ఉన్న ధాతువులు సకర్మక సిద్ధధాతువులు. ఉదా : కను, తిను, వండు, కొను, చూచు మొదలయినవి. ఏ ప్రత్యయమూ వీటికి చేరకుండానే సకర్మక ధాతువులు.

ఒక ప్రత్యయం చేరటం వల్ల అకర్మక ధాతువు సకర్మకమవుతుంది. ఒక సకర్మక ప్రత్యయం చేరటం వల్ల ఇది సాధ్యమవుతుంది.

సకర్మక క్రియలన్నిటికీ కర్మ ఉంటుంది.

అకర్మక క్రియలకు కర్మ ఉండదు.

## 9.4 అకర్మక క్రియలు :

రాముడు ఇంటికి వెళ్ళెను

ఈ వాక్యంలో వెళ్ళు ధాతువు; వెళ్ళెను భూతకాలిక క్రియ. వెళ్ళు ధాతువుకు కర్మ లేదు. కాబట్టి ఈ వాక్యం అకర్మక వాక్యానికి ఉదాహరణ.

అకర్మక క్రియలకు కొన్ని సకర్మక ప్రత్యయాలను చేర్చటం వల్ల సకర్మక క్రియలేర్పడతాయి. ఇవి సాధ్య సకర్మక క్రియారూపాలు. తెలుగులోని సకర్మక ప్రత్యయాలు -పు, -చు, -ఇంచు, -ఇంపు. తెలుగులోని సకర్మక ప్రత్యయం -పు.

| | అకర్మక ధాతువు | సకర్మక ప్రత్యయం |
|---|---|---|
| -పు | తిరుగు | త్రిప్పు > తిప్పు |
| | కఱచు | కఱపు > కరపు |
| | నిలుచు | నిలుపు |
| | కలియు | కలుపు |
| | మాయు | మాపు |
| -చు | చేరు | చేర్చు / చేరుచు |
| | కాగు | కాచు |
| | కూలు | కూల్చు |
| | చెడు | చెఱచు |
| | ఓడు | ఓర్చు |
| | తేలు | తేల్చు |
| | అణగు | అణచు |
| | కలగు | కలచు |
| -ఇంచు | పండు | పండించు |
| | మొలుచు | మొలిపించు |
| | చచ్చు | చంపించు |
| | నవ్వు | నవ్వించు |
| | వచ్చు | రప్పించు |
| | వెలుగు | వెలిగించు |

**ప్రేరణ ప్రత్యయాలు : -ఇంచు; -ఇ పించు; -పించు.**

ఎ) వండు + -ఎ + -ను > వండెను

బి) వండు -ఎదు - ము > వండెదము

సి) వండు + -దు + -రు > వండుదురు

డి) వండు + -ఎద > -ను > వండెదను

ఇ) వండు + . . . > - > వండు

పై క్రియా రూపాలను గమనించినప్పుడు ధాతువు వండు అవుతుంది. క్రియా రూపంలోని మధ్య ఉన్నవి కాలబోధక ప్రత్యయాలు కాగా చివరివి పురుష ప్రత్యయాలు. వర్తమాన కాలంలో విధ్యర్థంలో మూలధాతువుకు ఏ ప్రత్యయమూ (ఆదిలో) చేరలేదు. ఈ విషయంలో ప్రపంచ భాషలన్నీ దాదాపు ఇదేవిధంగా ఉన్నాయి. దీనిని మనం విశ్వజనీనం (Universal) గా భావించవచ్చు.

సంయుక్త సమాపక క్రియలలో మూలధాతు రూపం ఇతర రూపాలతో ప్రత్యక్ష సంబంధం పెట్టుకోదు.

**క్రియా విశేషణానికి ప్రథమ పురుష సర్వనామం చేరినప్పుడు :**

వండు + వాడు + వు > వండువావు

వండు + అది > వండునది

వర్తమాన కాల రూపం ఇదేవిధంగా ఉంటుంది.

వండు + -చు + -ఉన్న + -అది > వండుచున్నది.

పాడు + -చు + -ఉన్న + -వాడు > పాడుచున్నవాడు > పాడుచున్నాడు

ఆడు + -చు + -ఉన్న + వారు > ఆడుచున్నవారు > ఆడుచున్నారు.

భవిష్యత్కాల క్రియారూపాలు కూడా ఇంతే

పాడు + -అ + -కల + -వాడు > పాడగలవాడు > పాడగలడు

తిను + -అ + -కల + వాఁడు > తినఁగలవాడు > తినగలడు

**కాల బోధక ప్రత్యయాలు :**

సామాన్య సమాపక క్రియా నిర్మాణంలోని కాలబోధక ప్రత్యయాలను గమనించండి.

భూతకాలం

| ధాతువు (Verbal base) | కాలబోధక ప్రత్యయం |
|---|---|
| వండు | -ఎ / -ఇ |
| పాడు | -ఎ / -ఇ |

తద్ధర్మార్థం

| | |
|---|---|
| వండు | -ఎడు |
| పాడు | -ఎడు |

వ్యతిరేకార్థం

| | |
|---|---|
| వండు | -అ |
| పాడు | -అ |

విధ్యర్థకం

| | |
|---|---|
| వండు | -ఉ |
| పాడు | -ఉ |

ఆశీరర్థకం

| | |
|---|---|
| వండు | -ఎడు / -త |
| పాడు | -ఎడు / -త |

నిషేధార్థకం

| | |
|---|---|
| వండు | -అడు |
| పాడు | -అడు |

**పురుష ప్రత్యయాలు** (Personal suffixes) :

పురుషలు మూడు రకాలుగా ఉన్నాయి. ప్రపంచంలోని చాలా భాషలలో ఇదే పరిస్థితి.
ప్రథమ పురుష (Third Person)
మధ్యమ పురుష (Second Person)
ఉత్తమ పురుష (First Person)

సంస్కృతంలో ఏకవచనం, ద్వివచనం, బహువచనం అని మూడు వచనాలుండగా తెలుగులో ఏకవచనం బహువచనం అనే రెండే రెండు వచనాలున్నాయి. ద్రావిడ భాషల ప్రభావం వల్ల సంస్కృతం నుండి పుట్టిన ప్రాకృతాలలో ద్వివచనం లోపించిందని ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుల నిర్ధారణ.

**క్రియా విభక్తులు :**

"లకారంబునకు డుడ్రువురునుముఙ్ఞగు" అని బాలవ్యాకరణం.

| | ఏకవచనం | బహువచనం |
|---|---|---|
| ప్రథమ పురుష | -డు | -రు |
| మధ్యమ పురుష | -వు | -రు |
| ఉత్తమ పురుష | -ను | -ము |

వీటినే పురుష ప్రత్యయాలని వ్యవహరిస్తారు. వీటికి చరిత్ర ఉంది.

**ప్రథమ పురుష ఏకవచనం : -డు : ఇది వాఁడు శబ్దం నుంచి ఉత్పన్నమయింది. ప్రత్యయం : -ఁడు -డు**

వచ్చుచున్నవాఁడు > వచ్చుచున్నాఁడు > ఁడు

వచ్చినవాఁడు > వచ్చినాఁడు > -ఁడు

ప్రథమ పురుష బహువచనం : -రు : ఇది వారు శబ్దం నుంచి నిష్పన్నం చేయవచ్చు. కాగా ప్రత్యయం -రు.

వచ్చుచున్నవారు > వచ్చుచున్నారు > -రు

వచ్చినవారు > వచ్చినారు > -రు

## మధ్యమ పురుష ఏకవచనం : -వు ప్రత్యయం

ఇది నీకు > ఈవు శబ్దం నుంచి నిష్పన్నమయినట్లుగా తెలుస్తుంది.

వచ్చితివి + ఈవు > వచ్చితీవు > -వు

## మధ్యమ పురుష బహువచనం : -రు

ఇది మీరు > ఈరు శబ్దం నుంచి నిష్పన్నమయిందని భావించవచ్చు.

వచ్చితివి + వీ ఈరు > వచ్చితీరు > -రు

## ఉత్తమ పురుష ఏకవచనం : -ను ప్రత్యయం

నేను > ఏను

వచ్చితిని + ఏను > వచ్చితేను > -ను

ఉత్తమ పురుష బహువచన ప్రత్యయం : -ము ప్రత్యయం

ఉత్తమ పురుష బహువచనంలో -ము వస్తుంది.

మేము > ఏము

వచ్చితి + ఏము > వచ్చితేము > -ము

## సారాంశం :

| | | | |
|---|---|---|---|
| ప్రథమ ఏ.వ. | వాఁడు | > | -ఁడు |
| ప్రథమ బ.వ. | వారు | > | -రు |
| మధ్యమ ఏ.వ. | ఈవు | > | -వు |
| మధ్యమ బ.వ. | ఈరు | > | -రు |
| ఉత్తమ ఏ.వ. | ఏను | > | -ను |
| ఉత్తమ బ.వ. | ఏము | > | -ము |

అమహత్తులలో ఏ.వ. ప్రత్యయం -ది. ఇది అది లేదా ఇది శబ్దం నుంచి వచ్చి ఉంటుంది.

వచ్చిన్ + అది > వచ్చినది > -ది

వండిన + అది > వండినది > -ది

## అమహత్తులలో బహువచన ప్రత్యయం : -వి.

ఇది అవి లేదా ఇవి శబ్దం నుంచి వచ్చి ఉంటాయి.

వచ్చిన + అవి > వచ్చినవి > -వి

వండిన + అవి > వండినవి > -వి

## తెలుగులోని వ్యతిరేక క్రియలు :

అ) భూతకాలిక వ్యతిరేక క్రియలలో అన్నంత రూపాలకు '-లేదు' చేరుతుంది. ఇది సర్వలింగ వచన ప్రత్యయం : రాలేదు, వండలేదు, తినలేదు, పోలేదు.

ఆ) వర్తమాన వ్యతిరేక క్రియ : ధాతువు + -అటం + లేదు

ఉదా : వండు + అటం + లేద > వండటం లేదు

తిను + అటం + లేదు > తినటం లేదు

## ఇ) భవిష్యద్బోధక వ్యతిరేకక్రియ : -అ-

అన్నంత క్రియలు + క్రియావిభక్తులు

| ధాతువు | ప్రథమ ఏకవచనం | ప్రథమ బహువచనం |
|---|---|---|
| వండు | వండడు | వండరు |
| తిను | తినడు | తినరు |
| ధాతువు | మధ్యమ పురుష ఏకవచనం | మధ్యమ పురుష బహువచనం |
| వండు | వండవు | వండరు |
| తిను | తినవు | తినరు |
| ధాతువు | ఉత్తమ పురుష ఏకవచనం | ఉత్తమ పురుష బహువచనం |
| వండు | వండను | వండము |
| తిను | తినను | తినము |
| | అమహదేకవచనం | అమహద్బహువచనం |
| | అదు | అవు |
| వండు | వండదు | వండవు |
| తిను | తినదు | తినవు |

## ఈ) వ్యతిరేక విధ్యధికాలు అన్నంత ధాతువుకు వద్దు చేర్చటం వల్ల ఏర్పడతాయి.

| ధాతువు | వ్యతిరేక విధి |
|---|---|
| వండు | వండవద్దు |
| తిను | తినవద్దు |
| వచ్చు | రావద్దు |

వ్యతిరేక క్రియకు ఇంకా అనేక రూపాలు

| ధాతువులు | వ్యతిరేక క్రియ |
|---|---|
| వచ్చు | రాకు, రాబోకు, రాదు, రాకూడదు మొదలగునవి. |

నిషేదార్థానికి పురుష భేదం లేదు. '-రాదు' అనేది ధాతువుకు చేర్చబడుతుంది.

| ధాతువు | నిషేదార్థ రూపం |
|---|---|
| వండు | వండరాదు |
| ఆడు | ఆడరాదు |
| | అసత్యమాడరాదు |
| తిను | తినరాదు |
| | పురుగుల అన్నం తినరాదు |

**తెలుగులోని అసమాపకక్రియారూపాలు :**

**క్త్వార్థక రూపం :**

"సమానాశ్రయంబులం బూర్వకాలంబునం దివర్ణకంబగు" (బాల వ్యా. క్రియా. 38)

తెలుగులో క్త్వార్థక ప్రత్యయం '-ఇ'. ఇది ధాతువుకు చేర్చితే క్త్వార్థక రూపం సిద్ధిస్తుంది.

| ధాతువు | క్త్వార్థక ప్రత్యయం | క్త్వార్థక రూపం |
|---|---|---|
| వచ్చు | -ఇ | వచ్చి |
| వండు | -ఇ | వండి |
| చూచు | -ఇ | చూచి |
| వెళ్లు | -ఇ | వెళ్లి |
| తన్ను | -ఇ | తన్ని |

**వ్యతిరేక క్త్వార్థకం :**

"కజీ వ్యతిరేకార్థకంబునందగు" (బాల వ్యా. క్రియా. 39)

దీని ప్రౌఢ వ్యాకర్త అక ప్రత్యయాంతమని తెలిపాడు.

| ధాతువు | ప్రత్యయం | రీవ్యతిరేకార్థక రూపం |
|---|---|---|
| వండు | కజీ (> -అక) | వండక |
| తిను | కజీ (> -అక | తినక |
| పాడు | కజీ (> -అక) | పాడక |

**శత్రర్థకం :**

శత్రర్థకం > శతృ + అర్థకం.

సంస్కృతంఓ భవత్, లసత్, కనత్ మొదలైనవి శత్రర్థకాలు. వర్తమానకాలికా సమాపక క్రియా రూపాన్ని శత్రర్థకమని వ్యవహరిస్తారు. '-చు' వర్ణకం ఈ అర్థాన్ని తెలుగులో బోధిస్తుంది. తెలుగులో ఈ రూపం అర్వాచీనమని భావించటానికి తమిళంలో ఇటువంటి రూపాలు లేకపోవటం ఒక ప్రధాన కారణం. తెలుగులో ప్రాజ్నన్నయ కాలం నుంచి ఈ ప్రత్యయం ఉంది అని చెప్పటానికి 'ఏళుచు' వంటి ప్రాచీన శాసన ప్రయోగాలు ఉపబలకంగా ఉన్నాయి.

శత్రర్థక ప్రత్యయం ద్రుతాంతం '-చున్'

కొంటూ' అని గ్రామ్యానికి కేతన ఉదాహరించాడు. ఇది శత్రర్థక రూపం. దాన్ని బట్టి 'చున్ > తున్' గా కేతన కాలానికి మారిందని చెప్పవచ్చు. తిన్ + తున్ > తింతూ > తింటూ నేటికీ వ్యావహారిక భాషలో '-తూ' యే శత్రర్థకంగా ప్రయోగంలో ఉంది. వస్తూ, చూస్తూ, పోతూ. -తున్ ట -తూ.

క్రీ.శ. 15వ శతాబ్దిలో దీనికి శాసన ప్రయోగం ఉంది.

ఉదా : రాజ్యం చేస్తుంది
రాజ్యం పాలిస్తున్న
విచ్చేస్తున్న
కాబట్టి తెలుగులో శత్రర్థకాలుగా ఈ కింది ప్రత్యయాలను పేర్కోవచ్చు.
-చున్ > -తున్ > -తూ > -తా

ఉదా : చేయుచున్ > చేస్తు > చేస్తూ > చేస్తా

## తుమర్థ భావ లక్షణాలు :

"తుమర్థ భావలక్షణంబులంబు నుజియగు" (బాల వ్యా. క్రియా. 40)

తుమర్థంలోను భావలక్షణంలోను ధాతువుకు నుజి ప్రత్యయం వస్తుంది. ఏ క్రియ నిమిత్తం వేరొక క్రియ జరుగుతుందో ఆ క్రియ తుమర్థకం.

"భావలక్షణంబునా నన్య క్రియకు లక్షణభూతంబగు క్రియ" అని చిన్నయసూరి గారే భావ లక్షణాన్ని నిర్వచించారు. తుమర్థానికి ఉదాహరణ : "చైత్రుండు వండనుబోయెను. పాక క్రియార్థము పోయెనని యర్థము.

## భావ లక్షణానికి ఉదాహరణ :

"చైత్రుండు వండనతిథి వచ్చెను"
అతిథి ఎప్పుడు వచ్చాడు,

"చైత్రుండు వండన్" చైత్రుడు అన్నం వండిన తర్వాత లేదా చైత్రుడు వడుతున్నప్పుడు) అతిథి వచ్చాడు అనేది సమాధానం. 'వండు' అనేది లక్షణ క్రియ. దీనినే భావలక్షణమంటారు. 'వచ్చు' లక్ష్య క్రియ. భావలక్షణ క్రియ అయిన 'వండు'కు నుజి వచ్చి 'వండన్' ఏర్పడింది.

"వాడి కడుపు బంగారం కాను
నాడి దుంప తెగ
కళ్ళార > కళ్ళారా" మొదలగునవి నేటి తెలుగులోని కొన్ని నుజ్యంత రూపాలు.
ప్రాచీన వాఙ్మయంలో కూడా కొన్ని శాసనాలలో
"ఏళన్ < ఏళు + -అన్
ప్రవర్తిల్లన్ = ప్రవర్తిల్లు + అన్
నా + < అను + అన్" మొదలగునవి ఉన్నాయి.

కర్మణి రూపాలు అన్నంత క్రియారూపానికి పడు ధాతువును చేర్చటం వల్ల ఏర్పడతాయి.

ఉదా : "చేయఁబడెను
పిలువఁబడెను" మొదలైనవి.

## చేదాద్యర్థకం :

"చేదర్థంబునందు వృత్తంబగు భావలక్షణంబు నందు న వర్ణకంబు ద్రుతాంతంబగు" (బాల.వ్యా. క్రియా. 41)
చేదర్థంలోను, భూతకాలికమయిన భావలక్షణంలోను ధాతువుకు 'నన్' అనే ప్రత్యయం వస్తుంది.
చేదర్థం = అయితే

ఉదా : వానలు కురిసి నంబంటలు పండును

కురియు ధాతువుకు చేదర్థంలో ద్రుతాంతమయిన న వర్ణకం (-నన్) చేరగా కురియు + నన్ = కురిసినన్ అవుతుంది. చేదర్థక క్రియ ఎప్పుడూ పూర్వకాలికమే అవుతుంది. పండటానికి వానలు ముందేకురవాలి కదా. నేటి తెలుగులో -తే చేరుతుంది. "వానలు కురిస్తే పంటులు పండుతాయి" అనేది ఇందుకు ఉదాహరణ.
వృత్తమయిన భావలక్షణానికి

"వాడు రమ్మనినన్ బోయితిని"

ఈ పై వాక్యంలో రమ్మను అనేది లక్షణ క్రియ, పోవు లక్ష్య క్రియ. 'రమ్మను' అనేది భావలక్షణం. పోవుటకు ముందు కార్యం "రమ్మనుట" అనేది ఇది వృత్తమయిన భావలక్షణం. ఈ అర్థంలో "రమ్మను" ధాతువుకు ద్రుతాంతమయిన న వర్ణకం (-నన్) చేరగా "రమ్మనినన్" రూపమేర్పడింది.

భావార్థంలో నేటి తెలుగులో 'తే' చేరుతుంది.
రమ్మనినన్ = రమ్మను + తే > రమ్మంటే
'వాడు రమ్మంటే పోయాను"
శాసనాలలో కూడా 'తే' రూపాలున్నాయి.

ఉదా : "చేస్తే, పోయితేను"
నేడు '-ఇతే' ప్రత్యయరూపాలు ఉన్నాయి.
అడుగు + ఇతే > అడిగితే
అడిగితే చెప్తాను.

## సమాపక క్రియలు

### భూతకాలం :

మూల ద్రావిడ భాషలో భూతకాలాన్ని తెలిపే ప్రత్యయాలు చాలా ఉన్నాయి. తెలుగులో (సామ్యం వల్ల) వైరుధ్యం అంతగాలేదు. ప్రాచీనాంధ్రంలో ఉత్తమ మధ్యమ పురుషలలో భూతకాలిక ప్రత్యయం -ఇతి- హ్రస్వాచ్చు కలిగి -ను తో అంతమయ్యే "అను, కను, కొను, తిను, మను, విను" అనే క్రియల తర్వాత 'ఉండు' అనే క్రియ తర్వాత వచ్చే ఈ "-ఇతి"

-టి-గా మారిపోవటమే కాకుండా వీటిలోని (అన్యాదులలోని, ఉండులోని) "ను" 'ండ' గా -లు --ణ్-గా మారతాయి. ప్రథమ పురుషలో మనుష్య బహువచన ప్రత్యయమయిన '-రి' ముందు -ఇ-, మిగిలిన చోట్ల -ఎను వస్తాయి.

"భూతంబునందిగాగమంబగు" (బాల వ్యా. క్రియా. సూ. 17)

| | ఏ.వ. | బ.వ |
|---|---|---|
| ఉత్తమ పురుష | వచ్చితిని | వచ్చితిమి |
| మధ్యమపురుష | వచ్చితి (వి) | వచ్చితిరి |
| ప్రథమపురుష | వచ్చెను | వచ్చిరి |
| (అతడు, ఆమె, అది) | | |

అన్యాదుల క్రియా రూపాలు ఈవిధంగా ఉంటాయి.

| | ఏ.వ. | బ.వ. |
|---|---|---|
| ఉత్తమపురుష | అంటిని | అంటిమి |
| మధ్యమపురుష | అంటి (వి) | అంటిరి |
| ప్రథమపురుష | అనెను | అనిరి |
| (అతడు, ఆమె, అది) | | |

ఆధునికాంధ్రంలో ప్రాచీన భూతకాలిక రూపాలకు మారుగా ధాతుజ విశేషణ నామాలు క్రియలుగా ఏర్పడ్డాయి. సర్కారు జిల్లాల వ్యవహారంలో ఈ భూతకాలిక క్రియా నిర్మాణంలో ఆధునిక కాలంలో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. ది వీ తర ప్రత్యయాల ముందు -ఇన- లోని నకారం లోపించి ఇ +అ ట> -ఏ-గా మారింది. -ఏ-ను ఆధునిక భూతకాలిక ప్రత్యయంగా పేర్కోవచ్చు.

**ధాతువు వచ్చు**

| | ఏ.వ. | బ.వ |
|---|---|---|
| ఉత్తమ పురుష | వచ్చేను | వచ్చేము |
| మధ్యమ పురుష | వచ్చేవు | వచ్చేరు |
| ప్రథమ పురుష | వచ్చేడు | వచ్చేరు |

అమహదేకవచన ప్రథమ పురుష క్రియలలో -ఏ- స్థానంలో -ఇన్-; మహతీతరామహత్ క్రియలలో -ఏ- స్థానంలో -ఆ- రావటమే కాకుండా తర్వాత క్రియా ప్రత్యయంగా ఉన్న '-వి' స్థానంలో "-య్/-యి" వస్తుంది.

ధాతువు వచ్చు

| | ఏ.వ. | బ.వ. |
|---|---|---|
| ప్రథమ పురుష | వచ్చింది | వచ్చాయి / వచ్చాయ్ |
| (అది, ఆమె) | | |

అన్యాది ధాతువుల తర్వాత ఉన్న -ఇన- కు మారుగా -న్నా- అనేది రావటమే కాకుండా అన్యాదులలోని తుది '-ను' వర్ణం లోపిస్తుంది.

**ధాతువు తిను**

| | ఏ.వ. | బ.వ. |
|---|---|---|
| ఉత్తమ పురుష | తిన్నాను | తిన్నాము |
| మధ్యమపురుష | తిన్నావు | తిన్నారు |
| ప్రథమ పురుష | తిన్నాడు | తిన్నారు |

**వర్తమాన కాలం :**

ద్రావిడ భాషలలో వర్తమానకాలం అర్వాచీన కాలంలో ఏర్పడింది. తెలుగులో వర్తమానకాలంలో ఉన్నాను బంధం వస్తుంది.

"ఉదంతంబునకు లట్టు పరంబగునపుడున్నాను బంధంబగు" (బాల వ్యా. క్రియా. 13). వర్తమాన కాలం తెలియజేయటానికి '-చు' వస్తుంది. దీనిని వ్యాకర్తలు గుర్తించారు.

"ఉన్న శబ్దంబు పరంబగునపుడు చువర్ణకంబగు" (బాల వ్యా. క్రియా. 14 సూ.)

ధాతువు 'వండు'

| | ఏ.వ. | బ.వ. |
|---|---|---|
| ఉత్తమపురుష | వండుచున్నాను | వండుచున్నాము |
| మధ్యమపురుష | వండుచున్నావు | వండుచున్నారు |
| ప్రథమపురుష | వండుచున్నాడు | వండుచున్నారు |

వ్యావహారిక రూపాలలో ఈ పై క్రియాపదాలన్నింటిలోను -చు- కు మారుగా -తు- కన్పిస్తుంది. 'వండుచున్నాను' కు మారుగా వండుతున్నాను మొదలయినవి.

**భవిష్యదర్థకం :**

భవిష్యత్కాల ప్రత్యయాలు ప్రత్యేకంగా ప్రాచీనకాలంలో లేవు. ఆధునిక కాలంలో కాలంలో వేరే రూపాలున్నాయి.

"కలజ్యనుబంధంబు లృట్టు పరంబగునపుడగు" (బాల వ్యా. క్రియా. 19)

లృడర్థంలో (భవిష్యర్థంలో) ధాతువుకు కల అనేది అనుబంధంగా వస్తుందని ధాతూకారం 'అ' కారమౌతుందని పై సూత్రార్థం.

నన్నయ భట్టారకుల మహాభారతంలో 'కల' అనేది భవిష్యదర్థకంగా కాక హేరశం శక్త్యర్థకంగానే ప్రయోగించబడింది. నేడు కూడా అదే శక్త్యర్థకంగా ఉన్నట్లు కన్పిస్తోంది.

-కల- అనేది కలుగు ధాతునిష్పన్నం. మొదట స్వతంత్ర క్రియగాను తర్వాత అనుబంధ క్రియగాను ఉపయోగించబడింది.

ధాతువు 'వండు'

| | ఏ.వ. | బ.వ. |
|---|---|---|
| ఉత్తమపురుష | వండగలను | వండగలము |
| మధ్యమపురుష | వండగలవు | వండగలరు |
| ప్రథమపురుష | వండగలడు | వండగలరు |

ఆధునికాంధ్రంలో -తా- అనేది భవిష్యత్కాల ప్రత్యయం. అన్యాదుల తర్వాత ఉండు ధాతువు తర్వాత ఇది -టా- గా మారుతుంది. ఈ ప్రత్యయాలు పరమైనపుడు ధాతువు ఉత్వానికి అత్వం వస్తుంది.

**ధాతువు 'పాడు'**

| | ఏ.వ. | బ.వ |
|---|---|---|
| ఉత్తమపురుష | పాడతాను | పాడతాము |
| మధ్యమపురుష | పాడతావు | పాడతారు |
| ప్రథమపురుష | పాడతాడు | పాడతారు |

ధాతువు అను

| | ఏ.వ. | బ.వ. |
|---|---|---|
| ఉత్తమపురుష | అంటాను | అంటాము |
| మధ్యమపురుష | అంటావు | అంటారు |
| ప్రథమపురుష | అంటాడు | అంటారు |

'ఉండు' ధాతువుకు భవిష్యత్కాలంలో 'ఉణ్' సర్వాదేశమవుతుంది.

ధాతువు 'ఉండు'

| | ఏ.వ. | బ.వ. |
|---|---|---|
| ఉత్తమపురుష | ఉంటాను | ఉంటాము |
| మధ్యమపురుష | ఉంటావు | ఉంటారు |
| ప్రథమపురుష | ఉంటాడు | ఉంటారు |

## తద్ధర్మాద్యర్థకం :

ఇది ప్రత్యేక కాలం కాదు. తస్యధాతోః ధర్మః > తద్ధర్మః

ఈ సంజ్ఞ ఆంధ్ర శబ్ద చింతామణి కర్తచే కల్పించబడింది. దీనిని బాలసరస్వతి బాగా వివరించాడు.

"భూతాద్యర్థత్రయ విలక్షణమైన యుకానుక ధర్మంబు తద్ధర్మమనిపించుకొనును అది యేది యంటేని వాచ్యర్థమాత్రమైన ధాతుధర్మమే"

"తద్ధర్మాదులందు లాట్టగు" (బాల వ్యా. క్రియా. 5)

అని చిన్నయసూరి ఆంధ్రశబ్ద చింతామణిని అనుసరించాడు.

"వచ్యర్థంబులకొకానొకచో భూతంబున లాట్టుగానంబడియెడి" (బాల వ్యా. క్రియా. 22)

వాడు వచ్చును - అంటే వాడు నిన్న వచ్చి ఉండవచ్చు. రేపు రావచ్చు. ఇప్పుడు వస్తూండవచ్చు.

వండు -తా-డు మొదలయినవి అర్థత్రయ బోధకాలు.

శుభంబగును లేదా శుభమవుతుంది మొదలయినవి కూడా వర్తమాన భవిష్యదర్థకాలను సూచిస్తాయి. కాబట్టి నన్నయ చిన్నయలు 'లాట్' ను ప్రయోగించారు.

సంస్కృతంలో వలె తెలుగులో దశవిధ లకారాలు లేకపోయినా ఉన్న క్రియలతో తమ భావాలను తెలుగువారు వ్యక్తంచేయగల్గుతున్నారు.

**ప్రశ్నలు :**

1. క్రియను నిర్వచించి క్రియానిర్మాణ సూత్రాన్ని తెలిపి నిరూపించండి.
2. సకర్మక అకర్మక ప్రేరణ క్రియా రూపాలను సోదాహరణంగా వివరించండి.
3. కాలబోధక పురుష బోధక ప్రత్యయాలను పేర్కొనండి.
4. ప్రాథమిక, ద్వితీయ నిష్పాదక క్రియా ప్రత్యయాలను సోదాహరణంగా వివరించండి.

**5. ఈ క్రింది వాటిని సంగ్రహవ్యాఖ్య వ్రాయండి.**

- అ) క్రియా నిర్వచనం
- ఆ) క్రియా నిర్మాణ సూత్రం
- ఇ) తెలుగులోని ప్రేరణ క్రియలు
- ఈ) తెలుగులోని విధ్యర్థక క్రియలు
- ఉ) తెలుగులోని వ్యతిరేక క్రియలు
- ఊ) క్త్వార్థకం, వ్యతిరేకక్త్వార్థకం
- ఋ) శత్రర్థకం
- ౠ) తుమర్థకం
- ఎ) నిష్పాదక ప్రత్యయాలు
- ఏ) సమాపక క్రియా లక్షణం

**సంప్రదింపు గ్రంథాలు**


1. Krishna Murti, BL. Telugu Verbal Bases, Universities of California press, Berkeley, 1961.
2. జోగిసోమయాజి, గంటి. ఆంధ్రభాషా వికాసము, విశాఖపట్నం -1, 1947.
3. మహాదేవశాస్త్రి, కోరాడ. గంగాధర పబ్లికేషన్స్, రామమందిరం వీధి, విజయవాడ - 522 002, 1987.
4. సుబ్రహ్మణ్యం, పి.ఎస్. సత్యవతీ పబ్లికేషన్స్, అణ్ణామలైనగర్ - 608 101, 1977.


**- ఆచార్య లకంసాని చక్రధరరావు**

పాఠం - 10

# తెలుగులోని పదజాలం - అన్యదేశ్యాలు

**వ్యాస సంగ్రహ స్వరూపం :**

1. తెలుగులోని పదజాలం
.2. దేశ్యాలు
3. అన్యదేశ్యాలు
4. పూర్వ వ్యాకర్తల పదవిభజన
5. పద విభజన విధానంలో ఆధునికుల భావన
6. ఆదానం ఆవశ్యకత - ఫలితాలు
7. ఆదాన పదాలలో ధ్వని పరిణామం
8. సంస్కృత ప్రాకృత భాషల నుండి తెలుగులో ప్రవేశించిన పదజాలం
9. తత్సమాలు, తద్భవాలు
10. ఆధునిక హింద్వార్య భాషల నుంచి, యూరోపియన్ భాషల నుంచి సజాతీయ భాష నుంచి తెలుగులోకి వచ్చిచేరిన ఎరవు మాటలు.

రెండు భాషలకు సంసర్గ సంబంధం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉన్నప్పుడు ఆ భాషలలోని పదాలను పరస్పరం వినిమయం చేసుకోవటం అతి సహజ విషయం. ఈ వినిమయంలో హెచ్చుతగ్గులుండవచ్చు కాని అసలు వినిమయం లేదనటం సరికాదు. ప్రతి భాషలోను దేశ్యపదాలతోపాటు ప్రతిదేయపదాలు అన్యదేశ్యాలు (Loan words) ఉంటాయి. ప్రపంచంలో ఉన్న 5 వేల భాషలలోను అన్యదేశ్యపదాలు లేని భాష లేదు. పైతృకంగా మూలభాష నుంచి సంక్రమించిన పదాలు దేశ్యాలు. ఇతర భాషల నుంచి రాజకీయ వాణిజ్యాద్యనేక కారణాల వల్ల తమ భాషలోకి ఎరువు తెచ్చుకొన్న పదజాలం అన్యదేశ్య పదరాశి. ఒక భాషకు నిసర్గంగా ఉన్న పదాలు కాకుండా సోదర భాషల నుండి కాని మరే యితర భాషా కుటుంబ భాషల నుండి కాని ఎరవుగా ఆ భాషలోకి వచ్చి చేరిన పదాలు అన్యదేశ్యాలు అని అన్యదేశ్య నిర్వచనం. ఈవిధంగా అన్యదేశ్యపదాలు ఒక భాషలో చేరటానికి అనేక కారణాలున్నాయి. ఇటువంటి ఎరువుగా తెచ్చుకొన్న పదాలను తెలుగులో ఉండటం గమనించిన వికృతి వివేకకారులు.

"ప్రాకృతే తద్భవే చాపి
చజౌదంత భవౌస్మృత్
అహేయమన్య దేశీయం
యత్త దేవప్రయుజ్యతే"

(వికృతి వివేకం, సంజ్ఞా పరిచ్ఛేదం) అని సూత్రీకరించారు.

| | | |
|---|---|---|
| "అహేయమ్ | = | రసంకల |
| అన్యదేశీయమ్ | = | అన్యదేశ్యం |
| యత్ | = | ఏపదమున్నదో |
| తత్ + ఏవ ) తదేవ | = | ఆ పదమే |
| ప్రయుజ్యతే | = | ప్రయోగింపబడుతున్నది |

"ఏ అన్యదేశ్య పదం రసం కలిగి ఉంటుందో ఆ పదమే ప్రయోగించబడుతుంది" అని, సూత్రార్థాన్ని బాలసరస్వతి ప్రభృతులు వివరించారు. ఏ పదాలను వికృతి వివేకకారులు అన్యదేశ్యాలుగా ఉద్దేశించారో తెలుసుకోవాలి. ఈవిధంగా మనం తెలుసుకోవటానికి వికృతి వివేకంలోని "డోలా భూషోత్తరీయాణి విసైత్వం నాస్తి మధ్యమః" అనే సూత్రం సాయపడుతోంది. ఈ సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొన్న చిన్నయసూరి గారు తన బాలవ్యాకరణంలో "ఊయెల పయ్యెద తాయెతులం ద్రక్క నామంబులందు యాకుందాలవ్యవక్రయోగంబు లేదు" (బాల వ్యాకరణం. ప్రకోర్ణ. 3) అని సూత్రీకరించారు. వికృతి వివేకకారుని భూషా శబ్దానికి 'తాయెతు' అని అర్థం. 'త అవీజ్' అనే అరబీ పదం ఉర్దూలోకి తావీజ్ గా వచ్చి చేరింది. ఉర్దూ తావీజ్ తెలుగులోకి 'తాయెతు'గా వచ్చి చేరింది. ఇది అన్యదేశ్యపదం. క్రీ.శ. 15వ శతాబ్ది వరకు ఈ శబ్దం తెలుగులోకి ఉర్దూ నుంచి రాలేదు.

"వక్షః స్థలంబున రక్షపూసల పేరు
దండ తాయెతులను దగధరించి"

అని సింహాసన (సింహాసన ద్వాత్రింశిక 7-45) ద్వాత్రింశిక ప్రయోగం.

"మేనిక రక్షయై మించు తాయెతులు" అని పల్నాటి వీరచరిత్రలో శ్రీనాథకవి ప్రయోగం. 15వ శతాబ్దిలో మహమ్మదీయుల ప్రభావం వల్ల ఈ పదం తెలుగులో ప్రవేశించింది. ఆంధ్ర మహమ్మదీయుల సాంస్కృతిక సంబంధాల వల్ల ఇటువంటి విశ్వాసంతో కూడిన పదాలు తెలుగులో ప్రవేశించాయి.

పారసి 'త రాజూ' శబ్దం వర్ణలోపం (Syncose) కారణంగా తెలుగు భాషలో 'త్రాసు' గా మారి తిక్కన సోమయాజి మహాభారతంలో ప్రవేశించింది.

"త్రాసులంబోనిచిత్తంబుల తోడుత
ప్రజవివాదములెడ భయములుడిగి"
(భార. శాంతి. 2-375)

ఇంతేగాక తిక్కన కాలానికి చెందిన ఈ పురు శిలాశాసనంలోను ఈ త్రాసు శబ్దం కన్పిస్తోంది.

"ఓగిరానకు త్రాసు నాయము వల్ల"
(క్రీ.శ. 1278)

ఈ 'త్రాసు' శబ్దం వల్ల మహమ్మదీయులకు మనకు తిక్కన కాలానికే వాణిజ్య సంబంధాలున్నాయని తెలుస్తోంది.

వాణిజ్య సంబంధాల వల్ల, రాజకీయ సంబంధాల వల్ల, మత సంబంధాల వల్ల అన్యదేశ్యాలు తెలుగులో లేదా మరే భాషలోనైనా ప్రవేశిస్తాయి. ఈ పాఠంలోని ఇతర అన్యదేశ్య పదాలను పరిశీలించినపుడు ఈ విషయం స్పష్టపడుతుంది. ఒక భాషలోకి ఇంకో భాష నుంచి అన్యదేశ్యాలు ప్రవేశించటమనే సంప్రదాయం అనాది నుంచి ఉంది. రెండు భిన్న భిన్న భాషలను మాట్లాడే వ్యక్తులు కలుసుకున్నప్పుడు తమ తమ అవసరాలను బట్టి ఆ రెండు భాషలలో అధిక గౌరవం ఉన్న భాషను ప్రతిష్ఠ (ఆజీలిరీశిరివీలి) కోసం అనుకరించటాన్ని బట్టి ఆ అధిక ప్రతిష్ఠ ఉన్న భాషా పదాలు న్యూన ప్రతిష్ఠ కల భాషలోకి ప్రవేశిస్తాయి. ఇటువంటి సందర్భాలలో భాషలలో ఆదాన ప్రదానాలు జరుగుతుంటాయి. స్వీయ భాషలోకి ఇంకో భాష నుంచి పదాలను తీసుకోవటం ఆదానమంటారు. స్వీయ భాష నుంచి ఇతర భాషలోకి పదాలు ప్రవేశించటం ప్రదానమని వ్యవహరిస్తారు.

ప్రపంచంలో ప్రతిష్ఠ పొందిన భాష సంస్కృతం. సంస్కృత భాషలోకి కూడా ప్రపంచంలోని ఇతర భాషల నుంచి అనేక పదాలు ప్రవేశించాయి. ఈ విషయాన్ని జైమిని మహర్షి తన మీమాంసాదర్శనంలో తెలిపాడు :

"చోదితంతు ప్రతీయేతావిరోధాత్
ప్రయాణేన" (మీమాంసాదర్శనమ్)

వేద విరుద్ధం కాని సందర్భంలో ఆర్యులకు కొన్ని వేద పదాల అర్థం అవగతం కానప్పుడు మ్లేచ్ఛులకు ఆ అర్థం బాగా తెలిసినప్పుడు ఆమ్లేచ్ఛుల నుండి ఆ పదాల అర్థాలను ఆర్యులు గ్రహించవచ్చు. శబరస్వామి కుమారిలభట్టు ఈ సూత్రాన్ని ఈవిధంగానే వ్యాఖ్యానించారు. కుమారిలభట్టు ఈ సూత్రాన్ని సోదాహరణంగా వివరించాడు. ద్రావిడాది భాషల్లోని వ్యంజనాంత పదాల్ని స్వరాంతపదాలుగా మార్చి విభజిస్తే, ప్రత్యయాదుల్ని కృత్రిమంగా కల్పించి వాటిని సంస్కృత పదాలే అని సంస్కృత పండితులు తెల్పుతున్నారు. ఇది సరికాదు. అన్నం అర్థాన్నిచ్చే ద్రావిడ 'చోర్' శబ్దాన్ని స్వరాంతంగా మార్చి చోర శబ్దాన్ని కల్పించి "బుభుక్షితో కింనకరోతి" అని తెలిపి చోర శబ్ద వ్యుత్పత్తిని ప్రదర్శిస్తున్నారు. ఇటువంటి కృత్రిమవ్యుత్పత్తుల్ని కల్పించే సంస్కృత పండితుల్ని కుమారిలభట్టు ఆక్షేపించాడు. ద్రావిడాది భాషాపదాల స్పష్టార్థాన్ని ద్రావిడాది భాషా వ్యవహర్తల నుంచి మాత్రమే గ్రహించాలని తెలిపి కుమారిలభట్టు ఆధునిక భాషా శాస్త్రజ్ఞులకు ఆదర్శప్రాయుడయ్యాడు.

## తెలుగులోని శబ్దజాలం :

తెలుగులోని శబ్ద జాలాన్ని ఆంధ్ర శబ్ద చింతామణి ఈ క్రింది విధంగా విభజించింది :

"తజ్జా సమాచదేశ్యా
గ్రామ్యాచేయం చతుర్విధాభవతి
ప్రకృతి ద్వయజాతజ్జా
తుల్యాతుసమాప్రవాకినీదేశ్యా" (ఆంధ్ర శబ్ద చింతామణిః సంజ్ఞా. 42)

తెలుగు భాష తజ్జ, సమం, దేశ్యం, గ్రామ్యం అని నాలుగు విధాలు. సంస్కృత ప్రాకృత ప్రకృతి ద్వయం నుంచి వచ్చింది తజ్జ. వాటితో సమమయింది 'సమ' అని, లోక వ్యవహారం వల్ల తెలుసుకోతగింది దేశ్యమని ఆంధ్ర శబ్దచింతామణి పేర్కొంది. చిన్నయసూరి "సంస్కృత ప్రాకృతతుల్యంబగు భాష తత్సమంబు" (బాల వ్యా. సంజ్ఞా. 19)

"సంస్కృత ప్రాకృత భవంబగు భాష తద్భవంబు" (పైది. 20)

"త్రిలింగ దేశ వ్యవహారసిద్ధంబగు భాష దేశ్యంబు" (పైది. 21) అని శబ్దరాశిని చింతామణిననుసరించి విభజించాడు.

"లక్షణ విరుద్ధంబగు భాష గ్రామ్యంబు" (బాల. వ్యా. సంజ్ఞా. 22)

అని మరో విభాగాన్ని సృష్టించి అది ప్రయోగానర్హమని పేర్కొన్నారు.

ఇది ప్రాచీన మతం. ఇందులో (ఈ విభజనలో) అన్యదేశ్య ప్రసక్తి ఏ మాత్రమూ లేదు. ప్రౌఢ వ్యాకర్త కూడా ఇంతే.

సంస్కృత సమాలు కాని సంస్కృత భవాలు కాని అన్యదేశ్యాలే అని ఆధునిక భాషాశాస్త్రవేత్తలు సిద్ధాంతం. సంస్కృత సమాలు సంస్కృత భవాలు సంస్కృత భాష నుంచి జనించగా, ప్రాకృత సమాలు ప్రాకృత భవాలు ప్రాకృత భాష నుంచి పుట్టాయి. శాసనాలలోని ఆంధ్రసారస్వతంలోను సంస్కృత సమశబ్దాలు అనేకం ప్రవేశించాయి. క్రీ.శ. 200 సంవత్సరానికి చెందిన గుంటూరు జిల్లా అమరావతి శాసనంలోని 'నాగబు' శబ్దం సంస్కృత సమం. సంస్కృత నాగ - (పాము) శబ్దానికి 'బు' అనే తెనుగు ప్రథమా విభక్తి ప్రత్యయం చేరగా ఈ శబ్దం తెలుగు పదం అయింది కాగా ఇది సంస్కృత సమశబ్దం. క్రీ.శ. 575 -

600 సంవత్సరానికి చెందిన ఎట్టిగుడిపాడు శిలాశాసనంలో 'నవప్రియ' అనే పదం సక్షి (ఎసాక్షి) పదం ఈ రెండూ సంస్కృత సమాలు. ఇదే కాలానికి చెందిన ధనం జయుని కలమళ్ళ శాసనంలోని "పఞ్చ మహాపాతక'' అనేది ఇట్టిదే. నన్నయ భట్టారకులు తమ మహాభారతంలో మొదట సంస్కృత శ్లోకాన్ని రచించి తర్వాత ఒక వచనాన్ని తర్వాత ఒక పద్యాన్ని రచించారు. మహాభారతంలోని ఈ మొదటి తెలుగు పద్యం సంస్కృత పద భూయిష్ఠం.

"రాజకులైక భూషణుఁడు రాజమనోహరుఁడన్యరాజతే
జోజయశాలిశౌర్యుఁడు విశుద్ధయశశ్శరదిందు చంద్రికా
రాజిత సర్వలోకుడపరాజిత భూరిభుజాకృపారాధ
రాజల శాంత శాత్రవ పరాగుఁడు రాజమహేంద్రుఁడున్నతిన్''

(ఆంధ్ర మహాభారతము ఆదిపర్వము 1-3)

ఈ పద్యంలో 7 సమాస భూయిష్ఠ సంస్కృత సమాలున్నాయి.

సంస్కృతభవాలు అనేకం తెలుగులో ప్రవేశించాయి. ఇప్పుడు సంస్కృత భవాలను పరిశీలిద్దాం.

## వర్ణ సమీకరణం :

రెండు విభిన్న వర్ణాలు ఒక పదంలో ఉన్నప్పుడు అవి కలిసిపోయి ఒకే వర్ణంగా ఏర్పడటమే వర్ణ సమీకరణం. ద్రావిడ భాషలలో సంయుక్తత లేని కారణంగా సంస్కృతంలో భిన్న వర్ణాలతో సంయుక్తంగా ఉన్న పదాలు తెలుగులో ఎరవు మాటలుగా ప్రవేశించేటప్పుడు సమీకరణం పొంది ద్విత్వాక్షరాలుగా మారతాయి.

**ఉదా :** సంస్కృత పదం తెలుగు

| సంస్కృత పదం | | తెలుగు |
|---|---|---|
| శూర్పణఖా | > | చుప్పనాక |
| నిత్య - | > | నిత్తెము |
| సత్య - | > | సత్తెము |
| స్వత్వ - | > | సొత్తు |
| వ్యత్యాస - | > | వెత్తేసము |

## స్వర భక్తి :

సంయుక్తాక్షరాలలో ఒక అచ్చు చేరి సంయుక్తత పోవటం. తెలుగులో సంయుక్తాక్షరాలు లేని కారణంగా సంస్కృత పదాలలో స్వరభక్తి కలిగి తెలుగు పదాలవలె రూపును సంతరించుకుంటాయి.

| సంస్కృతం | | తెలుగు |
|---|---|---|
| కీర్తి - | > | కీరితి |
| చంద్ర - | > | చందురుడు |
| మంత్రిన్- | > | మంతిరి |
| మర్యాదా | > | మరియాద |
| రాత్రి | > | రాతిరి |

**వర్ణనాశం** (Syncose) :

పదంలోని ఒక వర్ణం లోపిస్తుంది. ఈ కారణంగా తెలుగులో కొన్ని తద్భవాలేర్పడ్డాయి.

| సంస్కృతం | | తెలుగు |
|---|---|---|
| తర్దూ | > | త్రెడ్డు |
| పర్వన్ | > | ప్రబ్బము |

**పదాది యకార లోపం :**

పదం మొదట వచ్చిన యకారం లోపిస్తుంది.

| సంస్కృతం | | తెలుగు |
|---|---|---|
| యుగ - | > | ఉగము |
| యుగాది- | > | ఉగాది |
| యువతీ | > | ఉవిద |

సంస్కృతంలో పదాదిని పరుషాక్షరాలుండగా తెలుగులో సరళాక్షరాలుగా మారాయి.

| సంస్కృతం | | తెలుగు |
|---|---|---|
| కేతకి | > | గేదఁగి |
| ఖాతికా | > | గాదియ / గాదె |
| పారిభద్ర | > | బాడిద |
| పాశికా | > | బాసికము |
| పోత | > | బోద |

**అనునాసిక్యం :**

పదాలలో లేని అనునాసిక్యం కల్గటం, ఉన్న అనునాసిక్యం పోవటం జరుగుతుంటుంది. సంస్కృత పదాలలో లేని అనునాశిక్యం తెలుగులో రావటం

| సంస్కృతం | తెలుగు |
|---|---|
| నాయక - | నాయంకుడు |
| భట - | బంటు |

ఇక ప్రాకృత పదాలు తెలుగులో ప్రవేశించేటప్పుడు పొందే మార్పులను పరిశీలిద్దాం.

| సంస్కృతం | | ప్రాకృతం | | తెలుగు |
|---|---|---|---|---|
| అటవీ | > | అడవీ | > | అడవి |

| | | | | |
|---|---|---|---|---|
| ఆశ | > | ఆసా | > | ఆస |
| ఉత్కట | > | ఉక్కడ - | > | ఉన్కడము |
| ఊషర - | > | ఊసర - | > | ఊసర |
| ఖాదన - | > | ఖాణ - | > | ఖాణము |
| గ్రాస - | > | గాస - | > | గాసము |
| త్యాగ - | > | ఛాగ - | > | ఛాగము |
| యమ - | > | జమ - | > | జముఁడు |
| ద్యూత - | > | జూద - | > | జూదము |
| స్థాన - | > | ఠాణ - | > | ఠాణము |
| తంత్రీ - | > | తంతీ - | > | తంతి |
| ముక్తి - | > | ముత్తి | > | ముత్తి |
| రాజ్ఞా | > | రాణీ | > | రాణి |
| వైర - | > | వేర | > | వేరము |
| శ్రీ | > | సిరీ | > | సిరి |

ప్రాకృత పదాలు తెలుగులో ప్రవేశించేటప్పుడు కొన్ని ధ్వని పరిణామాలు చోటుచేసుకున్నాయి.

పదాది రేఫ ఘటిత సంయుక్త పదాలుగా ప్రాకృతం నుండి తెలుగులో ప్రవేశించినప్పుడు వర్ణనాశం (Syncose) పొందాయి. పొంది తెలుగులో ఏర్పడ్డాయి.

| | | | | |
|---|---|---|---|---|
| సంస్కృతం | > | ప్రాకృతం | > | తెలుగు |
| కిరీటిన్ | > | కిరీడి | > | క్రీడి |
| కురవక - | > | కురవయ - | > | క్రోవి |

పారసి పదమయిన తరాజూ తెలుగులోకి వచ్చినప్పుడు ఇదేవిధంగా వర్ణనాశం పొంది త్రాసు అయింది. పదాదిని సంయుక్త రూపమేర్పడటం విశేషణం.

మూల ద్రావిడ భాషలో పదాదిని దంత మూలీయ వర్ణాలు మూర్ధన్య వర్ణాలు లేవు. ఇదే పద్ధతి ప్రాచీన తెలుగు భాషలో కూడా ఉన్నట్లు ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం. పరాయి భాషా పదాలు మన తెలుగు భాషలో ప్రవేశించేటప్పుడు పదాదిని దంత మూలీయ మూర్ధన్య వర్ణ ఘటిత శబ్దాలకు పూర్వం ఒక అచ్చును చేర్చి అనన్య భాషా పదాలుగా గ్రహించటం జరిగింది. ఈ పద్ధతిని భాషా శాస్త్రంలో అజాదిత్యమంటారు.

| సంస్కృతం | | ప్రాకృతం | | తెలుగు |
|---|---|---|---|---|
| రఙ్గ | > | రంగ - | > | అరుగు (వేదిక) |
| రూప | > | రూప - | > | ఉరుప |
| రథ | > | - | > | అరదము |

ప్రాకృత భవాలలో పదాది వర్ణం లోపించిన సందర్భాలు చాలా ఉన్నాయి.

| సంస్కృతం | | ప్రాకృతం | | తెలుగు |
|---|---|---|---|---|
| సర్షప - | > | సారవ | > | ఆవ |

| | | | | |
|---|---|---|---|---|
| హింగు - | > | హింగు - | > | ఇంగువ |
| హిమ - | > | హిమ - | > | ఇవము |
| శుల్క - | > | సుంక - | > | ఉంకువ |

వర్ణ వ్యత్యయం కారణంగా కొన్ని ప్రాకృత శబ్దాలు తెలుగులోకి వచ్చి చేరాయి.

| సంస్కృతం | | ప్రాకృతం | | తెలుగు |
|---|---|---|---|---|
| అలక్తక - | > | అలత్తక - | > | లత్తుక |
| అహంకార - | > | హంకార - | > | హంకారము |

ఈ పై ఉదాహరణలను పదాది అజ్లోపానికి ఉదాహరణలుగా కూడా ఇవ్వవచ్చు.
కృతక ప్రామాణిక రూపంగా ఒకే ఒక ప్రాకృతభవ శబ్దం కన్పిస్తోంది.

| సంస్కృతం | | ప్రాకృతం | | తెలుగు |
|---|---|---|---|---|
| ఆ రాత్రిక - | > | ఆరత్తియ | > | హారతి (<ఆరతి) |

## అన్యదేశ్యాల్లో అర్థ పరిణామం :

భాషలలో శబ్ద పరిణామం జరగటం ఎంత సహజమో అర్థ పరిణామం జరగటం కూడా అంతే సహజం. భాషలోని పదజాలంతో జరిగే మార్పుల్ని అర్థ పరిణామం (remantic change) అని అర్థ పరిణామ శాస్త్రజ్ఞులు నిర్వచించారు. అర్థ పరిణామం ఎందుకు జరిగిందో సమగ్రంగా చెప్పలేము కాని అది ఎలా జరిగిందో వివరించవచ్చు.

అన్యభాషా పదాలు భాషలో ప్రవేశించినపుడు శాబ్దికమైన మార్పులతో పాటు ఆర్థికమైన కొన్ని మార్పులు జరగటంలో ఆశ్చర్యం లేదు. తెలుగు భాషలో అనేక సంస్కృత పదాలు ఆదిలోనే ప్రవేశించాయి. ప్రాఙ్నన్నయ యుగంలోనే తెలుగు శాసనాలలో అనేక సంస్కృత ప్రాకృత పదాలు ప్రవేశించాయి. కావ్య భాషలోను వ్యవహారం లోను ప్రవేశించిన అనేక సంస్కృత ప్రాకృత పదాలలో అర్థ పరిణామం జరిగింది. ఈ పరిణామాన్ని పరిశీలిద్దాం.

అభిమానం (< సం. అభిమాన -) :

1. ధనాదుల వల్ల కలిగే గర్వం; 2. ఆత్మ గౌరవం. ఈ ఆత్మ గౌరవమే కాకుండా ఈ అభిమాన పదానికి తెలుగులో ఇష్టం, ప్రీతి, గౌరవం అనే అర్థాలు ఉన్నాయి.

ఉదా : నేనంటే అతనికి అభిమానం.
అభిమానించు = ప్రీతితో చూచు
అతణ్ణి అభిమానిస్తున్నాడు.

అతిశయం (< సం. అతిశయ - అధికం, ఎక్కువ)

ఈ పదానికి తెలుగు వారి వ్యవహారంలో గర్వం అనే అర్థం ఉంది.
ఆమెకు అతిశయం ఎక్కువ (గర్వం ఎక్కువ అని అర్థం)

సంస్కృతంలోని అంతస్థం శబ్దానికి 1. రహస్యం; 2. మరుగుచోటు; 3. మేడ పై భాగం అనే అర్థాలు ఉన్నాయి. తెలుగులో ఈ పదం 'అంతస్తు' గా మారి మేడపై భాగం అనే అర్థంతోపాటు పరువు, హోదా (Status) అనే అర్థాల్లో వాడుకలో ఉంది.

ఉదా : నీ అంతస్తు ఎంత

అంతస్తుకు తగినట్లు నడచుకోవాలి.

తెలుగులోని సంస్కృత అభ్యంతర పదానికి అడ్డు, ఆటంకం అనే అర్థాలున్నాయి. ఈ అర్థం సంస్కృత భాషలో ఈ పదానికి లేవు.

సంస్కృతంలోని అభ్యర్థి పదానికి యాచించేవాడు, కోరేవాడు అనే అర్థాలు మాత్రమే ఉన్నాయి. ఈ రోజు ఈపదానికి ఎన్నికల్లో నిలబడ్డ వ్యక్తి; ఉద్యోగానికి దరఖాస్తు పెట్టిన వ్యక్తి అనే అర్థాల్లో మాత్రమే ఈ పదం వాడబడుతోంది.

సంస్కృత భాషలోని అసహ్య పదానికి ఆ భాషలో సహించరానిది, సాధ్యం కానిది అని మాత్రమే అర్థాలు. కాని తెలుగులో ఈ అసహ్యపదానికి 'రోత' అనే అర్థంలో వాడుతున్నారు.

'అవసరము' అనే పదానికి అక్కర (necessity) అనే అర్థంలో నేటి ప్రయోగం. సంస్కృతంలో సమయం, తగిన సమయం అనే అర్థంలో ప్రయోగించబడింది. తెలుగులో కూడా నన్నయ గారు "అవసరజ్ఞుండయి వ్యాసుఁడే తెంచెనంత" అని సంస్కృతంలో ఉన్న అర్థంలోనే ప్రయోగించారు. నేడు అక్కర అనే అర్థం ఉదా : అవసరం తీరిపోయాక ఎవరైనా ఎందుకు కనిపిస్తారు?

ఉత్తరము (< సం. ఉత్తర - 1. ఒక దిక్కు; 2. పైది; 3. అతిక్రమించినది; 4. ఎక్కువ; 5. సమాధానం) తెలుగులో ఈ పదానికి లేఖ అనే అర్థం కలిగింది. ఉదా : ఇవ్వేళ నాకో ఉత్తరం వచ్చింది.

క్రీ.శ. 1900 సంవత్సరంలో ఫ్రెంచి భాషా శాస్త్రవేత్త బ్రెయల్ (Breal) అర్థ పరిణామాన్ని కొన్ని రకాలుగా వర్గీకరించాడు. ఆ పద్ధతిని తెలుగులోని అన్యదేశ్య పదాలకు అన్వయించి అవలోకిద్దాం.

**అర్థ వ్యాకోచం** (Extension of meaning) :

పరిమితార్థంలో ప్రయోగింపబడే పదం విస్తృతార్థంలో వాడబడితే అర్థ వ్యాకోచం అనబడుతుంది.

అష్టకష్టాలు : 8 కష్టాలు : 1. దేశాంతరగమనం; 2. భార్యావియోగం; 3. ఆపత్కాల బంధు దర్శనం; 4. ఉచ్ఛిష్ట భోజనం; 5. శత్రు స్నేహం; 6. పరాన్న ప్రతీక్షణం; 7. అప్రతిష్ఠ; 8. దారిద్ర్యం. వాడు అష్టకష్టాలు పడుతున్నాడు అన్నప్పుడు పైన చెప్పిన 8 కష్టాలేకాకుండా ఏ విధమైన కష్టమైనాకావచ్చు. కష్ట సామాన్యవాచిగా అష్టకష్టాలు పదం నేడు వ్యవహారంలో ఉంది.

మహరాజు : గొప్ప రాజు అని అర్థం. తెలుగులో ధనవంతుడు అని అర్థం.

రాణి : రాజు గారి భార్య రాణి. కాని ధనికురాలు అనే అర్థంలో ఈ పదాన్ని వాడుతున్నారు.

ఉదా : ఆమెకేమమ్మా ! రాణి గారు.

ఉర్దూలోని "షుతురునాల్" అనే పదానికి ఒంటిమీద ఎక్కించి తీసుకుపోయే ఫిరంగి అని అర్థం. కాని తెలుగులో ఈ పదం ఫిరంగి సామాన్యవాచి.

"అజగర ప్రతిమంబులగు కంచు షుతురునా

ళములు పన్నిన జిరాసమదగజములు" (రంగా. 1-158) అని కవిప్రయోగం.

**అర్థ సంకోచం** (Narrowing of meaning) :

ఒక పదాన్ని పరిమితార్థంలో ప్రయోగించినప్పుడు అర్థ సంకోచం జరిగిందని పేర్కొంటారు. అప్పుడు ఆ పదం విస్తృతార్థాన్ని కోల్పోతుంది. చీర సంస్కృత పదం. ఈ పదానికి స్త్రీలు పురుషులు ధరించే వస్త్రమని అర్థం. ఇది వస్త్ర సామాన్యవాచి. "ఆ ఋషి పుత్రుడు కట్టిన చీరలు" అని నన్నయ భట్టారకుల ప్రయోగం. నేడు 'చీర' అంటే స్త్రీలు ధరించే వస్త్రం మాత్రమే కాబట్టి ఇక్కడ అర్థ సంకోచం జరిగింది. 'సాహిబ్' అనే ఉర్దూ పదానికి చెలి, సహచరుడని అర్థం . . . తెలుగులో సాహిబు అంటే మహమ్మదీయుడని అర్థం. ఇక్కడ అర్థ సంకోచం స్పష్టం.

**అర్థ గౌరవం** (Elevation of meaning) :

అర్థగౌరవాన్ని అర్థోత్కర్ష అని కూడా వ్యవహరిస్తారు. ఒక పదానికి నిందార్థంలో కాని సామాన్యార్థంలో కాని అర్థమున్నప్పుడు ఆ పదానికి గౌరవార్థం కలిగినట్లయితే అర్థగౌరవం లేదా అర్థోత్కర్ష కలిగిందని చెప్పవచ్చు. దీనికి ఉదాహరణగా సంస్కృత సభిక శబ్దాన్ని ఉట్టంకిస్తూంటారు. "సభికా ద్యూతకారకాః" అని అమరం. సంస్కృతంలోని సభిక శబ్దానికి జూదం ఆడించేవాళ్ళు లేదా జూదమాడేవాళ్ళు (జూదగాళ్ళు) అని అర్థం. సభికులు అంటే సభాసదులు (రాజుగారి సభలో ఉన్నవారు, సభ్యులు) అనే అర్థంలో తర్వాత ప్రయోగించబడింది. తిక్కన విరాటపర్వంలో "ఈ సభికుల్ కనుంగొన" అని ప్రయోగించారు. సభిక శబ్దానికి తెలుగులో అర్థగౌరవం కల్గింది.

ముహూర్త శబ్దానికి సంస్కృతంలో నిమిషకాలమని అర్థం. ఇది కేవలం బోధకం. శుభకార్యానికి నిర్ణీతమయిన పవిత్ర కార్యమనే అర్థంలో ఈ పదం వాడబడుతోంది. ఈ విధంగా ఈ పదానికి అర్థ గౌరవం కల్గింది.

**అర్థాపకర్ష** (Degradation of Meanings) :

పదానికి ఉన్న అర్థం కంటే న్యూనార్థంలో లేదా నిందార్థంలో లేదా నీచార్థంలో పదం వాడబడితే అర్థాపకర్ష జరిగిందని పేర్కొంటారు.

**ఛాందసుడు లేదా చేదస్తుడు :**

ఈ పదానికి వేదవిదురుడు అని అర్థం. కాని నేడు ఈ పదానికి లోకజ్ఞానం లేనివాడనే అర్థం కలిగింది. సంస్కృత కైంకర్య పదానికి సేవ, పూజ అనే అర్థాలుండగా నేడు కైంకర్య పదానికి దొంగిలించటమనే అర్థం కలిగింది.

ఉదా : అతడు కైంకర్యం చేస్తున్నాడు.

**లక్ష్యార్థసిద్ధి** (Transfer of Meaning) :

ఆధారాధేయ సంబంధం వల్ల కాని అంగాడి సంబంధంవల్లకాని, కార్యకారణ సంబంధం వల్ల కాని లక్ష్యార్థాలు ఏర్పడతాయి. కాలక్రమేణా ఇవి రూఢికెక్కుతాయి.

**ముష్టి :**

ఇది సంస్కృత పదం. దీనికి పిడికిలి అని అర్థం. ఆధారమయిన పిడికిలి ఆధేయమయిన బియ్యానికి అర్థమై "ముష్టి" అంటే బియ్యమని ఈ ముష్టి పదానికి అర్థం కలిగింది. నేడు బియ్యమే కాక డబ్బు కాని మరేదయినా కాని కావచ్చు. కాబట్టి ఈ పదం లక్ష్యార్థానికి మంచి ఉదాహరణ.

**దాహం :**

దాహమనే సంస్కృత పదానికి దహించటం, తాకించటం అని అర్థం. కారణకార్య సంబంధం వల్ల పానీయం అనే అర్థం కల్గింది.

**మర్యాద :**

ఈ సంస్కృత పదానికి 'హద్దు' అని అర్థం. తెలుగులో లక్ష్యార్థసిద్ధి కలిగి గౌరవం మన్నన అర్థాలు మర్యాద శబ్దానికి కలిగాయి.

**లోక నిరుక్తి** (Folk etymology) :

సరయిన వ్యుత్పత్తిని తెలపకుండా పదాలలోని అక్షరాలను లేదా అక్షర సముదాయాన్ని గ్రహించి వాటికి తప్పుగా అర్థం చెప్పి నిరుక్తి (etymology) ని చెప్పటం లోక నిరుక్తి.

'చంద్రమస్' శబ్దం నుంచి చంద్ర శబ్దం సంస్కృతంలోనే కలిగింది. కాని ఈ చంద్రమస్ పదాన్ని దృష్టిలో ఉంచుకొని తెలుగులో 'చందమామ' పదాన్ని కల్పించారు. ఇక్కడ మామ శబ్దం వల్ల 'చందమామ' శబ్దాన్ని నిష్పన్నం చేసి ప్రయోగించటం విశేషం.

చక్రకేళి : ఈ పదం లోక నిరుక్తి వల్ల కల్గిందే.

ఈ 'చక్రకేళి' పదంలోని చక్ర - శర్కరా సంబంధం. దీనికి చక్ర శబ్దానికి సంబంధం లేదు. సం. కదళ శబ్దభవం కేళీ.

| ప్రాకృతం | | తెలుగు |
|---|---|---|
| సక్కరాక కయళీ | > | చక్రకేళీ (వర్ణ వ్యత్యయం) |

**ఆధునిక హింద్వార్య భాషలలోని పదాలు తెలుగులో ప్రవేశించటం :**

ఆంధ్రదేశ సరిహద్దులో కళింగరాజ్యం (ఒరిస్సా రాష్ట్రం) ఉంది. ఆంధ్రులకు ఓఢ్రులకు కల సంబంధాలు ప్రాచీనకాలం నుంచి ఉన్నాయి. హింద్వార్యభాష అయిన ఒరియా భాష నుండి కొన్ని పదాలు తెలుగులో ప్రవేశించాయి.

జనాబ :
వి. జనసంఖ్య
ఒ. జనాబ
< ఒ. జనాబ

పన్నె
వి. దుమ్మెన
ఒ. పన్నె దుమ్మెన
< ఒ. పన్నె

బుగత
వి. భూస్వామి
ఒ. బుగత
< సం. ఒ. బుగత

భోగట్టా వి. సమాచారం, వివరం
ఒ. భోగట్టా
<ఒ. భోగట్టా

రేక వి. బాల్చీ, చేద
ఒ. రేక చేద
< ఒ. రేక

కంబారి (రీ) వి. సేవకుడు, నౌకరు
ఒ. కబారి నౌకరు
<ఒ. కబారి

ఈ పై పదాలు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో జనాల నిత్య వ్యవహారంలో ఉన్నాయి. ఇవన్నీ తెలుగులోని ఒరియా నుంచి వచ్చిన అన్యదేశ్యపదాలు.

ఒరిస్సా తెలుగు భాషల వలె తెలుగు మరాఠీ భాషలు కూడా అన్యోన్య సంబంధం కలవి. కాబట్టి మరాఠీ నుంచి తెలుగులోకి అనేక పదాలు వచ్చి చేరాయి.

ఉగ్రాణము వి. సామాను పెట్టుకొనే గది
మరాఠీ ఉగ్రాణకు సామానుగది
< మరాఠీ ఉగ్రాణకు

గంగాళము వి. మూతి వెడల్పు కల పెద్ద పాత్ర
మరాఠీ గంగాళ్ వృత్తాకార లోహపాత్ర
< మరాఠీ విశేషం గంగాళ్

దచ్చి వి. ఎనిమిది
మరాఠీ. దచ్చి ఎనిమిది
< సం. దచ్చి

పాగ వి. శిరోవేష్టనం
మరాఠీ. పాగ శిరోవేష్టనం
< మరాఠీ పాగ

బిడారడు వి. 1. వాసస్థానం; 2. విడిది; 3. కేళీగృహం.
మరాఠీ. బిడార ఇల్లు, విడిది, ఉగ్రాణం
< మరాఠీ బిడార

తెలుగులో ఇళ్ళపేర్లలో ఉండే '-రావు' శబ్దం మరాఠీ పదం మరాఠీలో 'రావ్వె'.

## తెలుగులో ప్రవేశించిన తమిళ, కన్నడ పదాలు :

తమిళ కన్నడ భాషా వ్యవహర్తలకు మనకు సరిహద్దులున్నాయి, సంబంధాలు చిరకాలం నుంచి ఉన్నాయి. కాబట్టి ఆ భాషాపదాలు కొన్ని మన భాషలో ప్రవేశించాయి.

తమిళ పదాలు అసమీకృతంగా తెలుగులో చేరివని.

| | |
|---|---|
| అరంగేట్రం | వి. నృత్యం<br>తమి. అరంగేట్రం నృత్యం<br>< సం. అరంగేట్రం |
| ఆళ్వారు | వి. విష్ణుభక్తుడు<br>తమి. ఆళ్వార్ విష్ణుభక్తుడు<br>< తమి. ఆళ్వార్ |
| తిరుమల | వి. తిరుపతి కొండ<br>తమి. తిరుమలై తిరపతి కొండ<br>< తమి. తిరుమలై |
| సాంబారు | వి. అన్నంలో కలుపుకునే ద్రవ పదార్థం<br>తమి. సాంబార్ పైది<br>< తమి. సాంబార్ |

**తెలుగులో సమీకృతాలయిన తమిళ పదాలు :**

తమిళంలోని మూర్ధన్య వర్ణాలు తెలుగులో దంత మూలీయాలుగా మారాయి.

| తమిళం | | తెలుగు |
|---|---|---|
| అణ్ణామలై | > | అన్నామల |

తమిళ పదాలలోని వర్ణాలు తెలుగులో లోపిస్తాయి.

| తమిళం | | తెలుగు | అర్థం |
|---|---|---|---|
| సాత్తాద | > | సాతాని | వైష్ణవభక్తుడు |
| ఎడుత్తు | > | ఎత్తు | తీసుకోవటం |
| సాపాట్టు | > | సాపాటు | భోజనం |

**తెలుగులో ప్రవేశించిన అసమీకృత కన్నడ పదాలు :**

| కన్నడం | | తెలుగు | అర్థం |
|---|---|---|---|
| కసుమాల | > | కసుమాలం | మలినం |
| మజ్జిగె | > | మజ్జిగ | చల్ల |
| గొత్తు | > | గొత్తు | గుర్తు |

ఆదిలో తెలుగులో హకారాది పదాలు లేవు. హకారం పదాలన్నీ అన్యదేశ్యాలుగానే స్థూలంగా భావించవచ్చు. కన్నడంలో పదాది పకారం హకారంగా మారింది. ఆవిధంగా మారిన పదాలలో కొన్ని తెలుగులో ప్రవేశించాయి. ఈవిధంగా పదాది కకారాది పదాలకు అంకురార్పణ జరిగింది. తెలుగులో 1236 ధాతువులుండగా హకారాది ధాతువులు రెండు మాత్రమే. అవి హత్తు, హెచ్చులు. ఈ రెండు కన్నడం నుంచి, తెలుగులో ప్రవేశించాయి.

| కన్నడం | | తెలుగు | అర్థం |
|---|---|---|---|
| హంగు | > | హంగు | అనుకూలం |
| కత్తు | > | హత్తు | కలుపు |
| హాళి | > | హాళి | వరస |
| హండి | > | హండి | పొల్లు |

## తెలుగులోని సమీకృత కన్నడ పదాలు

| కన్నడం | | తెలుగు | అర్థం |
|---|---|---|---|
| అగడు | > | గాడు | పొగరు |
| ఒళగె | > | ళోగా | లో |

కన్నడంలోని మూర్ధన్యాక్షరాలు తెలుగులో దంత మాలవీయాలౌతాయి.

| కన్నడం | తెలుగు | అర్థం |
|---|---|---|
| హోణరు | హోనరు | అందం, ఇంపు |

## పాశ్చాత్య భాషల నుంచి తెలుగులో ప్రవేశించిన పదాలు :

పాశ్చాత్య భాషలయిన ఇంగ్లీషు, ఫ్రెంచి, డచ్చి, పోర్చుగీసు పదాలు తెలుగులో ప్రవేశించాయి. తెలుగుపై ఉర్దూ భాషా ప్రభావం అధికంగా ఉంది. మహమ్మదీయులు దాదాపు 400 సంవత్సరాల పాటు తెలుగు నేలపై ఉండి తెలుగుపై ఎంతో ప్రభావాన్ని చూపారు. ఈ కారణంగా అనేక ఉర్దూ పదాలు మనభాషలో ప్రవేశించాయి.

ఖుసి — వి. సంతోషం
ఉర్దూ. ఖుసీ సంతోషం
< ఉర్దూ. ఖుసీ

పంజు — వి. ప్రకాశించే రత్నాలు చెక్కిన
ఉర్దూ పంజ్ జ్యోతి
< ఉర్దూ పంజ్

బాజార్ — వి. విపణి, మార్కెట్టు
ఉర్దూ. బాజార్
< ఉర్దూ బాజార్

రోజు — వి. దినం
ఉర్దూ. రోజ్ దినం
< ఉర్దూ రోజ్

వజీరు — వి. మంత్రి
ఉర్దూ. వజీర్ మంత్రి
< ఉర్దూ వజీర్

సర్దారు వి. సేనాపతి
ఉర్దూ సర్దార్ సేనాపతి
< ఉర్దూ సర్దార్

హవేలీ వి. ప్రాసాదం
ఉర్దూ హవేలీ
< ఉర్దూ హవేలీ

**వర్గ సమీకరణం :**

| ఉర్దూ | | తెలుగు | అర్థం |
|---|---|---|---|
| ఫర్ద్ | > | పద్దు | అకౌంటు |

అరబీ పదమయిన అల్లాహ్ తెలుగులో 'అల్లా' గా మారింది. ఇక్కడ '-హ్' లోపించింది.

**తెలుగులోని అసమీకృత పోర్చుగీసు పదాలు :**

అల్పీ వి. గుండుసూది
పోర్చు. అల్పి గుండుసూది
< పోర్చు. అమీ

కమీజు వి. చొక్కా
పోర్చు. కమీజా చొక్కా
< పోర్చు. కమీజా

పీపా వి. పాత్రవిశేషం
పోర్చు. పీపా పాత్ర విశేషం
< పోర్చు పీపా

మేజా వి. బల్ల
పోర్చు. మేజా బల్ల
< పోర్చు మేజా

**తెలుగులోని పోర్చుగీసు సమీకృత పదాలు :**

| పోర్చుగీసు | తెలుగు | అర్థం |
|---|---|---|
| కొస్తా | కోస్తా | సముద్రతీరం |
| తోకాల్య | తువాలు | తుండుగుడ్డ |
| బల్ది | బాల్చా | చేద |

డచ్చి పదమయిన 'క్లోవర్' తెలుగులో విప్రకర్ష వల్ల 'కళావరు' గా మారింది. తెలుగులోని 'మదాము' ఫ్రెంచి పదమయిన మదాకు నుండి ఏర్పడి కేసినో కూడా ఫ్రెంచి పదమే.

తెలుగులోని 'పంపరపనాస' డచ్చి పదమయిన "పంపెల్ మెఎస్" నుంచి ఏర్పడింది.

క్రీ.శ. **1639** నుండి ఆంగ్లేయులు మనదేశానికి రావటం మొదలు పెట్టారు. నాటి నుండి **15-8-1947** వరకు మన భారతదేశంలో ఉండి ఆంగ్లేయులు మన దేశభాషలకై విశేష ప్రభావాన్ని చూపారు. తెలుగులో ఈ కారణంగా అనేక ఇంగ్లీషు మాటలు ప్రవేశించాయి.

**ఇంగ్లీషు నుండి తెలుగులోకి వచ్చిన అసమీకృత పదాలు :**

| ఇంగ్లీషు | తెలుగు |
|---|---|
| కోర్ట్ | కోర్టు |
| కార్డ్ | కార్డు |
| పోస్టాఫీస్ | పోస్టాఫీసు |
| కమిటీ | కమిటీ |
| కాఫీ | కాఫీ |
| కాలేజ్ | కాలేజి |
| యూనివర్సిటీ | యూనివర్సిటి |
| గ్రాంట్ | గ్రాంటు |
| ప్రెస్ | ప్రెస్సు |
| రోడ్ | రోడ్డు |
| హాల్ | హాలు |

**ఇంగ్లీషు నుంచి తెలుగులో ప్రవేశించిన సమీకృతాంగ్ల పదాలు :**

ఇంగ్లీషులో ఫ (F) ఉచ్చారణ తెలుగులో పకారంగా మారింది. ఈ పకారోచ్చారణ ముఖ్యంగా గ్రామీణుల్లో ఉంది.

| ఇంగ్లీషు | తెలుగు |
|---|---|
| ఆఫీస్ | ఆపీసు |
| కాఫీ | కాపీ |
| ఫీజ్ | పీజు |
| టిఫిన్ | టిపిను |

ఇంగ్లీషు పదాలలో పదానికి సంయుక్తాక్షరాలుంటే ముందు ఒక అచ్చుకు తెలుగులో చేర్చుతారు.

| ఇంగ్లీషు | తెలుగు |
|---|---|
| స్టాంప్ | ఇస్టాంప్ |
| స్కూల్ | ఇస్కూలు |
| స్పేడ్ | ఇస్పేటు |

**మాదిరి ప్రశ్నలు :**

**I ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.**

1. తెలుగులోని పదజాలాన్ని వర్గీకరించండి.
2. అన్యదేశ్యాన్ని నిర్వచించి సోదాహరణంగా నిర్వచనాన్ని నిరూపించండి.

3. తెలుగులో ప్రవేశించిన తద్భవ రూపాలను సోదాహరణంగా నిరూపించండి.
4. తెలుగులో ప్రవేశించిన ఆధునిక హిందార్య భాషా పదాలను పరిశీలించండి.
5. తెలుగులో ప్రవేశించిన యూరోపియన్ భాషా పదాలను వివరించండి.
6. తెలుగులోకి సజాతీయ భాషల నుండి ఎరవు మాటలుగా ప్రవేశించిన పదాలను పరిశీలించండి.
7. తెలుగు అన్యదేశ్యాలలోని అర్థ పరిణామాన్ని సోదాహరణంగా నిరూపించండి.
8. తెలుగు అన్యదేశ్యాలల్లోని ధ్వని పరిణామాల్ని నిరూపించండి.

**II ఈ క్రింది వాటికి లఘు వ్యాఖ్యలు వ్రాయండి.**

1. అన్యదేశ్య నిర్వచనం
2. అర్థ వ్యాకోచం
3. వర్ణ సమీకరణం
4. పోర్చుగీసు పదాలు తెలుగులో ప్రవేశించటం
5. తెలుగులోని తమిళపదాలు

## సంప్రదింపు గ్రంథాలు


1. కృష్ణమూర్తి, భద్రిరాజు తెలుగు భాషాచరిత్ర, శ్రీ పొట్టి శ్రీరాములు, తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ - 4, 2000.
2. చక్రధరరావు, లకంసాని భాషా శాస్త్ర వ్యాసములు, తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం - 3, 1968.
3. దొణప్ప, తూమాటి, వైకృత పద స్వరూప నిరూపణము, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన భవన్, 4-1-435 బాంక్ స్ట్రీట్, హైదరాబాద్ - 1, 1987.


## చదువదగిన గ్రంథాలు :


G.N. Reddy, A study of Telugu Semantics 1966, Sri Venkateswara University, Tirupati.


**- ఆచార్య లకంసాని చక్రధరరావు**

**302TL21**

# మాదిరి ప్రశ్నాపత్రం

# M.A. TELUGU

## SEMESTER - III - PAPER-II

## EVOLUTION OF TELUGU LANGUAGE

## తెలుగు భాషా వికాసం

**సమయం: 3 గంటలు** **మార్కులు: 70**

**ఈ క్రింది ప్రశ్నలలో ఐదింటికి సమాధానాలు రాయండి. అన్నింటికి మార్కులు సమానం.**

1. తెలుగు-తెనుగు-ఆంధ్ర పదాల చరిత్రను పరిశీలించండి?
2. ప్రాఙ్నన్నయ యుగపు తెలుగు భాషా స్వరూపాన్ని విశ్లేషించండి?
3. ప్రాచీన-ఆధునిక తెలుగు భాషలో సంధిని గురించి తులనాత్మకంగా విశ్లేషించండి?
4. తెలుగు సంధిలో వచ్చే ఆదేశ, ఆగమాలను వివరించండి?
5. తెలుగులో లింగ, వచన నిర్మాణాలను సమీక్షించండి?
6. తెలుగులో నామవాచకాలు-ప్రాతిపదికల గురించి వివరించండి?
7. తెలుగులో సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త క్రియలను గురించి వివరించండి?
8. తెలుగులో సమాపక, అసమాపక క్రియా నిర్మాణం గురించి రాయండి?
9. తెలుగులో తత్సమ పద నిర్మాణాన్ని పరిశీలించండి?
10. తెలుగులోని యూరోపియన్ భాషా పదాల నిర్మాణాన్ని విశదీకరించండి?